BOMBAY'S

Kwality
ICE CREAM



క్వాలిటీ ఐస్‌క్రీమ్ మన దేశ వాసులకే కాక సుదూర దేశాలలోని షార్జా, జెడ్డా మరియు ఉత్తర యెమెన్ ప్రజలకు కూడ ఆహ్లాదకరమైనది, అత్యంత ప్రీతికరమైనది

ఇప్పుడు అత్యాధునికమైన విదేశీ యంత్ర సహాయముతో విజయవాడలో తయారు చేయబడిన క్వాలిటీ ఐస్‌క్రీమ్ మీ రుచికే కొత్తదనం తెస్తుంది మీ మధురమైన కలలను నిజం చేస్తుంది

ప్రత్యేకంగా మీ కోసం తయారు చేసిన నోరూరించే రుచులు, రకాలు ఎన్నో! పిల్లలకు 'మినీబాల్' కోరినవి కావలసిన వారికి 'స్వింగర్లు' తొందరలో వున్నవారికి 'ఐస్‌క్రీమ్ శాండ్ విచెస్' ఇవి కాక 'టాపొకోన్' - భారత దేశపు ప్రప్రథమ ప్రీ ప్యాక్‌డ్ ఐస్‌క్రీమ్ - రెండు మధురాతి మధురమైన రుచులలో లభిస్తుంది

మీరు కోరుకునే ప్రత్యేకమైన రుచుల కొరకు పై గుర్తు కోసం చూడండి

క్వాలిటీ ఐస్‌క్రీమ్

మీరు ప్రేమించే మధురమైన మీ కలల క్రీమ్

విబిసి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్

తాడిగడప - 521 137 విజయవాడ

ఆంధ్రప్రదేశ్‌లో క్వాలిటీ ఐస్‌క్రీమ్ ట్రేడ్ మార్కును ఉపయోగించుటకు లైసెన్స్ పొందిన ఏకైక సంస్థ

Kwality ICE CREAM a dream with cream

ఫోన్లు హైదరాబాదు 263187 విజయవాడ 58351 విశాఖపట్టణము 69397 గుంటూరు 30765 తిరుపతి 2501 నెల్లూరు 4519
రాజమండ్రి 3303 PP భీమవరం 2210, మచిలీపట్నం 468 PP ఏలూరు 22449 తాడేపల్లిగూడెం 2149 PP
కాకినాడ 6525, ఒంగోలు 3171 ఖమ్మం 3096 Res 8738 PP

LAA

ముఖచిత్రం

27 ఫిబ్రవరి–5 మార్చి 87 ఆంధ్రసచిత్ర వారపత్రిక విజయశాంతి ముఖచిత్రం కనులరమ్యంగా వుంది –గరిగ నర్సయ్య రామకృష్ణపూర్

సీరియల్స్

ఒడిలో చెలి మోహనరాగం ఆశయం ఆరోహణ సీరియల్స్ చాలా బాగున్నాయి కానీ ఒకటి ఒకటీ మూడు రసవత్తరమైన సీరియల్ సమాప్తం మాకు విషాదకరంగా ఉంది

ఎ లోకేశ్వరిదేవి, ఇచ్ఛాపురం

★ ★ ★

తేజోవతిగారి ఒకటి ఒకటీ మూడు సీరియల్ ముగింపు బావుంది ఎక్కువ కథనంతో రసవత్తరమైన మలుపులు తిప్పుతూ చక్కని రీతిలో ముగించారు రచయిత్రి

కొండమూరి శ్యామ గుత్తనదీవి

★ ★ ★

ఒకటి ఒకటీ మూడు సీరియల్ ముగింపు బాగుంది ఒడిలో చెలిమోహనరాగం సీరియల్ రచయిత్రికి మా ప్రత్యేక అభినందనలు

ఓ విజయలక్ష్మి రావినూతల

★ ★ ★

ఒకటి ఒకటీ మూడు సీరియల్ చాల బాగుంది ముఖ్యంగా పతాక సన్నివేశాలు నాకు బాధను కలిగించాయి ముగింపు బాగా నచ్చింది ఒడిలో చెలి మోహనరాగం సీరియల్ కూడా నాకు నచ్చింది

కందాళ శేషగిరి రామగిరి నల్లగొండ

★ ★ ★

ఒకటి ఒకటీ మూడు సీరియల్ ముగింపు నచ్చింది

రావెళ్ళ ప్రసూన బలిజేపల్లి

★ ★ ★

ఒకటి ఒకటీ మూడు సీరియల్ ముగింపు మాకెంతో నచ్చింది ఒడిలో చెలిమోహనరాగం ఆశయం సీరియల్స్ చాలా ఆసక్తితో సాగుతున్నాయి

శ్రీమతి మైత్రేయి ఉమాకృష్ణ కొవ్వూరు

★ ★ ★

విజయశాంతి ముఖ చిత్రంలో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక శోభాయమానంగా వుంది యం యస్ ఆర్ చౌదరిగారి సీరియల్ ఆశయం మమ్మల్ని ఎంతో ఆకట్టుకుంది

ఎం పద్మావతి కారంచేడు

★ ★ ★

ఒకటి ఒకటి మూడు ఈ వారం ముగింపు అయినది తేజోవతిగారికి నా థాంక్స్ ఈ నవల చాల బాగుంది ఎల్ వి సుబ్బయ్య గూడూరు

కథలు

ఇంటికో వీరేశలింగం కథ నాకు ఎంత బాగా నచ్చిందంటే కథ చదువుతున్నంత సేపూ పరిసరాల్నే కాదు నన్ను నేనే మరిచి పోయాను ఈ కథ ద్వారా సమాజంలోని కుళ్ళును ఫినాయిల్‌తో కడిగినట్టుగా శుభ్రంగా కడిగేసారు స్త్రీలను ఉద్ధరించ డానికి



వీరేశలింగమే రావాలా? అని భాస్కర్ సమాజాన్నే సూటిగా ప్రశ్నిస్తున్నట్టుగా అనిపించింది భాస్కర్ మాట్లాడిన ప్రతి మాటా ప్రతి అక్షరం అక్షరసత్యం ఆణిముత్యం స్త్రీలను ఉద్ధరించడానికి ఎక్కడి నుండో మహాపురుషులు దిగి రానవసరం లేదు ఇంటికొకరు తమ ఇంటికి తామే వీరేశలింగమై తల్లిని గౌరవించి భార్యను ప్రేమించి తోబుట్టువును ఆదరించ వచ్చునని చాటి చెప్పిన భాస్కర్ ఆశయాలను ప్రతి పురుషుడూ తూ చా తప్పకుండా పాటించినప్పుడే చరిత్రలో అబలల కన్నీటికి స్థానం వుండదు ఈ కథలోని ప్రతి వాక్యం హృదయానికి హత్తుకునేలా వివరించారు జ్యోతిర్మయి గారికి శతసహస్రాభి వందనాలు

–ఐరేని శ్రీనివాస్ గౌడ్ రామాయంపేట

★ ★ ★

వారసత్వం కథ ఎంతో బాగుంది రచయిత భారతీయ సంస్కృతీ వైభవాన్ని ఈ కథలో హృదయంగమంగా చిత్రించారు వేద ప్రాధాన్యత వైదిక సంస్కృతిపట్ల అభిమానం గలిగిన వారి హృదయాభిప్రాయాలను అద్దం పట్టి చూపించారు రచయితకు నా ధన్యవాదాలు

–దెందుకూరి దుర్గాప్రసాద్ జి కొండూరు

★ ★ ★

'బదిలీ' కథ తమాషాగా ఉంది మమ్మల్నెంతో అలరించింది రచయితకు మా అభినందనలు

–సింగం దత్తాత్రేయమూర్తి ఒంగోలు

★ ★ ★

దొంగ కథలో విషాద సంఘటనలలో మనిషి యొక్క ప్రవర్తన తన వారికోసం చివరికి దొంగతనం చెయ్యడానికి కూడ వెనకాడని పరిస్థితి చేసిన పనికి పశ్చాత్తాపం రచయిత చాల చక్కగా చిత్రీకరించారు –జిట్టా రమణి మోహన్ కడప

★ ★ ★

ఈ వారం విజయశాంతి ముఖచిత్రం ముచ్చటగా వుంది శ్రీరాజా గారి శిరస్త్రాణాయ బాధానాం కథ సరదాగా వుంది హెల్మెట్ ధరించాలో అక్కరలేదో తెలియని అయోమయ స్థితిలో ప్రతి రోజూ పెనాల్టీ కడుతూ నానా అవస్థలూ పడ్డ సుబ్బారావు పరిస్థితికి జాలేసింది శ్రీ శ్రీరాజా గారికి అభినందనలు –వక్కలంక రామారావు మానేపల్లి

వ్యాసాలు

ముక్తినిచ్చే శ్రీకాళహస్తీశ్వరుడు వ్యాసం చదివి శ్రీకాళహస్తిని దర్శించిన అనుభూతికి లోనయ్యాను

–మోదేకుర్తి సత్యనారాయణ అన్నవరం □

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938-1972)

27 మార్చి 2 ఏప్రిల్ '87
శ్రీ అక్షయ నామ సం ఫాల్గుణ బ త్రయోదశి
సంపుటము 79 : సంచిక 30

ముఖ్య సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు :
మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు 2 75
పోస్టులో 6నెలల చందా	రు 80 60
పోస్టులో 12నెలల చందా	రు 161 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం విజయవాడ-520 003

విషయానుక్రమణిక

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

వ్యక్తిగత స్వేచ్ఛ లేకుండా ఆర్థిక సామర్థ్యం అసాధ్యం!

గోర్బచేవ్ గ్లాస్ నోస్ట్ – బహిరంగ విధానం – అనే నూతన విధానాన్ని ప్రకటించిన తర్వాత మాస్కో నగర వీధుల్లో ఎవరూ ఎగిరి గంతులు వేయలేదని వోటర్లు కృతజ్ఞతతో క్రెమ్లిన్ భవనం వైపు ఊరేగింపులు జరపలేదని గార్డియన్ పత్రిక మాస్కో విలేఖరి వ్రాశారు ఒకసారి మూతికాల్చుకున్న పిల్లి మళ్లీ పాలు ముట్టుకోనట్టుగా రష్యన్లు గోర్బచేవ్ బుజ్జగింపుల్ని స్వీకరించడానికి సిద్ధంగాలేరు ఆయన ప్రకటిస్తున్న సంస్కరణలను వారు అనుమానంతో చూస్తున్నారు ఎందుకంటే గత యాభై సంవత్సరాలుగా రష్యా స్టాలిన్ భయోత్పాతపు నీడలో బతుకుతున్నది ఆ భయోత్పాతం ఇప్పుడు లేకపోవచ్చు ఇప్పుడు నిర్బంధ శిబిరాలలో స్టాలిన్ కాలంలో లాగా లక్షలాది మంది కాక కొన్ని వేలమంది మాత్రమే ఉంటూ ఉండవచ్చు కె జి బి అధికారులపట్ల గతంలో ఉన్నటువంటి భయం లేకపోవచ్చు కాని ఆ నీడ ఇంకా మిగిలే ఉంది ఆ నీడ స్టాలిన్‌దని గార్డియన్ విలేఖరి అంటున్నారు కాని నేను ఏకీభవించడం లేదు అది సర్వాధికార నిరంకుశత్వపు నీడ కమ్యూనిజానికి మౌలిక లక్షణమైన సంపూర్ణ నిరంకుశత్వం అట్లాగే ఉన్నంతకాలం ఆ నీడ పోజాలదు పోదు

కొన్ని నెలల కింద ఢిల్లీలో మనం చూసిన గోర్బచేవ్ మనం శ్వాసించడానికి గాలి అవసరమయినట్టుగా ప్రజాస్వామ్యం అవసరమవుతుందని అన్నారు ఈ మాట అన్నది గోర్బచేవ్ కానీ ఆయన ప్రజలుకాదు భారతదేశం వంటి ప్రజాస్వామ్యానికీ సోవియట్ రష్యా వంటి నియంతృత్వానికి ఉన్న తేడా అదే మన దగ్గర కూడా ఇందిరాగాంధీలాగా తయారిలో ఉన్న నియంతలున్నప్పటికీ మనం ఏం కోరుతున్నామో చెప్పే హక్కును నిరాకరించి నప్పటికీ మనం ఏం కోరుతున్నామో మనం చెప్తాం కాని సోవియట్ రష్యాలో – ఇతర కమ్యూనిస్టు దేశాలలో కూడా – తాము ఏం కోరుతున్నారో చెప్పేది నాయకులు మాత్రమే ప్రజలు వింటారు – తమ మానాన తాము సాగిపోతారు స్టాలిన్‌పై కృశ్చేవ్ దాడిని చిత్తశుద్ధితో ఒకానొక సమయంలో నమ్మినవాళ్లు కృశ్చేవ్ పతనం తర్వాతి కాలంలో నిర్బంధ శిబిరాలలోనో పిచ్చాసుపత్రులలోనో ప్రవాసంలోనో కడతేరి పోయారు ఒక్క మనిషి విశ్వాసాలపై ఆధారపడే సంస్కరణ – ఆ మనిషి నిన్న కృశ్చేవ్ కావచ్చు ఇవాళ గోర్బచేవ్ కావచ్చు – సరిపోదు ఎందుకంటే ఆ మనిషి వెళ్ళిపోగానే నిబంధనలు మళ్లీ మారిపోయే అవకాశం ఉంటుంది

మౌలికంగా రెండు రకాల సమాజాలున్నాయి మార్పు అనేటటువంటిది పై నుంచి వచ్చే సమాజాలు కొన్ని కింది నుంచి వచ్చే సమాజాలు మరికొన్ని మొదటి తరహా సమాజాలలో కొది మంది నిరంకుశుల ముఠా మిగిలిన ప్రజలందరూ ఏం చేయాలో నిర్ణయిస్తుంది హిట్లర్ పాలనలో జర్మనీలోను స్టాలిన్ పాలనలో రష్యాలోను జరిగినది అదే సోవియట్ రష్యాలో ఇప్పటికీ అదే కొనసాగు తున్నది రెండో తరహా సమాజాలలో మనం చేయవలసింది ఏమిటో అంతిమంగా నిర్ణయించే అధికారం మీకూ నాకూ మాత్రమే ఉంటుంది దాన్ని ప్రజాస్వామ్యం అనైనా అనండి మరేమైనా అనండి – ఈ సమాజాలు ఎటువంటివంటే ఇక్కడ మనం ఆలోచించేటటువంటి దానికి సామాన్య మానవుడు ఆలోచించేటటువంటి దానిక విలువ ఉంటుంది అప్పుడప్పుడు వాళ్ల అభిప్రాయాలు విస్మరించ బడవచ్చు ననుకోండి

స్వేచ్ఛా సమాజాలనబడే వాటితో సహా చాలా మంది పాలకులు కింది నుంచి తోసుకొచ్చే ప్రజల విస్తృత ఒత్తిడిని వ్యతిరేకిస్తారు కాని వాళ్లు ఆ ఒత్తిడిని అనంతంగా విస్మరించజాలరు రీగన్ వంటి వ్యక్తులు – ఆయనకన్నా ముందు రిచర్డ్ నిక్సన్ – ఇటువంటి సమయంలో ప్రజల ఆకాంక్షను దాటవేయడానికి ప్రయత్నించ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడతారు వాటర్‌గేట్ వ్యవహారంలో తన చెయ్యిలేదని ప్రజలతో అబద్ధం చెప్పిన నిక్సన్ పదవి నుంచి తొలగి పోవలసి వచ్చింది స్టాలిన్ ప్రతిరోజూ అబద్ధాలు చెపుతుండేవాడుగాని ఆయనను ప్రజలు ఏమీ చేయలేక పోయారు ఆయన నిద్రలోనే చనిపోయాడు ఎన్ని లోపా లున్నప్పటికీ బహిరంగ వ్యవస్థకు ఎంత సమర్థమైనదయినప్పటికీ తలుపులు మూసుకున్న వ్యవస్థకు మధ్య ఉన్నటువంటి తేడా ఇదే తమ నియంతృత్వం కొనసాగడానికి సమర్థవంతమైన యంత్రాంగాన్ని స్టాలిన్ అతని అనుచరులు నిర్మించారు ఆయన తలారి హంతకుడు అని రుజువు చేయడానికి సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ కొన్ని ఏళ్ళపాటు మన కమ్యూనిస్టులు ఆయనను కీర్తించారు ప్రజల కోసం ఉద్దేశించిన భావ జాలాన్ని ఆ ప్రజల నుంచి విడదీసినప్పుడు జరిగేదిదే ఒక సిద్ధాంతంగా మార్క్సిజం అద్భుతమైనదే కావచ్చు – నేనట్లా అనుకోనప్పటికీ – కాని స్టాలిన్ రష్యాలాంటి అసభ్యతలకు అది దారి తీయడం కేవలం యాదృచ్ఛికం కాదు

ఇక్కడ కమ్యూనిస్టులు వాళ్ళని సమర్థించేవారు వీధుల్లో ఎగిరి గంతులు వేయవచ్చును కాని వాళ్ళ నాట్యాలన్నీ నిష్ఫలమే సోవియట్ వ్యవస్థ ఒక వైఫల్యమని అది ప్రజల శ్రేయస్సును సాధించ డంలో విఫలమయిందని దాన్ని సంస్కరించవలసి

ఉండని పొందిన గుర్తింపుకు గోర్బచేవ్ గ్లాస్ నోస్ట్ ఒక నిదర్శనం ఇతర దేశాలతో పోల్చి సోవియట్ రష్యా పది సంవత్సరాల క్రితం ఎట్లా ఉన్నదో ఇవాళ ఎట్లా ఉన్నదో పరిశీలించండి సోవియట్ కార్మికుణ్ణి స్వర్గం చేర్చడానిక ఉద్దేశించిన వ్యవస్థ ఎంత ఘోరంగా విఫలమయిందో మీకు అర్థమవుతుంది కేవలం తలసరి ఆదాయం లెక్కలు తీసుకుంటే సోవియట్ రష్యా జపాన్ వంటి దేశాల కంటె మాత్రమేకాదు స్పెయిన్ ఇటలీ వంటి పేద దేశాలకంటే కూడా ఎంతో వెనుకబడి ఉన్నది ఇది మేం ఎన్నాళ్ళుగానో చెపుతూ వస్తున్నప్పటికీ మన కమ్యూనిస్టు మిత్రులు మమ్మల్ని నమ్మలేదు ఇప్పుడు స్వయంగా గోర్బచేవ్ ఈ మాటలంటున్నారు కాకపోతే ఆయన ఏ చర్యలు తీసుకోబోతున్నానని ప్రతిపాదిస్తున్నారో వాటికి మరే కారణం లేదు ఆయన హఠాత్తుగా వ్యక్తిగత స్వేచ్ఛను ప్రైవేటు వాణిజ్యాన్ని ఆరాధించడం మొదలుపెట్టలేదు ఎప్పుడో ఒకప్పుడు అందరు నిరంకుశ రాజ్యాదినేతలు తమదారికడ్డంగా ఒక పెద్ద గోడను ఎదుర్కొన్నట్టుగానే ఆయనా ఎదుర్కొన్నాడు సోవియట్ వ్యవస్థలో మౌలిక మార్పులు చేయనంత వరకూ ఆ అడ్డు గోడను తాను అదిగమించ లేనని ఆయన నిర్ణయించుకున్నాడు జైలుకు వెళ్ళవలసి రాకుండానే ప్రజలు బహిరంగంగా ఆలోచించడానికి అప్పుడప్పుడు తమ అసంతృప్తిని వ్యక్తం చేయడానికి సులభతరమైన పరిస్థితులు కల్పించే మార్పులవి- వ్యక్తిగత స్వేచ్ఛ రాజకీయ అసంతృప్తి హక్కు లేకుండా ఆర్థిక సామర్థ్యం సాధించడం అసాధ్యమని గోర్బచేవ్ గుర్తించారు అతి వేగంగా పురోగమిస్తున్న ప్రపంచంలో సోవియట్ రాజ్యం ఉనికే చివరికి ప్రమాదంలో పడుతున్నదని గుర్తించి ఆయన ఇక తాత్సారం చేయలేనని గుర్తించారు కార్ల్‌మార్క్స్‌ను లెనిన్‌ను తోసేసి కమ్యూనిస్టులు గతంలో కోపంతో చూసిన సాంప్రదాయిక బూర్జువా ఆదర్శాలవైపే పయనించటానికి సిద్ధపడ్డారు

ఐతే ఇది మాత్రమే సరిపోదు మంచిగా ఉండడంవేరు మంచిగా ఉన్నట్టు కనిపించటం వేరు ఎందుకంటే మంచిగా ఉండకపోతే మీకు తిండి దొరకదు కమ్యూనిస్టు సమర్థకులు మనను నమ్మించటానికి చెప్పే కారణాలకి పూర్తిగా బిన్నమైనది ముఖ్యమైనది గ్లాస్ నోస్ట్ వాళ్ళేమంటారంటే కమ్యూనిస్టు వ్యవస్థలో స్టాలిన్ కొన్ని అపసవ్యాల్ని ప్రవేశ పెట్టాడు వాటిని తొలగిస్తే కమ్యూనిస్టు వ్యవస్థ పూర్తిగా ఉపయోగకరమైన వ్యవస్థ అవుతుంది అని దానిని నేను అంగీకరించను ఆ అపసవ్యాలన్నీ ఆ వ్యవస్థలో బాగాలే హిట్లర్ అమలు చేసిన జాతి విచక్షణ విదానాలు దాని ఫలితంగా వచ్చిన దారుణ మారణకాండ నాజీ తాత్విక దృక్పథంలో బాగం అయినట్టుగానే స్టాలిన్ తప్పులు చేశాడని గోర్బచేవ్ అంటున్నారుగాని గ్లాస్‌నోస్ట్ సరిగా పని చేయడం లేదని గుర్తించిన వెంటనే గోర్బచేవ్ కూడా స్టాలినిస్టు పద్ధతులు అనుసరించరని హామీ ఇవ్వడానికి కారణాలు లేవు కొన్ని సార్లు కుడికీ కొన్నిసార్లు ఎడమకీ ఊగే పెండ్యులమ్ లాంటిదిది కాని అది పని చేయడానికి వీలున్న నియంతృత్వ వ్యవస్థలో ఆ పెండ్యులమ్ ఎప్పుడూ భయోత్పాతం అనే చోటకే వచ్చి ఆగుతుంది మౌలికంగా సంపూర్ణ నిరంకుశాధికారంపై ఆధారపడిన వ్యవస్థకు వ్యక్తిగత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకూ చుక్కెదురే ఎంత బహిరంగంగా ఉన్నట్టు భ్రమింప జేసినా ఆ వ్యవస్థకూ ఆర్థిక సామర్థ్యానికీ కూడా చుక్కెదురే □

● ● ఇదుగో వచ్చింది! కొత్త వీల్
అకుపచ్చ బిళ్ల–
శక్తిగల డిటర్జంట్ ● ●



కొత్త

వీల్

ఇక మీదట, ఎవరిక్కావాలి సబ్బు? కొత్త వీల్ డిటర్జంట్ వచ్చిందిగా. వీల్! ఎక్కువ బట్టల్ని ఉతుకుతుంది. సబ్బు కన్నా ఎక్కువ శక్తివంతంగా ఉతుకుతుంది. అయినా, వీల్ ధర సబ్బు కంటె తక్కువ!

శుభ్రపరిచే శక్తి ఎక్కువ...
కాని ధర ఎక్కువ కాదు.

కేవలం రూ. 1·75
స్థానిక పన్నులు అదనం.

LINTAS WL 16 2317 TL

ఎన్నిక చేసిన కొన్ని పట్టణాల్లోనే దొరుకుతుంది. హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.

సీరియల్

రాగలత

ఘండికోట బ్రహ్మాజీరావు





(గత సంచిక తరువాయి)

నాగభూషణంగారి వీదిలోనే ఒక వృత్తి నటుడుండేవాడు అతను నాటకాలలో హాస్య పాత్రలు దరించేవాడు సుబ్బిసెట్టి పాత్ర విదూషకుడి పాత్ర ఇటువంటివి వేసేవాడు నాటకాలు వెయ్యని రోజుల్లో పిల్లలకు ప్రయివేట్లు చెప్పుకునే వాడు ఒకరోజు నాగభూషణాన్ని వెంట బెట్టుకొని అతని మేనత్త ఆ నాటకాల మామ యింటికి వెళ్ళింది

తమ్ముడూ' నీ మేనల్లుడికి నాటకాలంటే చాం ఎచ్చి చదువు సంధ్యలు అబ్బకపోయినా సంగీత మబ్బింది పది రాగాల దాకా పాడతాడు బాగా ఏటిస్తాడు చిల్లర పాత్రలు వెయ్యనంటాడు రాజుల పాత్రలో లేక దేవుళ్ళ వేషాలో వేస్తానంటాడు బడికి పోయి యిక చదవనని నిర్మొహమాటంగా నాతో చెప్పాడు వీడు చదువుకొని ఉద్యోగం చెయ్యాలా ఎడవాలా? వీడికి మరికొన్ని రాగాలు పాటలు పద్యాలు అన్న నేర్పిపెట్టు- అంది ఆమె

నాటకాల మామ ఎగిరి గంతేస్తూ నాగభూషణానికి ట్రయినింగ్ యివ్వడానికి ముందు కొచ్చాడు ఆ కాలంలో నటుడన్న వాడికి కనీసం పాతిక రాగాలైనా వచ్చి ఉండాలి నాటకంలో రెండు మూడు పోర్షన్లయినా రావాలి ఒకరోజు విదూషకుడుగా వేషం వేసినవాడు మరో రోజు రాజుగా దర్శన మివ్వవచ్చు నాగభూషణం మేనత్త సంవత్సరానికో నాలుగు పుట్ల దాన్యం పది కుంచాల పెసలు నాటకాల మామకు ఇస్తుండేది నాతో పరిచయమైన నాటికి నాగభూషణం నాటకరంగంపై మంచి పేరు సంపాదించుకున్నాడు

ఈ పేరు కోసం చాలా పనులు చేశాడు స్టేజి మీద జడుపు పోతుందని స్నేహితులు తాగడం నేర్పించారు మేనత్త బతికున్నన్నాళ్ళు ఆ పని రహస్యంగా చేశాడు - ఆవిడ పోయిన తరువాత ఇంటికి తెప్పించుకొని తాగుతుండేవాడు ఆ మేనత్త చాల ముందాలోచన కలది ఆమె చనిపోయిన పదిహేను సంవత్సరాల వరకు భూముల మీద వచ్చే ఆదాయం అనుభవించే హక్కు మాత్రం ఇచ్చింది తరువాత భూములను అమ్ముకునే హక్కు వచ్చేటట్టు వీలునామా వ్రాసింది

జరిగిన కథ-1 రాజశేఖరానికి మిత్రుడు నటనలో గురుతుల్యుడు నాగభూషణం క్షేమ సమాచారంతో క్రమం తప్పకుండా ఉత్తరాలు వ్రాస్తుండే ఆమె దగ్గరి నుంచి తక్షణం బయలుదేరి రమ్మని టెలిగ్రాం వస్తుంది రాజశేఖరం బయల్దేరుతాడు

ంవత్సరానికి నాలుగు గరిసెల దాన్యం రెండు పుట్ల పెసలు పుట్టెడు మినుములు రైతులు కొలిచేవారు ఆమె యింటికి సరిపడే వాటిని అట్టిపెట్టి మిగిలినవి అమ్మి సంసారం లోటు లేకుండా నడిపించింది ఆవిడ పోయిన తరువాత కొన్నాళ్ళు నాగభూషణం చాల యిబ్బందులు పడ్డాడు బోజనానికి సరియైన హోటలు కుదరలేదు యిల్లు కూడా కళ లేకుండా పోయింది నాటకాలాడడం కోసం పై వూళ్ళు పోయి అతను తిరిగి వచ్చేసరికి యిల్లొక పాడుపడ్డ బీడయి ఉండేది

అప్పటికి నా చదువయిపోయింది నాగభూషణంతో స్నేహం కలిసి నాలుగు సంవత్సరాలయింది అంత వరకు నేను అతని యింటి విషయాలను పట్టించుకోలేదు

మేమిద్దరం రోజూ సాయంకాలం ఎదో నిర్జనమైన ప్రదేశానికి పోయి కూర్చునే వాళ్లం నాగభూషణానికి చదువబ్బలేదు మామూలు వాక్యాలు కూడా సరిగా చదవలేదు అటువంటప్పుడు పెద్ద పెద్ద సమాసాలు వచ్చిన చోట పప్పులో కాలు వేస్తుండేవాడు మా యిద్దరికి అనుబంధం పెరగడానికి కారణం వాడి లోపమే నేను చిన్నప్పటి నుండీ బాషల్లో ముఖ్యంగా తెలుగు సంస్కృతాలలో మంచి మార్కులు తెచ్చుకునే వాడిని ఉచ్చారణలో దోషం లేకుండా చదవడానికి చాల శ్రమలు పడ్డాను

మా వాడి నాటకం మొదట చూసిన ఆరు నెలల వరకు తిరిగి వాడిని కలియలేదు అప్పుడు వాడడిగాడు తన వేషం ఎలా ఉందని

వేషానికేం లోటు లేదు ఇవన్నీ పై అలంకారాలు - అన్నివిదాలుగా తయారయిన తరువాత ఆ పాత్రకు న్యాయం సమకూర్చాలి మీరు వేసేది చక్రవర్తి పాత్ర – ఆ పాత్రకు అనుగుణమైన సంబాషణ కవి రూపొందించాడు మీరు దానిని చదవలేక కప్పదాట్లు వేస్తున్నారు ఈ లోపాన్ని కప్పి పుచ్చుకోడానికి రాగాలాపనలో చెణుకులు విసురుతున్నారు మీరు అన్నివిదాల సాటిలేని మేటి నటులు కావాలి ఒకొక్కప్పుడు మీ బిరుదులన్నిటికీ ఈ ఒక్క లోపం వలన అవమానం కలుగుతుంది

హైస్కూలులో చదువుకుంటున్న పదిహేనేళ్ల కుర్రాడు ముప్పై దాటిన మేటి నటుడిని నిర్మొహమాటంగా విమర్శించడం అతను భరించలేకపోయాడు ఆ లోపం తీరడానికి ఎం చేయాలో అతనికి తెలియదు

దానికి కూడా నేనే ఒక ప్రణాళిక తయారు చేశాను

అతను గయోపాఖ్యానం వర విక్రయం చింతామణి సారంగదర కృష్ణతులాబారం హరిశ్చంద్ర నాటకాలలో నాయకుడిగా నటించే వాడు ఈ నాటకాలన్నీ అతను కొని బద్రంగా ఉంచాడు

హైస్కూలు పబ్లిక్ పరీక్షలయిన తరువాత మేమిరువురం కలియడం జరిగింది తిరిగి కాలేజీలో చేరే వరకూ రోజూ మేము నాటకాల గురించి చర్చించే వాళ్లం మొదట నాటకమంతా చదివి వినిపించే వాడిని తరువాత హీరో పోర్షను చదివి వినిపించేవాడిని పద్యాలు చదివి పాటలు పాడి వాటిలో ఎక్కడ విరుపులుండాలో ఎక్కడ రెండు సార్లు ఒకే పదం ఉచ్ఛరిస్తే బాగుంటుందో అతను చెప్పేవాడు నేను పదాలలోని దోషాలను అతనికి ఎత్తి చూపి తిరిగి వాటిని చదివేవాడిని చాల కాలం నుండి అలవాటయిన తప్పులు పోగొట్టడానికి కొంత శ్రమ పడవలసి వచ్చింది

మొదటి నాటకం చింతామణి – దానిలో నాగభూషణం బిల్వమంగళుడు – నాటకాల మామ సుబ్బిసెట్టి – నాటకాల మామ ఇప్పుడు నాగభూషణానికి ఎమి నేర్పడం లేదు- నాగభూషణం మాత్రం ఋణమో పణమో గురువు గారికి ముట్టజెప్తూనే ఉండేవాడు

బిల్వమంగళుడి పోర్షను నాగభూషణం చేత తప్పులు లేకుండా అప్ప జెప్పించుకునేసరికి ఒకనెల్లాళ్ళు పట్టింది ఆ తరువాత అతను చీపురుపల్లిలో చింతామణి నాటకం ఆడాడు నాకు ప్రత్యేకంగా బస్సు ఖర్చులు బోజనం ఖర్చులు పెట్టి నాటకం చూపించాడు ప్రతీసారి కన్న ఈ సారి చాల తేలికగా తన పాత్ర నిర్వహించాడు తప్పులు పలుకుతున్నానేమోనని అతనికి మరి బయం కలగలేదు ఈ విధంగా అతనికి అన్ని నాటకాలు తిరిగి వినిపించి అతని హీరో పోర్షన్లు బియ్యం జల్లెడ బట్టి రాళ్ళు తీసినట్లు తప్పులు తీసేసి అతనికి నూరి పోశాను ఆ తరువాత అతనికి ఇంకా మంచి పేరొచ్చింది

ఈ విదంగా నాగభూషణాన్ని నా హైస్కూలు క్లాసుల నుండి బియ్యే పాసయే వరకు అయిదు సంవత్సరాలు చాల పదును పెట్టాను నాటకాల మీద విమర్శలు అబిజ్ఞాన శాకుంతలం ముద్రారాక్షసం ఉత్తరరామ చరితము మృచ్ఛకటికం విక్రమోర్వశీయం ఇంకా ఇంకా ఎన్నో నాటకాలు మా వాడికి వినిపించాను నాకు ఈ విదంగా నాటకాల గురించి చాల లోతుగా తెలుసుకునే అవకాశం మా వాడు కల్పించాడు అందులో గొప్పదనమేమిటంటే వాడు వినడమే తప్ప చదవడం చేతకాకపోవడంతో నాకు తప్పనిసరిగా వాటిని చదవడం మా వాడడిగే ప్రశ్నలకు జవాబులు చెప్పడం కోసం వాడి కన్న హెచ్చుగా నేను శ్రమపడడం జరిగింది

నాగభూషణం నాకు రాగాలు నేర్పించాడు పద్యం చదవడం గురించి



రాగలత

చెప్పాడు నటన గురించి మర్మం లేకుండా తనకున్న అనుభవాన్ని పురస్కరించుకొని చెప్పాడు వాడి నాటకాలు నేను చూశాను కాని వాడు మాత్రం నా నాటకాలు చూడలేదు – ఇంతకీ నేను నాటకంలో వేయడమే అబ్బురం


నాగభూషణానికి నాకు గల అనుబంధం పెరగడానికి ఇంకా చాల కారణాలున్నాయి మా యిద్దరికి స్నేహం కుదరక ముందు మా వాడు నాటకాల మిష మీద చాల డబ్బు ఖర్చు పెట్టాడు వాడికి స్నేహితులు హెచ్చయారు ఎవరేనా పొగిడితే భుజాలు పొంగి పోయేవి పనికిరాని తాగుబోతులు చీమల్లా వాడిని పట్టుకొని వాడి ఆస్తిని కర్పూరం లా కరిగించారు నాటకాల్లో వేషాలు వేసే ఆడవాళ్ల వెంటబడి ముందు వెనుకలు ఆలోచించకుండా అప్పులు చేశాడు వాటిని తీర్చడానికి అతనికి సంవత్సరాని కొకసారి అవకాశం వచ్చేది సంక్రాంతి దాటిన తరువాత రైతులు కొలిచిన ధాన్యం అమ్మి కొన్ని అప్పులు మాత్రమే తీర్చగలిగేవాడు ఆ విధంగా ప్రతీ సంవత్సరం అప్పులు పెరగడమే మిగిలింది

నాకు అతనితో పరిచయం అయేసరికి అతని మేనత్త బతికే వుంది అందుచేత చేసిన అప్పులు తాగుళ్లు రహస్యంగా దాచుతూ వచ్చాడు ఆ రోజుల్లో నాటకాలాడి డబ్బు సంపాదించిన వారు లేరనే చెప్పొచ్చు – వాళ్లు కీర్తి ప్రతిష్ఠల కొసమే దేవులాడే వారు ప్రేక్షకుల ఎదుట తమ గొప్పదనం ప్రదర్శించడం ఎన్ని వన్సుమోర్లు వస్తాయో లెక్క వేసుకోడం ఎంత మంది ఆడ ప్రేక్షకులు తమ వేపు చూశారన్నది తెలుసుకోడానికి ప్రయత్నం చేయడం – ఇది ఆ నాటికి ఈ నాటికి నటులకు పట్టిన దురదృష్టం దానికి మా వాడు బలి అయ్యాడని అంటే లాభమేమిటి?

నేను ఇంటరు రెండో యేడు చదువుతుండగా మా వాడి మేనత్త చనిపోయారు అప్పుడప్పుడు వాళ్లింటి కెళ్లినా మా వాడి వ్యవహారాలలో నేను జోక్యం కలుగజేసుకోలేదు అంతవరకు మా యిద్దరికి నాటకాల గురించి చర్చకే తప్ప మిగిలిన విషయాలలో చనువు ఏర్పడలేదు నాగభూషణం గొప్పనటుడు ఈ భావమే నాకు ఆ నాటికి ఉండేది – ఇప్పటికి కూడా అదే విధంగా వాడిని గౌరవిస్తాను అందరు గొప్పవాళ్లకు మల్లే మా వాడికి కూడా కొన్ని లోపాలనంత లేకపోతే బలహీనతలనండి అవి ఉన్నాయి చిన్న చిన్న విషయాలలో ఎంత గొప్పవాళ్లు వెలితిబడి పోతారు జీవితానికి చాల ముఖ్యమైనది శీలం – అది భ్రష్టుడు లోకం దృష్టిలో హీనుడే

నాగభూషణం మంచి నాటకాలాడాలంటే చాల విధాలుగా అతన్ని బాగు చేయవలసి వచ్చింది ఈ బాగు చేతకు ఎక్కడ మొదలు పెట్టాలో నాకు తెలుసు

తాగుడు మాన్పడమా అప్పులు తగ్గించడమా ఆడవాళ్ల వెంట పడకుండా చూడడమా – ఏది ముందో ఏది వెనుకో నాకు బోధపడలేదు ఇవన్నీ మానేసి అతని యింటిని వంటని ముందు బాగు చేయాలని నిర్ణయించాను



మా వాడి యిల్లు దాసన్నపేటలో ఉంది ఒక కుటుంబానికి ఆ యిల్లు బాగా సరిపోతుంది విశాలమైన వీధి అరుగు కచేరి సావిడి దాని పక్కనే ఒక గది వంటిల్లు పెద్ద నట్టిల్లు విశాలమైన పెరడు నుయ్యి – ఇవన్నీ కాక వెనుక భాగం డాబా మీద పెద్ద గది ఉన్నాయి పెద్దావిడ బతికున్న రోజుల్లో విడిగా పెద్ద పంతుళ్ళు ఉన్నారు వెయించి మరామ్మత్తులు చేయించి ఇంటిని వాసయోగ్యంగా ఉంచేవారు – ఆమె చనిపోయిన రెండు సంవత్సరాలకే ఆ యిల్లు బూజులు పట్టి గోడల పెచ్చులు రాలిపోయి పెంకులు విరిగిపోయి పాడు పడ్డ కొంపలా తయారయింది

మా వాడికి నాటకాలాడడం మీద శ్రద్ధేకాని శరీరం మీద శ్రద్ధ లేదు ఎప్పుడు తిండి తినడమో ఎప్పుడు మానడమో వాడికి తెలీదు నలుగురయిదుగురు స్నేహితులని పెట్టుకొని సోడాలు బ్రాందీ సీసాలు వాటిలోకి ఉల్లిపాయల పకోడీలు తెచ్చుకుని నవ్వుతూ తేరుతూ ఒక్కొక్కసారి సాయంకాలం నాలుగు గంటలకి బిరుసెక్కిన అన్నం పాసిన కూరలు తినేవాడు – ఒకొక్కసారి రాత్రి నాటకంనుండి వచ్చి ఏ రెండుకో భోజనం చేసేవాడు ఇంటి భోజనం కుదరడం లేకపోవడంతో హోటలు భోజనంతో వాడు ఆరోగ్యం పాగొట్టుకున్నాడు మందులు డాక్టర్లు – ఏవీ అంతగా సహకరించలేదు

ఎప్పుడు స్నానం చేసేవాడో ఎప్పుడు మానేవాడో తెలీదు – బట్టలు ఒకొక్కప్పుడు కంపుకొట్టేవి ఇన్ని విధాలుగా వాడు పాడయినా నేను వాడి వ్యవహారాలలో జోక్యం చేసుకోలేదు

ఒక ప్రమాదకరమైన సన్నివేశమో – సంఘటనో – అటువంటిది మా యిద్దర్నీ దగ్గిరికి తీసుకొచ్చింది

మా వాడికి ఆడవాళ్లంటే తెగమోజు మూడు లాంతర్ల దగ్గిర కొంతకాలం ఒకావిడను ఉంచుకున్నాడు ఏ వూరేనా వెళ్తే సానికొంపలకు పరిగెత్తేవాడు నాటకాలంటే వెర్రిపడే ఆడవాళ్లు మావాడికి లభించలేదు పనికట్టుకొని వీధుల్లో తిరిగి ఎవరేనా కొంచెం తేరిచూచినా చిరునవ్వు విసిరినా ఉబ్బి తబ్బిబ్బయి వెంటపడడం చేస్తుండేవాడు

కాలేజీలో ఒక సంస్కృత పండితులుండేవారు– ఆయన మాకు వ్యాకరణం చెప్పేవారు అతను మా వీధికి రెండువీధులు ముందున్న వాసిలో ఉండేవారు అతని మూడోపెళ్లి భార్య ఆ మధ్యనే కాపరాని కొచ్చింది పల్లెటూరిపిల్ల – పెద్దకళ్లు పొడవైన వాల్జడ అమాయకత్వం తొణికిసలాడే చూపులు – ఆమె అందమయినదనే చెప్పాలి మా వాడి దృష్టి ఆవిడమీద ఎప్పుడు పడిందో నాకు తెలదు

సంస్కృత పండితులకు భార్యమీద చాల అనుమానం – ఎక్కడికీ ఇల్లు వదిలివెళ్లేవాడుకాదు – కాలేజీలో ఉన్నా ఆమెమీద ఒకకన్నువేసి ఉంచడానికి ఇద్దరు శిష్యుల్ని తయారు చేశారు రోజుకొకడు యింటి దగ్గిర కాపలా ఉండేవారు అనుమానాస్పదమైన వ్యక్తులెవరు యింటిలోకి వచ్చినా కాపలా ఉన్న శిష్యుడు గురువుగారికి తెలియజేయాలి ఇటువంటి ఏర్పాటు ఉందని నాకు తెలియనే తెలియదు

ఉదయం ఆఖరు పీరియడు పండితులు మాకు వ్యాకరణ పాఠం చెప్తున్నారు అప్పుడే ఆయన దిట్టంగా ధాతుం ఒట్టుపీల్చి చెప్పడానికి ఉపక్రమిస్తుంటే యింటిదగ్గిర కాపలా కాస్తున్న కుర్రాడు ఎరుగు పరుగున క్లాసులోకి జొరబడి అతని చెవిలో ఏదో చెప్పాడు

ఎవడ్రా నాగభూషణంగాడు? ఆయన కోపంతో అడిగారు

వాడేనండీ! వాడే!! నాటకాలేస్తాడే! అన్నాడు వాడు మాకు వినిపించేటంత మెల్లిగా

అతను మరో ఆలోచన లేకుండా ఆ కుర్రాడి వెంట తొందరగా వెళ్లిపోయారు

నాగ భూషణం – నాటకాలు ఈ మాటలు వింటే నాకు వెంటనే తోచింది హీరో నాగభూషణం ఏదో నాటక మాడుతున్నాడని–

సంస్కృత పండితులకి ఏభైయ్యేళ్లుంటాయి మనిషి పొట్టిగా ఉండడం చేత స్థూలంగా ఉన్నట్లు కనిపిస్తాడు అతని మొలలో పొడుంకాయ ఉన్నట్లే ఎప్పుడూ పొలకర్రతో చేసిన చేతికర్ర ఉంటుంది చాల గట్టిదా కర్ర – నాగభూషణం ఎందుకు వాళ్లింటికి వెళ్లాడో నాకు వెంటనే బోధపడలేదు




వర్చస్సులు పలురకాలు !

లాక్మే క్యాలమైన్ మాత్రమే మూడు రంగులలో దొరుకుతుంది.
మీ వర్చస్సుకు సరిపోయేలా అందులో ఒకటి.

నేచురల్
గోధుమ ఛాయ
వారికి

లైట్
పసిమి ఛాయ
వారికి

గోల్డు
నలుపు ఛాయ
వారికి



కేవలం లాక్మే క్యాలమైన్ మాత్రమే మూడు అందమైన ఛాయలలో లభిస్తుంది— నేచురల్, లైట్, గోల్డ్. వీటిలో ఒకటి మీ ముఖ సౌందర్యాన్ని ఇనుమడింప చేయడానికే ప్రత్యేకంగా తయారు చేశారేమో అని అన్పిస్తుంది. లాక్మే క్యాలమైన్ మీ మోముపై సులభంగా వేసుకోవచ్చు. దీని మోహన పరిమళం మీ మదిని దోచివేస్తుంది. దీనిలోని గుణకారక తత్వాంతో మీ మోము ఒక క్రొత్త శోభతో వెలిగి పోతుంది.

లాక్మే
క్యాలమైన్
ప్రతి వర్చస్సుకు అనువైన రంగులు.

T1

రాగలత

ఒకటిమాత్రం నిజం – పెద్దాయన మా వాడిని బడిత పూజ చేయడానికి వెళ్తున్నారు చేతికర్ర పొన్ను తగిలితే తల పగిలిపోతుంది కాళ్ళు చేతులు విరిగిపోతాయి నటభూషణ నటరత్న నటసింహ నాగభూషణం మరి కొన్నాళ్లవరకు స్టేజి ఎక్కడు – తెలుగు ప్రేక్షకుల కోసమేనా అతనిని కాపాడవలసిన బాధ్యత నామీద వుంది

అంతే!

క్లాసు విడిచి పరుగెత్తాను – అతను మెయిన్‌రోడ్డుమీంచి వెళ్తే నేను పక్కసందుల్లోంచి పరుగులుతీసి మాస్టరుగారి యిల్లు చేరుకున్నాను

మావాడు అభ్యంతర మందిరంలో ఆవిడతో మాట్లాడుతున్నాడు లోపలనుంచి మాటలు వినపస్తున్నాయి

మీ యింట ఏం కూరవండుతున్నారు అది మావాడి గొంతు–

పొట్లకాయకూర! ఆమె మృదుస్వరం

ఎంత నాజూకండీ మీ మాటలు కన్యాశుల్కంలో మీవంటివారు మధురవాణివేషం నా సరసనవేస్తే ఆడియన్సు దంగయిపోతారు!

"చేమిటండీ మంచి నీళ్లడిగి వడగ్గదిలోకి ప్రవేశించి ఈ తప్పుడు మాటలేమిటి" వెంటనే పైకి పొండి

ఏ క్షణంలో నేనా గురువుగారు ఊడిపడతారు


అప్పుడు నేను శంకరాచార్యులవారి శిష్యుడిక మళ్లీ సంగీతం వినిపించాను

ప్రళయ ఉదులుగాను పంతుళ్లవారు
పాల కర్రా పట్టి వస్తున్నవారు!
పారిపోకుంటేను పగిలేను బుర్ర
ప్రాణాలు మిగిలితే బలుసాకు చాలు!

కొంచెం గట్టిగా పాడేనేమో మావాడు నాకంఠం గుర్తుపట్టి పైకొచ్చాడు అప్పుడే గురువుగారు చేతికర్ర తీసుకొని లోనికి వస్తున్నారు వీధిదారి మరి బందయినట్టే – పెరటివైపు ఇద్దరం పరుగెత్తాం – పెరటి తలుపు తెరిస్తే వెనుక వీధిలో పడతాం

పెరటి తలుపు గడియ తొందరగా రాలేదు అదొచ్చి మావాడు బయటపడేసరికి గురువుగారి కర్ర నాకాలికి తగిలింది పరిగెత్తి రాలేక అతను గురిచూసి చేతికర్ర నామీద విసిరారు అది నా ముడుకుకి తగిలి నేను పడిపోయాను గురువుగారు ఆయాసపడుతూ పరుగెత్తలేక నడుస్తూ నావేపు వస్తున్నారు ప్రాణాలతో బయటపడాలంటే పెరటి తలుపుదాటిపోవాలి

బలం కూడదీసుకొని కాలునొప్పిని లక్ష్యపెట్టకుండా వెనక వీదిలోకి దూకాను



మావాడు ఎక్కడా కనిపించలేదు
పెరటి తలుపు పెద్ద చప్పుడుతో మూతపడింది
కదల్లేక నేను రోడ్డు మీద పడిపోయాను

* * * * *

మెయిలు అనకాపల్లి దాటింది రెండుగంటలయింది నవంబరు నెల కాలం సౌమ్యంగా ఉంది కిటికీలోంచి చూస్తే వరిపైరులు బాగా ఎదిగి ధాన్యం కంకులు కనిపిస్తున్నవి ఏటి ఇసుకలలో రెల్లుపూలు వెండి తళతళలతో మెరుస్తున్నాయి

మళ్లా నా లోకంలో పడ్డాను

చదువు చెప్పే మాస్టర్లు చాలమంది ఉంటారు అందరిని గురువులని పూజించాలా? నిజానికి నాగభూషణం నాకు చెప్పిన దానికన్న నేను వాడికి చెప్పినదే హెచ్చు వయసులో వాడు పెద్దవాడు కాని శాస్త్రం నేనే వాడికి బోధించాను ఒకానొక సందర్భంలో వాడు ఒప్పుకున్నాడు తనకంతగా తెలియదని

గురువనేవాడు కేవలం విద్యచెప్పి తన బాధ్యతను వదిలించుకోడు తన శిష్యుడు తనంతవాడవాలని, లోకంలో పేరు పొందాలని అతని శ్రేయస్సు కోరుతాడు అది గురుశిష్యులకున్న అనుబంధం

ఆవిధంగా చూస్తే నన్నే గురువుగా మావాడు భావించాలి అధఃపతనం చెందుతున్నవాడిని దారిలోకి తెచ్చి శాస్త్రాన్ని నెమరు వేయించాను మావాడు అలా ఎప్పుడూ అనుకోడు – తనకన్న చిన్నవాడు చిన్నవాడే – నలుగురిలో తనకు శిష్యుడే- తనను మించినవాళ్ళు ఎవరూలేరు ఇది మావాడి తత్వం

ఏది ఎలా ఉన్నా మావాడు నా నాటకాల గురువని అందరితో చెప్పుకుంటున్నప్పుడు నేనెందుకు కాదనాలి? ఆ గొప్పవాడికే దక్కనీండి

నాకు మంత్రోపదేశం చేసిన గురువులేరని చెప్పలేను ఆ ఘనత కేవలం నాగరత్నానికి చెందుతుంది ఆడవాళ్ళు మంత్రోపదేశం ఇవ్వడానికి అర్హులా? ఆమెకన్న అర్హులు మరొకరులేరు

నాగరత్నం నటనసైడు కర్టెన్లోంచి చూస్తున్నాను అదే మొదటిసారి ఆమె నాటకం చూడడమేమో చెప్పుకోలేని దివ్యానుభూతిని పొందుతున్నాను ఆమె పక్కను నటించడం చేతనే నాగభూషణానికి పేరొచ్చింది మరో సాధారణమైన నటి పక్కను వాడు రాణించడు

మావాడు సీను సీనుకి సోడాలు కొట్టి బ్రాందీ కలుపుకొని తాగుతున్నాడు చివరి సీనుల కొచ్చేసరికి వీరబాహుడికన్నా హరిశ్చంద్రుడే హెచ్చు తాగినట్లనిపించింది అదంతా నాగరత్నంమీద కోపంతోనే చేశాడు

నాగరత్నం మొదటినుంచి చివరివరకు చాల సులువుగా హాయిగా నటించింది కొంచెమైనా తడబడలేదు పద్యాలు చదవడం పాటలు పాడడం అన్నీ సన్నివేశాలకు అనుగుణంగా చేస్తున్నది నేనంతక ముందు పెద్దవాళ్ల నాటకాలు చూడలేదు స్కూలులో పిల్లల నాటకాలు శ్రీరామనవమి సంబరాలలో మా వీధి కుర్రాళ్ళు వేసిన నాటకాలు తప్ప ఈ వృత్తి కళాకారుల నాటకాలు చూడలేదు అందు చేత ఈ నాటకం తొలిసారి చూచినప్పుడు చలించకుండా ఉండలేకపోయాను

నాటకం అయిపోయేసరికి రాత్రి రెండుగంట లయింది తిరిగి నాగరత్నంతో కొంచెంసేపు మాట్లాడాను నా నటన ఎలా ఉంది? అని ఆమె నన్నడగలేదు నాటకమయిన తరువాత కూడా రంగులు కడుక్కున్న తరువాత ఆమె ముఖం నిర్మలంగానే ఉంది

నా భుజంతట్టి దగ్గిరగా తీసుకొని ఆమె అంది

బాబూ! మేము రేపే వెళ్లిపోవాలి కాని పురజనుల కోరికమీద ఈ నాటకమే మరో రెండుసార్లాడతాం మరి మూడు రోజుల తరువాత నాటకముంది ఆవేళ కూడా నువ్వురా! నేను ఎనిమిది గంటలకే వస్తాను మనిద్దరం చాలసేపు కబుర్లాడుకోవచ్చు

ఇల్లు చేరేసరికి కోళ్ళు కూస్తున్నాయి ఎర్రబారిన కళ్లతోనే పొద్దున్న స్కూలుకెళ్లాను నాకెవరి పాఠాలు చెవికెక్కడంలేదు నాగరత్నం ఆడినమాట పాడినపాట చదివిన పద్యం చెవుల్లో గింగురుమంటున్నాయి

(ఇంకా ఉంది)

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

వ్యవస్థ మారితేనే మనుగడ

“ఏమే ఎక్కడ చచ్చావు.... అప్పుడే నిద్ర... దిక్కుమాలినదానా...” అనే అరుపుతో తలపైకెత్తి చూచింది రంగి... చినిగిన లంగా... బొత్తాములులేక జారుతున్న జాకెట్టు... వీపుమీద... తొడలమీద ఎర్రగా తట్లుతేరిన దెబ్బలు... ఏడ్చి వుబ్బిన కండ్లు... ఇది రంగి స్వరూపం... అంట్లు తోముతూ చెయ్యిజారి పింగాణీ గిన్నె విరిగింది... మిన్నువిరిగి మీదపడింది పదేండ్ల రంగిమీద... "ఇంట్లో పనులన్నీ నేనే చూచుకుంటా... ఏదో చేతిక్రింద



అందివ్వడానికి...” అని పాతిక రూపాయలకు పెట్టుకున్న ఈ బిడ్డ నిజంగా దిక్కుమాలినదే... తండ్రి త్రాగుబోతు... సవతి తల్లి... రంగి బెడద తప్పుతే చాలు... పైగా జీతం వస్తుందనుకొనే ఈవిడ మనస్సు మమకారంలేని వారింట్లో ఊడిగానికి వుంచింది... ఎప్పుడూ దెబ్బలు అర్థాకలి తప్ప వేరే ఎరుగని రంగి మనస్సు కుత కుతలాడింది... తన వయస్సుదే రమ... యింటివారి పాప... యింకా రమకంటే తనే అందంగా వుంటుంది... కాని ఈ వ్యత్యాసం... తనలో తనకు అందనిది... కాని రంగిలో ఎవ్వరో" పారిపో... యిక్కడ వుండొద్దు...”అంటున్నారు... ... ఇటు యింటికి వెళ్ళలేక... ఈ యింట్లో వుండలేక ఆ లేత మనస్సు... ఈ జీవితాన్ని తట్టుకోలేక మెల్లిగా... ఎవ్వరూ చూడకుండా తలుపు తీసుకొని ఆ చీకట్లో తన చీకటి జీవితాన్ని లయకలుపుతూ బయట కాలు పెట్టింది... తనకే తెలియదు ఎక్కడికి వెళ్లాలో... ఎవ్వరో రంగిని రైలు ఎక్కించారు... తిండిపెట్టారు... అందల మెక్కినంత ఆనందించింది ఆ చిన్నారి... కాని జీవితంలో యింకా వూబిలోనికి దిగిపోతున్నానని తెలుసుకోలేదు... ... ఈనాడు యుక్త వయస్సులో చెరసాలలాంటి భవనంలో... ఒకరి ఆదేశం ప్రకారం నడుచుకుంటున్న రంగి వ్యభిచారిణి... దీనికి కారణం... మమతలులేని మానవులు... మానవత్వంలేని సంఘం... ఆడదంటే అలుసుగా చూచే మన ఆచార వ్యవహారాలు... ఆడదానికి కూడా ఒక మనస్సుందీ అని ఎరుగని మనలోని



రాక్షసత్వం... ఈ వ్యవస్థ మారుతేగాని వీరివి మనుగడలేని బ్రతుకులు......

డాక్టర్ జయా నాగరాజ
మానసికవేత్త ప్రభుత్వ మానసిక ఆరోగ్యశాల, విశాఖపట్నం.

* * *

తల్లిదండ్రుల ప్రవర్తనలో మార్పురావాలి

పసిపిల్లలు శైశవంనుండి కౌమారం దాటేదాకా అమాయకులు. మలినం లేని మాణిక్యాలు. ఎటు వీయ మంటే అటు వీచే చిరుగాలులు. 'నేటి బాలలే రేపటి పౌరులు' అని సగర్వంగా చాటి చెప్పుకునే మన భారతావనిలో అధికశాతం పిల్లలకు మనం మిగిల్చింది నిరక్షరాస్యత, ఆకలి తీరని కడుపులు. ఆప్యాయతకు నోచుకోని బ్రతుకులు.

ముక్కుపచ్చలారని పిల్లలు కర్మాగారాలలో కార్మికులుగా, జమీందారీ వ్యవస్థలలో వెట్టిచాకిరికి కట్టుబడిన బానిసలుగా కంటకప్రాయమైన జీవితం గడుపుచున్నారు. పల్లెలు, పట్నాలు అనే తేడా లేకుండా బాలలు నిరాదరణకు గురగు చున్నారు. కార్మికుల చట్టాలు, పంచవర్ష ప్రణాళికలు బాల కార్మికు లను, వెట్టిచాకిరిని నిషేధించాయి. కాని ఆచరణలో అది మృగ్యం. దీనికి పర్యవసానం పిల్లలు బడికి వెళ్లి విద్యాబుద్ధులు నేర్వవలసిన తరుణంలో తమను డబ్బుకమ్ముకున్న పెద్దల ప్రోద్బలముతో జమీందారీ వ్యవస్థకో, భూస్వామ్య వ్యవస్థకో బలి పశువు లవుతున్నారు. పిల్లల తల్లిదండ్రుల ప్రవర్తనలో మార్పు పిల్లల సమస్యలకు మొదటి పరిష్కారం. తమ చరిత్ర తమ పిల్లల పట్ల కూడా పునరావృతం కాకుండా చూడాలి. వారిలో విజ్ఞాన దీపిక వెలగనిదే బాలల దీనగాథల కంతం వుండదు. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, సేవా సమాజాలు వెలిశాయి. అందరి లక్ష్యం, ధ్యేయం ఒకటే కావున మొగ్గయినా విరియకముందే వసివాడే పసి మొగ్గలకు న్యాయం చేయాలంటే పిల్లల తల్లిదండ్రులలో జ్ఞానజ్యోతి



వెలిగించి, సామాజిక స్పృహ కలిగించాలి. అంతేకాదు పిల్లల సమస్యపై సమగ్రమైన సర్వేజరిపి వారిని అత్యాచారానికి గురి చేసిన వారికి తగు బుద్ధిచెప్పి పిల్లలకు న్యాయం చేకూర్చాలి. పిల్లలకై ప్రత్యేక న్యాయస్థానములు పెంపొందించిన వారి సమస్యలు సమయం మించి పోక ముందే పరిష్కరించుటకు వీలగుతుంది.

—శ్రీమతి సి. ఉమాదేవి, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు


రచన పంపిన వారి పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

....

పిన్‌కోడ్:



వెలిసిన దీపావళి

యస్. వెంకటేశ్వరరావు

"మల్లికా మల్లికా మంచం మీద పడుకొని సిగరెట్టు కాల్చుకొంటున్న మనోహర్ విసుగ్గా సిగిరెట్టు నుసిని యాష్ట్రేలో విదిలిస్తూ కేకలు పెడుతున్నాడు

పెరడులో అంట్లు తోముతున్న మల్లిక గబగబ చేతులు కడుగుకొని బెడ్‌రూం లోనికి వచ్చి ఏంటండి? అని అడిగింది

ఇంకా అంట్లు తోమడం అవలేదా? ఏమిటి అక్కడ నిద్రపోతున్నావా? మనోహర్ అరుపులకు నెమ్మదిగా అయిపోతుందండి ఐదు నిముషాలలో సంజాయిషీ ఇచ్చుకొంటున్నట్లు చెప్పింది మల్లిక

"వేగిరం తగలడు" మనోహర్

నీళ్ళతో తోమిన సామానులు కడుగుతున్న మల్లిక గుండెలు గుబగుబలాడు తున్నాయి ఈ రాత్రి ఏమి జరుగుతుందోనని మల్లిక మనోహర్‌ల వివాహం అయి ఒకటిన్నర సంవత్సరాలు అవుతుంది మల్లిక తండ్రి సత్యంగారు పోస్టు మాస్టరుగా పని చేస్తున్నారు పెళ్ళిలో మగపెళ్ళివారు అడిగినవన్నీ ఎలాగో కష్టపడి ఇవ్వగలిగారు పెళ్ళి అయిన మూడు నెలల వరకు మల్లిక మురిసి పోయింది ఎంత మంచివాడు తనభర్త అని తరువాత సోఫాకు మిక్సర్ కొరకు మనోహర్ బలవంతంపై తండ్రికి ఉత్తరం వ్రాసి వాటిని తెప్పించింది టేప్‌రికార్డరుకు ఉత్తరం వ్రాయమన్నపుడు మాత్రం మా నాన్న కొనలేరండి ఇప్పటికే చాలా అప్పులు చేసారు అని చెప్పింది కాని మనోహర్ రెండు రోజులు వాదించి మూడవ రోజు సిగిరెట్టుతో చురకలు అనే పాత టెక్నిక్కు వాడి మల్లికతో తనే దగ్గరుండి లెటరు వ్రాయించి టేప్‌రికార్డర్ సంపాదించాడు

అంట్లు కడుగుతుండే కాని మల్లిక కళ్ళముందు బి ఏ సెకండ్‌ఇయర్ చదువుతున్న చెల్లెలు రమ ఇంటర్ ఫస్ట్‌ఇయర్ చదువుతున్న తమ్ముడు రవి 7వ తరగతి చదువుతున్న తమ్ముడు చిన్నీ అప్పులు తీర్చడానికి సతమతమవుతున్న అమ్మానాన్నలు మెదులు తున్నారు

ఆ రోజు రాత్రి మనోహర్ ఎలాగయితేనేమి మల్లికచేత సత్యంగారికి దీపావళికి తాము వస్తున్నామని పండగ కట్నంగా టి వి ఏవిదంగానైనా ఇవ్వాలని రాయించాడు

* * *

రేపు దీపావళి అనగా ఈ రోజు సాయంత్రం కన్నవారింటికి వచ్చింది మల్లిక మనోహర్ వచ్చిన దగ్గరనుండి మొహం కందగడ్డలా పెట్టాడు ఏం బాబూ ప్రయాణం సుఖంగా జరిగిందా అని అడిగిన అత్తమామలకు ముక్తసరిగా ఆఁ ఆఁ అని సమాధానం చెప్పి లోనికి వెళ్ళి పోయాడు

వచ్చిన రెండు గంటలలోనే మల్లికకు ఇంటి పరిస్థితి అర్థమైంది తనకై చేసిన అప్పులు తీర్చడానికే నాన్న గిజగిజలాడి పోతున్నారని టి వి డబ్బులకు తండ్రి చాలా ప్రయత్నాలు చేశారని ఎక్కడా అప్పు పుట్టలేదని మరీ బావగారు పట్టుబడితే అమ్మ గాజులు అమ్మి డబ్బు ఇద్దామని అమ్మా నాన్నలు అనుకుంటున్నారని చెల్లెలు రమ తామిద్దరమే ఉన్నపుడు చెప్పింది అమ్మ కేకతో వంటలో సాయము చేయడానికి రమ వంటింట్లోనికి పరిగెత్తింది వంటింట్లో అమ్మ హడావిడిగా అల్లుడిగారికి భోజన ఏర్పాట్లు చేస్తున్నారు సత్యంగారు రవి 5 నిముషాలకు 5 నిముషాలకు వంటింట్లోకి వచ్చి ఇంకా ఏమైనా కావాలా? అని అడుగు తున్నారు టి వి కొనలేదని గ్రహించాడేమో మనోహర్ సాయంత్రం టిఫిన్ కూడా ముట్టలేదు అందుకే అందరూ గాబరా పడుతున్నారు

రాత్రి భోజనం కూడా మనోహర్ రుసరుసలాడు తునే ముగించాడు భోజనాల తరువాత సత్యంగారు మనోహర్ ముందు గదిలో మాట్లాడు తున్నారు మనోహర్ పొడిపొడిగా ఒకటి రెండు ముక్కలు మాట్లాడు తున్నారు సత్యంగారే అల్లుడికి ఏవేవో విషయాలు నోరు నెప్పి పెట్టేటట్లు చెప్తున్నారు

మనోహర్ సత్యంగార్ల భోజనం అయిపోయిన తరువాత మల్లిక రమ రవి భోజనం చేస్తున్నారు చిన్నతమ్ముడు చిన్నీ తండ్రి బావగారికి బాంబులు తారాజువ్వలు కొని తనకు సామానులు చాలా కొద్దిగా కొన్నారని ఏడుస్తూ పడుకొంటే మల్లికే బుజ్జగించి భోజనం చేయించింది భోజనాల దగ్గర సావిత్రమ్మగారే ముందు టి వి విషయం ఎత్తారు

ఏమే మల్లికా, మీ ఆయన టి వి రేపు దీపావళికి కావాలని అంటున్నాడా?

అవునని కాని, కాదని కాని అనకుండా అన్నంలో తనకు మాత్రం ఉంచిన మజ్జిగ కలుపుకుంటోంది సావిత్రమ్మగారే మళ్ళీ క్రిందటిసారి నాన్న తీసిన బట్టలు అల్లుడుకి నచ్చలేదన్నావని ఈసారి బట్టలకు అల్లుడికి 400 రూపాయలు ఇద్దామని నాన్న అన్నారు నీకు నేనే ఒక చీర 200 రూపాయలకు అప్పారావు కొట్లో తీసాను

నాన్న టి వి డబ్బులకు తెలిసినంత వరకు అడిగారు కాని వేలకు వేలు ఎవరిస్తారు నా గాజులు మూడు వేలకు అమ్మి మిగిలింది ఇంటిమీద తెద్దామను కుంటున్నాం అల్లుడు మరీ పట్టుబడితే ఏమి చేస్తాం చెప్పు

ఇంతలో సత్యంగారు వచ్చి, అల్లుడు పడుకుంటానని అంటే పరుపుమీద దుప్పటిపరిచి ఫేన్ పెట్టాను రవీ గ్లాసుతో నీరు పెట్టు తరువాత సత్యంగారు అడిగినప్పుడు కూడా మల్లిక ఏమో నాన్నా నాకు ఏమీ తెలీదు అని చెప్పి ఊరుకొన్నది తల్లి దండ్రుల పరిస్థితి చూసిన తరువాత ఆమెకు ఏమీ చెప్పాలనిపించలేదు

* * * * * * * *

రావలసిన దీపావళి రానే వచ్చింది బిక్కు బిక్కుమనే గుండెలతో ఇంటిల్లిపాదీ తిరుగు తున్నారు రాత్రి సరిగా భోజనం చేయక ఏమో మనోహర్ సుష్టుగా టిఫిన్ తొమ్మిదింటికి తిని, రవి ఫ్రెండ్ ఇంటి నుండి తెచ్చిన నవల మంచంపై పడుకొని చదువు కొంటున్నాడు ఏ భయం లేనిది మల్లిక చిన్నీలకే ఇదే సరియైన సమయమను కొన్నారేమో సత్యంగారు నెమ్మదిగా అల్లుడిని సమీపించి

"మనోహరూ"

పుస్తకంలోంచి తల త్రిప్పి సత్యంగారి వైపు ఒక క్షణం చూసి బద్ధకంగా లుంగీ సర్దుకొని లేచి కూర్చున్నాడు మనోహర్ ఏమిటన్నట్లు మొహం పెట్టి

గది బయట సావిత్రమ్మగారు రవి రమ ఉత్కంఠతో చెవులు రిక్కించి ఉన్నారు మల్లిక కూడా అక్కడే నిలబడి ఉంది

సత్యంగారు బలవంతంగా నవ్వు మొహానికి పులుముకొని మేము క్రితం తీసిన బట్టలు నీకు నచ్చలేదట కదా! అందుకే ఈసారి డబ్బే ఇమ్మని మీ అత్తయ్య చెప్పింది అని చెప్పి జేబులోంచి 400 రూపాయలు తీసి మనోహర్ వైపు చేయి జాపారు తీసుకోవలసినదిగా సత్యంగారి గుండె కూడా బితుకు బితుకు మంటున్నది అల్లుడు ఏమంటాడో అని

డబ్బు వైపు నిర్లక్ష్యంగా చూసి, విసుగ్గా గొంతుపెట్టి ఇపుడు బట్ట లెవరికి కావాలి? కావలసినన్ని ఉన్నాయి ఆ ఇచ్చే డబ్బేదో టి వి కి సరిపోయేటట్లు ఇవ్వండి డబ్బు తీసుకోకుండా నిర్మొహమాటంగా చెప్పేశాడు మనోహర్

చాచిన చేతిని నెమ్మదిగా క్రిందికి దించిన సత్యంగారికి ఒక నిముషం ఏమి మాట్లాడాలో తెలియ లేదు తరువాత డబ్బు అనుకొన్న సమయానికి అందలేదు అందిన వెంటనే పంపిస్తాను గది బయటనున్న సావిత్రమ్మగారు భుజం చుట్టూ పైట కప్పుకొని గుమ్మం వద్దకు వచ్చి నచ్చ చెప్పే ధోరణిలో డబ్బు అనుకున్నట్లు అందలేదు బాబూ! అంతకీ కాకపోతే ఇల్లు తాకట్టు పెట్టయినా డబ్బు పంపిస్తాం నా మాట నమ్ము బాబూ! కాదనకుండా ఆ డబ్బు తీసుకో నాయనా! బయస్సురాలైన సావిత్రమ్మగారు చెప్పిన మాటలు విన్న తరువాత

"మీరు ఏమిటి చేస్తారో ఏమో, నా కనవసరం డబ్బు అందినపుడే డబ్బిచ్చి మీ అమ్మాయిని పంపించండి అంతవరకూ ఇక్కడే ఉంటుంది" కర్ర విరిచినట్లు చెప్పి మొహం అసహ్యపడుతున్నట్లు పెట్టి 400 రూపాయలకు చేయి చాపాడు, మనోహర్ ఏమి అంటే ఏమి అవుతుందో నని, సత్యంగారు డబ్బు ఇవ్వడానికి చేయి ఎత్తారు ఇంతలో నాన్నా ! అన్న మల్లిక కేకకు ఆశ్చర్యంగా డబ్బు ఇవ్వబోతున్న సత్యంగారు, తీసుకోబోతున్న మనోహర్ తలలు త్రిప్పి చూశారు మల్లిక నిదానంగా వచ్చి సత్యంగారి చేతిలో 400 రూ లు తీసుకొంది తరువాత మనోహర్ వైపు తిరిగి, టి ఎ కి డబ్బు తీసుకొనేటపుడు మళ్ళీ ఈ 400 రూపాయలు ఎందుకండి?" స్పష్టంగా పలుకుతున్న మల్లికను చూసి ఆశ్చర్యపోతూ మల్లికా! అని సత్యంగారు సావిత్రమ్మలు మందలించే ధోరణిలో

వారి మాటలు వినపడనట్లు మనోహర్ వైపు చూస్తుంది ఆమె ధోరణికి మండిపోతున్న మనోహర్, నువ్వు నోర్ముయ్ అని మాత్రం అనగలిగారు

మల్లిక నెమ్మదిగానైనా స్పష్టంగా చూడండి రమ పెళ్ళి చేయాలి రవి, చిన్నీల చదువు లున్నాయి నాన్నకి ఇప్పటికే ఊరినిండా అప్పులున్నాయి ఇంకా మనకి టి ఏ లు ఫ్రిజ్‌లు కొనలేరు నాన్న ఊరిలో తలెత్తుకు తిరగలేక పోతున్నారు అప్పులవాళ్ళ వలన"

మనోహర్ మరింత రెచ్చిపోతూ వాళ్ళు ఎలా చస్తే నాకేం? నాకు టి ఎ ఇవ్వకపోతే అయినా నీకు మధ్యన బాధెందుకు" తర్జని వేలెత్తి మాట్లాడుతున్న మనోహర్‌ని చూస్తుంటే మల్లికకు ఒళ్ళంతా కారం పూసుకొన్నట్లయింది ఇక కోపం పట్టలేక–

రాస్కెల్ నాకెందుకా? నీకు ఇవాళ టి ఏ రేపు ఫ్రిజ్ ఇవ్వడానికి ఉన్న ఇల్లు గట్రా అమ్మేసి రోడ్డు పైన ముష్టెత్తుకుంటే నాకు కాకుండా ఇంకెవరికి కావాలి నీలాగ నా సుఖం కోసం ఇంతవరకు నన్ను హింసించిన అమ్మానాన్నలను ముష్టెత్తుకోనీయను

ఏంటన్నావే 'కోపంతో ఊగిపోతూ మల్లికను కొట్టడానికి అన్నట్లు దగ్గరకు వచ్చిన మనోహర్ ఊహించని విధంగా మల్లిక అతని బనియన్



గట్టిగా ఒక చేత్తో పట్టుకుని రెండో చేత్తో ఆ చెంపా ఈ చెంపా ఎడాపెడా కొట్టి ఇంకను ఓర్చుకోలేక రెండు చేతులు గుండెలపై వేసి బలం అంతా ఉపయోగించి వెనక్కి త్రోసింది ఏమి జరుగుతుందో తెలీక నిలబడిపోయిన మనోహర్ ఆ త్రోపుకు మనిషి మొత్తం చెట్టులా వెనక్కిపడిపోయాడు

ధన్

వెనుకనున్న టేబిల్ కొనకు తల వెనుక భాగం ఏసురుగా తగిలింది తల దిమ్మెత్తిపోయిన మనోహర్ అలా నేలపై చతికిలబడిపోయాడు అంతవరకు సినిమా చూస్తున్నట్టు అచేతనంగా ఉండిపోయిన సత్యంగారు మల్లిక జబ్బ పట్టుకుని "మల్లికా మల్లికా ఏమిటది?" అని గాబరాగా అడుగుతున్నారు

అంతవరకూ బిగపట్టుకుని ఉన్న దుఃఖం ఒకసారి బ్రద్దలై కళ్లనుండి జలజల కన్నీరు రూపంలో కరిగిపోతున్నది మల్లికకు వణికేపెదవులతో –

"చూడు నాన్నా వీడు టేప్‌రికార్డరు టి వి ల కొరకు రాక్షసుడులా సిగిరెట్టుతో కాల్చాడు టి వి లేకుండా ఇంటికి వస్తే తగలబెడతాడట' కోపం బాధ సంస్కారం అనే ముసుగును బ్రద్దలు చేసాయి

అప్పటికే నోట్లో కొంగు పెట్టుకొని ఏడుస్తున్న సావిత్రమ్మగారు బొంగురు పోయిన గొంతుకతో ఏమిటే మల్లికా దీపావళి రోజున ఇది" సావిత్రమ్మగారి మాటలు వింటూనే తోక త్రొక్కిన త్రాచులా వెనక్కి తిరిగి–

దీపావళి అంటే ఏమిటమ్మా? నరకాసురుడు చచ్చిన రోజు అసలు నరకాసురుడు అంటే వేలెత్తి మనోహర్ వైపు చూపిస్తూ ఇదిగో డబ్బు కోసం మనలాంటివాళ్ల రక్తం త్రాగే వీడిలాంటి పశువులకు గురు ప్రతి మాటా నొక్కి పలుకుతున్న మల్లిక వైపు రవి రమలు సాదు జంతువులా ఉండే మా అక్కేనా ఇది? అని ఆశ్చర్యంగా చూస్తున్నారు.

'ఒరే ! రేపే నువ్వు సిగిరెట్టుతో తొడలపైనా వీపు పైనా చేసిన పుళ్లు పోలీసుస్టేషన్‌లో చూపెడతా

నిజమైన దీపావళి

నిన్ను కోర్టుకీడ్చి జైల్లో త్రోయిస్తారా? నీ ఆస్తిలో సగం వాటా సంపాదించకపోతే నా పేరు మల్లికేకాదు నిన్ను నిన్ను మళ్లీ తన్నడానికి అన్నట్టు వెళ్తున్న మల్లికను సత్యంగారు కష్టంమీద ఆపగలిగారు

సావిత్రమ్మగారు పైకే ఏడుస్తూ "ఏమండీ! ఏమిటలా దిష్టి బొమ్మలా అలా చూస్తారు? దీని బ్రతుకిలా ఎందుకు చేశావురా దేవుడా!" దుఃఖం ఉప్పెనలా వస్తుంటే మరి మాట్లాడలేకపోయారు అప్పటికి మల్లిక కొంత సర్దుకొన్నది

"నీకెందుకమ్మా భయం నేను బి ఏ చదువుకున్నాను నా తిండికి, బట్టకు సరిపో యే ఉద్యోగం ఎవరి కాళ్లయినా పట్టుకుని అయినా సంపాదించవచ్చును ఇక పెళ్లంటావా? ఇదిగో ఏదో సుఖపడతానని మీ తలకు మించినదైనా ఈ సంబంధం చేశారు నాకు ఇపుడు పెళ్లి మీద విరక్తి వచ్చింది అయినా తరువాత నా విషయం చూసుకోవచ్చును రమ పెళ్లికి నా జీతం నాన్న జీతం నా నగలు అమ్మగా వచ్చిన డబ్బుతో మంచి మనసున్న మనిషితో జరిగిపోతుంది అలాంటి వాళ్లు ఇంకా ఈ దేశంలో మిగిలి ఉన్నారు "

కోపంగా కొళ్ళేనికి తగిలించి ఉన్న పేంట్ షర్ట్ వేసుకోబోతున్న మనోహర్‌తో మల్లిక ఆ పేంటు షర్టు మా నాన్న ఇచ్చినవి అవి అక్కడపెట్టు ఎవడైనా నీలాగ దుక్కలా ఉన్న ముష్టి వెదవకు ఇచ్చేస్తా

మనోహర్ గ్రుడ్లప్పగించి నేను సిగిరెట్టుతో కాలిస్తే వద్దని చేతులెత్తే మల్లికేనా అని చూస్తున్నాడు

రవీ '"గది బయట ఉండి చూస్తున్న రవి అక్క పిలుపుకు జంకుతూనే వచ్చి ఏమిటన్నట్టు చూస్తున్నాడు నా సూట్‌కేస్ తే మల్లిక చెప్పిన వెంటనే ఒక్క నిముషంలో మల్లిక మనోహర్‌ల బట్టలున్న సూట్‌కేస్ తెచ్చాడు మల్లిక అందులో ఉన్న బట్టలలో తన తండ్రి మనోహర్‌కు తనకు తీసిన బట్టలన్నీ తీసి -ఒక ప్రక్కన పెట్టింది టేబిల్‌పైన ఉన్న ఉంగరం వాచీ మూలగానున్న బూట్లు కూడా తెచ్చి ఆ బట్టల దగ్గర పెట్టి మనోహర్ వైపు చూస్తూ ఇవి మా నాన్న ఇచ్చినవి అదిగో ఆ సూట్‌కేస్‌లో నీ వస్తువులన్నీ ఉన్నాయి ముందు నువ్వు ఇక్కడ నుండి వెళ్లు మరల ఏదో జ్ఞాపకం వచ్చినదానిలా సూట్‌కేస్ తెరచి అందులోనున్న అతని వస్తువులన్నీ తీసి ఈ సూట్‌కేస్ కూడా మా నాన్న ఇచ్చిందే అని చెప్పి వాటిని అతడివైపు కోపంగా విసిరింది యూ గెటవుట్

సాయంత్రం రవి చిన్నీ రమలతో పాటు నవ్వుతూ ఉదయం ఏమీ జరగనట్టు మతాబులు కాలుస్తున్న మల్లికను చూస్తున్న సత్యం సావిత్రమ్మగార్ల హృదయాల నుండి మల్లిక చేసినది సరి అయినదా? కాదా? అనే సందేహం తొలగిపోయింది ఇద్దరూ తృప్తిగా మల్లికా ఇదేనమ్మా నిజమైన దీపావళి అనుకుంటున్నారు □

మారణ హోమం

పెరుగుతున్న హింసా ప్రవృత్తి
లుప్తమౌతున్న మానవతా దృష్టి
క్షుద్ర రాజకీయ కుటిల తంత్రం
స్వార్థ పూరిత నాయక వర్గం
దేశాన్ని ప్రేతధూమ ధూసరితం చేస్తున్నాయి
వేదభూమిని మరు భూమిగా మారుస్తున్నాయి

పక్షి కోసం తొడ కోసిచ్చిన
శిబిరాజు పుట్టిన దేశంలో
పక్కవాడి మెడ కోయడానికి
వెనుకాడని కిరాతకులు


పరుల కోసం ప్రాణాలిచ్చిన
పుణ్యమూర్తుల నేలలో
ప్రాణాలు తీయడాన్ని కళగా
అభ్యసించే వారు ఉద్భవిస్తున్నారు


పరోపకారమే పరమ ధర్మమని
ఉపదేశించిన సంస్కృతిలో
జీవకారుణ్యమే ఊపిరిగా
జీవించిన ఆర్ష భూమిలో

కక్షలూ కార్పణ్యాలూ
సామూహిక హత్యలూ దౌర్జన్యాలూ
విశృంఖల అరాచకత్వం
హద్దు లెరుగని అమానుషత్వం

కవోష్ణ రుధిరంలో నిత్యం స్నానమాడుతున్న
ఈ దేశం
చితాగ్నితో శరీరాన్ని ఆర్చుకుంటోంది
రావణ కాష్ఠంలా రాజుకునే ప్రేత ధూమాన్ని
సాంబ్రాణి పొగగా వాడుకుంటోంది

-క్రొవ్విడి సూర్యనాగ శమంతకమణి





జీవం ఉట్టిపడేలా
చేసే లిరిల్
తాజాదనం.
లిరిల్. ఇప్పుడు హాయిని గొల్పే,
విరిచి విరిసే కొత్త పరిమళంతో. చురుకుదనంతో,
పులకరింపచేస్తూ, మరింత ఉత్సాహాన్నిస్తూ....
రండి, లిరిల్ తాజాదనపు ప్రత్యేక అనుభూతిని అందుకోండి.
లిరిల్. నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో.
కొత్త
లిరిల్
తాజాదనపు సబ్బు
ఇది తాజాదనపు సరికొత్త అనుభూతి!
NEW
Liril
THE FRESHNESS SOAP
Liril
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత



ధనుర్మాసపు రోజులు. ప్రకృతి కన్య మంచు దుప్పటి కప్పుకుని ఉంది.

ఆ మంచు తెరల్ని చీల్చుకుంటూ తన పసిడి కిరణాలను భూమి మీదకు వసంతంలా జల్లాలని తహ తహలాడుతున్నాడు ఉదయభానుడు.

చేతిలో పూల సజ్జతో బయటికి వచ్చిన మాలతీదేవి ఆ ప్రకృతి సౌందర్యాల్ని తిలకిస్తూ తన్మయత్వంతో కొద్ది సేపు అలాగే నిలబడి పోయింది.



ప్రతీ రోజూ ఉషోదయాత్పూర్వమే తలారా స్నానం చేసి, ఆ సమయానికి తోటలో తిరుగుతూ పూలు కొయ్యడం ఆమె దిన చర్యలో ముఖ్యమైన అంశం

జుట్టు వీపు మీదికి వచ్చేటట్లు జారుముడి వేసుకుంది ఎర్రటి జరీ అంచు ఉన్న తెలుపు పట్టు చీర, తెల్లటి జాకెట్టు వేసుకుంది రెండు చేతులకీ మూడేసి బంగారపు గాజులున్నాయి మెడలో మూడు పేటల చంద్రహారపు గొలుసు ఉంది సింధూర రహితంగా ఉన్న ఆమె పాలభాగం కళావిహీనంగా ఉంది ఎన్నో వ్యధలకి నిలయాల్లా ఉన్న ఆమె కళ్ళు ఇహలోకంతో పనిలేనట్లు, ఏదో అన్వేషిస్తున్నట్లు ఎటో చూస్తున్నాయి. ముఖం నిశ్చలంగా, నిర్మలంగా ఉంది. ఆవిడ వయస్సు నలభై దాటినా ముప్పై ఏళ్ళ యువతిలా ఉంటుంది.

పక్షుల కిలకిలా రావాలతో ఆలోచనల నుంచి తేరుకుని ముందుకి కదిలింది. మెత్తని పచ్చిక మీద ముత్యాల్లా మెరుస్తున్న మంచు బిందువులు అడుగు తీసి అడుగువేస్తుంటే పాదాల్ని తడుపుతున్నాయి

తోటలోని చెట్లన్నీ విరగబూసి పూల పందిరిలా భావింప చేస్తోంది.


మాలతీదేవి చెయ్యి చాపి ఎర్రగులాబీని తాకగానే రేకులని అంటి పెట్టుకుని ఉన్న మంచు ముత్యాలు జలజలా రాలాయి అప్పుడే కళ్ళు తెరచుకున్న పసిపాపలా ఉన్న ఆ అరవిరిసిన గులాబీని తెంచడానికి మనస్కరించక చెయ్యి వెనక్కి తీసుకుంది

పువ్వెందుకు తీగపై పుడుతుంది? జడలోనో గుడిలోనో నిలవాలని" అన్న కవివాక్కు గుర్తొచ్చి నీకు భగవంతుని అనుగ్రహం కలిగింది తల్లీ" అనుకుంటూ ఆ పువ్వుని సున్నితంగా తెంపి సజ్జలో పదిలంగా ఉంచింది. అన్ని రకాలు తలో నాలుగు పూలు తెంపుకుని జాగ్రత్తగా నేల మీది గడ్డి నలిగి పోతుందేమో అన్నట్లుగా తేల్చి తేల్చి అడుగులు వేస్తూ లోపలికి నడిచింది మాలతీదేవి

"గుడ్‌మార్నింగ్ మమ్మీ! ఐదు నిముషాల్లో వచ్చేస్తాను" అంటూ బాత్‌రూమ్‌లోకి పరుగెత్తిన చిన్న కూతురు ప్రఫుల్లని చూసి చిన్నగా నవ్వుకుంటూ దేవుని గదిలో అడుగు పెట్టింది.

సుస్నాతయ్యైన ప్రత్యూష, తొలినాటి పూజా పుష్పాలను తీసివేసి, దేవుని

క్వార్ట్జ్ వాచెస్, క్లాక్స్ మరియు టైమ్ పీసెస్



భారత దేశపు అత్యంత పలుచనైన క్వార్ట్స్ నిశ్చిత సమయ
అనలాగ్ వాచ్‌లు. క్వార్ట్స్‌లోనే ఇతర మోడల్‌లు మరియు
కీ ఇచ్చే వాచ్‌లు స్త్రీలకు మరియు పురుషులకు గూడ.
అంతేగాకుండ గోడలపై అలంకరణకు మరియు టేబిల్‌పై
అలంకరణకు విస్తృత శ్రేణిలో లభించే అందాలు బైఫోర.
మునుపెన్నడూ లభించేవి కావు మీ కిటువంటి మంచి సమయాలు.

బైఫోర వాచ్‌లు (పశ్చిమ జర్మని బైఫోర ఉహ్రెన్ జి.ఎం.బి.హెచ. సహకారంతోను), బైఫోర ఇతర
గడియారాలు (జపాన్ దేశపు టోక్యో టోకియ్ కం. లిమిటెడ్) సహకారంతోను తయారు చేయబడుచున్నవి.
బైఫోర వాచ్ కంపెని లిమిటెడ్, నెం. 29, 7వ క్రాస్, వసంతనగర్, బెంగుళూరు-560 052.

ప్రత్యూష పవనాలు

ముందు శుభ్రం చేసి దీపాలు వెలిగించి పూజకు అన్నీ సిద్ధం చేసింది

ఈ పూలు ఆ ఫోటో లన్నిటికీ పెట్టి అలంకరించమ్మా పూలసజ్జ కూతురికిచ్చి తను కళ్ళు మూసుకుని ధ్యాన నిమగ్నురాలైంది మాలతీదేవి

ప్రత్యూష పూజ ముగించి హారతి ఇస్తూ గంట గణగణా మోగించడంతో స్వప్నావిష్కురాలిలా కళ్ళు తెరిచింది మాలతీదేవి హారతిని కళ్ళ కద్దుకుని కూతుళ్ళిద్దరికీ తీర్థ ప్రసాదాలు ఇచ్చింది

సారీ అత్తయ్యా! తొందరగా మెలకువ రాలేదు అంటూ హడావిడిగా లోపలికొచ్చింది కోడలు వత్సల

పరవాలేదమ్మా అని వత్సల దేవునికి దణ్ణం పెట్టుకుని హారతి కళ్ళకద్దుకునే వరకూ నిలబడి తీర్థ ప్రసాదాలు ఇచ్చింది

అబ్బాయి ఇంకా లేవలేదామ్మా?

లేదత్తయ్యా రాత్రి ఇంటికి వచ్చేసరికి లేటు అయిందిగా బద్ధకంగా ఉందని మళ్ళీ పడుకున్నారు

నువ్వూ అంతర్రాత్రి వరకూ మేలుకుని కూర్చున్నట్టున్నావు కళ్ళు ఇంకా ఎర్రగా ఉన్నాయి ప్రేమగా కోడలి తల నిమిరింది మాలతీదేవి

ఆవిడగారొక్కతేకాదు అన్నయ్య వచ్చేవరకు నేను అక్క కూడా మెలకువగానే ఉన్నాము అంది ప్రఫుల్ల బుంగమూతి పెట్టి

ఆ విషయం తెలియకపోవడానికి అత్తయ్య మాత్రం మెలకువగా లేరేమిటి? కాకపోతే నేనంటే కాస్త అభిమానం ఎక్కువ అత్తయ్యకి అంది వత్సల ప్రఫుల్లని కవ్విస్తూ

అవును నేడో రేపో మనవడ్నో మనవరాల్నో కని ఇవ్వబోతున్నావాయె ఉండదూ మరి! అంది ప్రత్యూష నవ్వుతూ

చాల్లేండర్రా ఇంక పదండి టిఫిన్ తిందురుగాని అంది మాలతీదేవి వారి వాదన విని నవ్వుకుంటూ బయటికి నడుస్తూ

అమ్మా! అన్నయ్యని లేవనీ తొందరేంలేదు అంది ప్రత్యూష

ఏమ్మా నీ కాకలెయ్యడంలేదేమోగానీ నా కడుపులో ఎలుకలు డిస్కో డాన్సు చేస్తున్నాయి అని ప్రత్యూషని కోపంగా చూసి వదినా! వెళ్ళి నీ పతిదేవుణ్ణి లేపి త్వరగా రమ్మను తల్లీ అంది బ్రతిమాలుతున్న ధోరణిలో ప్రఫుల్ల

నాకోసమే ఎదురు చూస్తున్నారా? అంటూ రెండేసిమెట్లు ఒక్కంగలో దిగుతూ డైనింగ్ టేబులు దగ్గరకి వచ్చాడు ప్రహ్లాద్

ఏరా నాన్నా నిద్రబద్ధకం తీరిందా? ప్రేమగా అడిగింది మాలతీదేవి

బద్ధకం లేదమ్మా రాత్రి వచ్చేసరికి పొద్దుపోయిందిగా కళ్ళు మంటలుగా ఉంటేను పడుకుండిపోయాను అంటూ తల్లి ఇచ్చినప్రసాదం అందుకుని కళ్ళకద్దుకుని నోట్లో వేసుకుని టిఫిను ప్లేటు ముందుకి లాక్కున్నాడు

ఈ మధ్య రోజూ అలా పొద్దు పోయాక వస్తున్నావు నీ ఆరోగ్యం పాడవుతుంది రోజూ అలా నిద్రలేకుండా తిరిగితే అమ్మాయి అసలే ఎట్టి మనిషికూడాకాదు నీ గురించి అదీ నిద్ర మానుకుని కూర్చుంటోంది పిచ్చిపిల్ల

తొందరగా ఇంటికి రావాలని ఎంత ప్రయత్నిస్తున్నా వీలుకుదరడం లేదమ్మా ఇవాళ నుంచీ కాస్త పెందరాళే రావడానికి ప్రయత్నిస్తాన్లే అయినా బయటి కెళ్ళిన మగవాడికోసం ఇంట్లో మీరూ నిద్రాహారాలు మానేసుకుని కూర్చుంటే ఎలా? మీ టైముకి మీరు తినేసి పడుకోవడమే అన్నీ టేబులు మీదె ఉంటాయిగా నేను పెట్టుకుని తినలేనా? అన్నాడు ప్రహ్లాద్ ఇడ్లీకి కారప్పొడి జతచేసి నోట్లో పెట్టుకుంటూ

బాగుందిరా అన్నయ్యా ఇల్లన్నాక ఒకళ్ళంటే ఒకళ్ళకి ప్రేమ అభిమానం ఉండాలి ఎవరిష్టం వచ్చినప్పుడు వాళ్ళు వస్తూ ఎవరిష్టం వచ్చినప్పుడు వాళ్ళు పెట్టుకుతింటూంటే అది ఇల్లు అవదు దర్మసత్రం అవుతుంది మనకి జ్ఞానం వచ్చినప్పటి నుంచీ ఎప్పుడైనా ఒక్కళ్ళం డైనింగ్ టేబులు దగ్గర కూర్చుని తిన్నామా? అంది ప్రత్యూష

అది నిజమే ననుకో సర్లే వత్సలా! నువ్వు త్వరగా రెడీ అయివస్తే నిన్ను నర్సింగ్‌హోమ్ దగ్గర డ్రాప్‌చేసి నేను కంపెనీకి వెడతాను చిన్నీ! మున్నీ! మీరిద్దరూ ఆటోలో కాలేజీకి వెళ్ళండి ఇవాళ డ్రైవరు రానన్నాడు నేప్‌కిన్‌తో చేతులు తుడుచుకుని తల్లి ఇచ్చిన కాఫీ కప్పు అందుకున్నాడు ప్రహ్లాద్

ఒరే అన్నయ్యా! అక్కని యూనివర్సిటీ దగ్గర డ్రాప్‌చేసి నేను కాలేజీకి మనకార్లో వెడతాన్రా అంది ప్రఫుల్ల ఉత్సాహంగా

వద్దమ్మా ఈ సమయంలో రోడ్లన్నీ మహారద్దీగా ఉంటాయి నువ్వసలే దుడుకు పిల్లవి ఒకటే హడావిడి తప్ప వెనకా ముందూ చూసుకోవు ఆటోలో వెళ్ళండి ఈ పూటకి" అంది మాలతీదేవి వారింపుగా

లేదమ్మా స్లోగానే డ్రైవ్ చేస్తానుగా అన్నయ్యా! నువ్వయినా చెప్పరా అమ్మకి వదిన్ని నువ్వు డ్రాప్‌చెయ్యి అక్కని నేను డ్రాప్ చేస్తాను అన్నయ్యా! ప్లీజ్‌రా అంటూ బ్రతిమాలడం మొదలుపెట్టింది

సర్లే వెళ్ళు కానీ జాగ్రత్త! అంటూ బయటికి నడిచాడు ఈలోగా డ్రెసింగ్ ముగించుకుని వచ్చిన వత్సల అత్తయ్యా! నేనలా నర్సింగ్‌హోమ్‌కి వెళ్ళొస్తాను చిన్నీ! మున్నీ! బై! చెయ్యూపి వెళ్ళి భర్త పక్కన కార్లో కూర్చుంది

అక్కా! తొందరగా పదవే దార్లో ఒక ఫ్రెండుని కూడా పికప్ చేసుకోవాలి టైమైపోతోంది ప్రత్యూషని హడావిడి పెట్టేస్తూ తను హడావిడి పడిపోతోంది ప్రఫుల్ల

ఏమిటే నీ హడావిడీ నువ్వూను నన్నసలు చీర కట్టుకోనిస్తావా? లేదా? అమ్మకి చెప్తానుండు నిన్నసలు కారు ముట్టుకోనివ్వద్దని అంది ప్రత్యూష నవ్వుతూ

నీకో దణ్ణం పెడతానుగానీ ఆ మాట అనకే అక్కా! అమ్మకి అసలే భయం ఎక్కువ నువ్వు సపోర్టు చేశావంటే ససేమిరా కార్లో వెళ్ళడానికి వీల్లేదంటుంది ఇప్పుడు నన్ను సపోర్టు చెయ్యడానికి అన్నయ్య లేడుకూడాను


అమ్మకి భయంకాదే మన మీద ప్రేమ ఎక్కువ నువ్వసలే తుందురుబుచ్చివి ఏ యాక్సిడెంట్ అయినా అయితే నువ్వు ఎ గొడవల్లో ఇరుక్కుంటావోనని అమ్మ బెంగ నిజం చెప్పొద్దూ! నాకూ ఆ భయం ఉందనుకో కానీ పాపం! పసదానివి సర్దాపడుతున్నావని అన్నయ్య సరే అంటే చూస్తూ ఊరుకున్నాను

మంచి పని చేశావు అందుకే నువ్వంటే నాకు ఇష్టం ప్రత్యూష చెక్కిలి చిదిమి ముద్దు పెట్టుకుని ఆ! పద పద హేండ్‌బేగ్ అందుకుని బయటికి నడుస్తూ అమ్మా! మేం కాలేజీ కెడుతున్నాం అంటూ వెళ్ళి కారెక్కి డ్రైవింగ్ సీటులో కూర్చుంది ప్రఫుల్ల

"అమ్మా! ఒక్కదానివీ ఉంటావు జాగ్రత్తగా తలుపులేసుకో అన్న ప్రత్యూష మాటలకి పని మనిషి వంట మనిషీ లేరుటే! అయినా నాకేం భయం? మీరు జాగ్రత్తగా వెళ్ళిరండి అమ్మాయ్! మెల్లగా నడుపమ్మా హెచ్చరించింది మాలతీదేవి తలూపి కారు స్టార్ట్ చేసింది ప్రఫుల్ల

* * * * * *

ప్రహ్లాద్ ప్రత్యూష ప్రఫుల్ల ముగ్గురూ మాలతీదేవి సంతానం ఆమె ఒర



ప్రత్యూష పవనాలు

వేణుగోపాలరావు పిల్లలు చిన్నవాళ్ళుగా ఉండగానే యాక్సిడెంట్‌లో మరణించారు అప్పటి నుంచీ పిల్లలకోసం తనకి తాను ధైర్యం చెప్పుకుని తండ్రి సహాయంతో మాలతీ ఆటో మొబైల్స్ కంపెనీ బాధ్యతని నిర్వర్తించుతూ ప్రహ్లాద్ ఇంజనీరింగ్ పూర్తి చేశాక ఆ బాధ్యతని అతనికి అప్పగించి తను హాయిగా ఊపిరి పీల్చుకుంది మాలతీదేవి ●

చిన్నతనంలోనే తండ్రి పోవడంవల్ల అనుక్షణం తల్లిని వెన్నంటి ఉండే పిల్లలకి కష్ట సుఖాలు అర్థం చేసుకుంటూ మంచి చెడ్డలు ఆలోచించగల విచక్షణా జ్ఞానం అతి పిన్న వయసులోనే అలవడింది ఆ తల్లి పెంపకంలో సుశిక్షితులైన యువతగా రూపుదిద్దుకున్నారు ముగ్గురూ

ఏ విషయంలోనూ పిల్లల్ని నిర్బంధించడంగానీ దండించడంగానీ మొదటినుంచీ అలవాటులేదు మాలతీదేవికి కష్టసుఖాలు అర్థమయ్యేలా వారికి వివరించడం నిర్ణయాన్ని వారికే వదిలివేయడం తప్ప తల్లి మనసెరిగి ప్రవర్తిస్తూ పెరిగిపెద్దవాళ్ళయ్యారు పిల్లలు ముగ్గురూ

* * * * * * * * * * *

ఏన్నీ! స్లో చెయ్యి ఇలా స్పీడుగా డ్రైవ్ చేశావంటే ఇంటికెళ్ళాక అమ్మకి చెప్తాను చెల్లెలి భుజం గట్టిగా పట్టుకుని అంది ప్రత్యూష కోపంగా

కిలకిలా నవ్వి ఇవాళొక్క రోజేకదే రేపు మళ్ళీ ఆ కరీం వచ్చేస్తే నాకు డ్రైవ్ చేసే ఛాన్సుండదు ప్లీజ్! అలా కోపంగా చూడకే అక్కా అంది బుంగమూతి పెట్టి •

చెల్లెలు అలా బుంగమూతి పెడితే మరింత ముద్దుగా కన్పిస్తుంది చెల్లెలు ప్రత్యూషకళ్ళకి

సర్లే! మెల్లగా డ్రైవ్ చెయ్యి అదిగో అక్కడ డ్రైనేజీలైను జామయినట్లుంది నీళ్ళు పైకి పొర్లుతూ రోడ్డుని ముంచేస్తున్నాయి అంది

చచ! వెధవకంపు త్వరగా పోతేనే బెస్టు అంటూ వాహనాలని తప్పించి ఎక్కనుంచి స్పీడుగా పరుగెత్తించింది ప్రఫుల్ల హుషారుగా

ఛి ఛీ! ఏంపనే అది? నీళ్ళల్లో అంత స్పీడుగా కారు నడుపుతారా ఎవరైనా? చూడు అతనివంటినిండా నీళ్ళు ఎలా చిమ్మాయో? అంది వెనక్కి చూస్తూ

ప్రఫుల్ల తలతిప్పి వెనక్కి చూసింది పుట్‌పాత్‌మీద నడుస్తున్నతను కారు వేగంగా వెళ్ళడంవల్ల చిమ్మిన నీళ్ళు ఒళ్ళంతా తడపడంతో కోపంతో నిలబడి ఆ కారువైపే తీక్షణంగా చూస్తున్నాడు

నవ్వుని బలవంతంగా ఆపుకుని తలముందుకి తిప్పేసింది ప్రఫుల్ల

నోర్ముయ్! మంచీ చెడ్డా లేకుండా ఏమిటా నవ్వు? ప్రత్యూష కసిరేసరికి సారీ అక్కా అంటూ బాధపడుతున్నట్లుగా మొహంపెట్టి స్లోగా డ్రైవ్ చేస్తూ ఇంతకంటే ఎడ్డబండి నయం అంటూ గొణుక్కుంది ప్రఫుల్ల

నీతో ఇలా కార్లో రావడంకంటే నడిచిరావడం నయం వెధవ గొణుగుడూ నువ్వూను కారాపు అనగానే ప్రత్యూష దిగాల్సింది అక్కడే నన్ను విషయం గుర్తొచ్చి పక్కగా కారాపింది

కారుదిగి కాస్త జాగ్రత్తగా చూసుకుంటూ స్లోగా వెళ్ళు పిచ్చి వేషాలు వేశావంటే ఇంటికెళ్ళాక అమ్మతో చెప్తాను హెచ్చరించింది

ఒకె! థాంక్యూ! బై! అంటూ కారు స్టార్ట్ చేసింది ప్రఫుల్ల అక్కడి నుంచి స్నేహితురాలింటికి వెళ్ళేసరికి ఈమెకోసమే ఎదురు చూస్తున్నట్లు బయటే నిలబడి ఉందామె

ప్రఫుల్ల కారాపడం చూసి గబగబా పరుగెత్తుకుంటూ వచ్చి కార్లో కూర్చుంది

ఏమిటే ఇంత లేటు?

ఏం చెప్పమంటావే నాపాట్లు? డ్రైవరు రాలేదు స్వంత డ్రైవింగు దారి పొడుగునా అక్క ఒకటే తిట్లు ఏ యాక్సిడెంటు చేస్తానో అని దాని బయం

నీ రాష్ డ్రైవింగు చూస్తే ఎవరికైనా బయం వేస్తుందే అందులో నీకు రోజూ కారు నడిపే అలవాటు లేదు కూడాను అనేసరికి నవ్వేసింది ప్రఫుల్ల

గేట్లో నుంచి చూసుకుంటూ వెళ్ళి పార్కింగు ప్లేసులో ఆగింది కారు

ప్రఫుల్ల, ఆమె ఫ్రెండు లలిత కారు దిగుతూంటే బెల్ మోగింది. గబగబా ఇద్దరూ క్లాసులోకి నడిచారు.

ఇంగ్లీషు లెక్చరర్ గున గున నడుస్తూ క్లాసుకి వచ్చింది. ఆమెను చూస్తే వచ్చేంత నవ్వు వస్తుంది ప్రఫుల్లకి.

ఆమెది భారీ శరీరం. దానికి తోడు పొట్టిగా చూడగానే కాస్త నలుపు అనిపించేలా ఉంటుంది. సుమారుగా నలభై ఐదేళ్ళుంటాయి. కానీ చిన్న పిల్లలా కనిపించాలని తాపత్రయ పడటం చూసి స్టూడెంట్స్ మాత్రమే కాక సాటి లెక్చరర్లు కూడా చెవులు కొరుక్కుంటూండడం కద్దు.

సైలెన్సు ప్లీజ్! లెక్చరర్ గొంతు ఖంగుమనగానే టక్కున నవ్వాపేసింది ప్రఫుల్ల.

నోటికి చెయ్యి అడ్డుపెట్టుకుని తల దించుకుని పుస్తకంలోకి చూడసాగింది.

తను నవ్వడం లెక్చరర్ చూసిందేమో అనిపించడంతో గుండె దడదడలాడింది.

అక్క ఉంటే కనుక చంపేసేది అనుకుంది. క్లాసయ్యేంత వరకూ ముళ్ళ మీద కూర్చున్నట్టు కూర్చుంది.

లెక్చరర్ బయటికి వెళ్ళి పోగానే ఆమెను అనుకరిస్తూ రకరకాల విన్యాసాలు ప్రదర్శిస్తూ నవ్వుకున్నారు అమ్మాయిలు.

సైలెన్సు ప్లీజ్! అరుపు వినపడి అందరూ ఎక్కడి వాళ్ళక్కడ నిలబడి పోయి ఆ అరిచింది ప్రఫుల్ల అని గ్రహించి మళ్ళీ గొల్లున నవ్వేశారు.

సెకండవర్ ఫిజిక్సు లెక్చరర్ లీవ్‌లో ఉండడంతో ఖాళీ.

లల్లీ! మా వదిన దగ్గరికి వెడుతున్నాను వస్తావేమిటే? ప్రఫుల్ల అడిగింది.

నువ్వెళ్ళిరా నాక్కాస్త రికార్డు వర్కుంది చూసుకుంటాను అంది లలిత.

అపోరించు నే పోతున్నాను అంటూ బయటికి వచ్చి కారెక్కింది హుషారుగా.

ఐదు నిముషాల్లో మారుతీ నర్సింగ్ హోమ్ ముందు కారుదిగింది.

పేషెంట్సు ఎవరూ లేరు బయట.

పరవాలేదు వదిన లీజర్‌గానే ఉంది అనుకుంటూ లోపలికెళ్ళే సరికి వత్సల చైర్‌లో రిలాక్సింగ్‌గా వెనక్కి వాల్లబడి మెడికల్ జర్నల్ తిరగేస్తోంది.

హాయ్ వదినా! ఏంటి ఖాళీగా కూర్చున్నావ్ అంటూ వెళ్ళి పక్కనున్న కుర్చీలో కూర్చుంది.

కాలేజీ లేదా చిన్నీ?

ఉందిలే ఈ అవర్ ఖాళీ పేషెంట్లెవరూ లేరేమిటివాళ?

ఇప్పుడే కాస్త ఖాళీ అయిందిలే.

నర్స్ ఇద్దరికీ కాఫీ తీసుకొచ్చింది.

టిఫినేమైనా తింటావా చిన్నీ?

వద్దులే అని కాఫీ కప్పు అందుకుంది ప్రఫుల్ల.

డాక్టర్! ఇందాకా అడ్మిట్ అయినామెకి నొప్పులు బాగా ఎక్కువయ్యాయి. నర్స్ హడావిడిగా వచ్చి చెప్పడంతో చిన్నీ! రా అటు వెడదాం అంటూ కాఫీ రెండు గుక్కల్లో తాగేసి లేబరు రూమ్ వైపునడిచింది వత్సల.

ఆమెని అనుసరించింది ప్రఫుల్ల.

నొప్పుల బాధ భరించలేక ఉండి ఉండి అరుస్తూ పడుకో లేక ఎగిరెగిరి పడుతోంది.

గుండెని పిండే ఆక్రందన. ఒక జీవిని ఈ లోకంలో పడెయ్యడానికి ఒక తల్లి పడే ఆరాటం.

ఒళ్ళంతా జల్లదరించింది ప్రఫుల్లకి. రెండంగల్లో బయటికి పరుగెత్తుకొచ్చింది.

కుర్చీలో కూలబడి కర్చీఫ్‌తో ముఖానికి పట్టిన చెమట అద్దుకుంటూ మైగాడ్! ఇంత కష్ట పడి పిల్లల్ని కనకుంటే ఏం? సృష్టి ఆగిపోతుందా? ప్రపంచం తల్లక్రిందులై పోతుందా? ఛీఛీ! ఈ ఆడాళ్ళకి అసలు బుద్ధిలేదు. ఒక జీవికి జన్మ ఇచ్చే ప్రయత్నంలో తన ప్రాణాన్ని పణంగా పెడుతున్న స్త్రీ మూర్తికి ఈ సమాజం ఇస్తున్న విలువెంత? పిల్లల్ని కని తన వంశాన్ని వృద్ధి చేస్తున్న ఇల్లాలికి పురుషుడు ఇచ్చే గౌరవ మర్యాదలు ఏపాటివి? పురుషుడికి జన్మ ఇస్తూ ఆ పురుషుని చేతుల్లోనే చిత్ర హింసలకి గురయ్యే స్త్రీ జాతికి విముక్తి లేదా? నో! నేను అసలు పెళ్ళే చేసుకోను. పిల్లల్ని కననే కనను అనుకుంది ప్రఫుల్ల, తనొక్కతే పెళ్ళి చేసుకోనంత మాత్రాన పిల్లల్ని కననంత మాత్రాన సృష్టి ఆగిపోతుందన్నట్టు స్త్రీల కష్టాలు రూపు మాసి పోతాయన్నట్టు.


హడావిడిగా వస్తున్న వత్సలకి ఎదురెళ్ళి వదినా! డెలివరీ అయిందా? అడిగింది ఆదుర్దాగా.

లేదమ్మా ఆపరేషను చెయ్యాలి నీకు టైము అయ్యాక నువ్వెళ్ళిపో లేదంటే నారూములో కూర్చో. ఆ విషయం చెప్పడానికే వచ్చినట్టు చెప్పడం అయిపోగానే సమాధానం కోసం ఎదురు చూడకుండా వచ్చినంత హడావిడిగానూ వెళ్ళి పోయింది వత్సల.

ఆపరేషన్ మైగాడ్! అప్రయత్నంగా ప్రఫుల్ల చేతులు గుండెల మీదికి చేరుకున్నాయి.

ఓగాడ్! ఆపరేషను సక్సెస్ అయ్యేలా చేసి ఇంత వరకూ ఆ తల్లి పడిన బాధకి ఫలితం దక్కించు అనుకుంటూ టేబులు మీద ఉన్న హేండ్ బేగ్ అందుకుని బయటికి వచ్చి కార్లో కూర్చుని స్టార్ట్ చెయ్యబోతూ వాచీ చూసుకుని గాభరాపడింది. లంచ్ టైము కాబోతూండడంతో నర్సింగ్ హోమ్ గేటు దాటి కారు రోడ్డెక్కింది.

* * * * * * * * * *



కాలేజీకి వెళ్ళే మూడ్ లేక ఇంటి దారి పట్టింది ప్రఫుల్ల. అంతకుముందు నర్సింగ్ హోములో చూసిన దృశ్యం ఆమె కన్నె హృదయాన్ని కలవర పరుస్తోంది.

మైగాడ్! ఒక్క సారి అటు వంటి దృశ్యం చూసి నందుకే తనింతగా గాభరాపడి పోతోంది. పాపం! వదిన రోజూ అటువంటి దృశ్యాలు ఎన్నో చూస్తూ ఎలా తట్టుకో గలుగు తోందో? ఎలాగైనా వదిన గుండె ధైర్యం గల మనిషి అసలు— — — ఆలోచనల నుంచి తేరుకుని కంగారుగా సడన్ బ్రేకు వేసింది ప్రఫుల్ల.

మరొక్క క్షణం ఆలస్యం అయితే ఏడెనిమిదేళ్ళ పాపని కారు బలి తీసుకునేదే.

డోరు తెరుచుకుని దిగి ఆ పాపని అమాంతం పైకెత్తి తన హృదయానికి హత్తుకుంటూ థాంక్ గాడ్! పాపా! దెబ్బలేమైనా తగిలాయా? ఒళ్ళంతా తడిమి చూసింది.

మోకాళ్ళ మీద మోచేతుల మీద నుదుటి మీద చర్మం కొట్టుకు పోయి నెత్తురు వస్తోంది.

పాప భయంతో ఏడుస్తూ ప్రఫుల్లని హత్తుకు పోయింది.

చాల్లాలు! ఇలా ఇవ్వండి. ఆ పాపని లాక్కుని డ్రైవింగ్ చాతకానప్పుడు ఎక్స్‌పరిమెంట్సు చేస్తూ ఇలా మా ప్రాణాలతో చెలగాటం ఆడ్డం ఎందుకు? అన్నాడొక వ్యక్తి కోపంగా.

అయామ్ సారీ! చాలా దగ్గరకి వచ్చాక రోడ్డు దాటడానికి ప్రయత్నించింది

ప్రత్యూష పవనాలు

నేను సడన్ బ్రేకు వేసినా పాపకి దెబ్బలు తగిలి పోయాయి అంది తనదేం తప్పు లేదన్న దోరణిలో

మీరు చెప్పే ఈ సంజాయిషీ వల్ల పాప దెబ్బలు తగ్గిపోవు నిత్యం కార్లలో తిరిగే మీ బోటి వాళ్ళకేం తెలుస్తాయి మాలాటి వాళ్ళ అవస్థలు ప్రమాదం తప్పింది కనుక బ్రతికి పోయారు ఆవేశాన్ని బలవంతంగా అదిమి పెడుతున్నట్లు అతని ముఖ కవళికల్ని బట్టి ఇట్టే గ్రహించింది ప్రఫుల్ల

నిజమే గాడ్ ఈజ్ గ్రేట్ చిటికెలో ప్రమాదం తప్పింది ఈ పాప మీ పాపా? అడిగింది

ఎందుకు? దురుసుగా వచ్చింది సమాదానం

పాపని తీసుకుని కారెక్కండి ఆస్పత్రికి తీసికెళ్ళి పాపకి మందిప్పిద్దాం ఈ దెబ్బలు సెప్టిక్ అయితే మళ్ళీ కష్టం అంది డోర్ తెరిచి పట్టుకుని

మీలాగ చిన్న దానికీ చిటికెంత దానికీ డాక్టర్ల దగ్గరకి పరుగెత్తడానికి మేము డబ్బున్న వాళ్ళంకాదు మీ దార్న మీ రెళ్ళండి

పొరపాటు నావల్ల జరిగింది పాపని తిరిగి ఆరోగ్యవంతురాలిని చెయ్యడం నా బాద్యత పాపకి మందిప్పించ డానికి డబ్బుతో పనిలేదు మా వదిన డాక్టరు ప్లీజ్! కారెక్కండి మళ్ళీ మీ రెక్కడి కెళ్ళాలంటే అక్కడ డ్రాప్ చేస్తాను అంది

ఆమె మాట జవదాటే ధైర్యం లేని వాడిలా మంత్ర ముగ్ధుడిలా అడుగు కదిపి కారెక్కాడు పాపతో సహా

కారు స్టార్టు చేసి రివర్సు చేసి ఈ పాప మీ పాపా? అడిగింది కొద్దిగా తలపక్కకి తిప్పి


ఆ మొహం ఎక్కడో చూసినట్లు అనిపించి ఉలిక్కి పడింది అంతలోనే

చేతులు వణకడంతో స్టీరింగు కంట్రోలు తప్ప బోతూంటే ఎలాగో నిగ్రహించుకుంది

మీరు డ్రైవింగ్ ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నారా?

అబ్బే! అదేం లేదు నాకు డ్రైవింగ్ బాగానే వచ్చును ఇందాకా మావదినతో మాట్లాట్టానికి నర్సింగ్ హోముకి వెళ్ళినప్పుడు దారుణమైన బయంకర దృశ్యం చూడడం జరిగింది దాని గురించి ఆలోచిస్తూండడంతో ఈ ఘోరం జరిగి పోయింది

మరి ప్రొద్దుట నా మీద బురదనీళ్ళు చిమ్మి పైగా నవ్వుకోడానికి ఏ



సంఘటన కారణం అయిందో?

బయపడుతున్నంతా అయింది అతనే ఇతనన్నమాట ఆ కోపంతో ఇప్పుడేమైనా చేస్తే నాగతేంకాను? చ! నా కసలు బుద్ధి లేదు కారు తీసి కెళ్ళద్దని చెవినిల్లు కట్టుకుని పోరింది అమ్మ కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని డ్రైవ్ చెయ్యవే అని చిలక్కి చెప్పినట్లు చెప్పింది అక్క అబ్బే! నా చెవికి ఎక్కితేగా? ఇలాంటి యోగం నా ముఖాన రాసి పెట్టి ఉంటే ఆమాట లెందుకు చెవికెక్కుతాయి?

ఇవాళ మీరు నా ఒంటి మీదికి బురదనీళ్ళే కాదు నా నోట్లోకి మట్టి కూడా కొట్టారు మీరు

వాట్ డూయూమీన్? కారాపి గిర్రున వెనక్కి తిరిగింది ప్రఫుల్ల

సమాదానం చెప్పకుండా కారు దిగాడతను పాపని భుజమ్మీద పడుకో బెట్టుకుని ప్రఫుల్ల వెనుక నర్సింగ్ హోములోకి నడిచాడు

చిన్నీ! ఏమిటి మళ్ళీ వచ్చావ్ కాలేజీకి వెళ్ళలేదా? అడిగింది వత్సల

ఆవిడకి ఆపరేషను చేసేశావా?

లేదు ఆపరేషను అవసరం లేకుండానే డెలివరీ అయింది మగపిల్లవాడు సరేగానీ నువ్వు

కాలేజీకి వెళ్ళలేదొ దినా ఈ పాపకి మందు ఇవ్వు అతనిచేతుల్లోని పాపని వత్సల ముందుకి తీసుకొచ్చింది

అరెరె! దెబ్బలు బాగా తగిలాయే! నర్సుని పిలిచి ఈ గాయాలు శుభ్రం చెయ్యి చెప్పింది వత్సల

నీ ప్రతాపమేనా? సూటిగా అడిగేసరికి తడబడింది ప్రఫుల్ల

ఆవిడదేం తప్పులేదండి రోడ్డుకి అవతల వైపున తన క్లాసమ్మాయి ఉందని నా చెయ్యి విడిపించుకుని స్పీడుగా పోతున్న కారుని చూసుకోకుండా మా పాప అటువైపుకి వెళ్ళాలని పరుగెత్తింది ఆవిడ సడన్‌గా బ్రేకు వెయ్యడంతో మా పాప ఈ చిన్న దెబ్బలతో బయట పడగలిగింది అన్న అతని మాటలు విని తెల్లబోతూ అతనివైపు చూసింది ప్రఫుల్ల

ఇందాకా కోపంతో తన మీద అలా ఎగిరి పడ్డ అతనేనా ఇప్పుడిలా మాట్లాడేది ఆశ్చర్యాన్ని లోలోపలే అణుచుకుంది ప్రఫుల్ల

ఈ పాప మీ పాపేనా? అడిగింది వత్సల అవునన్నట్లు తల ఊపాడు

మీ పేరు?

దీరజ్

ఇదిగో ఈ టాబ్లెట్లు రెండ్రోజులు మూడు పూటలా వెయ్యండి పాపకి రాత్రికి కాస్త జ్వరం తగిలినా కంగారు పడాల్సిన పనేంలేదు ఈ చిన్న టాబ్లెట్ వెయ్యండి అవసరం అనుకుంటే రేపు మళ్ళీ తీసుకురండి లేక పోతే ఎల్లుండి రండి టాబ్లెట్ల పొట్లాన్ని అతని ముందుకు నెట్టింది వత్సల

ఇంజక్షను చేస్తూంటే బయంతో ఎడవడం వల్ల వెక్కుతూ అతని దగరకు నడిచింది పాప

చాలాథాంక్సండీ నమస్తే పాప నెత్తుకుని లేచి ప్రఫుల్లతో వెళ్ళొస్తానండి అన్నాడు

ఉండండి మిమ్మల్ని డ్రాప్ చేస్తాను వదినా! నే వెడుతున్నా అంటూ అతనికంటే ముందు వచ్చి కారెక్కి అతన్ని ఆహ్వానించింది

కారు ఒక హోటలు ముందు ఆపి తను దిగి రండి పాప బాగా నీరసంగా ఉంది పాలు తాగించి తీసుకెళుదురుగాని అంది

అబ్బే! అవసరం లేదండీ ఇంటి కెళ్ళాక

ప్లీజ్ రండి

ఆమె మాట కాదనే శక్తి లేనివాడిలా దిగి ఆమె వెంట ఫ్యామిలీ రూములోకి నడిచాడు దీరజ్

మూడు ప్లేట్లు మసాలా దోసెలకి ఆర్డరిచ్చి ఇప్పుడు చెప్పండి ఇందాకా ఎమిటన్నారూ? అడిగింది సూటిగా అతని ముఖంలోకి చూస్తూ

అబ్బే – నేనేమీ అనలేదు ఆ చూపు కలవర పెట్టడంతో తడబడ్డాడతను

ఆ విషయం తెల్సుకోడానికే మిమ్మల్ని ఇప్పుడు ఇక్కడికి తీసుకొచ్చాను మీరన్న ఆ మాటకి అర్థం ఎమిటసలు? సీరియస్‌గా అడిగింది

ఎమీ లేదని చెప్తున్నానుగా

మిష్టర్ దీరజ్! మీరన్న ఆమాటకి అర్థం ఏమిటో మీరలా అనడానికి కారణం

ఏమిటో తెలుసుకోకుండా ఇంటికి వెడితే రాత్రి తెల్లవార్లూ నాకు నిద్రపట్టదు తప్పు చేశానేమో అన్న భావన నిండిన నామనస్సు నన్ను చిత్రవద చేస్తుంది

మీరింతగా వర్రీ కావలసిన పనేం లేదు నేను ఉదయం ఇంటర్వ్యూకి వెడుతూంటే ఆ బురదనీళ్ళు నా మీద పడడం జరిగింది ఇంటికి వెళ్ళి బట్టలు మార్చుకుందామంటే టైము అట్టేలేదు టైమున్నా మరో జత మంచి బట్టల్లేవు గత్యంతరం లేక చివరికి ఒక లాండ్రీ షాపులోకి వెళ్ళి అతన్ని బ్రతిమాలి ఒక జత బట్టలు అద్దెకి తీసుకుని అక్కడే అవి వేసుకుని ఉన్న డబ్బులు బట్టలకి అద్దె చెల్లించడంతో కాలినడకన ఆఫీసుకి వెళ్ళే సరికి ఇంటర్వ్యూ పూర్తయి పోయింది ప్యూనుని బ్రతిమాలి ఎలాగో లోపలికి వెళ్ళాను నన్ను నేను పరిచయం చేసుకుని సర్టిఫికెట్లు చూపించడానికి ఫైలు తెరిచేసరికి అవన్నీ ఒక దానికి ఒకటి అంటుకు పోయి ఉన్నాయి పూర్తిగా తడిసి పోవడం వల్ల అంతవరకూ ఈ విషయం గమనించని నా తెలివి తక్కువ తనానికి నన్ను నేనే తిట్టుకుని వారికి క్షమార్పణలు చెప్పుకుని తల దించుకుని బయటికి వచ్చేశాను నాకంటే అతి తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థి సెలక్ట్ అయ్యాడని తెలిసి నేను పడిన బాధ వర్ణనాతీతం మీరు కనిపిస్తే కాల్చి పారెయ్యాలన్నంత కోపం వచ్చిందా సమయంలో ఆగాడు దీరజ్

నేను ఇప్పుడు మీ ఎదురుగానే ఉన్నాను ఆ పని ఇప్పుడు చెయ్యచ్చుగా అంది ప్రఫుల్ల

మనస్సుకి బాధ కలిగినప్పుడు ఆ ఆవేశంలో ఏవేవో అనుకుంటాం ఆ తరువాత ఆలోచిస్తే అవే సిల్లీగా అనిపిస్తాయి నా ఆవేశం తగ్గాక మిమ్మల్ని తిట్టుకున్నందుకు బాధ పడ్డాను మళ్ళీ కాసేపట్లోనే పాపకి ప్రమాదం సంభవించిందన్న కోపంతో తొందర పాటుతో అలా మాట్లాడాను రియల్లీ అయామ్ వెరివెరీ సారీ అంటూ తలెత్తి చూసిన దీరజ్ ప్రఫుల్ల కళ్ళల్లోని నీళ్ళు చూసి సారీ! ఏవేవో మాట్లాడి మీ మనసు నొప్పించినట్లున్నాను అన్నాడు పరితప్త హృదయంతో

అది నేనన్నాల్సిన మాట ఈ రోజు నావల్ల మీకు రెండు విధాల అన్యాయం జరిగింది

అబ్బే! మీరలా అనుకోవద్దు కాస్తలో ప్రమాదం తప్పింది అనుకుంటే మనసు కుదుట పడుతుంది అమ్మో! కాకుంటే ఎంత ఘోరం జరిగిపోయేదో అనుకుంటే భయంతో ఒళ్ళు జలదరిస్తుంది సంఘటన గురించి మనం ఆలోచించే విధానాన్ని బట్టి మనమనస్సు పరిపరివిధాలుగా ఆలోచించడం జరుగుతుంది సామాన్యంగా ఆవేశంలో అనుకున్న వన్నీ ఆచరణలో పెట్టెయ్యడం మూర్ఖుల లక్షణం ఆలోచన విచక్షణ జ్ఞానాన్ని వివేకాన్ని పెంచుతుంది జరిగిన దంతా ఏదో యాక్సిడెంటల్‌గా జరిగిపోయింది మీరు అనవసరంగా వర్రీ కాకండి

మీరేం చదువుకున్నారు? అడిగింది

బి యస్సీ ఫస్ట్ క్లాసులో పాసై మూడేళ్ళు అయింది ఎక్కేగుమ్మం దిగే గుమ్మం అన్నట్లు అన్ని ఆఫీసుల చుట్టూ తిరుగు తున్నాను పట్టు వదలని విక్రమార్కుని లా సర్లెండి నా గొడవకేం గానీ మీ పేరు

ప్రఫుల్ల బి యస్సీ సెకండియర్

వెరీ నైస్ నేమ్

మీ అడ్రసు ఇవ్వండి మా అన్నయ్యతో చెప్పి ఏదైనా అవకాశం ఉండేటట్లయితే మీకు తెలియ జేస్తాను అంది ప్రఫుల్ల బేరర్ తెచ్చిన బిల్లు చూసి డబ్బు సాసర్లో పెడుతూ

ఆమె ఇచ్చిన పెన్ను నోటుబుక్కు అందుకుని అడ్రసు రాశాడు


చాలా థాంక్సండీ ఇక ఇంటికి వెళ్ళాలి పాప ఇంకా రాలేదని ఇంటి దగ్గర కంగారు పడుతూంటారు లేచాడు దీరజ్

బయపడడం వల్ల ఏడిచి ఏడిచి ఉండడం వల్ల అలసి పోవడంతో వేడి వేడి పాలు తాగగానే అతని ఒడిలో నిద్రపోయింది పాప

ఇక్కడ ఆపెయ్యండి ఈ వీధిలోకి కారు వెళ్ళదు అని ఒక చోట కారాపించి దిగి పోయాడు ధీరజ్

రెండు నిముషాలు అతను అలాగే చూస్తూండి పోయి తిరిగి వాస్తవంలోకి వచ్చింది ప్రఫుల్ల

(ఇంకా ఉంది)



విచిత్ర యథార్థ గాథలు

పులిగడ్డ విశ్వనాథరావు



1861 నుంచి 1865 వరకు అమెరికా అధ్యక్షునిగా ఉన్న అబ్రహామ్ లింకన్

లింకన్ ఆత్మిక సలహాదారు నెట్టీ కోల్‌బర్న్

నెట్టీ కోల్‌బర్న్ అనే మహిళ అమెరికా అధ్యక్షుడు అబ్రహామ్ లింకన్ కొరకు ఆత్మలను ఆవహింప జేసుకుని వాటి చేత సోది చెప్పించేదని ప్రతీతి. ఇటువంటి పూనకాలను ఇంగ్లీషులో సియాన్స్ అంటారు. అమెరికాలో గల లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ అనే ప్రముఖ గ్రంథాలయంలో అనేక పుస్తకాలలో ఈ సియాన్సెస్‌కు సంబంధించిన వివరాలు ఉన్నాయి.

నెట్టీ కోల్‌బర్న్ నటి కాని [illegible] నటించేది. ఆమె తనలో అతీంద్రియ శక్తులున్నట్టు ఆకస్మికంగా కనుగొంది. అప్పటి నుంచి ఆమె ఏమీ ప్రతిఫలం తీసుకోకుండా సియాన్సెస్ జరిపేది. డిసెంబర్ 1862లో అబ్రహామ్ లింకన్ భార్య మేరీటాడ్ [illegible] క్రాన్స్‌టన్ లారీ ఇంటిలో [illegible] జరుపుతున్న సియాన్స్‌కు హాజరయింది. క్రాన్స్‌టన్ లారీ [illegible] [illegible] లింకన్‌కు [illegible] ఈ [illegible] ఎక్కువ ప్రముఖులు కూడా ఉన్నారు. సియాన్స్ అయ్యాక లింకన్ సతీమణి నెట్టీని అమెరికా అధ్యక్ష నివాసం వైట్‌హౌస్‌కు ఆహ్వానించి, సియాన్స్ జరపమని కోరింది. ఈ విధంగా నెట్టీ వైట్‌హౌస్‌లో రెడ్ రూమ్‌లో ప్రథమంగా లింకన్‌ను కలుసుకుంది.

లింకన్‌కు నెట్టీని పరిచయం చేయగా, "ఐతే మనం ఇంతగా చెప్పుకునే చిన్నారి నెట్టీ ఈమేనా?" అని ఆమెను చనువుగా పలకరించాడు లింకన్. కొద్ది సేపటికి నెట్టీని ఏదో ఆత్మ ఆవహించి, గంటకు పైగా అమెరికా చరిత్రను వివరించి తుదకు 'విముక్తి ప్రకటన' జారీ చేయవలసిందని నొక్కి చెప్పింది. అమెరికన్ నీగ్రోలకు దాస్య శృంఖలాలనుంచి విముక్తి కలిగించడానికి చట్టం రూపొందించే ఉద్దేశంతో ఒక ప్రకటన చేద్దామని అప్పుడు లింకన్ యోచిస్తున్నాడు. "ఇటువంటి ప్రకటన మీ పరిపాలనకీ, జీవితానికీ మకుటాయమైన సంఘటనగా నిలిచిపోతుంది" అని ఆ ఆత్మ పేర్కొని ఈ ముఖ్య నిర్ణయాన్ని వాయిదా వేయమని కొన్ని వర్గాలు ఆయనకు గట్టిగా సలహా ఇస్తాయని, ఐతే అటువంటి సలహాను లెక్క చేయకుండా ఏ ఉదాత్త ఉద్దేశసిద్ధి కోసం సర్వ నిర్ణాయకుడైన ఆ పరమాత్ముడు ఆయనను జన్మనిచ్చాడో ఆ ఉద్దేశాన్ని పూర్తి చేయవలసిందని ఆ ఆత్మ చెప్పింది.

తెలివి వచ్చాక – నెట్టీ అయోమయంగా లింకన్ ముందు నుంచి వెనక్కు తప్పుకుంది. లింకన్ ఆమె వైపు తదేకంగా చూస్తున్నాడు. ఒక సహచరుడు లింకన్‌తో, "ఆమె ప్రసంగంలో మీకు ఏమైనా వైచిత్ర్యం కనబడిందా?" అని ప్రశ్నించాడు.

"ఆమె చెప్పింది చాలా ఆశ్చర్యకరంగా ఉంది. విముక్తి ప్రకటన వ్యతిరేకంగా నాపై నిజంగా వత్తిడి వస్తోంది. దాన్ని తట్టుకోవడానికి నా యావత్ శక్తిని వినియోగించవలసి వస్తుంది," అని లింకన్ ఎములు చెప్పాడు.

లి కన్ నెట్టీ చెయ్యి చేయివేసి అమ్మా ఏదో ఏదో శక్తి ఉంది అది [illegible] గా అలౌకికమైనది మా [illegible]

ధన్యవాదాలు ఐతే [illegible] [illegible] వాయిదా [illegible] తగా చతేరుతే అ[illegible]

అన్నాడు 1863 జనవరి ఒకటవ తేదిన లింకన్ విముక్తి ప్రకటన జారీ చేశాడు దీనికి వ్యతిరేకంగా దక్షిణ రాష్ట్రాలు కేంద్రంతో యుద్ధం ప్రకటించాయి

1863 ఫిబ్రవరిలో శ్రీమతి లింకన్ మరొక సెయాన్స్ జరపమని నెట్టీని కోరింది లింకన్ దాంట్లో పాల్గొన దలచలేదు కాని ఆఖరి క్షణంలో అక్కడకు వచ్చాడు ఆ సెయాన్స్‌లో సోమ్స్ అనే మాజీ కాంగ్రెస్ సభ్యుడు అనగా అమెరికన్ పార్లమెంట్ సభ్యుడు కూడా ఉన్నాడు సెయాన్స్ ముందు బెలీమిలర్ అనే మహిళ పియానో వాయిస్తుండగా పియానో గాలిలో తేలసాగింది లింకన్ ఇతరులు పియానో మీద కూర్చుని దాన్ని నేలపై ఉంచడానికి ప్రయత్నించారు కాని అది సంగీత స్వరాలకు అనుగుణంగా తేలుతూ దిగుతూ ఉంది

ఈ సంఘటనను ఎవరైనా నమ్మకపోతే ఏమి చేయాలి? అని ఒక మనిషి లింకన్‌ను ప్రశ్నించాడు అతడి కాలిని పియానో కాలి క్రింద ఉంచి అతడి అవగాహనాశక్తిపై ఈ సాక్ష్యాధారపు బరువును ఉంచితే అతడు నమ్మక ఏం చేస్తాడు? అని లింకన్ చమత్కరించాడు

అప్పుడు డాక్టర్ బామ్‌ఫోర్డ్ అనే వ్యక్తి ఆత్మ నెట్టీకి పూని అప్పుడప్పుడే నాయకత్వం వహించి పాటో మాక్‌లో పోరాడుతున్న జనరల్ హూకర్ సైనికులు నిస్పృహకు లోనై ఆయుధాలు త్యజించి ఆదేశాలను ధిక్కరిస్తూ వాషింగ్టన్ వైపు తిరోగమనం సాగిస్తామని బెదిరిస్తున్నట్టు చెప్పింది ఇది విని లింకన్ తప్ప మిగతావారు ఆశ్చర్య పోయారు లింకన్ నెట్టీతో ఐతే నువ్వు పరిస్థితిని గ్రహించి నట్టుంది దీనికి ఉపాయం చెప్ప గలవా? అని అడిగాడు మీకు నే చెప్పబోయే ఉపాయం అమలు చేయగలిగే సాహసం మీలో ఉంటే సరి అని ఆ ఆత్మ పలికింది దానికి నేను సిద్ధమే అని లింకన్ అన్నాడు

బామ్ ఫోర్డ్ ఆత్మ లింకన్‌కు సకుటుంబంగా ఉన్నతోద్యోగులు ఆడంబరం లేకుండా యుద్ధరంగానికి వెళ్ళమని సలహా ఇచ్చింది ఉన్నతోద్యోగులు వెంట రావడానికి ఎంత వేడుకున్నా నిర్లక్ష్యం చేసి కొద్ది మంది అంగరక్షకులను మాత్రమే తోడు తీసుకుని అక్కడ సైనిక శిబిరాలలో విడిది చేయమని ఆ ఆత్మ సూచించింది లింకన్ అలాగే చేశాడు ఆయన యుద్ధరంగానికి వెళ్ళగానే సైనికులు అమితోత్సాహంతో ఆయన్ను భుజాలపై ఎక్కించుకుని తిప్పారు సైనికులు తమ కష్టనష్టాలను మరచి ఆయన వెనుక సమైక్యంగా నిలబడ్డారు ఆయన యుద్ధరంగానికి బైలుదేరే మునుపు కాంగ్రెస్ సభ్యులు క్యాబినెట్ సభ్యులు తాము కూడా ఆయన వెంట వస్తామని చుట్టు ముట్టారు కాని శ్రీమతి లింకన్ ఆత్మ చెప్పిన సలహాను పూర్తిగా పాటించ వలసిందని నచ్చ జెప్పడం వలన లింకన్ వారిని వెంట తీసుకు రాలేదు

కేంద్రానికి దక్షిణ రాష్ట్రాలకీ మధ్య యుద్ధం ఘోరంగా సాగుతున్న రోజులలో ఒక రోజు శ్రీమతి లింకన్ నెట్టీతో నెట్టీ చూశావా మన జనరల్స్ చంప బడ్డారు మన సైన్యం తిరిగి వస్తోంది అని ఆందోళన వ్యక్తం చేసింది నెట్టీ అప్పుడు విస్డమ్ అనే వ్యక్తి ఆత్మను తనపై వాల్చుకుని భయపడనవసరం లేదని యుద్ధం ఘోరంగా జరుగుతున్నా కేంద్ర రక్షణ దళాలు నిబ్బరంగా పోరాడు తున్నాయని జనరల్సు హతులు కాలేదని చెప్పింది అప్పుడే లింకన్ అక్కడకు వచ్చి ఇరవై నిమిషాలు నెట్టీ చెప్పింది విన్నాడు ఆమె గుండా విస్డమ్ యుద్ధం ఎలా జరుగుతున్నదో రాత్రికి ఏ వార్తలు రాబోతున్నాయో వివరించాడు యుద్ధం నిర్ణయాత్మకంగా అంతం కాకపోయినా పరిణామం మాత్రం కేంద్రానికి లాభసాటిగా ఉంటుందని జోస్యం పలికాడు మర్నాటి సమాచారం ఆ జోస్యం నిజమని రుజువు చేసింది.


ఒక రోజు సోమ్స్ అనే కాంగ్రెస్ సభ్యుడు లింకన్ ఆహ్వానంపై నెట్టీని వైట్ హౌస్‌కు తీసుకు వెళ్ళాడు లింకన్ ఇద్దరు సైనికాధికార్లు వారికోసం వేచి ఉన్నారు ఆమె ఒక గంట వరకు పూనకంలో ఉంది తెలివి వచ్చాక తాను లింకన్ ప్రక్కగా మ్యాపు గల ఒక టేబిల్ వద్ద నిలబడి ఉన్నట్టు గుర్తించింది

ఇది చాలా చిత్రంగా ఉందే ఆమె గీచిన ప్రతి రేఖ మేము కూడబలుక్కుని వేసిన పథకాన్ని పోలి ఉంది అని లింకన్ అన్నాడు ఆమెకు తెలివి వచ్చిందని గుర్తించి నెట్టీకి ఏ పని చేయడానికైనా కళ్ళు అవసరం లేదులా ఉంది అని అన్నాడు

ఆఖరి సారి లింకన్‌ను ఆమె కలుసుకున్నప్పుడు ఆయన తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికయాడు నీ నేస్తాలు ఏమి చెబుతున్నారు? అని ఆమెపై వాలే ఆత్మలను ఉద్దేశించి అడిగాడు వారు ఇదివరకు చెప్పిన జోస్యాలు నిజమయాయి కదా మీరు తిరిగి పదవిలోకి వస్తారు కాని ఏదో ఛాయ మిమ్మల్ని కమ్మి ఉంటుందని వారు అంటున్నారు అని ఆమె పలికింది

తన హత్యకు ఎవరో కుట్ర పన్నుతున్నట్టు దేశవ్యాప్తంగా ఆత్మిక వాదుల నుంచి హెచ్చరికలు వస్తున్నట్టు లింకన్ చెప్పి ఇంతవరకు అటువంటి కత్తికాని తూటాకాని తయారు కాలేదని నా నమ్మకం పోతే నాకు హాని చేయదలచిన వాడు ఉంటేగా ఇంతకీ నా ధ్యేయం పూర్తి అయ్యే వరకు జీవిస్తాను ఏ శక్తీ కూడా నన్ను అడ్డుకోలేదు అయినా నేను అన్నిటికీ సిద్ధమే కదా అని అన్నాడు

పదవీ స్వీకారం చేసిన ఆరు వారాలకు లింకన్‌ను జాన్ వైక్స్ బూత్ అనే నటుడు హత్య చేశాడు ☐



మై డియర్ ట్వింకిల్

కె. కుమారి

ఆ రోజు సాయంకాలం ప్రణుతి ఒక మంచి పని చేసింది ప్రణుతి చేసే పనులెపుడూ మంచివిగానే వుంటాయి ఇంతటి మంచి ఆలోచనలు ఆ చిన్ని బుర్రకెలా తడతాయో ఎంత ఆలోచించినా మాకు అర్థం కాదు తీరా ప్రణుతి చేత కార్య రూపం దాల్చిన తరువాత మేమెందుకు చేయలేకపోయామా ఆ పని అని కూడా బాధ కలుగుతుంది ఈ మధ్యనే వరద బాధితుల సహాయార్థం ఇద్దరు స్నేహితులను వెంటేసుకుని ఇంటింటికీ తిరిగి చందాలు వసూలు చేస్తూ మా యింటికే వచ్చింది! కనీసం ఒక్క రోజు జీతమైనా సహాయం చేయాలనే చిన్న ఆలోచన అప్పటికిగానీ నాకు తట్టలేదు

ఇంతకూ ఆ రోజు ప్రణుతి ఏం చేసిందంటే సాయింకాలం కాన్వెంట్‌నుండి వస్తూ వస్తూ మామూలుగా భుజాన వ్రేలాడే పుస్తకాల సంచీతో పాటు ఇంకో చంకలో ఒక చిన్న కుక్క పిల్లతో వచ్చింది నేనప్పటికే ఆఫీసు నుండి ఇంటికి వచ్చి వరండాలో కూర్చుని శ్రీమతి గారందించిన కాఫీ త్రాగుతూ ప్రణుతి కోసమే ఎదురు చూస్తున్నాను

ఈ కుక్క పిల్ల ఎక్కడిదమ్మా? అంటూ కుర్చీలోంచి లేచి దాన్నిఅందుకోబోయాను

నా ప్రశ్నను పట్టించుకోకుండానే ఈ బ్యాగ్ తీసుకో డాడీ? అంటూ పుస్తకాల సంచీని నాకందించి కుక్క పిల్లను మెల్లగా క్రిందికి దించింది తన మృదువైన చేతులతో దానిని తల నుండి తోక వరకూ నెమ్మదిగా నిమిరింది క్రొత్త ప్రదేశానికి వచ్చిందనేమో పాపం ఆ చిన్న కుక్క పిల్ల పడుకుని పరిసరాలని ఆశ్చర్యంగా కళ్ళు మాటి మాటికీ మూస్తూ తెరుస్తూ చూడసాగింది

ఎక్కడ తెచ్చావమ్మా ఈ కుక్కపిల్లని? చాలా బాగుంది! అన్నాను నిజానికి ఆ కుక్కపిల్ల చాలా బాగుంది పైగా జాతిది! తెల్లని రంగు ముట్టుకుంటే మాసిపోయే విధంగా వుంది ఒళ్ళంతా తెల్లటి మృదువుగా పొడవైన వెంట్రుకలు విసనకర్ర లాంటి పొడవైన తోక నిశ్చలమైన కొలనులో రెండు కలువ పువ్వుల్లాగ గుండ్రటి ముఖంలో రెండు స్వచ్ఛమైన కళ్ళు

నా ఆలోచనలు భంగపరుస్తూ కొబ్బరి చెట్టు అంటీ లేదు డాడీ! వాళ్ళింట్లో తెచ్చాను! అంది ప్రణుతి

ఆ మాటలకు నాకు నవ్వొచ్చి ఆవిడెవరమ్మా? అన్నాను

నీకు తెలియదులే డాడీ! నాఫ్రెండ్ రోహిణీ వాళ్ళమ్మ అంది ఆ తరువాత బుజ్జి కుక్కను తీసుకుని శారదకు చూపించడానికి లోపలికెళ్ళింది ఏం చెస్తుందో చూద్దామని నేనూ వెంబడించాను

అమ్మా! గ్లాసు పాలు కావాలి అంది ప్రణుతి

ఫ్లాస్కులో కాఫీ వుంది ఇస్తానుండు అంది శారద తన పనిలో నిమగ్నమై ఇటువైపు చూడకనే

పాలు నాక్కాదమ్మా! దీనికి! అంటూ కుక్కపిల్లను రెండు చేతులతో పైకెత్తి శారదకు చూపించింది

ముద్దులొలికే కుక్కపిల్లను చూడగనే శారద మండిపడింది ఈ దరిద్రాన్ని ఎక్కడినుండి మోసుకొచ్చావే? ముందు దీన్ని వీధిలో పారేయ్! అంది

ప్రణుతి ఎదురుచూడని పరిణామమది తల్లిని ఒప్పించలేక ఏం మాట్లాడాలో తెలియక కళ్ళ నీళ్ళు పెట్టుకుని నిల్చుంది వాతావరణాన్ని తేలిక పరచాలనే వుద్దేశ్యంతో పోనీలే శారదా! ఈ కుక్కపిల్ల మనింటోనే వుంటుంది ప్రణుతి ఆడుకోవడానికి బాగుంటుంది మనమేం పెడితే అది తింటుంది మనతో పాటే వుంటుంది అన్నాను

ఇప్పటికే యింటి పనితో చస్తున్నాను దానికి స్కూలుకి వెళ్ళే టైంకి మీరు ఆఫీసుకి వెళ్ళే వేళకి అన్నీ అమర్చలేక పోతున్నాను పైగా ఇదెక్కడి పీడండీ? అంది శారద

అబ్బా! శారదా! కోపం వస్తే నీ నోటిని కంట్రోల్ చేసుకో లేవు కదా? అన్నాను నేను కొంచెం కోపంగానే

దీనికేం కావాలో అన్నీ నేను చూసుకుంటాను దీనిగురించి మీరేం పట్టించుకో నక్కరలేదు! అంది సడన్‌గా ప్రణుతి

ఇంకేం! నీకా బేరం లేదుగా? అన్నాను శారదతో కొంచెం ఎగతాళిగా

మీ తండ్రీ కూతుళ్ళు ఎట్లైనా ఊరేగండి నాకేం! అంటూ విసురుగా బయటకు వెళ్ళిపోయింది శారద

తరువాత ఒక గ్లాసుడు పాలు ఒక పాత్రలో పోసి ప్రణుతి దాని ముందుంచింది పాపం బాగా ఆకలిగా వున్నదేమో! మొత్తం తాగేసింది ఒక మూలకి వెళ్ళి చుట్టుచుట్టి తిరిగి పడుకుని గుర్రుపెట్టి నిద్రపోసాగింది

నాన్నా! రేపు దీనికొక బెల్ట్ చైను తీసుకురా! అంద

అలాగే లేమ్మా! ఇది తినడానికి రోజూ ఏం పెట్టాలి? అన్నాను దాని గురించి బాగా లిటరేచర్ సంపాయించింది ప్రణుతి

వుదయం పాలు బిస్కట్స్ మధ్యాహ్నం కొద్దిగా అన్నం మళ్ళీ సాయంకాలం పాలు బిస్కట్స్. రాత్రికి మళ్ళీ అన్నం మధ్య మధ్యలో ఏవైనా చిరుతిళ్ళు అదనంగా రెండు రోజుల కోసారి ఎగ్స్ కానీ మటన్ కానీ పెడితే ఆరోగ్యంగా వుంటుంది అంటూ తన పాఠాన్ని పూర్తి చేసింది

ఇంతలో వంటింట్లోంచి పాత్రలు శబ్దం కావడంతో భోజనాలు రెడీ అన్నదానికి సంకేతంగా భావించి శారదకు ముక్కు మీద కోపం అన్న ఒక్క దోషం లేకపోతే ఎంత మంచిదో కదా! అనుకుంటూ ప్రణుతిని తీసుకుని లోపలి కెళ్ళాను

రేపటి నుండి అర లీటరు పాలు ఎక్కువగా తీసుకో!" అన్నాను శారదతో దానికేం సమాధానం చెప్పకుండా మౌనంగా వడ్డించసాగింది హు ఇక ఆవిడగారిని ప్రసన్నురాలిని చేసుకొనే సీన్ నాకు అసన్నమయిందని అనుకున్నాను

"బేబీ! కుక్క వల్ల ఉపయోగాలేమిటమ్మా?? అన్నాను

వూ ఆడుకోవచ్చు! అంటూ తనకు తెలిసిన దాన్ని చెప్పింది ప్రణుతి

ఇంకా! అన్నాను శారద వైపు వోరకంట చూస్తూ

నాకు తెలియదు నీవు చెప్పు డాడీ! అంది

దొంగలు వచ్చినచో మొరుగును క్రొత్త వాళ్ళను చూసినా కూడా మొరుగుననుకో! ముఖ్యమైనటువంటిది కుక్క విశ్వాసమైన జంతువు ఇంకా చెప్పబోయేంతలో విశ్వాస మంటే ఏమిటి నాన్నా? అంటూ ప్రణుతి అడ్డు తగిలింది

అంటే కొంచెం ఆలోచించుకుని మమ్మీ ప్రక్కింటి ఆంటీ వాళ్ళతో అంటుంటూంది చూడు మా వారెంత మంచివారో! నన్ను కట్నం తీసుకో కుండా పెళ్ళి చేసుకున్నారు అని అంటే నేనేదో మీ అమ్మకు సహాయం చేశానని దానికి బదులుగా నామీద అది అదంటే అదే విశ్వాసం చూపిస్తుందన్న మాట అన్నాను

ఆ దెబ్బతో సంతోష సూచనగా శారద పెదవులు విచ్చుకున్నాయి ఇక చాలించండి మీ కోతలు ఆ కుక్కపిల్ల ఇంట్లో వుండాలంటే కొన్ని షరతులు పాటించాలి అది ఇంట్లో తిరగడానికి వీలు లేదు గొలుసుతో వీధి వరండాలో కట్టేయండి ఇంటి లోపల ఏదైనా వెధవ పనులు చేసిందంటే దాని కాళ్ళు విరగ్గొట్టి వీధిలోకి తరిమేస్తాను అంది సీరియస్‌గా

యు ఆర్ వెరీ లక్కీ బేబీ! ఎలాగయితేనేం! మీ అమ్మ ఒప్పుకుంది అంటూ అన్నం కలిపిన ముద్ద ప్రణుతి నోట్లోపెట్టాను

భోజనాలయిన తరువాత ప్రణుతి ఒక కోరిక కోరింది డాడీ! దాన్ని నా పక్కమీద పడుకోబెట్టు కుంటాను అని

వద్దమ్మా! రాత్రిపూట అది పాస్ కెళ్ళిందంటే అసహ్యంగా వుంటుంది అన్నాను

వెళ్ళదులే డాడీ! అది అసలు నిద్ర లేవదుగా! చూడు ఎలా మత్తుగా నిద్రపోతూందో! అంటూ మూల పడుకుని వున్న కుక్కపిల్లను చూపించింది

ప్రణుతి కుక్కపిల్లను కావాల్సిన దానికంటే ఎక్కువగా అభిమానిస్తోందని అనుకున్నాను మొదటి రోజు కదా! పది రోజులు గడిస్తే అంతా





సర్దుకుంటుందని "సరేలే!" అన్నాను

రాత్రి రెండు గంటలప్పుడు ఎవరో నన్ను తట్టి లేపుతున్నట్టుగా అన్పించింది. మెల్లగా తెలివి తెచ్చుకుని చూసేసరికి ప్రణుతి నా దగ్గర కూర్చుని నన్ను పిలుస్తోంది. అన్ని సంవత్సరాలుగా అది పుట్టినప్పటి నుండి రాత్రి మధ్యలో లేవలేదు మరి! కంగారుగా "ఏమ్మా! ఏమైంది?" అన్నాను.

"అది పాస్ కెళ్ళాలేమో నాన్నా!" అంటూ దీనంగా కుక్కపిల్ల వైపు చూపించింది. అది బెడ్‌మీద వాసన చూసుకుంటూ ఆ చివరకు, ఈ చివరకూ తిరుగుతూంది. దాన్ని తీసుకుని కాంపౌండ్ లోకి వచ్చి క్రిందికి వదిలాను ప్రణుతి ఆలోచన నిజమయింది. నేలమీద వాసన చూసుకుంటూ కొంచెం దూరం వెళ్ళి, రెండు పనులూ కానిచ్చింది

చంద్రుడు నడినెత్తి మీదినుంచి మల్లెపూల వర్షంలా వెన్నెలలు కురిపిస్తున్నాడు. కొబ్బరాకులు మత్తెక్కి వూగుతూ, చల్లని పవనాలు వీస్తున్నాయి. గులాబీలు సుమధుర పరిమళాలతో ఎన్నో కోరికలను రేపుతున్నాయి. ఇంతటి ప్రశాంతమైన వాతావరణాన్ని చూడగలిగి నందులకు ప్రణుతికి మనసులోనే థాంక్స్ చెప్పుకున్నాను శారదను నిద్ర లేపుదామనుకున్నాను. కానీ మళ్ళా ఎందుకో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాను.

పాదాలమీద చల్లగా తగలగా క్రిందికి చూశాను. కుక్కపిల్ల ప్రేమగా తన నాలుకతో నాకుతోంది. దానికేం సంతోషం వేసిందో మరి... కుయ్.. కుయ్.... మంటూ రెండు గెంతులు గెంతి కాంపౌండ్ అంతా పరుగెట్ట సాగింది. ప్రణుతి తన నిద్దురను కూడా మరిచిపోయి దానితో పాటు పరుగెట్టసాగింది.

కొంచెం సేపు ఆడుకున్న తరువాత ఇద్దరినీ తీసుకెళ్ళి పడుకో బెట్టాను

* * * *

ఉదయం నేను నిద్ర లేచేటప్పటికి, ప్రణుతి కుక్కపిల్లకు స్నానం చేయించి, ఎండలో వుంచి టవల్‌తో దాన్ని తుడుస్తోంది దానికోసమని విడిగా ఒక సబ్బును వుంచింది అలాగే అన్నం తినడానికి ఒక కంచం, పాలు తాగడానికి పాత్ర కూడా దానికోసమని ప్రత్యేకించింది ఇన్ని మంచి పద్ధతులు ప్రణుతి కెలా తెలిసాయో కదా" అనుకున్నాను. ఆ తరువాత కడుపు నిండా పాలు తాగించింది ముద్దుగా దాని ముఖం మీద ముద్దు పెట్టుకుంది కుక్కపిల్ల కూడా తగిన రెస్పాన్స్ ఇచ్చింది నాలుకతో సడన్‌గా ప్రణుతి చెంపమీద ముద్దు పెట్టేసింది

ప్రణుతి టిఫిన్‌చేసి స్కూలు కెళుతూ నాకు, శారదకు 'టా!టా' చెప్పింది. వీధిలోకి వెళ్ళి మరచిపోయిన దానిలా మళ్ళీ వెనక్కు వచ్చింది ఏయ్! టా! టా అంది కుక్కపిల్లతో. దానికేదో అర్థమైనట్టు లేచి ప్రణుతి దగ్గరకు పరుగెత్తుకెళ్ళింది. దానిని ఆప్యాయంగా నిమురుతూ దీనికో 'పేరు పెట్టాలి' అనుకుంది మనసులో ప్రణుతి


సాయంకాలం స్కూలునుండి నలుగురు స్నేహితులను వెంటేసుకొచ్చింది ప్రణుతి.


'డాడీ' మా ఫ్రెండ్స్‌కు టీపార్టీ యివ్వాలి అంది ప్రణుతి.

ఎందుకేమిటి?" అంది శారద లోపలినుండి వస్తూ

"మన కుక్కపిల్లకు ఇప్పుడు పేరు పెట్ట బోతున్నాను కదా?" అంది

ఛ... కనీసం ఈ ఆలోచన కూడా నాకు తట్టనందుకు నన్ను నేను తిట్టుకున్నాను





"పేరు పెట్టాలని ఎవరు చెప్పారమ్మా?" అన్నాను. ఈ ఐడియా దీనికెలా తట్టిందా అనుకుంటూ.

"ఒకరు చెప్పాలేమిటి? పేరు లేకుండా దాన్నేమని పిలవాలి?" అంది

ప్రణుతి, 'ఇంకొకరికి నామకరణం చేయగా ఎవుడూ చూడనూ లేదు, కనీసం ఆ సందర్భాన్ని గురించి వినికూడా వుండలేదు మరి పేరు పెట్టాలనే ఆలోచన ఎందుకొచ్చిందో!.....బహుశా వంశపారంపర్యంగా వచ్చే జీన్స్ యొక్క ప్రభావం కాబోలని సరిపెట్టుకున్నాను

"ఏం పేరు పెట్టాలనుకుంటున్నావు?" అన్నాను. "నీవొక పేరు చెప్పు డాడీ. "జూలీ!" నాకు బాగా నచ్చిన పేరు అది. చెప్పాను

"ఊ... ఆడపేరులాగా వుంది. ఇది మగ పిల్ల కాదా డాడీ? నువ్వు చెప్పమ్మా?" అంది.

"అయితే.... రాము" అంది శారద. బహుశా ఈ పిడకి ఎక్కువగా నచ్చిన పేరేమో అని అనుకున్నాను

"మరీ పాతదిగా వుందమ్మా!" అంది ప్రణుతి పేరు కుదరలేదన్న భాదతో.

'నీకు నచ్చిన పేరు చెప్పమ్మా!" అన్నాను.

"మనమేం పేరు పెట్టాలనుకున్నామే!" అంది ప్రణుతి స్నేహితులవైపు చూస్తూ. ఓహోముందే నిర్ణయించుకుని వచ్చారన్నమాట.

అందరూ కోరస్‌లో "ట్వింకిల్" అన్నారు. ఆ పేరు అద్భుతంగా వుందని నేను, శారద ఒప్పుకోక తప్పలేదు శారద అందరికీ టీ, బిస్కట్స్ అందించింది కుక్కపిల్లను తీసుకొచ్చి టేబిల్‌పై కూర్చోబెట్టింది ప్రణుతి.

"ట్వింకిల్, ట్వింకిల్, లిటిల్ స్టార్
హౌ ఐ వండర్ వాట్ యు ఆర్
అప్ అబౌవ్ ది వరల్డ్ సోహై
లైక్ ఎ డైమండ్ ఇన్‌ది స్కై" అంటూ అదేదో పేరంటపు పాటలాగ అందరూ లయబద్ధంగా పాడసాగారు.

"ట్వింకిల్" అంది ప్రణుతి గట్టిగా రెండు చెవులూ ముందుకూ, వెనక్కూ ఊపింది కుక్కపిల్ల

మై డియర్ ట్వింకిల్

వింటున్నట్టుగా మళ్ళీ "ట్వింకిల్" అంది. ఈసారి తలతిప్పి చూసింది ప్రణుతివైపు. "ట్వింకిల్" ఇంకోసారి అంది. తోక ఊపుకుంటూ లేచి నిల్చుంది. ఒక్క వుదుటన క్రిందకు దూకి, కాంపౌండులోకి పరుగెత్తు కెళ్ళింది. అందరూ దాన్ని "ట్వింకిల్, ట్వింకిల్" అని పిలుస్తూ వెళ్ళిపోయారు.

వారం రోజులు అలవాటు పడ్డ తరువాత "ట్వింకిల్" అని పిలిస్తే ఎక్కడున్నా పరుగెత్తు కొచ్చేది. రోజూ సాయంకాలం పూట దానితో ఆడుకోడానికి అలవాటు పడింది ప్రణుతి. శారద కూడా దాని చిలిపి చేష్టలను నవ్వుతూ గమనిస్తుండేది.

ఒక రోజు శారద ట్వింకిల్‌ని ఇంట్లో వుంచి తాళంవేసి బజారుకు వెళ్ళాల్సి వచ్చింది. ఓ రెండు గంటల తరువాత ఇంటికొచ్చి తలుపు తీసేసరికి, అది మీదిమీది కెగబడుతూ, కాళ్ళచుట్టూ తిరుగుతూ, కుయ్. కుయ్.. మని రాగాలు తీస్తూ ప్రేమగా తన కాళ్ళు రెండూ నాకుతూ, నానాహంగామా చేసింది. దానితో ట్వింకిల్ మీద గల ద్వేషమంతాపోయింది శారదకు

అలాగా ఓ రెండు నెలలు అందరికీ హాయిగా గడిచిపోయాయి మా ట్వింకిల్‌తో.

"శారదా! నా ఎల్‌టిఫ్. సి శాంక్షన్ అయింది. రేపే మనందరం ఊరెళ్ళిపోతున్నాము ఒక్క నెల రోజులు హాయిగా గడిపి వద్దాం!" అన్నాను. ఆ న్యూస్‌కు శారదచాలా సంతోషించింది. శారదదీ, నాదీ ఒకే ఊరు కావడంవల్ల, ఆమె తరఫు నుండో, నావైపు నుండో ఎవరో ఒకరు అపుడపుడూ వచ్చేవారు. 'అందువల్ల మాకు మా ఊరు వెళ్ళడం అంత అవసరమనిపించలేదు. ఇప్పటికైనా వెళ్ళడం శారద పోరగా, పోరగా కుదిరింది.

ప్రణుతి స్కూలునుండి రాగానే ఈ విషయం చెప్పాను ఊరంటే అది సంబరపడిపోయింది. 'మరి' మన ట్వింకిల్‌ని కూడా తీసుకెళ్దామా?" అంది

అసలు దాని ప్రసక్తే మరిచిపోయాము. అంత దూరం దాన్నిలా తీసుకెళ్ళగలము? పైగా విచిత్రంగా వుంటుంది కూడా!

"ప్రక్కింటి ఆంటీ వాళ్ళ యింట్లో వదిలి వెళదాం బేబీ! మళ్ళీ మనం తొందరగా వచ్చేస్తాం కదా!" అన్నాను.

"వాళ్ళు సరిగా చూసుకోరేమో డాడీ!" అంటూ తన అనుమానాన్ని వ్యక్తం చేసింది.

"మనం చెప్దామమ్మా! పాలవాణ్ణి పాలు వాళ్ళింట్లో పోయమందాం! దాని బిస్కట్లు వాళ్ళ కిద్దాం!' అన్నాను అన్యమనస్కంగానే "సరే" అంది ప్రణుతి, ఆ మరుసటి రోజు బయలుదేరి ఊరువెళ్ళాము.

* * *

ఆ రోజు రాత్రి అలవాటు ప్రకారం రెండు గంటలకు మెలుకువ వచ్చింది ప్రక్కకు తిరిగి చూశాను. ప్రణుతి లేచి కూర్చుని, దేని కోసమో బెడ్ మీద వెతుకుతోంది. "ఏమిటమ్మా!" అన్నాను. "ట్వింకిల్ ఏది నాన్నా?" అంది. "అది ఇక్కడ లేదమ్మా! అక్కడ మనింట్లో... అదే... ఇంజనీర్ ఆంటీ వాళ్ళింట్లో వుంది. ఇది తాతయ్య యిల్లు" అన్నాను. పరిసరాలు ఒకసారి గమనించి "ట్వింకిల్ ఎలా వుందో!" అనుకుంటూ పడుకుంది.

ఉదయం నేను నిద్ర లేవగానే, "నాన్నా నాకు ట్వింకిల్‌ని చూడాలని వుంది!" అంటూ బాంబు పేల్చింది ప్రణుతి.

"ఇల్లు విడిచి రెండు రోజులైనా కాలేదు. అపుడే బెంగేమిటమ్మా! ఆంటీ వాళ్ళు బాగానే చూసుకుంటారు కదూ!! ఇంకో రెండు వారాలు వుండి వెళ్ళిపోదాము " అంటూ సముదాయించాను.

"ఊహూ .. నాకిపుడే వెళ్ళిపోవాలి!" అంటూ మంకుపట్టు పట్టింది

"సరేలే! ముందు వెళ్ళి టిఫిన్ చేసిరా!" అన్నాను.

"నిజమేనా?" రెట్టించి అడిగింది

'వెళదాం!' అన్నాను.

నా బాల్య స్నేహితుడిని కలుసుకోవడానికి ప్రక్క



సర్దుకుంటుందని "సరేలే!" అన్నాను

రాత్రి రెండు గంటలపుడు ఎవరో నన్ను తట్టి లేపుతున్నట్టుగా అన్పించింది. మెల్లగా తెలివి తెచ్చుకుని చూసేసరికి ప్రణుతి నా దగ్గర కూర్చుని నన్ను పిలుస్తోంది. అన్ని సంవత్సరాలుగా అది పుట్టినప్పటి నుండి రాత్రి మధ్యలో లేవలేదు మరి! కంగారుగా "ఏమ్మా! ఏమైంది?" అన్నాను.

"అది పాస్ కెళ్ళాలేమో నాన్నా!" అంటూ దీనంగా కుక్కపిల్ల వైపు చూపించింది. అది బెడ్‌మీద వాసన చూసుకుంటూ ఆ చివరకు, ఈ చివరకూ తిరుగుతూంది. దాన్ని తీసుకుని కాంపౌండ్ లోకి వచ్చి క్రిందికి వదిలాను ప్రణుతి ఆలోచన నిజమయింది. నేలమీద వాసన చూసుకుంటూ కొంచెం దూరం వెళ్ళి, రెండు పనులూ కానిచ్చింది. చంద్రుడు నడినెత్తి మీదినుంచి మల్లెపూల వర్షంలా వెన్నెలలు కురిపిస్తున్నాడు. కొబ్బరాకులు మత్తెక్కి వూగుతూ, చల్లని పవనాలు వీస్తున్నాయి గులాబీలు సుమధుర పరిమళాలతో ఎన్నో కోరికలను రేపుతున్నాయి. ఇంతటి ప్రశాంతమైన వాతావరణాన్ని చూడగలిగి నందులకు ప్రణుతికి మనసులోనే థాంక్స్ చెప్పుకున్నాను. శారదను నిద్ర లేపుదామనుకున్నాను. కానీ మళ్ళా ఎందుకో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాను.

పాదాలమీద చల్లగా తగలగా క్రిందికి చూశాను. కుక్కపిల్ల ప్రేమగా తన నాలుకతో నాకుతోంది. దానికేం సంతోషం వేసిందో మరి ... కుయ్. కుయ్... మంటూ రెండు గెంతులు గెంతి కాంపౌండ్ అంతా పరుగెట్ట సాగింది. ప్రణుతి తన నిద్దురను కూడా మరిచిపోయి దానితో పాటు పరుగెట్టసాగింది.



కొంచెం సేపు ఆడుకున్న తరువాత ఇద్దరిని తీసుకెళ్ళి పడుకో బెట్టాను

* * * *

ఉదయం నేను నిద్ర లేచేటప్పటికి, ప్రణుతి కుక్కపిల్లకు స్నానం చేయించి, ఎండలో వుంచి టవల్‌తో దాన్ని తుడుస్తోంది దానికోసమని విడిగా ఒక సబ్బును వుంచింది అలాగే అన్నం తినడానికి ఒక కంచం, పాలు తాగడానికి పాత్ర కూడా దానికోసమని ప్రత్యేకించింది ఇన్ని మంచి పద్ధతులు ప్రణుతి కెలా తెలిసాయో కదా" అనుకున్నాను. ఆ తరువాత కడుపు నిండా పాలు తాగించింది ముద్దుగా దాని ముఖం మీద ముద్దు పెట్టుకుంది. కుక్కపిల్ల కూడా తగిన రెస్పాన్స్ ఇచ్చింది నాలుకతో సడన్‌గా ప్రణుతి చెంపమీద ముద్దు ఎక్స్‌ప్రెస్ చేసింది

ప్రణుతి టిఫిన్‌చేసి స్కూలు కెళుతూ నాకు శారదకు 'టాటా!' చెప్పింది. వీధిలోకి వెళ్ళి మరచిపోయిన దానిలా మళ్ళీ వెనక్కు వచ్చింది ఎయ్! టా టా అంది కుక్కపిల్లతో. దానికేదో అర్ధమైనట్టు లేచి ప్రణుతి దగ్గరకు పరుగెత్తుకెళ్ళింది దానిని ఆప్యాయంగా నిమురుతూ దీనికో పేరు పెట్టాలి' అనుకుంది మనసులో ప్రణుతి


సాయంకాలం స్కూలునుండి నలుగురు స్నేహితులను వెంటేసుకొచ్చింది ప్రణుతి.


"డాడీ! మా ఫ్రెండ్స్‌కు టీపార్టీ యివ్వాలి అంది ప్రణుతి.

ఎందుకేమిటి" అంది శారద లోపలినుండి వస్తూ.

మన కుక్కపిల్లకు ఇప్పుడు పేరు పెట్ట బోతున్నాను కదా?' అంది

ఛ.. కనీసం ఈ ఆలోచన కూడా నాకు తట్టనందుకు నన్ను నేను తిట్టుకున్నాను





"పేరు పెట్టాలని ఎవరు చెప్పారమ్మా?" అన్నాను. ఈ ఐడియా దీనికెలా తట్టిందా అనుకుంటూ.

"ఒకరు చెప్పాలేమిటి? పేరు లేకుండా దాన్నేమని పిలవాలి?" అంది

ప్రణుతి, 'ఇంకొకరికి నామకరణం చేయగా ఎపుడూ చూడనూ లేదు, కనీసం ఆ సందర్భాన్ని గురించి వినికూడా వుండలేదు. మరి పేరు పెట్టాలనే ఆలోచన ఎందుకొచ్చిందో! ....బహుశా వంశపారంపర్యంగా వచ్చే జీన్స్ యొక్క ప్రభావం కాబోలని సరిపెట్టుకున్నాను

"ఏం పేరు పెట్టాలనుకుంటున్నావు?" అన్నాను. "నీవొక పేరు చెప్పు డాడీ.' "జూలీ!" నాకు బాగా నచ్చిన పేరు అది. చెప్పాను.

"ఊ... అదపేరులాగా వుంది. ఇది మగ పిల్ల కాదా డాడీ? నువు చెప్పమ్మా?" అంది.

"అయితే.... రాము" అంది శారద. బహుశా ఈ విడకి ఎక్కువగా నచ్చిన పేరేమో అని అనుకున్నాను.

"మరీ పాతదిగా వుందమ్మా" అంది ప్రణుతి పేరు కుదరలేదన్న భాదతో.

'నీకు నచ్చిన పేరు చెప్పమ్మా!" అన్నాను.

"మనమేం పేరు పెట్టాలనుకున్నామే!" అంది ప్రణుతి స్నేహితులవైపు చూస్తూ. ఓహోముందే నిర్ణయించుకుని వచ్చారన్నమాట.

అందరూ కోరస్‌లో "ట్వింకిల్" అన్నారు. ఆ పేరు అద్భుతంగా వుందని నేను, శారద ఒప్పుకోక తప్పలేదు. శారద అందరికీ టీ, బిస్కట్స్ అందించింది కుక్కపిల్లను తీసుకొచ్చి టేబిల్‌పై కూర్చోబెట్టింది ప్రణుతి.

"ట్వింకిల్, ట్వింకిల్, లిటిల్ స్టార్
హౌ ఐ వండర్ వాట్ యు ఆర్
అప్ అబౌవ్ ది వరల్డ్ సోహై
లైక్ ఎ డైమండ్ ఇన్‌ది స్కై" అంటూ అదేదో పేరంటపు పాటలాగ అందరూ లయబద్ధంగా పాడసాగారు.

"ట్వింకిల్" అంది ప్రణుతి గట్టిగా రెండు చెవులూ ముందుకూ, వెనక్కూ ఊపింది కుక్కపిల్ల

మై డియర్ ట్వింకిల్

వింటున్నట్టుగా మళ్ళీ "ట్వింకిల్!" అంది. ఈసారి తలతిప్పి చూసింది ప్రణుతివైపు. "ట్వింకిల్" ఇంకోసారి అంది తోక ఊపుకుంటూ లేచి నిల్చుంది. ఒక్క వూపున క్రిందకు దూకి, కాంపౌండులోకి పరుగెత్తు కెళ్ళింది. అందరూ దాన్ని "ట్వింకిల్, ట్వింకిల్" అని పిలుస్తూ వెళ్ళిపోయారు.

వారం రోజులు అలవాటు పడ్డ తరువాత "ట్వింకిల్" అని పిలిస్తే ఎక్కడున్నా పరుగెత్తు కొచ్చేది. రోజూ సాయంకాలం పూట దానితో ఆడుకోడానికి అలవాటు పడింది ప్రణుతి. శారద కూడా దాని చిలిపి చేష్టలను నవ్వుతూ గమనిస్తుండేది.

ఒక రోజు శారద ట్వింకిల్‌ని ఇంట్లో వుంచి తాళంవేసి బజారుకు వెళ్ళాల్సి వచ్చింది. ఓ రెండు గంటల తరువాత ఇంటికొచ్చి తలుపు తీసేసరికి, అది మీదిమీది కెగబడుతూ, కాళ్ళచుట్టూ తిరుగుతూ, కుయ్ .కుయ్..మని రాగాలు తీస్తూ ప్రేమగా తన కాళ్ళు రెండూ నాకుతూ, నానాహంగామా చేసింది దానితో ట్వింకిల్ మీద గల ద్వేషమంతాపోయింది శారదకు.

అలాగా ఓ రెండు నెలలు అందరికీ హాయిగా గడిచిపోయాయి మా ట్వింకిల్‌తో.

"శారదా! నా ఎల్‌టీసీ. సి. శాంక్షన్ అయింది రేపే మనందరం ఊరెళ్ళిపోతున్నాము. ఒక్క నెల రోజులు హాయిగా గడిపి వద్దాం!" అన్నాను. ఆ న్యూస్‌కు శారదచాలా సంతోషించింది. శారదదీ, నాదీ ఒకే ఊరు కావడంవల్ల, ఆమె తరఫు నుండో, నావైపు నుండో ఎవరో ఒకరు అపుడపుడూ వచ్చేవారు అందువల్ల మాకు మా ఊరు వెళ్ళడం అంత అవసరమనిపించలేదు ఇప్పటికైనా వెళ్ళడం శారద పోరగా, పోరగా కుదిరింది.

ప్రణుతి స్కూలునుండి రాగానే ఈ విషయం చెప్పాను. ఊరంటే అది సంబరపడిపోయింది. "మరి మన ట్వింకిల్‌ని కూడా తీసుకెళ్దామా?" అంది.

అసలు దాని ప్రసక్తే మరిచిపోయాము. అంత దూరం దాన్నెలా తీసుకెళ్ళగలము? పైగా విచిత్రంగా వుంటుంది కూడా!

"ప్రక్కింటి ఆంటీ వాళ్ళ యింట్లో వదిలి వెళదాం బేబీ! మళ్ళీ మనం తొందరగా వచ్చేస్తాం కదా!" అన్నాను.

"వాళ్ళు సరిగా చూసుకోరేమో డాడీ!" అంటూ తన అనుమానాన్ని వ్యక్తం చేసింది.

"మనం చెప్దామమ్మా! పాలవాళ్ళ్ని పాలు వాళ్ళింట్లో పోయమందాం! దాని బిస్కట్లు వాళ్ళ కిద్దాం!" అన్నాను. అన్యమనస్కంగానే "సరే" అంది ప్రణుతి ఆ మరుసటి రోజు బయలుదేరి ఊరువెళ్ళాము.

* * *

ఆ రోజు రాత్రి అలవాటు ప్రకారం రెండు గంటలకు మెలుకువ వచ్చింది. ప్రక్కకు తిరిగి చూశాను. ప్రణుతి లేచి కూర్చుని, దేని కోసమో బెడ్ మీద వెతుకుతోంది. "ఏమిటమ్మా!" అన్నాను. "ట్వింకిల్ ఏది నాన్నా?" అంది. "అది ఇక్కడ లేదమ్మా! అక్కడ మనింట్లో.,. అదే .. ఇంజనీర్ ఆంటీ వాళ్ళింట్లో వుంది ఇది తాతయ్య యిల్లు" అన్నాను. పరిసరాలు ఒకసారి గమనించి "ట్వింకిల్ ఎలా వుందో!" అనుకుంటూ పడుకుంది.

ఉదయం నేను నిద్ర లేవగానే, "నాన్నా నాకు ట్వింకిల్‌ని చూడాలని వుంది!" అంటూ బాంబు పేల్చింది ప్రణుతి.

"ఇల్లు విడిచి రెండు రోజులైనా కాలేదు. అపుడే బెంగేమిటమ్మా! ఆంటీ వాళ్ళు బాగానే చూసుకుంటారు కదూ!! ఇంకో రెండు వారాలు వుండి వెళ్ళిపోదాము." అంటూ సముదాయించాను.

"ఉహూ . నాకిపుడే వెళ్ళిపోవాలి!" అంటూ మంకుపట్టు పట్టింది

"సరేలే! ముందు వెళ్ళి టిఫిన్ చేసిరా!" అన్నాను.

'నిజమేనా?" రెట్టించి అడిగింది

"వెళదాం!" అన్నాను.

నా బాల్య స్నేహితుడిని కలుసుకోవడానికి ప్రక్క

వూరు వెళ్ళాము. ప్రణుతి టిఫిన్ చేసి వచ్చి నా కోసం వెతికింది. నా ఫ్రెండ్ బలవంతం చేయడం వల్ల ఆ రాత్రి వాడింట్లోనే వుండిపోయాను. ఉదయం ఇంటి కొచ్చేసరికి ప్రణుతి మంచం పట్టేసింది. డాక్టర్ వచ్చి పరీక్ష చేస్తున్నాడు. శారద కళ్లలో నీళ్లు పెట్టుకుని చూస్తూంది.

"ఏమయింది?" అన్నాను కంగారుగా శారదతో.

"మీరు వెళ్ళి నప్పటి నుండి ట్వింకిల్, ట్వింకిల్ అని ఒకటే గొడవండీ! మీరేమో పోదామని చెప్పారట మీరు కన్పించక పోయేసరికి, ప్రొద్దున చేసిన టిఫిన్ తప్ప ఇంత వరకూ పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టుకోలేదు" అంది.

"ఎలా వుంది డాక్టర్?" అన్నాను.

"ఆహారం తీసుకోక పోవడం వల్ల నీరస మొచ్చింది. కొద్దిగా జ్వరముంది. ఇంజక్షన్ చేశాను. ఈ మాత్రలు వాడండి తగ్గిపోతుంది" అంటూ వెళ్ళిపోయాడు

ప్రణుతి దగ్గిర కూర్చుని, తలను నా ఒళ్ళో పెట్టుకుని "బేబీ!" అన్నాను. నా గొంతుకను గుర్తుపట్టి మెల్లగా కళ్ళు తెరిచింది "ఎలా వుందమ్మా?" అన్నాను. "ట్వింకిల్ కావాలి డాడీ!" అంది. "ఈ మాత్ర వేసుకోమ్మా! నీకు సుస్తీ తగ్గగానే వెళ్ళిపోదాం!" అన్నాను

"నాకు వద్దు పో! అక్కడ నా ట్వింకిల్‌కు ఎవరు అన్నం పెడతారు, పాలెవరు పోస్తారు? నాకు ఇపుడే ట్వింకిల్ కావాలి" అంది గుక్కపట్టి ఏడుస్తూ

నీ చేతిలో నే వుంది

కడలిని
పడవ
చీల్చే వరకు
కడలి
అభేద్యం!
చీకటిని
చిరుదీపం
చీల్చే వరకు
చీకటి
అగమ్యం!

-అడిగోపుల వెంకటరత్నమ్

"ఆంటీ వాళ్లకు నేను వుత్తరం వ్రాస్తాను కదూ! దాన్ని బాగా చూసుకోమని! నీకేం దిగులు వద్దు. ఈ మాత్ర వేసుకో!" అన్నాను.

"మరి.. దానికి మటన్ ఎవరు పెడతారు?" అంది.

"వాళ్లే పెడతారు." అన్నాను.

"వాళ్ళు మాంసం తినరుగా!?" ఇంకో ప్రశ్నకు గానీ, సమాధానానికి కానీ అవకాశమియకుండా వెంటనే అంది. అబద్ధాన్ని కూడా అందంగా చెప్పలేకపోయి నందుకు నొచ్చుకున్నాను.

'నాకు ట్వింకిల్‌ని ఇస్తారా ఇవ్వండి. లేకపోతే నేను అన్నం అసలు ముట్టుకోను " అని తెగేసి చెప్పేసింది. అది చెప్పీ, ఇది చెప్పీ ఆ రోజు గడచిపోయింది. కానీ ఆ రోజు కూడా ఏమీ తినలేదు ప్రణుతి


ఆ మరుసటి రోజు అందరికీ భారంగా తెల్ల వారింది. డాక్టరు వచ్చాడు, చూశాడు జ్వరం తగ్గిపోయింది కానీ . ట్వింకిల్, ట్వింకిల్ అని ఒకటే కలవరింత శబ్దం కూడా స్పష్టంగా రావడం లేదు పెదవుల కదలికను బట్టి అర్థం చేసుకోవాల్సి వస్తోంది మూసిన కన్ను అస్సలు.తెరవడం లేదు అది బాహ్య స్పృహలోనే లేదు ప్రణుతి కోమాలోకి వెళ్ళిందని డాక్టరు చెప్పాడు. వెంటనే టౌనుకు తీసుకెళ్లమన్నాడు.

'మనం తిరిగి వెళ్ళిపోదామండీ! ఇదేదో నా బిడ్డ ప్రాణాల మీదికి వచ్చేటట్టుంది. ఆ కుక్కపిల్లను చూస్తేనే కానీ దీని మనసు కుదుట పడేటట్టు లేదు." అంది శారద ఏడుస్తూ.

"అవును బాబూ! అంతగా అయితే అక్కడే ట్రీట్‌మెంటు ఇప్పించవచ్చు నేను కూడా మీతో వస్తాను వెంటనే బయలుదేరండి." అంటూ మానాన్న కూడా తొందర చేశాడు ఇంకేం ఆలోచించకుండా వచ్చేశాము.

బస్ స్టేషన్‌లో దిగి ఆలస్యం చేయకుండా ఆటో లో ఇంటికి వచ్చాము ఇంటి తాళం తీసి ప్రణుతిని మంచంలో పడుకోబెట్టాను. వండాలోకి వచ్చి, "ట్వింకిల్ . ట్వింకిల్" అని గట్టిగా అరిచాను. దాని జాడ ఎక్కడా అగుపించలేదు ఛక్క పరుగున ప్రక్కింటి కెళ్లాను. ఆవిడ నన్ను చూడగనే రిలీఫ్

ఈ వేమన పద్యాలు



తొత్రువాని మిగుల తొందరబెట్టకు
వెఱ్ఱివాని మాట వినగరాదు
వెఱ్ఱి కుక్కబట్టి వేటాడ వచ్చునా
విశ్వదాభిరామ వినురవేమ

ఫేలయినట్టు, "హమ్మయ్య!.....వచ్చేశారా? మాకు సగం బెంగ తీరిపోయిందండీ! మీరు వెళ్ళినప్పటి నుండీ అది చుక్క మంచినీళ్ళు కూడా త్రాగలేదంటే నమ్మండి! దాన్ని సక్రమంగా మీకు అప్పగించ గలమో, లేదో అని భయపడ్డాము." ఇంకా తన 'ఉపన్యాసాన్ని పొడిగించేదేమో! "అది ఇప్పుడెక్కడ?" అంటూ అడ్డు తగిలాను. "రెండు రోజులనుండే అది కనిపించడంలేదు. అది వస్తుందేమోనని మేము కూడా ఎదురుచూస్తున్నాము." అంటూ చావు కబురు చల్లగా చెప్పింది. ఆ మాట విని నేను నిశ్చేష్టుడ నయ్యాను. ఇప్పుడెలా? భారంగా అడుగులు వేస్తూ ఇంట్లోకి వెళ్ళాడు. శారద కోటి

మైడియర్ ట్వింకిల్

ఆశలతో ట్వింకిల్ కోసం ఎదురుచూస్తోంది. ప్రణుతి ట్వింకిల్‌ని మంత్రంలా జపిస్తూనే వుంది. నా ఒళ్ళంతా చెమటపట్టి ఫెయింటయి కుర్చీలో చతికిలబడ్డాను. "అది.....లే....దు రెండు రోజులు నుండి.....యింటికే రాలేదట" అంటూ కళ్ళు మూసుకున్నాను. శారద ముఖంలోని దీనత్వాన్ని చూడలేక.

ఇంతలో "కూ.....య్.. .య్"మని శక్తినంతా కూడదీసుకుని, బాధాపూరితమైన శబ్దం, మైలు దూరంనుండి వినిపించినట్లయింది. నాలో ఆవరించిన నీరసం ఆ కూతతో పటాపంచలయి పోయింది ఒకవుదుటున మే మంచరం గుమ్మంలోకి వచ్చి చూశాము. యుద్ధ భూమినుండి రక్తసిక్తమై తిరిగొచ్చిన వీరుడిలా. ట్వింకిల్ ఒళ్ళంతా ఎర్రటి మరకలతో, కాలువెంట గోడను ఆసరాగా చేసుకుని భారంగా అడుగులు వేస్తూ నెమ్మదిగా వస్తోంది నేను నడువలేను నా దగ్గరకి రండి అన్నట్లు తల వూపుతోంది నేను వెళ్ళి దానిని నా రెండు చేతులలోకి తీసుకున్నాను ఆప్యాయంగా నా చేతిని నాకింది దాన్ని చూస్తుంటే నా గుండె తరుక్కుపోయింది ఎక్కడ ముట్టుకున్నా గాయాలే తోక మధ్యలో విరిగిపోయి వ్రేలాడుతూంది ఒక కన్ను బాగా చితికిపోయి దానిమీద రక్తం గడ్డకట్టుక పోయింది తెల్లటి బొచ్చంతా, ఎర్రటి రక్తంతో తడిసిపోయి వుంది. దాని ఈ స్థితికి కారణం వీధి కుక్కలేనా. ఏ అల్లరిపిల్లలైనా కావచ్చు దాని ఎముకలు నా చేతికి సూదుల్లా గుచ్చుకుంటు న్నాయి. అది కష్టంమీద శ్వాస పీలుస్తోంది. అది శ్వాసించినప్పుడు దాని పొట్ట అతుక్కుపోయి, ప్రేగులు కూడా కరిగిపోయాయా అన్పించింది. దాన్ని తీసుకుని ప్రణుతి మంచం దగ్గరకు నెమ్మదిగా నడిచాను.

"ప్రణుతీ! ఇదిగోమ్మా!" నీ ట్వింకిల్! ఒక్కసారి కళ్ళు తెరిచి చూడమ్మా!" అన్నాను. పలువరిస్తుందే తప్ప తెలివి తెచ్చుకోవడం లేదు. ట్వింకిల్‌ని మంచం మీద పడుకోబెట్టి, ప్రణుతి చేయితీసుకుని దాని శరీరంమీద వుంచి నిమిరించాను. ట్వింకిల్ ఒక కన్ను నుండి నీరు కారుస్తూ ప్రణుతి వైపు దీనంగా చూస్తోంది. ప్రణుతిలో పలవరింత ఆగిపోయింది. కనుబొమలు రెండూ దగ్గరకొచ్చాయి. కళ్ళు మూసుకునే చేతో దాన్ని తాకింది మెల్లగా కళ్ళు విప్పింది. లేచి కూర్చుంది.

"ఇదేమిటి డాడీ! ఇది మన ట్వింకిలేనా? ఒళ్ళంతా ఈ గాయాలేమిటి?" అంటూ ఆశ్చర్యంగా దాన్ని గుండెలకు హత్తుకుంది. ఆ కుక్కపిల్లకు బాధ కలిగిందో, ఆనందం కలిగిందో మరి చిత్తుగా మూలిగింది. మెల్లగా తన తలను పైకెత్తి నాలుకను బయటకు చాపింది. ప్రేమగా ప్రణుతి ముఖాన్ని నాకింది. నేను బిస్కట్ ప్యాకట్ ప్రణుతికి అందించాను. అందులోనుండి ఒక బిస్కట్ తీసి ట్వింకిల్ నోటిదగ్గర పెట్టింది. దాన్ని తన పళ్ళతో అందుకుని అందరివైపు ఒకసారి చూసింది.... అంతే.....ప్రణుతి చేతులనుండి జారిపోయి మంచంమీద నుండి క్రిందకు, కదలక అలాగే వుండిపోయింది. దాని ప్రాణాలు పోయాయి. ఆత్రుతగా ప్రణుతి మంచంమీద నుండి క్రిందికి వంగి చూసింది. తన "ప్రాణం" నిశ్చలంగా పడివుంది.

ఒక్కక్షణం....ఒకే ఒక్క క్షణం ప్రణుతి గుండె పనిచేయడం మానివేసింది. ఆ "క్షణం" చాలు. తన ట్వింకిల్‌ను చేరుకోవడానికి ఆ "క్షణానికి" ప్రణుతి "ఆత్మ" మనసారా కృతజ్ఞతలు తెలుపుకుంది. తన ప్రాణానికంటే ఎక్కువగా అభిమానించే ట్వింకిల్‌తో కలిసి ఇంకో లోకానికి ప్రయాణం సాగించింది ప్రణుతి. □


కొత్త
విప్రో శికాకాయ్ సబ్బు
ప్రకృతి సిద్ధమైన శికాయ సద్గుణాలతో
నిండిన కొత్త విప్రో శికాకాయ్ సబ్బు.
పట్టులాంటి మెత్తని, సువాసనా
భరితమైన దీని నురగ శ్రద్ధగా,
ప్రేమగా శుభ్రం చేస్తుంది.
మీ సహజ సౌందర్యాన్ని నిలిపి
ఉంచుతుంది.
WIPRO
SHIKAKAI
SOAP
FOR SOFT AND SILKY HAIR
విప్రో
శికాకాయ్
సబ్బు
పట్టులాంటి మెత్తని శిరోజాల కోసం

అభిమాన తారలపై అభిప్రాయం

సూపర్ స్టార్, గ్లామర్ క్వీన్, ఉత్తమ నటి అవార్డు విన్నర్, వెండి తెర కాంతి విజయశాంతి నా అభిమాన నటి. ఆమె నటించిన ప్రతి చిత్రం ఒక సందేశాత్మక చిత్రంగా ఉండడంతో ఆమె నటనా చాతుర్యానికి మెరుగులు దిద్దినట్లుంది. నేటి భారతం, ప్రతిఘటన, రేపటి పౌరులు, వందేమాతరం,






అరుణ కిరణం ఇవి ఆమె నటనా కౌశలమునకు కొన్ని మచ్చుతునకలు మాత్రమే. 'వి' ఫర్ విక్టరీ అన్నది పాత సామెత అయితే 'విక్టరీ' ఫర్ విజయశాంతి అన్నది ఆమె సృష్టించుకొన్న సామెత. పేరులోనే విజయమును కలిగి వున్న నా అభిమాన నటి విజయశాంతి ఇటు ఆర్ట్ చిత్రాలలో మాత్రమే కాకుండా గ్లామర్ పాత్రలలో కూడా తనకంటూ ఓ ప్రత్యేకతను నిలుపుకొని తెలుగు చలన చిత్ర వినీలాకాశములో ధృవతారగ వెలుగొందుతున్న నా అభిమాన నటికి ఇంకా ఎన్నెన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు రావాలని ఆశిస్తున్నాను.

–మహమ్మద్ ఫరూక్ అలీ, బొబ్బిలి

★ ★ ★

హీరోలందరిలోకి కరాటే కింగ్, అందాల నటుడు సుమన్ అంటే నాకు ఎంతో అభిమానము. "నేటి భారతం" చిత్రం చూసి నేను సుమన్ అభిమానిని అయ్యాను. "అమెరికా అల్లుడు" "దొంగల్లో దొర" "దేశంలో దొంగలుపడ్డారు" చిత్రాలలో సుమన్ నటన ప్రశంసనీయంగా ఉంది. తెలుగు చిత్రాలలో కరాటేకు శ్రీకారం చుట్టిన తొలి నటుడు సుమన్–





కరాటే ఫైట్స్‌లో సుమన్‌కు సాటి మరెవ్వరూ రారని నా అభిప్రాయం. తెలుగువాడు కానప్పటికీ తెలుగు చిత్రాలలో నటించి, చక్కని నటనతోను, రకరకాల కరాటే ఫైట్స్‌తోను తెలుగు ప్రేక్షకులను అలరించి వారి హృదయాలలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నటుడు సుమన్. సుమన్ నటించే ప్రతి చిత్రమూ వెరైటీగా ఉండాలని నా అభిప్రాయము. ఈనాడు తారాబలంకన్నా, కథాబలం ఉన్న చిత్రాలనే ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. కాబట్టి సుమన్ నటనకు ప్రాధాన్యమున్న కథా చిత్రాలలో పాత్రలను ఎన్నుకోవాలి. హఠాత్తుగా ఊహించని నేరారోపణ తనపై మోపబడి, తాను ఎంతో మానసిక బాధను అనుభవించినప్పటికీ ఈ మధ్య విడుదలయిన "శ్రీమతి కానుక" "చాదస్తపు మొగుడు" చిత్రాలలో సుమన్ చక్కటి నటనను కనబరిచాడు. సుమన్ న్యాయవాదిగా నటిస్తే చూడాలని ఉంది. కథకు వి మాత్రం ప్రాధాన్యంలేని "కంచుకవచం" "మారుతి" లాంటి చిత్రాలలో నటించవద్దని సుమన్ అభిమానిగా నా విన్నపము. త్వరలో సుమన్ పూర్తి స్వేచ్ఛను పొంది విరివిగా చిత్రాలలో నటించి, నాలాంటి అభిమానులకు ఆనందాన్ని చేకూర్చాలని ఆశిస్తూ....

–బి. రేఖ, తిరుపతి

★ ★ ★

తన మొదటి చిత్రంతో తెలుగు సినీ వినీలాకాశంలోకి దూసుకువచ్చి, నాటి నుండీ నేటిదాక ధ్రువతారలా వెలిగిపోతున్న నటకిశోరుడు చిరంజీవి నా అభిమాన నటుడు.

చిరంజీవి నటన అమోఘం, అద్భుతం,





అద్వితీయం, అపూర్వం. "రక్త సింధూరం" నుండి "రాక్షసుడు" దాకా, "ఖైదీ" నుండి "కిరాతకుడు", "చట్టానికి కళ్ళులేవు" నుండి "చంటబ్బాయి"ల దాకా దాదాపు చిరంజీవి నటించిన అన్ని చిత్రాలు ఆయన నటనా సామర్థ్యానికి తిరుగులేని ప్రతీకలు. చిరంజీవి నటన అనితర సాధ్యం, అనన్య సామాన్యం, అనుపమానం అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. హింస, ప్రతీకారం మార్కు చిత్రాలే గాకుండా "శుభలేఖ", "విజేత", "ఊరికిచ్చిన మాట" వంటి చక్కని కథా చిత్రాలు చిరంజీవి నటనాశక్తిని మరింతగా బహిర్గతం చేయడంతో సఫలమైనాయి.

కానీ బాధాకరమైన విషయమేమిటంటే చిరంజీవి యాక్షన్ చిత్రాల్లో నటించాలని చూపే ఉత్సుకత, ఆసక్తి మంచి కథా చిత్రాల్లో నటించాలనే విషయంలో చూపటంలేదు. కాబట్టి ముందు ముందు కుటుంబ గాథా చిత్రాలు, జానపద సాంఘిక చిత్రాలలో కూడా నటించి చిరంజీవి తన అభిమానుల్ని ఆనంద పరచాలని, ఆయన మరింత పైకి ఎదగాలని నేనాశిస్తున్నాను.

–పి. శ్రీనివాసరెడ్డి, కె. పి. హెచ్. బి. కాలనీ, హైదరాబాద్

అఖిలాంధ్ర ప్రేక్షకుల చేత వరుసగా నాలుగు సార్లు సూపర్‌స్టార్‌గా ఎన్నుకోబడిన డాషింగ్ డేరింగ్ హీరో కృష్ణ నా అభిమాన నటుడు. హీరో కృష్ణ ఏపని చేసినా సంచలనమే. మొన్నటి మోసగాళ్ళకు మోసగాడు, అల్లూరి సీతారామరాజు, నిన్నటి ఈనాడు, ప్రజారాజ్యం, నేటి సింహాసనం,





నాపిలుపే ప్రభంజనం మచ్చుకి కొన్ని సంచలనాలు మాత్రమే. తెలుగు చలన చిత్రరంగానికి స్కోపు తెచ్చినా, 70 ఎం. ఎం. స్టీరియో ఫోనిక్ ముచ్చట తీర్చినా అది కృష్ణచేతి చలవ మాత్రమే. కృష్ణగారు సంవత్సరానికి ఒక్క జేమ్స్ బాండ్ చిత్రంలో నైనా నటించి అభిమానులను ఆనందింప జేయవలసినదిగా కోరుచున్నాను.

-ఎస్. కె. మస్తాన్, దేవీచౌక్, రాజమండ్రి

★ ★ ★

నా అభిమాన నటి భానుప్రియ. 'సితార', 'అనాదిగా ఆడది' చిత్రాలు చూసి నేను ఆమె అభిమానిని అయ్యాను. "అమెరికా అల్లుడు, అన్వేషణ, ఆలాపన" చిత్రాలలో ఆమె నటన మహాద్భుతంగా వుంది. అనతికాలంలోనే నటనలోను, నాట్యం లోను తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచు కున్న నటి భానుప్రియ. నృత్యాలలో ఆమెకు సాటి మరెవ్వరు లేరని నా అభిప్రాయం. విశాలమైన తన నయనాల ద్వారా నటనా చాతుర్యమును ప్రదర్శించగల ఏకైక నటీమణి భానుప్రియ. స్త్రీ సమస్యలు ఇతివృత్తంగా కల కథా చిత్రాలలోనే ఆమె ఎక్కువగా నటించాలి. ప్రస్తుతం హిందీ చిత్రాలలో





నటించినా తెలుగు అభిమానులను నిరుత్సాహ పరచకుండా ఎక్కువగా తెలుగు చిత్రాలలో నటించి సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలుగొంది అశేష ప్రజానీకపు అభిమానిగా మన్ననలందుకొని ఒక ప్రత్యేక ప్రముఖ స్థానాన్ని పొందాలని ఆమె అభిమానిగా నా ప్రగాఢమైన కోరిక.

–పత్తి బాబూరావు, హెచ్. ముత్యాలంపాడు □



అభినేత్రి భానుప్రియ సమాధానాలు

జి. వి. ఎస్. ప్రసాదమహారాజా శ్రీవాణీరావ్

అక్కా! పరిహాసానికి కాదు దైవసాక్షిగా వ్రాస్తున్న ఉత్తరమక్కా! గత మూడు సంవత్సరాలుగా పరిశోధించగా జ్ఞానోదయ మయింది- స్త్రీని మాతగా ఆరాధించాలని తప్పా? ఒప్పా?

ఒప్పే!

సుమంగళ, ఆదోని

భానుప్రియగారూ! మీకు "ఉత్తమ నటి"గా అవార్డు వస్తే, మొట్ట మొదటి సారిగా ఎవరికి కృతజ్ఞతలు తెల్పుతారు?

ఏ సినిమాలో పాత్రకైతే అవార్డ్ వస్తుందో – ఆ చిత్ర నిర్మాతకీ, దర్శకుడికీ, తదితర సాంకేతిక నిపుణులకూ – తోటి నటీనటులకూ.

వై. వెంకటరావు, యలమంచిలి

మీరు హిందీ సినిమారంగంలో ప్రవేశించినందుకు ఆనందించాలా, తెలుగు కళామతల్లికి దూరమవుతున్నందుకు దుఃఖించాలా?

తెలుగు చిత్ర సీమకు దూరం కాను– దుఃఖించకండి.

బోడపాటి భాస్కరభారతి, ఖమ్మం

భానుగారూ! సినీ పరిశ్రమలో ఇంత పోటీని తట్టుకొని అంచెలంచెలుగా పైకి వచ్చారు మీ కృషితో నా, అదృష్టం వల్లా!

ఇక్కడ ఎవరూ ఎవరికీ పోటీకారు!

జో గిరాజు, దుర్గ్ (ఎం. పి)

భానుప్రియగారూ! మీ చెల్లెలు రేఖ మీ యంత స్థాయికి వస్తుందా?

కాలమూ – ప్రేక్షకులూ నిర్ణయించాలి.

కె. వి. ఆర్. శర్మ, హనుమాన్‌జంక్షన్

నటన సహజ సిద్ధముగా వచ్చేదా? నేర్చుకుంటె వచ్చేదా?

కొందరికి సహజ సిద్ధంగా వస్తుంది. కొందరికి నేర్చుకుంటే వస్తుంది.

కె. కాంతారావు పట్నాయక్, విజయనగరం

జన్మనిచ్చిన తల్లి గొప్పదా? పెంచి, పోషించే తండ్రి గొప్పా?

యిద్దరూను.

ఎన్. శ్రీనివాసులు, కడప

ఏమండీ! సినిమాలలో ఉపయోగించే భాష రాయలసీమ ప్రాంతానికి చెందినదే ఎందువలన అంటారు?

నాకు తెలియదు.

ఉత్తమ ప్రశ్న

టి. శ్రీనివాసరావు, పొన్నూరు

ప్ర: మానవులకు సృష్టిలో తీయనిది ప్రేమ మూగజీవులైన జంతువులకు సృష్టిలో తీయనిది ఏది?

జ: మానవుల ప్రేమ.

పి. ప్రభాకర్, ఫోర్ట్ బొంబాయి

భానుప్రియగారూ! మీరు హిందీలో నటించడానికి కారణం?

హిందీ నిర్మాతలు కోరడమే–

ఆర్. రామారావు, భువనేశ్వర్

ప్ర. తనకంటే చిన్న వారి పాదాలు పెద్దవారు పట్టుకోవడం ఎంత ఘోరంగా ఉంటుంది.?

జ: అవును. మూర్ఖమైన ఆచారాల్లో ఒక భాగం ఇది. కన్న కూతుర్ని మరో మగాడికి కానుకలతో సమర్పిస్తూ ఓ తండ్రి మరొకడికాళ్ళు కడగవలసిన దురదృష్టకరమయిన సాంప్రదాయం.

వి. శంకర అప్పాజీ, కాకినాడ

ప్ర మీ దృష్టిలో ప్రేక్షకుల ప్రశంసలు ముఖ్యమా? ప్రభుత్వ అవార్డులు ముఖ్యమా?

జ: ప్రేక్షకుల ప్రశంసలే.

సి. డేవిడ్, హైదరాబాద్

ప్ర మీరు ఎక్కువగా ఎవరిని ప్రేమిస్తారు?

జ: దైవాన్ని, కాలాన్ని.

ఎస్. నబీరసూల్, గుంతకల్లు

ప్ర భానుప్రియగారూ! మనిషి చనిపోతే తరువాత మరుజన్మ ఉందంటారు కొందరు లేదు - అంటాను దీనికి మీ సమాదానమేమి?

జ: ఈ ప్రశ్నకు జవాబిచ్చేంత అనుభవంలేదు నాకు.

టి. సుందరమ్మ, రైల్వే కొండాపురం

ప్ర అక్కయ్యగారూ! మీరు ఎంతవరకు చదువుకున్నారు? మీ హాబీలు ఏమిటి?

జ· మెట్రిక్ వరకు ... నా హాబీ నృత్యం.

చన్నా రామలక్ష్మి, చీరాల

ప్ర మీరు పౌరాణిక చిత్రంలో సత్యబామగా నటిస్తే బాగుంటుంది నా కోరిక తీరుతుందా?

జ: ఏం? రుక్మిణిగా నటిస్తే బాగుండదా?

సాయిని రాజు, నేలకొండపల్లి

ప్ర సనిమా జీవితం మీకు బోర్ అనిపించటంలేదా?

జ: ఎందుకని? □

కూపన్.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
భానుప్రియ సమాధానాలు

ప్రశ్న : ______________________

____

____

పంపిన వారి పేరు ______________________

పూర్తి చిరునామా ______________________

____

సినిమా

విశేషాలు

జి. వి. జి.

జంధ్యాల, జయకృష్ణల సమ్మేళనంలో "రాసలీల

నేటి యువతరం తత్వాన్ని మనస్తత్వాన్ని ప్రతిబింబించే చిత్రం పైలా పచ్చీస్‌గా తిరగడమే ఆనందం అనుకునే ప్లేబాయ్‌లాంటి యువకుడు హఠాత్తుగా ఎదురుదెబ్బతినడంతో నిగ్రహించుకుని పూర్తిగా పరివర్తన చెందిన స్థితిలో ఇంకో అమ్మాయి తారసపడితే ముభావంగా ఉంటాడు చివరికి ఆ అమ్మాయితోనే జీవితంలో స్థిరపడతాడు పదిమందితో తిరిగి ఖుషీగా ఉండటమే జీవితం కాదు నలుగురూ వేలెత్తి చూపకుండా ఉన్నదే జీవితం, యువతరం తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి-అని అంతర్లీనంగా చెప్పే వినోద భరిత శృంగార చిత్రమిది 70 మలయాళ చిత్రాలలో విభిన్న నాయక పాత్రలు ధరించి ప్రసిద్ధి పొందిన రెహమాన్ అనే సుప్రసిద్ధుని రఘుగా ఈ చిత్రం ద్వారా పరిచయం చేస్తున్నాం. ఈ పరిపక్వత పొందిన నటుడు ఈ చిత్రంలో తన తడాఖా చూపించాడు ఎంతో పరిణతి పొందిన నటనను ప్రదర్శించాడు

చిత్ర రంగంలో ఏ శాఖలో చేరినా పైకొస్తావు, కానీ నిర్మాతల శాఖలో మాత్రం చేరకు!





"దొరికితే దొంగలు"లో విజయశాంతి

తెలుగులో కూడా చాలా మంచి హీరో అనిపించుకుంటాడు పాటలన్నీ బెంగుళూరులో ఎక్సరైజ్ చేశాం జనవరి నెలలో షూటింగు పూర్తయింది మార్చిలో విడుదలవుతుంది వ్యాపార

దృక్పథంతో పాటు కాస్తయినా కళాత్మక దృష్టి ఉండే ఉత్కృష్టమైన చిత్రాలను రూపొందించాలనే సంకల్పంతో జయకృష్ణ నేను జె జె మూవీస ఆర్ట్సు స్థాపించాం ఈ పతాకంలో ఎదాదిక ఒక్క

విభిన్నమైన చిత్రాన్నయినా అందించాలని మా లక్ష్యం అన్నారు జంధ్యాల రాసలీల చిత్రంలో రఘు సుమలత తులసి రాగిణి సంధ్య తార జ్యోతి జయలలిత చాముండేశ్వరి సుధాకర్ వినోద్ వేలు రాళ్ళపల్లి పొట్టిప్రసాద్ సాక్షి రంగారావు మల్లికార్జునరావు కాకినాడ శ్యామల పాల్గొన్నారు యర్రంశెట్టి శాయి కథ రాజన్ – నాగేంద్ర సంగీతం రఘు ఛాయ ఆ వి సత్యనారాయణ సహకార దర్శకత్వం హర్ష్మన్‌బాబు సాహసాలు డి యోగానంద్ ప్రొడక్షన్ ప్రకాష్ – సురేఖ నృత్యాలు గౌతంరాజు కూర్పుతో జంధ్యాల రచన దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని విశాఖ పట్టణంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త టి సుబ్బిరెడ్డి సమర్పిస్తున్నారు.

వెంకటేశ్, భానుప్రియలతో కోడి రామకృష్ణ దర్శకత్వంలో కె మురారి చిత్రం

వెండితెరమీద యువచిత్ర మోనోగ్రామ్ కనిపించగానే సంపూర్ణ సంతృప్తినిచ్చే ఒక విశిష్టమైన చిత్రాన్ని చూడబోతున్నామన్న విశ్వాసం ప్రేక్షకునికి కలుగుతుంది అందుకు కారణం గతంలో ఈ సంస్థ సుప్రసిద్ధ దర్శకులతో రంజింపజేసిన సీతా మాలక్ష్మి గోరింటాకు త్రిశూలం, సీతారామ కల్యాణం వగైరా చిత్రాలు ఇప్పుడీ సంస్థలో కోడి రామకృష్ణ ఓంప్రథమంగా వెంకటేశ్ నటించే చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. "మేనుంచి షూటింగ్ అన్నారు కె మురారి ఈయన నిర్మించే ఈ చిత్రానికి కె వి మహదేవన్ సంగీతం, నందమూరి మోహనకృష్ణ ఛాయ తార నృత్యాలు తాతా సురేష్ కూర్పు తెరవెనుక హంగులు సమర్పణ: కె. నరసింహం నాయుడు

కృష్ణ, మురళీమోహనరావుల తొలి చిత్రం

కృష్ణగారి చిత్రాన్ని డైరెక్ట్ చేయాలన్న నా కోరిక ఇంతకాలానికి నెరవేరింది జూన్‌నుంచి షూటింగ్ ఉంటుంది అన్నారు కె మురళీమోహనరావు. ఈయన దర్శకత్వంలో ధైర్యలక్ష్మి ఎక్స్‌ప్రెస్ అధినేత డి. కాశీ విశ్వనాధరావు బ్రహ్మాస్త్రం అనంతరం నిర్మించే చిత్రంలో రాధ నాయిక

గీతా ఆర్ట్స్ కొత్త చిత్రంలో చిరంజీవి, కోదండరామిరెడ్డి

మా విజేత చిత్రం అనంతరం చిరంజీవి, కోదండరామిరెడ్డి జంధ్యాలగార్ల కలయికతో తయారవుతూన్న ఈ సెంటిమెంట్ క్రయిమ్‌తో కూడుకున్న చిత్రానికి 'పుదియ పూందెన్రల్' అనే విజయవంతమైన మలయాళ చిత్రం మాతృక. దీని ఆధారంగా తమిళంలో తయారైన పూవిని వాసలిలె చిత్రం కూడా హిట్ అయింది ఈ రెండు వెర్షన్‌లలో అద్భుతంగా నటించిన మాస్టర్ సుజితకూడా ఈ చిత్రంలో ఉన్నాడు ఇది మా గీతా ఆర్ట్స్‌వారి 12

చిత్రం ఏప్రిల్‌లో విడుదల చేస్తున్నాం అన్నారు అల్లు అరవింద్ ఈయన త్వరితగతిని నిర్మిస్తున్న చిత్రంలో చిరంజీవి విజయశాంతి చంద్రమోహన్ సత్యనారాయణ వేలు మమత ఈ చిత్రాన్ని సమర్పించే అల్లు రామలింగయ్య నటిస్తున్నారు జంధ్యాల మాటలు చక్రవర్తి సంగీతం లోకసింగ్ ఛాయ బి చలం శిల్పం బాబురావు నిర్వహణ వెల్లస్వామి కూర్పు నిర్వహిస్తున్నారు

"మదన గోపాలుడు"

మార్చి నుంచి మే వరకు షూటింగ్ షెడ్యూల్స్ అన్నారు పి ఎస్ కృష్ణమోహన్‌రెడ్డి ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో పదహారేళ్ళ అమ్మాయి అనంతరం సురేంద్రనాద్‌రెడ్డి నిర్మించే శ్రీ శైలజ కంబైన్స్ వారి పై చిత్రంలో రాజేంద్రప్రసాద్ రమ్య సంధ్య వై విజయ మమత జానకి జె వి సోమయాజులు శుభలేఖ సుధాకర్ సుధాకర్ వీరభద్రరావు సి రామమోహనరావు పుచ్చా పూర్ణానందశాస్త్రి సాక్షి రంగారావు ఉమేశ్వరరావు, జయభాస్కర్ వల్లం ప్రభృత నటవర్గం తోటకూర ఆశాలత కథకు మధు సంభాషణలకర్త శివాజీరాజా స్వరకల్పనలో ఆత్రేయ గీతాలు రాశారు దివాకర్ ఛాయ రంగారావు శిల్పం ఉయ్యూరు రామకృష్ణ నిర్వహణలో ఆర్ డి రెడ్డి సమర్పణ

"ముద్దాయి"లో రాధ



కోడి రామకృష్ణతో శ్యాంప్రసాద్ రెడ్డి మరో చిత్రం

మార్చిలో పాటలు రికార్డ్ చేసి హైదరాబాద్‌లో ఏప్రిల్ 1 నుంచి షూటింగ్ అన్నారు ఎం ఎస్ ఆర్ట్ మూవీస్ అధినేత ఎం శ్యాంప్రసాద్‌రెడ్డి ఈయన తలంబ్రాలు అనంతరం నిర్మించే మూడవ చిత్రంలో రాజశేఖర్ జీవిత నాయకా నాయికలు కోడి రామకృష్ణ స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు

'ధర్మపత్ని"లో మాజీ ముఖ్యమైన మంత్రి

మాజీ ముఖ్యమైన మంత్రి నరసింహమూర్తి వద్దకు ఒక కాంట్రాక్టర్ వచ్చి అయ్యా! తమరు ముఖ్యమైన మంత్రిగా ఉండే రోజుల్లో నాకు ఎనభై లక్షల కాంట్రాక్టు ఇప్పిస్తామని మాటిచ్చి పది లక్షలు పార్టీ ఫండు ముందుగానే పుచ్చేసుకున్నారు మీ పదవి పోయింది ప్రభుత్వం మారి పోయింది నాకు కాంట్రాక్టు పోయింది కనీసం నేనిచ్చిన అడ్వాన్సు తిరిగిప్పించండి అదే పది వేలు అని వేడుకున్నాడు

మాజీ కాంట్రాక్టరుగారూ! ప్రభుత్వం మారడమనేది ఒక వరద బీభత్సం లాంటిది నష్టపోయినప్పుడు అందరూ నష్టపోక తప్పదు చూడండి పార్టీ ఫండుకిచ్చిన సొమ్ము గోడకు


'చైతన్య రథం"లో కల్పన

సినిమా

వేసిన సున్నం– మళ్ళీ వెనక్కి రావని మీకు తెలియదా? కాని, అలా చూస్తూనే ఉండండి. నేను మళ్ళీ వెనక్కొస్తాను పదవిలోకి. వచ్చి తీరతాను. అప్పుడు మీ కాంట్రాక్టు మీకిచ్చి తీరతాను. ఎందుచేత నంటే ఎందువల్ల నంటే, ఎందు నిమిత్త మంటే – మీ లాంటి వారు పచ్చగా ఉంటేనే కదా పదవిలో ఉన్నవారు సస్యశ్యామలంగా ఉండేది" అని జవాబిచ్చారు మాజీ ముఖ్యమైన మంత్రి

సుమన్ భానుప్రియ రాజేంద్రప్రసాద్ రాజ్యలక్ష్మి నూతన్‌ప్రసాద్ అల్లు రామలింగయ్య వేలు నర్రా అనూరాధ మిక్కిలినేని రావి కొండలరావు జగ్గారావు చంద్రరాజు చిడతల అప్పారావు డైరెక్టర్ తాతినేని ప్రసాద్ నటించిన సత్యశక్తి పిక్చర్స్ "ధర్మపత్ని చిత్రం మార్చి విడుదల సి కె ఆర్ ప్రసాద్ సి ఆర్ ఆర్ ప్రసాద్ నిర్మాతలు


వంశీ రమేష్‌ల సాహసయాత్ర"

ఒక అన్వేషణలో హీరో జరిపే సాహసయాత్ర ఇది సంగీతానికీ ప్రాధాన్యత ఉంటుంది దట్టమైన అడవుల ప్రాంతంలో ఏప్రిల్ మే నెలల్లో షూటింగ్ ప్రముఖ హిందీ నటుడు అమ్రీష్‌పురి కూడా పాల్గొంటారు అన్నారు వంశీ ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో టి వి ఎస్ రెడ్డి సూరా నరేంద్రరెడ్డి నిర్మించే కళ్యాణ్ మూవీ ఆర్ట్సు వారి పై చిత్రానికి సాయినాథ్ మాటలు, సీతారామ శాస్త్రి పాటలు ఇళయరాజా సంగీతం తోట యాదు శిల్పం డి బాలు నిర్వహణ అనిల్ మల్నాడ్ కూర్పుతో మబ్బు చంద్రశేఖరరెడ్డి సమర్పణ

"యుగకర్తలు"లో రాజశేఖర్, జీవిత



"రాకీ"తో రామ్‌కుమార్, జయప్రద, సుపర్ణ





"మరణ శాసనం"లో కృష్ణంరాజు



"ప్రతిస్పందన"లో శోభన

బాలకృష్ణ, కోదండరామిరెడ్డి సమ్మేళనంతో రాజీవ ప్రొడక్షన్స్ చిత్రం

బాలకృష్ణ చిత్రానికి ఇళయరాజా మొదటిసారిగా సంగీతమిస్తున్నారు, అన్నారు ఎ. కోదండరామిరెడ్డి ఈయన దర్శకత్వంలో నెల్లూరు వాస్తవ్యులు కె సి రెడ్డి నిర్మించే రాజీవ ప్రొడక్షన్స్‌వారి తొలి చిత్రంలో బానుప్రియ నాయిక.

శోభన్‌బాబు, రాధికలతో పద్మావతి ఫిలిమ్స్ డివిజన్ ద్వితీయ చిత్రం

ఫిబ్రవరి 23 నుంచి 28 వరకు మొదటి షెడ్యూల్ పూర్తి చేశాం తదుపరి షెడ్యూల్స్ మార్చి 15–25, ఏప్రిల్ 1–5 10–30 అన్నారు రవిరాజా పినిశెట్టి. ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో వి ఎస్. సుబ్బారావు. కె రవీంద్రబాబు నిర్మించే పద్మావతి ఫిలిమ్స్ వారి రెండవ చిత్రంలో శోభన్‌బాబు రాధిక, శరత్‌బాబు జీవిత బాలయ్య, గుమ్మడి డాక్టర్ శివప్రసాద్ అన్నపూర్ణ నటిస్తున్నారు సత్యానంద్ రచన చక్రవర్తి సంగీతం సురేష్ ఛాయ సలీం నృత్యాలు సాహుల్ సాహసాలు కేశవ ప్రసాద్ సహకార దర్శకత్వం కృష్ణ శిల్పం వెల్లిస్వామి కూర్పు రాజేంద్రరాజా ప్రొడక్షన్‌తో దోనేపూడి ప్రసాద్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ శోభన్‌బాబు శరత్‌బాబు డాక్టర్లు: స్నేహితులు. రాధిక, జీవిత లాయర్లు. ఈ రెండు జంటల మధ్య వృత్తి పరంగా విభేదాలొచ్చి విడిపోయి, తిరిగి కలుసుకుంటారు, అనూహ్యమైన మలుపులు గల కథ." అని తెలిపారు రవిరాజా పినిశెట్టి.

"కచ దేవయాని"లో విజయ రంజని



కృష్ణంరాజు, భానుచందర్‌లతో "కలియుగంలో కృష్ణుడు"

ఏప్రిల్ 20 నుంచి షూటింగ్ అన్నారు సత్యారెడ్డి ఈయన దర్శకత్వంలో వేమూరి రామయ్య సమర్పించే కృష్ణవేణీ మూవీస్ వారి పై చిత్రంలో కృష్ణంరాజు భానుచందర్, రాధిక, అంబిక ప్రధాన భూమికలు నిర్వహిస్తారు రాంలాల్ ప్రభూజీ నిర్మాత

బావా మరుదుల సవాల్

జనవరి 10 నుంచి 20 ఫిబ్రవరి 5 నుంచి 15 రెండు షెడ్యూల్స్ ముగించాం అన్నారు సి వి గణేశ్ ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పాలిమరశెట్టి అన్నపూర్ణ సమర్పించే క్వాలిటీ పిక్చర్స్ వారి పై చిత్రంలో రాజేంద్రప్రసాద్, రమ్య, డాక్టర్ రాజశేఖర్, కల్పన జీవిత జె వి సోమయాజులు, కాశీ విశ్వనాథ్ వంకాయల, థమ్ లక్ష్మీప్రియ ఒక విశిష్టమైన పాత్రలో శరత్‌బాబు నటిస్తున్నారు పద్మజా నాయుడు కథకు కాశీ విశ్వనాథ్ సంభాషణలకర్త వేటూరి గీతాలు కె పెదరామలింగేశ్వరరావు శిల్పం తార నృత్యాలు సి గోపాల్ ఛాయ శివశంకర్ సహకార దర్శకత్వం కృష్ణారావు సంయుక్త దర్శకత్వం, సాహుల్ సాహసాలు, వి అనంద్ నిర్వహణతో పి అప్పారావు నిర్మాత □

ఈ సమాజం ఏం చేస్తోంది..?

గంగుల నరసింహారెడ్డి

"ఎందుకు తాగొచ్చావని నన్నే నిలదీసి అడుగుతున్నావు, ఎంత ధైర్యమే నీకు.. " గుభీ గుభీ మంటూ గుద్దిన చప్పుడు..." మీ అమ్మగారి సొమ్మేమైనా తెచ్చి పెడుతున్నావా, నా కివ్వాల్సిన కట్నం డబ్బులే ఇంకా ఇవ్వకుండా మీ నాన్న గింజుకుంటున్నాడు, నడు ఇంట్లోంచి బయటకు నడు...." మళ్ళీ కొట్టిన చప్పుడు, రెక్కపట్టి ఈడ్చిన చప్పుడు, లీలగా వినిపిస్తున్న ఏడుపు... తన ఏడుపు బయట వాళ్ళకి వినబడకూడదని గొంతులోనే అదిమిపట్టుకుంటున్న నిస్సహాయపు ఏడుపు. ఆ వెంటనే పిల్లలు కెవ్వున ఏడ్చిన ఏడుపు!

"ఛత్ నోరుమూయండ్రా, మిమ్మల్ని తంతాను."

కంచం విసిరేసిన చప్పుడు.

పిల్లల ఏడుపులు వెక్కిళ్ళుగా మారుతున్నాయి.

ఇదంతా జరుగుతున్న ఇంటికి ఎదురింట్లో పూలమొక్కల మధ్య కుర్చీ వేసుకుని కబుర్లు చెప్పుకుంటున్న ప్రభాకర్, శేషగిరి, దయానందం ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు

"ఆ దుర్మార్గుడు మళ్ళీ తాగొచ్చినట్లుంది" అంది అప్పుడే ట్రేలో కాఫీలు తెచ్చిన సుమలత.

"హూఁ, ఏం చేస్తాం, ఆ అమ్మాయి ఎంతయినా దురదృష్టవంతురాలు. సుబ్బారావు త్రాగుడు ఈ మధ్య మరీ ఎక్కువైనట్లుంది" భారంగా మూలిగాడు ప్రభాకర్ భార్య మాటలకు.

అందరు కప్పులు అందుకున్నారు కాని ఎవరూ త్రాగడం లేదు. ఆహ్లాదకరమైన వాతావరణం కాస్తా గంభీరమై పోయింది.

"తాగొచ్చిన ప్రతిసారి కొట్టడమేనా?" అడిగాడు దయానందం అతను నాలుగిళ్ల అవతల ఉంటాడు.

"అవునండి, తిట్లూ, దెబ్బలు, పాపం ఆమె, ఆ పిల్లల ఏడ్పులు మాకు పెద్ద న్యూసెన్స్ అయిపోయిందను కోండి" అన్నాడు శేషగిరి అతను సుబ్బారావు ఇంటి ప్రక్క ఇంట్లో ఉంటాడు.

అది నగరానికి దూరంగా కట్టిన హౌసింగ్ బోర్డు కాలనీ. అందులో ఉన్నవారంతా ఉద్యోగస్తులే. ఆఫీసు నుండి ఇంటికి రాగానే ప్రశాంతమైన వాతావరణంలో సాయంత్రాలు హాయిగా ఆటలతోనూ, కబుర్లతోనూ కాలక్షేపం చేస్తుంటారు. అటువంటి కాలనీలో తమకు ఇల్లు రావడం, తాము అక్కడ ఉండడం తమ అదృష్టంగా భావిస్తుంటారు.

అటువంటి తులసివనం లాంటి కాలనీలో గంజాయి మొక్క సుబ్బారావు!

అతని తాగుడు, భార్యని కొట్టడం సంగతి కాలనీ వాళ్ళందరికీ తెలిసి పోయింది. ఉదయంపూట ఆఫీసు కెళ్లే బస్సు ఎక్కడానికి వచ్చినప్పుడు అందరికీ నమస్కారాలు చేసి పలకరిస్తూ చాలా సరదాగా ఉంటాడు.

ఓ మారు ప్రభాకర్– అతనికి చెప్పబోయాడు, "సుబ్బారావుగారూ, మీరిలా త్రాగడం, మా చెల్లాయిని కొట్టడం ఏం బావో లేదండీ."

వెంటనే చాలా సీరియస్సై పోయాడు సుబ్బారావు. "అది నా పర్సనల్ విషయం. అందుకు మీరు సలహాలివ్వడం కూడా ఏం బావో లేదు."

ఏమనలేక పోయాడు ప్రభాకర్. అప్పట్నుంచి సుబ్బారావుతో మాటలు పూర్తిగా తగ్గించేశాడు. ప్రక్కింటి శేషగిరి కూడా చెప్పి చూశాడు కాని లాభం లేకపోయింది.

"అయితే ఆమెనలా రోజూ కొట్టి హింపిస్తుంటే చూస్తూ ఊర్కోవలసిందేనా?" బాధగానూ, ఆవేశంగానూ అడిగాడు దయానందం.

"ఏం చేస్తాం మరి, అది తన వ్యక్తిగత విషయం అంటాడు పైగా తన పెళ్ళాన్ని తను కొట్టు కుంటాను, తిట్టుకుంటా నంటాడు" అన్నాడు ప్రభాకర్

"దానికే మనం సరయిన సమాధానం చెప్పాలి అలా హింసించడం నేరమని మనం సహించమని తెలియ జేయాలి ఇటువంటి వాడిని చూస్తూ ఊర్కుంటే ఏదో ఒక రోజున భార్యపై ఏదో అఘాయిత్యం చేసి చంపేస్తాడు కూడాను."

"అవును చేసినా చేస్తాడు. అప్పుడు పోలీసులకు పట్టించి ఉరిశిక్ష వేయిస్తేగాని ఇలాంటి వాళ్ళకు బుద్ధిరాదు" కసిగా అన్నాడు శేషగిరి.

"కాని ఒక్క విషయం మరచిపోతున్నావు గిరీ, అలా చేయడం వల్ల పోయిన ఓ ఆడకూతురు ప్రాణం తిరిగి వస్తుందా, ఆ పిల్లల జీవితాలు బాగు పడతాయా, ఒక నేరం జరిగిం తరువాత నేరస్తుడిని శిక్షించేదానికన్నా ఆ నేరం జరుగకుండా చేయడం మంచిది కదూ" అన్నాడు దయానందం.

ఒక్క నిమిషం ఏం మాట్లాడలేదు శేషగిరి.

"అవును అన్నయ్యగారూ, మీరు చెప్పింది చాలా కరెక్టు. రేపు సుబ్బారావు కమలగారి ప్రాణాలకు ముప్పు తెస్తే అప్పుడు మనం ఊరేగింపులు తీస్తాం, కట్నం చావుని ఖండించండని కరపత్రాలు అచ్చేయిస్తాం కాని కమల ప్రాణాలు తిరిగి తీసుకురాలేం కదా. తన భార్య ప్రమాదవశాత్తు చనిపోయిందని కోర్టుని నమ్మించి సుబ్బారావు హాయిగా బయటకు వచ్చేసి సంతోషంగా రెండో పెళ్ళి చేసేసు కుంటాడు కూడాను." ఆవేశంగా అంది సుమలత....

"నూటికి నూరుపాళ్ళు నిజం చెప్పావమ్మా, అలాంటి వాడికి రెండో పెళ్ళికైనా తమ అమ్మాయిల్ని ఇవ్వడానికి ఎంతో మంది క్యూలో నిలబడతారు. మన సమాజంలో ఉన్న చిత్రమైన విషయ మేంటంటే రష్‌గా ఉండే రోడ్డుమీద మాంచి వేగంతో రాష్‌గా వెళ్ళేవాణ్ణి ఏమనరు. కాని వాడే యాక్సిడెంట్ చేసి ఎవరి ప్రాణాల్ని తీస్తే వాన్ని చితకబాదుతారు, వాడి వాహనానికి నిప్పంటిస్తారు. కాని యాక్సిడెంటులో పోయిన వాడి ప్రాణాలు తిరిగి తీసుకు రాలేరు కదా" అన్నాడు దయానందం.

చాలా సేపటిదాకా ఎవ్వరేం మాట్లాడ లేదు.

అందరూ ఆలోచిస్తున్నారు.

"అవును, దీనికేదో పరిష్కారం ఆలోచించాలి. వచ్చే ఆదివారం జరుగబోయే మన కాలనీ వెల్ఫేర్ కమిటీ మీటింగ్‌లో - ఈ విషయం చర్చించాలి" అన్నాడు ప్రభాకర్.

"అవునవును" అన్నారు శేషగిరి, దయానందం.

"నేను కూడా మా మహిళా మండలిలో తెలియ జేస్తాను. పరిష్కారం కోసం మేమూ ఆలోచిస్తాం" అంది సుమలత దృఢంగా.

శేషగిరి, దయానందంలు వెళ్ళిపోవడానికి లేచారు.

* * * *

కాలనీ వెల్ఫేర్ కమిటీ మీటింగులో సుబ్బారావు విషయం లేవనెత్తాడు ప్రభాకర్.

సుబ్బారావు చెడు ప్రవర్తనని అందరూ ఖండించారు కాని అతనికి బుద్ధి చెప్పడ మెలాగా అనే పాయింటు దగ్గరే అందరు అయోమయంలో పడిపోయారు.

"నా దగ్గర డబ్బుంది కాబట్టి త్రాగుతాను, నా పెళ్ళాం కాబట్టి కొట్టుకుంటాను" అని అతనంటే ఏమని బదులిస్తాం. మనం ఇచ్చే సమాధానం బలంగా ఉండాలి ముక్కుమీద గుద్దినట్లుగా ఉండాలి, మళ్ళీ ఎదురు చెప్పలేనంత సూటిగా ఉండాలి." అన్నాడు కమిటీ అధ్యక్షుడు.

"అవునవును "

"నిజం నిజం."

అన్నారందరూ ముక్త కంఠంతో.

అప్పుడు లేచాడు దయానందం.

"ఆ సమాధానం నా దగ్గర ఉంది" అన్నాడు తీవ్రంగా. "కాని అందుకు ముందు మనం ఓ చిన్న డ్రామా ఆడవలసి ఉంటుంది."

"ఏమిటది?" అందరిలోనూ ఉత్సుకత, ఉత్సాహం.

"ఇప్పుడు చెప్తను. మన ప్రెసిడెంటు గారితో

చర్చించిన తరువాత చెబుతాను." అన్నాడు దయానందం. "అందుకు మీ అందరి సహాయ సహకారాలు కావాలి."

"సరే సరే, ప్రొసీడ్!' అభినందించా రందరు.

★ ★ ★ ★

అవి నెలాఖరు రోజులు కావడంతో ఏం త్రాగకుండానే ఇంటికి వచ్చాడు సుబ్బారావు. తాగనందుకు మనసంతా అస్థిమితంగా ఉంది తనకు తెలీని వారెవరిపైనో కోపంగా ఉంది నీరసంగా, నిరుత్సాహంగా ఉంది ప్రాణం.

భార్య అందించిన కాఫీ త్రాగాడు. ఏం రుచించ లేదు నాలుక దానికొరకై పీకుతుంది. అన్య మనస్కంగానే భోజనానికి కూర్చున్నాడు. తినాలని పించడం లేదు.

'ఇది మనుషులు తినే తిండేనా?" భార్య వైపు కోపంగా చూస్తూ అన్నాడు.

"రోజూ తింటూనే ఉన్నారుగా. ఇవ్వాళే మీ గురించి మీకు కొత్తగా తెలిసొచ్చి నట్టుంది." విసురుగా జవాబిచ్చింది కమల. దెబ్బలు తిని తినీ ఆమె మొండిగా తయారై పోయింది. "కొడ్తే రెండు దెబ్బలు కొడ్తాడు" అనే దశకు చేరుకుంది. ఇప్పుడు మాటకు మాట జవాబివ్వడం అలవాటయింది.

భార్య మాటలు చురుక్కున తగిలాయతనికి. అన్నం తినకుండా ఉండడానికి మంచి కారణం. కంచాన్ని దూరంగా తోశాడు. "ఎంత మాట అన్నావే నన్ను, అంటే నేనే మనిషిని కాదన్నమాట. అంత మాట అనడానికి ఎంత ధైర్యమే నీకు" అంటూ ఆమె చెంపపై కొట్టాడు, జుట్టుపట్టిలాగి వీపుపై గుద్దినాడు.

కనీసం చిన్న మూలుగైనా మూలుగకుండా తన బాధను పెదాల బిగింపులోనే అదిమి పట్టుకుంది కమల. కాని చూస్తున్న పిల్లలిద్దరు పెద్దగా ఏడుపు లంకించుకున్నారు.

"నోరు మూస్తారా, మీకూ వేయాలా" కసిరాడు పిల్లల్ని. భార్యను కొట్టిన తరువాత మనసు కొంత శాంతించినట్లయింది తాగని కోపాన్ని ఈ విధంగా చల్లార్చుకున్నట్లయింది.

తాగుబోతుల్లో చాలా మంది ఇంతే. రోజూ పెళ్లాన్ని కొడుతుంటారు త్రాగిన రోజున తాగిన మత్తులో కొడతారు. తాగని రోజున తాగలేదన్న అశాంతిలో కొడతారు.

వెళ్లి మంచంపై వాలిపోయాడు. చాలా సేపటి వరకు నిద్ర పట్టలేదు. అనిశ్చితంగా అటూ ఇటూ దొర్లుతూనే ఉన్నాడు. భార్యాపిల్లలు ఎప్పుడు నిద్రపోయారో అతను పట్టించుకోలేదు దాదాపు ఒంటి గంట ప్రాంతంలో నిద్ర పట్టిందతనికి.

మూడు గంటలవుతుండగా తననెవరో తట్టి లేపుతుండడంతో మెలుకువ వచ్చిందతనికి బరువుగా కళ్లు తెరచి చూశాడు. మసక వెలుతురులో కనిపించింది భార్య.

"ఏమిటీ?" విసుగ్గా అడిగాడు

"ఎవరో పెరటి తలుపు దగ్గర చప్పుడు చేస్తున్నారండి" భయంతో వణికి పోతుందామె.

"మనింట్లో ఏముందని వస్తారే. నీ భ్రమ అయి ఉంటుంది పడుకో" అని భార్య చేయి పట్టి దగ్గరికి లాక్కున్నాడు. ఆ సమయంలో అతనికి భార్యపై అవసరార్థ ప్రేమ కలిగింది.

"నిజమండీ చూద్దురుగాని రండి" అతనికి దూరంగా జరుగుతూ అంది.



వెధవగోల నువ్వూనూ అని విసుక్కుంటూ లేచాడు

ఏయ్, అరవకుండా అలాగే ఉండండి మా వాళ్ళు లోపలికి వస్తున్నారు అనే బొంగురు గొంతు కిటికీ అవతల్నుండి వినిపించింది

అదిరిపడి ఇద్దరూ అటు చూశారు మొహానికి గుడ్డ చుట్టుకున్న అస్పష్ట ఆకారం కనిపించింది నగర శివార్లలో ఉన్న కాలనీ ఇళ్ళపై బందిపోట్ల దాడి అని రోజూ చూస్తున్న పేపరు వార్తలు జ్ఞాపకం వచ్చాయి సుబ్బారావుకు నిలువెల్లా చెమటలు పట్టేసి గొంతు తడారి పోయిందతనికి

అయ్యో దొంగలు దొంగలు అంటూ అరచింది కమల

అప్పుడు జ్ఞాపకం వచ్చింది సుబ్బారావుకి అరిస్తే చుట్టుప్రక్కల వాళ్ళు లేస్తారని వెంటనే గొంతు చించుకున్నాడు

దొంగలొచ్చారు సార్ దొంగలు ప్రభాకర్‌గారూ దొంగలండి, శేషగిరి గారూ దొంగలండి రండి సార్ రక్షించండి సార్ అతను అరవలేదు గావుకేకలు పెట్టాడు

ఏయ్ నోరు మూస్తారా కత్తి విసర మంటారా? కిటికీ అవతలున్న దొంగ కసిరాడు

ముందు గదిలోకి పరిగెత్తారు ఇద్దరూ అప్పటికే పెరటి తలుపులు కదుల్తున్నాయి తెరచుకోవడానికి

ప్రబాకర్‌గారూ దొంగ లొచ్చారు సార్ శేషగిరి గారూ దొంగలండి రక్షించండి అరచాడు సుబ్బారావు మళ్ళీ పిల్లలు ఏడుస్తున్నారు

ప్రక్కనున్న శేషగిరి ఇంట్లో లైట్లు వెలిగాయి

కొంత ధైర్య మొచ్చింది అరుస్తూనే ఉన్నాడు రక్షించండని గావుకేకలు పెడుతూనే ఉన్నాడు ఈలోగా పెరటి తలుపులు బళ్ళున తెరచుకున్నాయి

ముగ్గురు ముసుగు వీరులు లోపలికి ప్రవేశించారు

ఓ దెబ్బ, పడనే పడింది సుబ్బారావుకు నోరు

ఈ సమాజం ఏం చేస్తోందీ..?

ముయ్యి అరచావంటే చంపేస్తాం గద్దించాడొకడు మిగతా ఇద్దరు గదులన్నీ వెతకసాగారు

బార్యాబర్తలిద్దరు చేష్టలుడిగి నిలబడ్డారు

మనం పొరపాటునా వచ్చాం ఈ దరిద్రుని ఇంట ఏం లేదురా అన్నాడు గదులు గాలించిన వారు

త్రాగడానికి అన్నీ అమ్ముకున్నట్లుంది వీడు

త్రాగడానికి పెళ్ళాన్ని కూడా అమ్ముకునేట్లున్నాడు

అవును పెళ్ళాం బావుంది రోయి అదృష్టవంతుడు

డబ్బులేకపోతేనేం పట్టుకోండి ఆమెను

వాళ్ళ మాటలు వింటుంటే స్పృహతప్పి పడిపోతానేమో అనిపించింది సుబ్బారావుకి

అంటే తన కళ్ళెదుటనే తన బార్యని ఊహించుకోలేక పోయాడు ఆమె దగ్గరికి వెళ్తున్నాడో దొంగ మీకు పుణ్యం ఉంటుంది నా దగ్గరికి రాకండి అంటూ మొక్కుతుంది కమల వాడి మీదకు పోబోయాడు సుబ్బారావు కాని మిగతా ఇద్దరు అతన్ని ఒడిసి పట్టుకున్నారు ఏం చేయలేని నిస్సహాయ స్థితి రక్షిం అరుపు పూర్తి కానేలేదు ఎడమ వైపున ఉన్నవాడు కడుపులో పొడిచాడు పూర్తిగా నీరుగారి పోయాడతను ఏడు పొక్కటే తక్కువయింది

సరిగ్గా అప్పుడే బయట కాపలా ఉన్నవాడు అరచాడు రండిరోయి చుట్టు ప్రక్కల వాళ్ళంతా మేల్కొన్నారు కట్టెలు తీసుకొని వస్తున్నారు

అవి అమృతపు పలుకుల్లా తోచాయి సుబ్బారావుకు ముగ్గురూ వెనుదిరిగి పెరటి తలుపు వైపుకు పరిగెత్తారు

కొట్టండి

తన్నండి

పట్టుకోండి

అనే అరుపుల్తో కాలనీ అంతా మేల్కొంది చాలా మంది పరిగెత్తుతున్నట్లుగా అడుగుల చప్పుడు ఉన్న చోటునే కూలబడిపోయి చేతుల్లో మొహాన్ని దాచుకొన్నాడు సుబ్బారావు

అప్పుడు వీధి తలుపు చప్పుడయింది సుబ్బారావుగారూ తలుపు తీయండి నేను ప్రబాకర్‌ని

గబుక్కున లేచి వెళ్ళి తలుపు తీశాడు

ఎదురుగా ప్రబాకర్ శేషగిరిలతో చాలా మంది కాలనీ వాసులు

ఏం పోలేదు కదా' అడిగాడు ప్రబాకర్

సమయానికి వచ్చి రక్షించారండీ ప్రబాకర్ గారూ మీ మేలు జన్మలో మరచిపోలేను అతని చేతులు పట్టుకొని ఊపేస్తూ అన్నాడు సుబ్బారావు రుద్ధ కంఠంతో

ఏమీ పోలేదండి

దాందేముందండి తోటివారిగా మా ధర్మం మేం నిర్వర్తించాం

అందరు రకరకాలుగా పరామర్శించి వెళ్ళిపోయారు

ఇక ఆ రాత్రి నిద్రపోలేదు సుబ్బారావు కుటుంబం

★ ★ ★ ★

అయిదారు రోజులు గడచి పోయాయి జీతాలందిన వారం అది ఆ రోజున నిండా త్రాగి వచ్చాడు సుబ్బారావు

మళ్ళీ త్రాగివచ్చారా ఛీ! మీరిక బాగుపడరు చీత్కారంగా అంది కమల

నా సంపాదన నేను త్రాగితే నీకేమయిందే మద్యలో నన్నే ఛీ కొడతావా అంటూ కోపంగా తూలుతూనే ఆమెను పట్టుకొని కొట్టాడు

ఇదే చేతనవును మీకు ఇంతకన్నా ఏం చేయగలరు మీరు దెబ్బలు భరిస్తూనే అందామె

ఆఁ అంతలేసి మాట లంటున్నావా నీకంత కష్టంగా ఉంటే నా ఇంట్లో ఉండకు పద అంటూ రెక్క పట్టుకొని బయటకు ఈడ్చసాగాడు

భర్త అలా తనను ఒకటకు తోసేస్తుంటే వణికిపోయింది కమల ఎంత గొడవైనా ఇంట్లో అయితే పరవాలేదు కాని వీదిన పడితే కాపురం నవ్వులపాలై పోతుందని ఆమె బాద


వద్దండి నా మాట వినండి అందరూ చూస్తారు బావుండదండి బ్రతిమాలుకుంది దీనంగా

ఆమె అలా దిగిరాగానే మరీ రెచ్చిపోయాడతను చూస్తేనేం! నాకు బయమా నీవిక నా ఇంట్లో ఉండడానికి వీల్లేదు నడు బయటకు అని బలంగా ఆమెను బయటకు గెంటి వేశాడు


పిల్లలు అలవాటయినట్లుగా ఏడుస్తున్నారు వాళ్ళని కూడా బయటకు తోశాడు

అందరూ చూస్తున్నారండీ నన్ను లోపలికి రానీయండి సిగ్గుతో కుంచించుకుపోతూ లోగొంతుకతో వేడుకుంటుంది

సరిగ్గా ఆ సమయంలోనే ఎదురుగా ప్రబాకర్ ఇంట్లో ప్రబాకర్ దయానందం మాట్లాడుతున్నారు ప్రక్కింటి శేషగిరి కమిటీ అద్యక్షుడిని తీసుకురావడానికి వెళ్ళాడు



బంగారు నావ.. బ్రతుకు బంగారు నావ..
ఒడిదుడుకుల నెదుర్కొనే నావ సిద్ధం!



6 సంవత్సరాల జాతీయ పొదుపు సర్టిఫికెట్లు ఆరవ విడుదల

- సాలుసరి వడ్డీ 12% చొప్పున రు 100లు రు.201 50లు
- నివాసేతరులకు సాలుసరి వడ్డీ 13%
- ఆదాయపు పన్ను రాయితీ (80-సి సెక్షను)
- మొదటనే పన్ను తీసివేత లేదు. వడ్డీపై పన్ను తొలగింపు (80ఎల్ సెక్షను),
- సాలుసరి వడ్డీపై పన్ను మినహాయింపు.

సర్టిఫికెట్లు ఒకరైనా, ఎంతమంది పేర్లనైనా కొనుగోలు చేయవచ్చు బదిలీ - కుదువ - నామినేషన్ - మైనర్ల పేర్లమీద కొనే సౌకర్యాలు

పెట్టుబడిపై పరిమితి లేదు

వివరాలకు
మీ సమీపంలోని పోస్టాఫీసులో,
కలెక్టరు కార్యాలయంలోని తాసిల్దార్ని లేదా
జాతీయ పొదుపు సంస్థ జిల్లా పొదుపు
అధికారిని లేదా
ఈ సంస్థ ఏజంట్లను సంప్రదించండి

కమీషనర్
చిన్నమొత్తాల పొదుపు సంస్థ
తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాదు
ఫోను 232939, 231468

తెలుగు సమాచారం

చూస్తే నాకేం భయమా నిన్నిక ఇంట్లోకి రానిచ్చేది లేదు ఎక్కడికి కెళ్ళి చస్తావో చావు అంటూ వడాలున తలుపు మూసుకున్నాడు సుబ్బారావు చేతిలో ఉన్న క్వార్టరు బాటిల్ త్రాగడానికి

ఏమండీ తలుపు తీయండి ఏడుస్తూనే తలుపు బాదుతుంది కమల

అవేమీ వినిపించుకునే స్థితిలో లేడు సుబ్బారావు తన ఆచ్చులో తాను నిమగ్నమై స్వర్గానికి దారి వెతుక్కుంటున్నాడు బార్య ఏడుపు అతనికి మంచి సంగీతంలా వినబడుతుంది

నీవు ప్రక్కకు జరుగమ్మా నేను సుబ్బారావు గార్కి నచ్చజెపుతాను అన్న మాటలకు వెనుదిరిగింది కమల వెనుక ప్రబాకర్ దయానందం నిలబడి ఉన్నారు అప్పుడే శేషగిరి కూడా ఇద్దరు ముగ్గురితో కలిసి వస్తున్నాడు

తడబడుతూ ప్రక్కకు తప్పుకుందామె

సుబ్బారావు గారూ నేను మీ ఎదురింటి ప్రబాకర్‌ని తలుపు తీయండి

నేనిప్పుడు ఎవరు చెప్పినా తలుపు తీయను తీస్తే అది లోపలికి వస్తుంది ముద్ద ముద్దగా వస్తున్నాయి మాటలు

అవిడ గారు వెళ్ళిపోయారు ముందు తలుపు తీయండి మీతో ఓ ముఖ్య విషయం మాట్లాడాలి సౌమ్యంగా అన్నాడు ప్రభాకర్

సరే తీస్తానుండండి అంటూ తలుపు తీసిన సుబ్బారావు వాకిలి నిండా ఉన్న జనాన్ని చూసి అప్రయత్నంగానే ఓ అడుగు వెనక్కేశాడు వీళ్ళంతా ఎందుకొచ్చారో అర్థం కాలేదతనికి

ముందు మీరు ప్రక్కకు తప్పుకోండి ఆమె లోపలికి వెళ్తుంది

జరుగకూడదనుకుంటూనే ప్రక్కకు జరిగాడు కమల పిల్లలతో లోపలికి వెళ్ళిపోయింది ఆమె అలా లోపలికి రావడం సుబ్బారావుకి కోపం

ఈ సమాజం ఏం చేస్తోందీ. ?

తెప్పించింది

ఏమిటివంతా ఎందుకొచ్చారు మీరు అడిగాడు

ఎంతో మర్యాదస్తులుండే కాలనీ మీరిలా రోజూ త్రాగి వచ్చి ఆమెను కొట్టడం తిట్టడం బయటకు గెంటడం ఏం బావోలేదండి అన్నాడు ప్రబాకర్

అందరి ముందలా తనను దోషిని చేస్తూ మాట్లాడడంతో అవమానంతో ఉడికిపోయి ఆవేశం తెచ్చుకున్నాడు

ఏమిటండి నాకు నీతులు చెప్పొచ్చారు నా డబ్బుతోనే నేను త్రాగుతున్నాను అలాగే నా పెళ్ళాన్ని నేను కొట్టుకుంటాను తిట్టుకుంటాను బయటకు గెంటేస్తాను అది నా యిష్టం అడగడానికి మీరెవరు హూ ఆర్ యూ హుంకరించాడు సుబ్బారావు

అప్పటికే వాకిలి నిండిపోయి రోడ్డు మీద కూడ నిలబడి ఉన్నారు కాలనీ వాసులు అప్పుడు అందర్నీ తోసుకుంటూ ముందుకు వచ్చాడు దయానందం

మేమెవరమని అడుగుతున్నావు కదూ అడిగాడు

అవును మళ్ళీ అడుగుతున్నాను నా కుటుంబ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి మీరెవరు? గట్టిగా అరచాడు

మేమెవరమా అంటూ అరచేతితో అతని మొహంపై గట్టిగా చరచాడు దయానందం సుబ్బారావు పడిపోకుండా పట్టుకున్నాడు ప్రబాకర్

మొన్న రాత్రి నీ భార్య అపవిత్రం కాకుండా కాపాడాం చూడు వాళ్ళమే మేము ఈ రోజు నీ బార్య మర్యాదనీ గౌరవాన్నీ కాపాడ్డానికి వచ్చాం! ఇంకా



కరీంనగర్‌లో జరిగిన రాష్ట్ర జానపద నృత్య పోటీలలో ప్రథమ బహుమతి బంగారు పతకము వెండి గండ పెండెరము కళా తపస్వీ బిరుదు పొందిన నిజామాబాద్ కళాబారతి విద్యార్థిని (11 సం) బేబి హరిణి

చెప్పాలంటే మేమే సమాజం" మేమే సంఘం" నిన్నూ నీ బార్యనీ నీ ఆస్తినీ అనుక్షణం కాపాడే సమాజం మేమే" నీకు గౌరవ మర్యాదల్ని అపాదిస్తున్న సంఘం మేమే" ఆ రోజు దొంగల బారి నుండి నిన్ను కాపాడ్డానికి నిద్ర మేల్కొని పరిగెత్తుకు వచ్చినప్పుడు మేమెవరమని అడగ లేదేం?! నీవు బాగుగా ఉండడం మాకెంత అవసరమో నీవు చెడుగా ఉండకుండా ఉండడం అనేది కూడా అంతే అవసరం


ఏం మాట్లాడలేక పోయాడు సుబ్బారావు దయానందంకు బదులు చెప్పగలిగే సమాదానం అతని దగ్గర లేదు

ఇంకో నాలుగు తగిలించండి అప్పటికి గాని బుద్ధొస్తుందేమో గుంపులో నుండి ఎవరో అన్నారు

అవును తన్నండి తన్నండి పెళ్ళాన్ని కొట్టడం మగతనమా అన్ని గొంతుకలు ముక్తకంఠంతో అరచాయి

నీవు నీ వైఖరి మార్చుకోనట్లయితే అదే శాస్తి జరుగుతుంది జాగ్రత్త అన్నాడు దయానందం వెళ్ళబోతూ

నెత్తురు చుక్క లేనట్లుగా పాలిపోయింది సుబ్బారావు మొహం అందరూ వెళ్ళిపోయారు ఒక్కడు అలాగే నిలబడిపోయాడు ఎంతసేపు అలా నిలబడినా చివరికతను తన భార్యాపిల్లలున్న ఇంటి లోపలికి వెళ్ళవలసిందే మరో మార్గం లేదిప్పుడు ఎందుకంటే అతనున్న సమాజం మాదేం పోయిందిలే అనే నిర్లిప్తత నుండి బయట పడింది!! □



వెంకట్, ఉరవకొండ

★ స్వతంత్రించి ఉన్నతిని సాధించిన స్త్రీకంటే ఒక ప్రముఖ వ్యక్తికి భార్య అయిన స్త్రీనే యీ సమాజం గౌరవిస్తుంది కారణం?

● స్త్రీ ఒక వ్యక్తి కాదన్న – మన సంప్రదాయం!

ఎన్ కె ఆర్. పర్లాకిమిడి

★ మానవులందరిలోనూ మంచీ చెడూ వుంది అటువంటప్పుడు మంచివాళ్లనీ, చెడ్డవాళ్లనీ చెప్పడం ఎలా?

● అలా బ్రాండువేసి వుండరు మనుషులు అందుకే ఎవరిలోనైనా వారి మంచిని గుర్తించి – చెడుని తిరస్కరించమంటారు

పి వి ఎల్ , చోడవరం

★ రామలక్ష్మిగారు, మన తెలుగు దేవుళ్లకి మీసాలు ఎందుకుండవండీ?

● మనవాళ్ళంట్ – సోప్ బాక్సు హీరోలు!

★ నేడు స్త్రీలు ఎదుర్కొంటున్న అన్యాయాలను అవమానాలను ఎవరూ ఎదుర్కొనలేరా?

● స్త్రీలే ఎదుర్కొనాలి కాని వారికా ధైర్యం లేదు పురుషులు ఎదుర్కోవాలి కాని వారికా అక్కరలేదు– ఈ సమాజంలో– ఎవరి సొంత మనుషులని వారే రక్షించుకునే ప్రయత్నం చేయడం లేదే యింక స్త్రీ జాతినే రక్షించడానికి నడుం కడతారనుకోవడం అత్యాశ

★ కుల మత బేధాలు లేవంటూనే పిల్లలని స్కూల్లో వేసేప్పుడు ముందు అడిగేది కులం మతం ఇది ఎన్నటికి మాసి పోదా?

● పోదు– ఓట్లు కులాల ప్రాతి పదికపై పడతాయన్న దీమా రాజకీయ వేత్తలకి వున్నన్నాళ్ళూ స్కూల్లో సీటుతో ప్రారంభమైన యీ అంకెల సేకరణని ' స్టాటిస్టిక్సు' కోసం అంటారు ఇదే తరవాత 'అభ్యర్థుల ఎన్నికకి ప్రాతిపదిక గెలుపు తరవాత – గెలిపించిన కులానికి సహాయం చేయవద్దా?!

వై ఎస్ బి భిలాయినగర్

★ ఏమండీ రామలక్ష్మిగారూ. భగవంతుడు ఈ లోకాన్ని సృష్టించి –మరలా తన దగ్గరకే తీసుకుంటున్నాడు మరలాంటప్పుడు లోకాన్ని సృష్టించక పోతేనేం?

● సృష్టించి మరలా తీసుకు పోయే మధ్య కాలంలో తన సృష్టి ఏం 'చేస్తోందో చూసి సంతోషించే అవకాశం కోసం – సృష్టించక తప్పదుకదా?

★ ప్రపంచంలో ఏ మనిషీ సంపూర్ణంగా ప్రేమించడం, నమ్మడం జరగదనుకుంటా మీరే మంటారు?

● తాను అపని చేసినా ఎదుటి వారు కూడా చేస్తున్నారో లేదో నన్న ఊహలు రాక మానవుకదా?

★ సెలఏటి వద్ద మనిషికి ఏకాంతం దొరుకుతుంది అంటారా?

● దాని గలగలల నేం చేద్దాం?



ఎమ్ వి , హైదరాబాదు

★ రాత బాగులేక పోతే – ప్రయత్నాలు ఫలించవు– నిజమేనా?

● అలా అనుకోవడంలో ఓ తృప్తి వుంటుంది– అంతే మీకు తెలుసో లేదో తమ అదృష్టం బాగులేదన్న వాళ్ళు– అదృష్టాన్నే – పక్ష పాతం చూపుతోంది అనకలరు దీన్నే మన వాళ్ళు ఆడలేక – మద్దెల ఓడు అన్నారనడం

సి బి. జిల్లేడుపల్లి

★ అమ్మాయి అబ్బాయి వేరు వేరు కులాల వారైతే వాటి పిల్లలు ఏకులం అని చెప్పుకోవాలి?

● ప్రేమించి పెళ్లి చేసుకున్న వాళ్లకి కులంతో ప్రసక్తి వుండ కూడదు. వారి పిల్లలూ తమలాగే ప్రేమించి పెళ్లి చేసుకుంటారని వూహించలేరా?

★ ఆడదానికి ఆధారం ఏది?

● చదువు, తన కాళ్లపై తాను నిలబడ గలన్న అన్న ధైర్యం

★ ప్రాణం వున్న ప్రతిదానికీ పెరుగుదల వుంటుంది మరి మీ రాతకి పెరుగుదల వుందా? లేదా?

● రాతకి ప్రాణం లేదు రచయితకి వుంది అందుకే రచయిత ఎదుగుదల రాతల్లో తెలుస్తూనే వుంటుంది కదా?!

★ అన్నిటి కంటే డబ్బే ప్రదానం అంటారే, మరి ధరలు యిలా ఆకాశాన్ని అందుకుంటుందేం?

● ఎప్పుడూ – నల్లడబ్బు తెల్లడబ్బు విలువ తగ్గించేస్తుందని– అంటారు ఖర్చు చెప్పక్కరలేని డబ్బు– ఎప్పుడూ ధరలను పెంచేస్తూ వుంటుంది చెప్పకో వలసిన డబ్బుకి – విలువ పడి పోవడం సహజమే కద అందుకే – తెల్లడబ్బే ఆధారం అయిన వారికి ధరలు ఆకాశాని కంటి వుంటాయి నల్లడబ్బు ఎక్కువగా వున్న వారి కవి మామూలుగానే కనిపిస్తాయి! ఇదే నను కుంటా– బాడ్ డ్రయివింగ్ ఎవె ది గుడ్ మనీ అంటే – జ్ఞాపకం లేదు

పి. ఎస్ ఆర్. చివటం

★ ఈ లోకంలో నమ్మదగని దేమైనా వుందా అంటే అది ఆడది అంటాను

● మీ నమ్మకాన్ని మార్చ వలసిన బాధ ఎవరికీ వుండదు ఎవరి నమ్మకాలు వారివి కద!

ఎమ్ వి కె , హైదరాబాదు

★ మనిషిని మనిషి గెలవడం సులువంటాను

● కావచ్చు కాని మనసుని ఆయుధాలు గెలవలేవు

★ విలువ లేనివాళ్లకి ఐశ్వర్యం దక్కుతోందంటాను

● పొరపాటు కీర్తి– కాంత – కనకాలు – బద్ధకస్తులని వలచవు! శ్రమకే విలువ కట్టకలం మరిచిపోకండి


★ నేడు పాపం – పూర్వపు పుణ్యం కామెంట్?

● కాలం మనుషులనే కాదు మోరల్స్‌ని కూడా సరిసమానం చేస్తుందన్న దానికి నిదర్శన!

ఎస్ వి ఎస్ తిపటూర్

★ రామలక్ష్మిగారూ ఒక వ్యక్తి నుండి ప్రేమను పొంది తరువాత అదే వ్యక్తి నుండి ద్వేషం పొందాల్సివస్తే?

● దాంపత్యం!! అంతేగా లేకపోతే– ప్రేమించి పిల్లల్ని కని– అదే పెళ్ళాన్ని చావ చితక బాదే ప్రబుద్ధులున్నారంటే– ఇంకోటిలా అవుతుంది?! □



సీరియల్

ప్రతిస్పందన

'అన్నపూర్ణ'



(గత సంచిక తరువాయి)

సాయంత్రం ఆఫీసు నుంచీ బయట పడ్డాక వెంటనే నిరంజన రావు వాళ్ళ యింటికి వెళ్ళాలనిపించ లేదు అనిరుద్ధ్‌కు.

. రెండు గదుల చిన్నయిల్లు నలుగురు పిల్లలు, అత్తయ్య, మామయ్య – అక్కడ ఎడ్జస్ట్ అవటం గొప్ప నరకంగా వుంది అదీ కాకుండా తన వునికి సాకేతను చాలా ఎక్కువగా ఇబ్బంది పెడుతున్నట్లుంది.... సిగ్గో, బిడియమో, అయిష్టతో తెలియదు గాని తనకు ముఖం చాటు చేయటానికే ప్రయత్నిస్తోంది ప్రొద్దస్తమానం . మామయ్య, అత్తయ్య, మిగతా పిల్లలు మాత్రం తనంటే ఎంతో అభిమానం కనబరుస్తున్నారు

వెంటనే తనకంటూ ఓ యిల్లు చూసుకోకపోతే పూట గూడా గడిచేట్లు లేదు ఉదయం ఆఫీసుకు వచ్చేటప్పుడు అదేమాట అత్తయ్యకు, మామయ్యకు గట్టిగా చెప్పి వచ్చాడు.

అక్కడికి దగ్గరలో నేటి గది ఖాళీగావున్నట్లు తెలిసిందని పిల్లలు చెప్పారు. 'నేను వెళ్ళి పూర్తి వివరాలు కనుక్కొని అద్దె మనకు అందుబాటులో వుంటే ఖాయం చేస్తుకు వస్తాలే బాబూ' అంటూ అభయం ఇచ్చింది అత్తయ్య

'ఆగది దొరికితే బావుండు' అనుకున్నాడు అనిరుద్ధ్

"పదండి అనిరుద్ధ్‌గారూ.... అలా సెంటర్ దాకా వెళ్ళి కాఫీ త్రాగుదాం"– అనిరుద్ధ్ వెనకే నడిచి వస్తున్న టైపిస్ట్ కుమార్ అన్నాడు

"ఓ. కె.... పదండి" అన్నాడు అనిరుద్ధ్

బాస్‌కు పరిచయస్తుడైన అనిరుద్ధ్‌ను మచ్చిక చేసుకొంటే– భవిష్యత్తులో ఎప్పుడైనా వుపయోగ పడవచ్చు– ఇది కుమార్ స్వార్థపు ఆలోచన

హోటల్ బిల్లు కుమారే చెల్లించాడు.

"మీకు రూమ్ కావాలంటే నేను ట్రై చేసి పెడతాను" అంటూ అద్దె యింటిని గురించి అభయం కూడా యిచ్చాడు కుమార్.

"అలాగే. .. ఏవిషయమైందీ మీకు రేపు చెబుతాను" అన్నాడు అనిరుద్ధ్.

కిళ్ళీకొట్లో సిగరెట్లు, వక్కపొడి తీసుకున్నాడు కుమార్.

ఇద్దరూ వక్కపొడి వేసుకొని సిగరెట్లు వెలిగించారు

తర్వాత "మరి నేను వస్తాను అనిరుద్ధ్‌గారూ" అంటూ శలవు పుచ్చుకున్నాడు కుమార్.

'ఏదైనా సినిమాకు వెళ్తే?' అనిపించినా అంతలోనే అత్తయ్య కనుక్కు వస్తానన్న అద్దెయిల్లు విషయం గుర్తువచ్చి ఆ ప్రయత్నం విరమించుకున్నాడు

న్యూస్ పేపర్ కొట్టుకు వెళ్ళి కొత్తగా వచ్చిన వార పత్రిక ఒకటి కొన్నాడు. విషయ సూచికలో చూస్తే తన కథ వుంది. ఆరు నెలల క్రితం అంగీకరించిన కథను ఇప్పుడు ప్రచురించారన్నమాట

పేజీలు తిరగేసి తన కథ అచ్చులో ఎంత వచ్చిందీ, బొమ్మ వేసిన ఆర్టిస్ట్ ఎవరు?– ఇత్యాదివి చూసుకొని సంతృప్తిగా అక్కణ్ణుంచీ బయలుదేరాడు.

"అనిరుద్ధ్! నీకు యిల్లు దొరికిందయ్యా' – ఇంటికి వచ్చీ రాగానే అతడికి సంతోషంగా చెప్పింది రేణుకమ్మ

"థాంక్స్ అత్తయ్యా"– అనిరుద్ధ్ ముఖం ఒక్కసారిగా వెలిగి పోయింది.

"కూర్చో అనిరుద్ధ్ ..." మర్యాదతో కుర్చీ చూపాడు నిరంజనరావు

రెండు నిమిషాల్లో కాఫీ తీసుకు వచ్చి యిచ్చింది రేణుకమ్మ.

"ఏది బావా వీక్లీ"– అంటూ అనిరుద్ధ్ చేతిలోని వారపత్రికను సాకేత చెల్లెలు చంద్రిక తీసుకుని ప్రక్కకు వెళ్ళింది

"మీ ఆఫీసర్ మా సాకేత ఫ్రండ్ సౌందర్య వాళ్ళ నాన్నగారేటగా?... ఆ అమ్మాయే వచ్చి చెప్పింది ఇందాక. ఆయన మంచివారేనటలే" అంది రేణుకమ్మ

'శేషాద్రిగారు నాకూ కొంచెం తెలుసు అవసరమొచ్చినప్పుడు చెప్పు . నేను మాట్లాడతాను' అన్నాడు నిరంజనరావు.

"అలాగే మామయ్యా .. మరి నేను కొత్త యింట్లో అడ్వాన్స్ కట్టి రేపే చేరతాను" అంటూ తన నిర్ణయం చెప్పాడు అనిరుద్ధ్. 'సరే' అన్నట్లు వూరుకుండి పోయారు మిగతావాళ్ళు.

* * * * * * * * * *

"మమ్మీ, నాకు కొంచెం డబ్బు కావాలి" అడిగాడు రవికిరణ్ టిఫిన్ చేయటానికి లోపలికి వచ్చి.

ఉదయం తొమ్మిది గంటలకు నిద్రలేవటం ఈ మధ్య అతడికి పరిపాటి

జరిగిన కథ-3 : సౌందర్య అన్నయ్య రవికిరణ్ చెల్లెలి స్నేహితురాలు సాకేతతో సాన్నిహిత్యం పొందాలని ప్రయత్నిస్తాడు. నిరాకరించబడి ప్రతీకార వాంఛతో రగులుతుంటాడు సాకేత మేన బావ అనిరుద్ధ్ శేషాద్రి కంపెనీలో ఉద్యోగంలో చేరుతాడు. సమాజ సత్యం పేరుతో రచనలు చేసే అనిరుద్ధ్ పట్ల అతనెవరో తెలియకుండానే, సౌందర్య అభిమానం పెంచుకుంటుంది. కౌలుదారుతో గొడవలో స్వంత వ్యవసాయం ప్రారంభించి రవికిరణ్‌ను దాని అజమాయిషీకి పంపాలనుకుంటాడు శేషాద్రి. రవికిరణ్ వెళ్ళనంటాడు

అయిపోయింది బాత్‌రూమ్‌కు వెళ్ళి– స్నానం చేసి డ్రస్ చేసుకు వచ్చేసరికి పది అవుతుంది అప్పటికి శేషాద్రిగారు ఆఫీసుకు వెళ్ళి పోతారు. సౌందర్య ఏదో పుస్తకం దొరకబుచ్చుకొని చదువుకోవటం గాని లేదా కాలక్షేపం కోసం సాకేత వాళ్ళ యింటి వైపు వెళ్ళటం గాని జరుగుతోంది

సాకేత మాత్రం అది వరకటిలా తరచూ సౌందర్య వాళ్ళ యింటికి రావటం లేదు. పరిస్థితిని అర్థం చేసుకున్న సౌందర్యే సమయం చిక్కినప్పుడల్లా సాకేత వాళ్ళ యింటికి వెళ్ళి వస్తోంది

అలాగే ఆరోజు కూడా శేషాద్రిగారు ఆఫీసుకు వెళ్ళారు సౌందర్య సాకేత వాళ్ళ యింటికి వెళ్ళింది

డబ్బు కావాలా? ఇప్పుడు అంత అవసరం ఏం వచ్చింది?'– ప్లేట్లో వుప్మా వడ్డిస్తూ అడిగింది యమునాదేవి

'అవసరాలు అడిగితే విడమరిచి చెప్పలేను కానీ, నాకు డబ్బు కావాలి మమ్మీ'– డైనింగ్ టేబిల్ ముందు కూర్చుని వుప్మాతింటూ డిమాండ్ చేస్తున్నట్లు అడిగాడు రవికిరణ్

'నీకు డబ్బు కావాలంటే మీ నాన్నగారినే అడక్కపోయావా?

రవికిరణ్ చిన్న తనం నుంచీ కూడా డైరెక్ట్‌గా తండ్రిని డబ్బు అడిగి ఎరుగడు తనకు ఏం కావలసి వచ్చినా తల్లినే అడుగుతాడు . భర్తను అడిగో, అడగకో యమునాదేవే అతడు అడిగింది సర్దుబాటు చేసేది

అలాంటిది ఇపుడు తల్లి అలా అనే సరికి చిర్రెత్తుకొచ్చింది

ఇస్తే ఇస్తాను అను లేకపోతే లేదు అంతే గాని అలవాటు లేని పని-డాడీని మాత్రం అడగమని అనకు అన్నాడు

బాబీ' . ఇంతకాలం నువ్వు అడిగావు నేను యిచ్చాను ఇక మాత్రం డబ్బిచ్చి చెడగొట్ట దలుచు కోలేదు నిన్ను – ఖండితంగా చెప్పేసింది యమునాదేవి

దాంతో ఆవేశపడిన రవికిరణ్ టిఫిన్ చేస్తున్న పళ్ళాన్ని తీసి విసిరి నేలకేసి కొట్టి చరచర వెళ్ళి తలుపులు బిడాయించుకొని పడుకున్నాడు

కొడుకు ప్రథమావేశ పరుడని తెలిసిన యమునాదేవి అతడి ప్రవర్తనకు ఏవిధంగానూ ఆందోళన చెందలేదు ఇది సర్వ సాధారణమే నన్నట్లు వూరుకుంది

సాకేత విషయంలో పొందిన పరాభవంతో తన మనసు ఎంత దహించుకు పోయేదీ తల్లికి తెలియదు. 'నా బాధ ఇది' అని సిగ్గు విడిచి తను చెప్పలేక పోతున్నాడు ఆమెకు

ఏమిటో అన్ని విధాల తన మది చెదరి పోతోంది ఎన్నడూ అనని మమ్మీ ఈ రోజు డబ్బు కావాలంటే మీ నాన్న గారినే అడుగు అంది

లేని అలవాటుగా డాడీని నాకు డబ్బు కావాలని ఎలా అడుగుతాడు? అడిగినా ఆయన యక్ష ప్రశ్నలు వేసి చంపుతారే గాని చెయ్యి విదుల్చుతారా? జరగని పని



ప్రతిస్పందన

చి చీ. ఈ రోజు లేచిన వేళ మంచిది కాదు అనుకుంటూ లేచి పుస్తకాల షెల్ఫ్ దగ్గిరికి వెళ్ళాడు

తనకు అమితంగా నచ్చిన 'బ్రబక్ భద్రకాళి' నవలను తీసుకొని మరో మారు చదవటం మొదలు పెట్టాడు

ఆ నవల చదువుతుండగానే రవికిరణ్‌కు బ్రహ్మాండమైన ఐడియా వచ్చింది! అందులో రచయిత భవంత ప్రసాద్ 'బ్రబక్' అనే వశీకరణ (క్షుద్ర) విద్యను కూలంకషంగా వివరించాడు 'రచయిత పేర్కొన్న ప్రకారం చేసి ఈ 'బ్రబక్' విద్యను సాకేత మీద ప్రయోగిస్తే? చచ్చినట్టు తన దారిలోకి వస్తుంది అది'– ఇదే అతడికి కలిగిన గొప్ప ఆలోచన 'బ్రబక్ భద్రకాళి' నవలలో హీరో బ్రబక్ విద్యను హీరోయిన్ మీద ప్రయోగించి విజయం సాధించాడు అలాగే తనూ!

అసలు ఈ 'బ్రబక్' అనే క్షుద్ర విద్య 'బర్మా' దేశంలో పుట్టి, అక్కడ బాగా ప్రచారంలో వున్నట్టు నవలలో పేర్కొన్నాడు రచయిత (పాత్రలతో చెప్పించటమే)

అమావాశ్యకు మూడు రోజులు ముందుగాని, తర్వాత మూడు రోజులలో పు గాని మాత్రమే దీన్ని ఆచరించాలట నిండు అమావాశ్య ఇందుకు అసలే పనికిరాదట నిశరాత్రి పన్నెండు గంటలకు కాకుండా తెల్లవారు ఝామున మూడు గంటలకు –తొలి కోడి కూసే వేళలలో నే ఆచరించాలట


ఇక మిగతా వివరాలు

ప్రయోక్త తాను ప్రతీకారం తీర్చుకోవలసిన వ్యక్తులకు సంబంధించిన బొమ్మను తాటి ఆకుతో మాత్రమే చేయాలట. తర్వాత ఆ బొమ్మకు మగవాడైతే తెల్లగుడ్డను, ఆడదైతే రంగు పూలగుడ్డను కట్టాలట అటుపైన విద్య ఎవరి మీద ప్రయోగించాలో వారి పేరు, వూరు, వయసు– ఇత్యాది వివరాలు ఓ తెల్ల కాగితం మీద పెద్ద అక్షరాలతో వ్రాసి వారికి సంబంధించిన కేశ దళాన్ని ఆ కాగితంలో చుట్టి తాటాకు బొమ్మకు గట్టిగా కట్టాలట దాన్ని. అటుపైన ఆ బొమ్మను కోడి కూసే వేళ వూరు బయట నిర్జన ప్రదేశంలో మూడు అడుగుల గొయ్యి తీసి పాతి పెట్టాలట అలా చేసిన ముప్పై ఆరు గంటల్లో ఫలితం కనిపించటం ఆరంభమౌతుందట.

ఇంకా కొన్ని వివరణలూ యిచ్చాడు రచయిత

ఎటువంటి పరిస్థితుల్లోనూ బొమ్మలను స్మశానాల్లో పాతి పెట్ట వద్దన్నాడు అలా చేస్తే రాత్రిళ్ళు అక్కడ వీరవిహారం చేసే పిశాచాలు వాట్ని తారుమారు చేస్తాయ్యట!

మరో ముఖ్యాంశ మేమిటంటే అమావాశ్యకు ముందు మూడు రోజులు తర్వాత మూడు రోజులు 'భద్రకాళి' అనే దేవత వూరి బయట నిర్జన ప్రదేశాల్లో మాత్రమే విహరిస్తుంటుందిట 'బ్రబక్' వశీకరణ విద్య



ఫలించటానికి ఆదేవీ కటాక్షం అత్యావశ్యమట! కాబట్టి పైన పేర్కొన్న రోజుల్లో, పైన పేర్కొన్న వేళల్లో మాత్రమే బొమ్మలను భూస్థాపితం చేయాలట

అన్నింటి తర్వాత మరో తల నొప్పి విషయం పేర్కొన్నాడు

తాను విద్య ప్రయోగించాలను కున్న వ్యక్తులకు సంబంధించిన కేశాలను ప్రయోక్తే స్వయంగా సేకరించగలగాలి ఒక కేశం అసలే పనికిరాదు రెండు లేక ఆ పైన ఎన్నైనా పరవాలేదు దళంగా మాత్రం వుండాలి తల దువ్వుకుంటూండగా పాటంతట అవి రాలి పోయిన కేశాలను ముట్టుకోకూడదు చెట్టు మీంచీ కాయలు కోసుకున్నట్టు – ప్రయోక్త ప్రయోగించ దలుచుకున్న వ్యక్తుల తలనుంచీ స్వయంగా లాగి తీసుకోవాలి ఇందుకు భిన్నంగా జరిగితే ప్రయోగించాలనుకున్న వ్యక్తులను కాకుండా ప్రయోక్తనే దెబ్బ కొడుతుందట ఆవిద్య.

ఏదైనా ప్రయోక్తతన స్వహస్తాలతో ఆ రోజుకు ఆ రోజే సేకరించిన కేశదళాన్ని వుపయోగించటం సర్వశ్రేష్ఠమట! నూటికి నూరు పాళ్ళు ఫలితానికి అవకాశం వుందట అలా చేస్తే!

అన్నీ ఛదివి – నవలలో రచయిత పేర్కొన్న విషయాలకు ప్రభావితుడై పోయాడు రవికిరణ్.

'ఎలాగైనా ఈ విద్యను సాకేత మీద ప్రయోగించాలి దాని పొగరు అణచాలి' అన్న దృఢ నిర్ణయానికి వచ్చేశాడు అతడు

ఈ విద్యకు సంబంధించి తాను అన్నీ చేయగలడు. కాకపోతే కేశదళం – అదీ కాకుండా ఆ కేశదళాన్ని స్వహస్తాలతో మాత్రమే సేకరించాలట మొత్తానికి బలే ఇరకాటంలో పెట్టేశాడు ఈ రచయిత

అలా అని?. తను తోక ముడుచుకోవటమా? వీల్లేదు అసాధ్యం అనుకున్న దాన్ని సుసాధ్యం చేసుకోగలగాలి . అందుకోసం తను కొంత నటించటం అవసరం మొదలు పెట్టాలి అందుకుగాను మొదటగా –

జరిగిపోయిన దానికి క్షమాపణ చెప్పుకొని సాకేతను మంచి చేసుకోవాలి. ప్రేమించి పెళ్ళి చేసుకోకపోయినా ఓ స్నేహితుడిగా గుర్తించమని అభ్యర్థించాలి.

ఆ రోజు జరిగిన దాన్ని చెల్లాయికి చెప్పే వుంటుంది సాకేత. కాబట్టి మొదట సౌందర్యముందు తన పరితాపాన్ని ప్రకటించాలి .. చెల్లాయికి నమ్మకం కుదిరితే ఆటోమేటిక్‌గా సాకేతలో కూడా పరివర్తన వచ్చేస్తుంది

అలా ప్రణాళికను రూపొందించుకొని దాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిశ్చయించుకున్నాడు రవికిరణ్.

తర్వాత గది తలుపులు తీసి సౌందర్య ఇంటికి ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ కూర్చున్నాడు హాలులో

అతడి నిరీక్షణ ఫలించినట్టు మరికొద్ది సేపట్లోనే ఇంటికి వచ్చింది సౌందర్య

'ఎక్కణ్ణుంచీ చెల్లాయ్, సాకేత వాళ్ళ యింటి నుంచేనా?" – చాలా హుషారుగా అడిగాడు రవికిరణ్

తన అన్నయ్య అడిగిన ప్రశ్నను గురించి కాక అతడిలో కనిపించిన మార్పును చూసి ఆశ్చర్యపడింది సౌందర్య

ఎందుకంటే ఈ మధ్య అతడు ప్రవర్తించే తీరే వేరేగా వుంది... తన ఆలోచనేమో, తిరుగుడేమో తనది తప్పితే మనసు విప్పి ఎవరితోనూ మాట్లాడింది లేదు అలాంటిది ఈ వేళ 'చెల్లాయ్' అంటూ నోరారా పిలిచి మామూలుగా మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నాడు, మరి!

'అవును మరి నువ్వేమిటి, రివాజు తప్పి ఇంట్లోనే వుండిపోయావ్ ఈ వేళ?' అంటూ రవికిరణ్‌కు దగ్గరగా వచ్చింది సౌందర్య

వాల్మీకి ఎప్పుడు మహాకవి అయ్యాడు? వేమన్నకు ఎప్పుడు జ్ఞానోదయమైంది?"

రవికిరణ్ ఉపమానాలకు నవ్వు ఆగలేదు సౌందర్యకు

'శభాష్ అన్నయ్యా. నీ తెలివితేటలకు నా జోహార్లు. ఈ జ్ఞానోదయం నీకు ఎలాకలిగింది? కొన్ని రోజులు క్రమంతప్పకుండా డ్రింక్ చేయటం మూలానా?

ఏదో పొరబాటు చేశాననుకో . అయినా నేను గతాన్ని మరిచి పోవాలనుకుంటున్నాను చెల్లాయ్."

"మాట నిలబెట్టుకొని ఆ ప్రకారం నడుచుకొంటే అంతకు మించి

కావలసించేమిటి అన్నయ్యా ముఖ్యంగా నలో పరివ్రాం మాయ్ను గురించి తెలిస్తే డాడీ ఎంత సంతోషిస్తారో తెలుసా'

కొద్దిసేపు పరితాపంగా ముఖంపెట్ట మాట్లాడకుండా వూరుకుండి పోయాడు రవికిరణ్ లోలోపల మాత్రం సాకేత విషయం చెల్లాయి ముందు ప్రస్తావించవలసిన తీరును గురించి ఆలోచిస్తున్నాడు తర్వాత-

చెల్లాయ్' సాకేత నా గురించి ఏం చెప్పింది?' అడిగాడు

జరిగినవంతా చెప్పింది - అంది సౌందర్య

ఆమె విషయంలో నేను వ్యవహరించిన తీరు- నాకే సమంజస మనిపించటంలేదు యిప్పుడు.'

అయినా అన్నయ్యా, నీకేం తక్కువని? . 'నువ్వంటే నాకిష్టంలేదు మొర్రో' అని సాకేత అంటుంటే నువ్వు దానివెంట పడతావెందుకు? - నీకు పెళ్ళికాదని భయమా' సాకేతలాంటి అందమైన పిల్ల దొరకదనా? నిజానికి ఆడపిల్లల వెంట పడవలసింది నువ్వుకాదు నీ వెనకే వాళ్ళుపడాలి చదువు విషయమంటావూ- డబ్బు ముందు దానికి ప్రాధాన్యతలేదు నా వుద్దేశ్యంలో పాతికెకరాల మాగాణి భూమి, మూడు అధునాతన భవంతులు వున్నయ్ నీకు' డాడీ చెప్పిన ప్రకారం నడుచుకుంటే సాకేతను మించిన సౌందర్యవతిని తెచ్చి నీకు కట్టపెట్టగలరు - చెప్పింది సౌందర్య ఆమె వుద్దేశ్యం తన అన్నయ్య దృష్టి సాకేత మీది నుంచి మరలిపోవాలి అందుకే అలా మాట్లాడింది.

నీలానే నేనూ ఆలోచించాను చెల్లాయ్. అష్టరాల్ సాకేత- ఆమెను గురించి నేనిక ఆలోచించనే ఆలోచించను కాకపోతే మనసున్న మనిషిగా ఒకటి చేయాలనుకుంటున్నాను "

"ఏమిటది?

"జరిగిపోయిందానికి సాకేతకు స్వయంగా క్షమాపణ చెప్పుకోవాలి నన్ను ప్రేమించకపోయినా కనీసం ఓ స్నేహితుడిగానైనా గుర్తించమని అర్థించాలి ఆమె అదివరకులానే తరచూ మన యింటికి వచ్చిపోతూండాలి' అంటూ తన ఆకాంక్షను వెల్లడించాడు రవికిరణ్

'అలాగేనన్నయ్యా . నీ విషయంలో సాకేతకు నచ్చ చెప్పే పూచీనాది' - అభయం యిచ్చి తల్లిదగ్గరికి వచ్చింది సౌందర్య

ఉప్మాప్లేటును విసిరి నేలకేసి అంతకు ముందే కొట్టిన కొడుకులోపలి మార్పును విశ్వసించలేక పోతోంది యమునాదేవి.

* * * * * *

ఆవేళ ఆదివారం.

రోజూలాగే ఆ రోజు వుదయమూ సాకేత వాళ్ళ యింటికి వెళ్ళింది సౌందర్య

వెళ్ళి చూస్తే అక్కడంతా ఆనందం వెల్లివిరిసినట్లు కనిపించింది

"నేను ఇంటర్ ప్యాసయ్యాను అక్కా!" అంటూ సంతోషంగావచ్చి చెప్పింది చంద్రిక.

సాకేతలానే సౌందర్యను కూడా 'అక్కా' అనే పిలుస్తుంది చంద్రిక కాకపోతే ఆమె స్నేహితురాళ్ళు వేరు అందువల్ల పొరబాటున కూడా సౌందర్యవాళ్ళ యింటికి వెళ్ళదు

అంతకు ముందే ఏర్పాటు చేసినట్లున్నారు ఒక ప్లేటులో స్వీట్స్ తెచ్చి "సౌందర్యకు ఇవ్వవే అంటూ చంద్రిక చేతికిచ్చింది రేణుకమ్మ వచ్చి

"కంగ్రాక్యులేషన్స్, చంద్రికా. .! ఇంకా చదువుకొని డిగ్రీ కూడా ప్యాసవ్వాలి నువ్వు" అంటూ స్వీట్సు తింటూ తన ఆకాంక్షను వెలిబుచ్చింది సౌందర్య.

"తప్పకుండా నక్కా!. .. నాకూ చదువుకోవాలనే వుంది"- తన ఆశను తెలిపింది చంద్రిక.

"మన రిజల్ట్సు కూడా ఈ నెలాఖరుకల్లా వస్తయ్యనుకుంటా సౌందర్యా"- అంది సాకేత 'తన పరీక్షాఫలితం ఎలా వుంటుందో?' అని ఆలోచిస్తూ.

"రావచ్చు- మా డాడీ కూడా అలానే అన్నారు" అంది సౌందర్య రిజల్ట్సును గురించి

చంద్రిక లోపలికి వెళ్ళి కాఫీకూడా తెచ్చి యిచ్చింది

సౌందర్య, సాకేత కాసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు కాఫీ త్రాగాక-

తన అన్నయ్యను గురించి, అతడిలోని పరిమార్పు గురించి చెబుదామంటే చంద్రిక కూడా వచ్చి వాళ్ళ దగ్గరే కూర్చుంది

లాభంలేదని ఈ మధ్య నువ్వు మా యింటికి రాక చాలా రోజులైంది మా మమ్మీ కూడా అడిగింది నిన్ను గురించి ఈ వేళ సాయంత్రం మా యింటికి రాలేకపోతే మీ యింటికి వచ్చేదేలేదు నేనూ ఖండితంగా చెప్పేసినట్లు- మాట్లాడి అక్కణ్ణుంచి తిరిగి బయలుదేరింది సౌందర్య

నేనూ అటే వస్తాను మా బావకు కూడా స్వీట్లు యిచ్చి రావాలి అని లోపలికి వెళ్ళి ఒక పొట్లం తీసుకొనివచ్చి సౌందర్య వెనకే బయలుదేరింది చంద్రిక


మీ బావంటే సాకేతకంటే నీకే ఎక్కువ ఇంట్రస్ట్‌గా వుందే' అంది సౌందర్య

అక్కయ్య అర్థం చేసుకోవటంలేదుగాని బావ చాలా మంచివాడు అక్కా' మా యింట్లో ఎవరు వెళ్ళినా వెళ్ళకపోయినా నేను మాత్రం మా బావ వాళ్ళింటికి రోజూ వెళ్తూనే వుంటాను . నువ్వెప్పుడూ చూడలేదుగాని మా బావ వాళ్ళరూమ్‌కు వెళ్తే అదొక యిల్లు అనిపించదు మంచి లైబ్రరీలా వుంటుంది' పుస్తకాలు, వారపత్రికలూ చాలా వున్నయ్.'- చెప్పింది చంద్రిక

పుస్తకాలు, పత్రికలూ అన్ని వున్నయ్యా' . తానూ ఒకసారి అనిరుద్ధ్ ఇంటికి వెళ్తే? అతడు ఏమీ అనుకోడు అదీ కాకుండా తాను వాళ్ళ ఆఫీసరుగారి అనుంగు కూతురాయె

అయితే నేనూ మీ బావావాళ్ళ గదికి వస్తాను పద చంద్రికా . నాకు నచ్చిన పుస్తకాలు ఏమైనా వుంటే అడిగి తెచ్చుకుంటాను" అంది సౌందర్య

'వాళ్ళ ఆఫీసర్‌గారి అమ్మాయి వాయె నువ్వడిగితే పుస్తకాలు కాదంటాడా?



అలాగేరా అక్కా" అంటూ తనతోపాటు సౌందర్యను కూడా అనిరుద్ధ్ వాళ్ళ యింటికి తీసుకు వెళ్ళింది చంద్రిక

సాకేత వాళ్ళ యింటినుండీ ఓ యాభై గజాలు ముందుకు నడిచాక తూర్పు వైపుగా ఒక సందు వుంది ఆ సందులో అయిదారు యిళ్ళు దాటాక ఒక డాబా- దానిలో నే ఓ గదిలో వుంటున్నాడు అనిరుద్ధ్

ముందు చంద్రిక, ఆ వెనుక సౌందర్య లోపలికి రావటంతో కొంచెం ఖంగుతిన్నాడు అనిరుద్ధ్.

మంచం మీద కూర్చుని ఏదో రాస్తున్న వాడల్లా వాళ్ళను చూసి తన చేతిలోని క్లిప్ ప్యాడ్‌ను పక్కకు పెట్టేశాడు

'నేనేదో వచ్చానని మీరేం ఇబ్బంది ఫీలవవద్దు అనిరుద్ధ్‌గారూ' అంది సౌందర్య చొరవగా

"అదేంలేదులెండి .. మీరు కూర్చోండి" అంటూ తనులేచి ఒక ఎత్తుపీట తెచ్చివేశాడు అనిరుద్ధ్. సందేహించకుండానే కూర్చుంది సౌందర్య

"బావా! నువ్వూ కూర్చో అని చెయ్యి పట్టుకుని అనిరుద్ధ్‌ను మంచంమీద కూర్చోబెట్టి, "ఏదీ, నోరుతెరు అంటూ పొట్లం విప్పి ఒక లడ్డుతీసి అతడి నోట్లో కుక్కింది చంద్రిక.

"ఏమిటి చంద్రికా, నీ చిలిపితనం? అంటూ నోట్లోని లడ్డూను చేతిలోకి తీసుకొన్నాడు అనిరుద్ధ్

ప్రతిస్పందన

చిలిపితనంకాదు బావా ఈ రోజు పరీక్ష ఫలితాలు తెలిసాయి! ప్యాసైయ్యాను

అలాగా! అయితే కంగ్రాచ్యులేషన్స్' లడ్డూ తినేస్తాను అంటూ లడ్డూ తినేశాడు అనిరుద్ధ్

తర్వాత చంద్రిక అల్మైరా దగ్గరకు వెళ్ళి సౌందర్య అక్కా! చూశావా ఎన్ని పుస్తకాలో? నీకేవి కావాలో చూసుకొని తీసుకో అంది చంద్రిక గలగలలాడుతూ

సౌందర్యకూడా లేచి అక్కడికి వెళ్ళి చూసింది చంద్రిక చెప్పినట్లు చాలా పుస్తకాలు వున్నయ్ అల్మైరాలో! వార పత్రికలకూ కొదువలేదు

ఇవన్నీ మీరే కొన్నారా! – అనిరుద్ధ్ నుద్దేశించి అడిగింది సౌందర్య

'కొన్నాను. అయితే అన్నీమాత్రం ఒకేసారికొనలేదు అప్పుడొకటీ అప్పుడొకటిగా కొన్నాను" చెప్పాడు అనిరుద్ధ్

మీకు సాహిత్యమంటే చాలా అభిమాన మనుకుంటాను? – తనకు కావలసిన పుస్తకాల కోసం వెదుకుతూ అంది

అవునండీ మరి మీరు కూడా నాలానే అనుకుంటా

ఏదో కాలక్షేపం కోసం చదువుతూంటాను తప్పితే సాహిత్యానికి సంబంధించిన అవగాహనే మాత్రంలేదు


ఏ అవగాహన లేకుండానే మీరు రచయితలకు వుత్తరాలు రాస్తుంటారా? పొరబాటున అనేశాడు అనిరుద్ధ్ తర్వాత నాలిక కరుచుకున్నాడు కూడా అయినా సౌందర్య ఆలోచనలో పడింది

తను రచయితలకు వుత్తరాలు వ్రాస్తుందని ఈయనకెట్లా తెలుసు? అయినా తాను ఉత్తరం వ్రాసింది ఒకే ఒక్క రచయిత 'సమాజ సత్యం'కే ఈ విషయం సాకేత ఏమైనా చెప్పిందా అనిరుద్ధ్‌కు? లేక ఏమిటో మెరుపులాంటి అయిడియావచ్చి ఇందాక తాము వచ్చేటప్పుడు అతడు వ్రాస్తూ ప్రక్కకు పెట్టిన క్లిప్‌పాడ్‌ను అందుకుంది వెళ్ళి

. తన అంచనా నూటికి నూరుపాళ్ళు నిజం అనిరుద్ధే రచయిత 'సమాజ సత్యం' తను అభిమానించే రచయిత' ఇప్పుడు తన కళ్ళెదుట వున్నాడు'

అనిర్వచనీయమైన అనుభూతిలాంటిది కలిగింది సౌందర్యకు

సారీ, సౌందర్యగారూ. మీ ముందు నిజందాచాను నేను డ్యూటీలో జాయిన్ అయి మీ నాన్నగారి దగ్గిరికి వచ్చానే– ఆ రోజే నాకు వుత్తరం వ్రాసింది మీరే అని గ్రహించాను అయితే మీకు తెలియదు 'సమాజ సత్యం' నేనేనని



తర్వాత సందర్భం కలిసి రాలేదు అసలు విషయం చెబుదామంటే ఏం గ్రహచారమోగాని మీకీరోజు అనవసరంగా దొరికి పోయాను అన్నాడు అనిరుద్ధ్

"దొరికిపోవటం ఏముందిలెండి? నిజమేమిటో తెలిసింది నా అభిమాన రచయిత 'సమాజ సత్యం' మీరే అని తెలిశాక నాకెంతో ఆనంద మనిపిస్తోందండీ!" అంది సౌందర్య

ఏమిటీ! మా బావ రచయితా! ఏం బావా, మరి ఇన్ని రోజులుగా నాకు చెప్పలేదేంటి? అయితే నువ్వూ కుళ్ళుబోతువాడివే నన్నమాట! – అంటూ నిష్ఠూరాలు వేసేసింది చంద్రిక

చెప్పకూడదని కాదుకాని– అనవసర ప్రచారం నాకు గిట్టదు చంద్రికా నేను రచనలు చేస్తానని నీకు ముందే చెప్పాననుకో నువ్వు వెళ్ళి మీ యింట్లో వాళ్ళకు చెబుతావ్ వాళ్ళు యింటి ప్రక్కవాళ్ళకు, వాళ్ళు యింకోళ్ళకు– అలా పాకి పోతుంది అందుకే చెప్పలేదు ఇప్పుడు నిజమేమిటో నీకూ తెలిసిపోయింది ఏం చేస్తావో ఇక" అన్నాడు అనిరుద్ధ్ భయపడుతున్నట్లు నటిస్తూ

నేను మీకు వ్రాసిన వుత్తరంలో అసభ్యత ఏమైనా వుంటే క్షమించండి అనిరుద్ధ్‌గారూ' అంది సౌందర్య, గతంలో తాను వ్రాసిన వుత్తరం గురించి తలుచుకొంటూ

'అదేముందిలెండి– నేను జవాబు వ్రాశానుగా మీకు? కాకపోతే నావి అచ్చయిన నవలలే రెండు ఆ రెండు నవలలతోనే నేను అభిమాన పాఠకులను ఏర్పరచుకోగలిగాను– మీ వుత్తరం చూసినప్పుడు నాకు కలిగిన అనుభూతి ఇది! అయినా నా పుస్తకాలు మీకు ఎక్కడ దొరికినాయ్? అడిగాడు అనిరుద్ధ్

'మొబైల్ లైబ్రరీవాళ్ళువచ్చి పుస్తకాలు అద్దెకిస్తూంటారులెండి మొదట మీది ఒక పుస్తకం చదివాను బాగా వ్రాశారు అనిపించింది రెండో పుస్తకం కూడా చదివాను 'సామాజిక స్పృహతో చాలా నేచురల్‌గా వ్రాయగలరు మీరు' అన్న నిశ్చితాభిప్రాయం ఏర్పడింది నాకు మళ్ళీ మీరు నవలలు వ్రాయటంలేదా?"

'వ్రాయకేం? తిరిగేకాలూ, తిట్టేనోరు, ఆలోచించే మనసు, రాసే చెయ్యి– ఇవి ఖాళీగా వుందామనుకున్నా వుండలేవు అలాగే నేనూ మరో రెండు నవలలు వ్రాశాను ఆ రెండింటినీ పత్రికలవారు రిజెక్ట్ చేశారు. కొన్ని కథలు మాత్రం అచ్చయ్యాయి ఈ మధ్య మీరు కథలు చదవరా?

చదువుతాను గానీండి– తక్కువ ఏదైనా ఈ మధ్య నవలలకే బాగా గిరాకీ వుందనిపిస్తోందండి అందుకే వీధికొక రెంటెడ్ బుక్‌స్టాల్ వెలుస్తోంది మొబైల్ లైబ్రరీ వాళ్ళుకూడా బాగానే అందిస్తున్నారు పుస్తకాలు మళ్ళీ ఏదైనా నవల వ్రాయటానికి ప్రయత్నించండి మీరు?"

అదేనండి నేను అనుకుంటున్నది ఇప్పుడు నేను వ్రాయటం మొదలు పెట్టింది నవలే

అలాగా! అయితే త్వరగా పూర్తి చేయండి పుస్తకంగా వస్తే నేను చదువుతాను

ప్రయత్నించటం వరకేనండి నా పని ఆ తర్వాత దీని భవిష్యత్తు నిర్ణయించేది పత్రికలవారే చిన్న రచయితల పుస్తకాల్ని పబ్లిషర్స్ డైరెక్ట్‌గా తీసుకోరు ఏ పత్రికలోనైనా సీరియల్‌గా వస్తేనే వాళ్ళు ముందుకు వచ్చి పుస్తకాలుగా వెలువరిస్తారు ఎందుకంటే పెట్టుబడి పెట్టి ప్రచురించిన నవల బాగా అమ్ముడు పోతుందన్న నమ్మకం వాళ్ళకూ కలగాలి కదండీ?

'మీ పుస్తకాలు మీరే అచ్చు వేయించుకోవచ్చుకదా?"


నిజమేగానండి, అందుకు చాలా పెట్టుబడి కావాలి అంత పెట్టుబడీ పెట్టాక పుస్తకాల్ని మార్కెట్ చేయగలగాలి మీరు ఏమీ అనుకోనంటే ఓ విషయం చెబుతాను'

ఏమిటి?'

మీరు చాలా పుస్తకాలు చదివారుకదా? వాటిలో స్వంతంగా ఎన్ని కొన్నారు?

రెంటెడ్ బుక్‌స్టాల్స్‌లో దొరుకుతుంటే ఎందుకు కొనటం?

అంటే?.. రెంటెడ్ బుక్‌స్టాల్ వాళ్ళు ఒక పుస్తకం కొంటే దాన్ని కొన్నివందల మంది చదువుతారు అద్దె చెల్లించి ఇన్ని వందల మంది తరఫున రెంటెడ్ బుక్‌స్టాల్ వాళ్ళు కొనేది ?


ఓ! విష్ణు సిమెంట్
నిజంగా గట్టిదే!
ఉక్కుతో దీటైన
శక్తినిచ్చే...
విష్ణు సిమెంట్
ప్రత్యేకమైన హైగ్రేడ్ లైమ్‌స్టోన్‌తో
తయారై మరెయితర సిమెంటుకన్నా
అత్యధిక దృఢమైనది
ORDINARY
PORTLAND CEMENT
NETT WT 50 KG
WEEK NO YEAR
NON LEVY
VISHNU CEMENT
SRI VISHNU CEMENT LTD
SITAPURAM 508246
నాణ్యతకు గుర్తు
శ్రీ విష్ణు సిమెంట్ లిమిటెడ్
గుల్‌మొహర్ ఎవెన్యూ రాజ్‌భవన్ రోడ్ హైదరాబాద్ 500 482

ప్రతిస్పందన

"మీరు చెప్పేది నాకు అర్థమైంది. చదివేవాళ్ళు ఎక్కువమంది అమ్ముడు పోయే పుస్తకాలు చాలా తక్కువ!.... ఆర్థిక స్తోమతు కలవాళ్ళు పుస్తకాలుకొని చదివితే పబ్లిషర్స్‌కి, రచయితకు మంచిదంటారు అదేగా మీ అభిప్రాయం?"

"చాలా కరెక్ట్‌గా చెప్పారండి! నేను విన్న ప్రకారం పాశ్చాత్య దేశాలలో ప్రతి ఒక్కరు తాము చదివే పుస్తకాన్ని కొని మరీ చదువుతారట... అందుకే అక్కడ ఏ పుస్తకమైనా లక్షల సంఖ్యలో కాపీలు అమ్ముడు బోతూంటాయట."

"సరే మీరు సూచన చేశారు. కనుక ఇక ముందు పుస్తకాలుకొని మరీ చదువుతాను."

"థాంక్సండీ."

సౌందర్య తనకు కావలసిన రెండు పుస్తకాలు తీసుకొని, "ఈ రెండు పుస్తకాలు రెండు రోజుల్లో తిరిగి యిచ్చేస్తానండీ" అంది.

"అలాగేనండీ" అన్నాడు అనిరుద్ధ్.

"మీరు భోజనం ఎక్కడ చేస్తున్నారు?"– బయలుదేరబోతూ ఆ గదినంతా ఒకసారి కలియజూసిన సౌందర్యకు సందేహం కలిగి అడిగింది.

అనిరుద్ధ్‌కు బదులు చంద్రిక అందుకొంది.

"హోటల్‌మే ఖానా కమరేమే సోనా... మా బావ పట్టి మొహమాటస్తుడు అక్కా... మా యింట్లో అందరం ఎంత మొత్తుకుంటున్నా హోటల్‌కే వెళ్లి తింటున్నాడు. ఏం బావా, హోటల్లో అయితే సాంబారు బాగుంటుందా?" హాస్యమాడింది.

"ఒకరోజు రెండు రోజులు చుట్టరికం అడ్డుపెట్టుకొని తింటాం. అంతేగాని నెలల తరబడి ఒకళ్ళను ఇబ్బంది పెట్టడం బావుంటుందా? ఈ సారి మా వూరు వెళ్ళినప్పుడు సామాగ్రి తెచ్చుకొని స్వయంపాకం మొదలు పెడతాను.. మా వూళ్ళో మాకు స్వంత యిల్లు, ఎకరంబాతిక పొలం వున్నాయండీ... అదీగాకుండా పల్లె జీవితానికి బాగా అలవాటుపడిన మనిషి మా అమ్మగారు... పొలము, ఇల్లు కనిపెట్టుకొని ఆవిడ అక్కడే వుంటోంది."– చెప్పాడు అనిరుద్ధ్.

"అలాగా!... మరి నేను వస్తానండీ..." బయలుదేరింది సౌందర్య.

"నేనూ వస్తాను అక్కా"– చంద్రిక సౌందర్యను అనుసరించింది. తర్వాత–

"మా అక్కయ్య అర్థం చేసుకోలేకపోతోందిగాని బావ చాలా మంచివాడు" అంది నడుస్తూ.

"సాకేత అనిరుద్ధ్‌గారితో మాట్లాడదా?"

"తప్పనిసరి పరిస్థితుల్లో అయితేనే మాట్లాడుతుంది... బావ మా యింట్లో వున్న రోజుల్లో ఎడముఖం పెడముఖంగా వుండేది. అతడి వునికి తననేమో ఇబ్బంది పెడుతున్నట్లు ఫీలయ్యేది... ఎంతైనా రచయితకదా? అక్కయ్య అంతర్యాన్ని అర్థం చేసుకొని వుంటాడు. అందుకే బావకూడా చొరవ తీసుకొని అక్కయ్యతో మాట్లాడటానికి ప్రయత్నించటంలేదు" చెప్పింది చంద్రిక.

"అనిరుద్ధ్‌గారంటే ఎందుకు ఇష్టపడటంలేదు మీ అక్క?"

"ఏమో! మీరిద్దరూ డియరెస్ట్ ఫ్రండ్స్.. . నీకే తెలియాలి సౌందర్యక్కా.... . నా అంచనా ప్రకారం అయితే మాత్రం బావ అంత అందంగా వుండడు. ఇదేనేమో అక్క విముఖతకు కారణం!"

"కావచ్చుకాని, మీ బావ మనసు అర్థం చేసుకోలేక పోవటం మీ అక్క బ్యాడ్‌లక్"


"నేనూ అంతే అనుకున్నానక్కా" అంది చంద్రిక ఆరిందాలా.

సందుదాటి వచ్చాక ఇద్దరూ విడిపోయారు.

నిరంజనరావు సంతతిలో సాకేత తర్వాతది చంద్రిక. ఇంటర్ ప్యాసైంది.

చంద్రిక తర్వాత ప్రతాప్ ఈ సంవత్సరం టెన్త్‌లోకి వచ్చాడు. చివరివాడు ప్రదీప్ సెవెన్త్ క్లాస్ ప్యాసై యైత్‌లోకి వచ్చాడు.

చిన్న కూతుర్ని కూడా డిగ్రీ చదివించాలని వుబలాట పడుతున్నాడు నిరంజనరావు .. డబ్బుకోసం ప్రయత్నంలో పడ్డాడు ఆయన (ఇంకా ఉంది)


మీ చర్మాన్ని అడగండి...
మీ చర్మం మాట్లాడగలిగినచో అది యిలా అనడం మీరు వింటారు :
"నాకు మార్గో కావాలి, ప్రతి రోజూ !" ఎందుకో తెలుసా?
ఎందుకంటే మార్గో సబ్బు నిజమైన చర్మపు స్నేహితుడు
భారత దేశపు మొట్టమొదటి నీమ్ సబ్బు మార్గోలో పరిశుద్ధమైన
వేపనూనె అధిక భాగం వుంది యీ వేప నూనెలో చర్మానికి
మంచి గుణము నిచ్చే లక్షణాలున్నాయి
అందుకనే మార్గో సబ్బు మీ చర్మాన్ని కేవలం పరిశుభ్రం
చేయుటే గాక దానికి తగు పోషణ కూడా సమకూర్చును
మార్గో యొక్క సహజమైన ఏంటీసెప్టిక్, చర్మపు సూక్ష్మ రంధ్రాల్లో
యిమిడియుండి మురికిని పరిశుభ్రం చేస్తుంది. మురికి దాగివుండదు. సూక్ష్మ
జీవులుండవు. మీ చర్మంపై మచ్చలే వుండవు
మార్గోలోని ప్రకృతి సహజమైన పదార్థాల వలన స్నానం
చేసేటప్పుడు రుద్దడంవలన పోయే శరీరపు
నూనెను, చర్మం మరల స్వయంగా తయారు చేసుకొనును.
మీ చర్మం ఎంతో ఆరోగ్యవంతంగా మెరుస్తూ వుంటుంది.
మార్గో యొక్క మరొక గుణం ఏమనగా నున్నటి
చర్మాన్ని మెరుగు పెట్టి కాంతివంతంగా మెరిసేలా
చేస్తుంది మీ చర్మం తాజాగా యవ్వనం
పుట్టొలుకుతూ వుంటుంది ! మీ చర్మాన్ని పూర్తిగా అర్థం
చేసుకొనే సబ్బు మీకు కావాలంటే మార్గో వాడండి.
మా మాటలపైనే ఆధారపడకండి
మీ చర్మాన్ని అడిగేరా?
Margo®
SKIN FRIENDLY
NEEM BATH SOAP
అంగ అంగపు ఆంతరంగిక సబ్బు
THE ORIGINAL NEEM SOAP
SINCE 1920
ALSO SOLD IN EUROPE & USA
Response 3004 R
కలకటా కెమికల్ వారి సమర్పణ

చెదర

డా॥ వి.వి.బి. రామారావు

నాలుగు రోడ్ల కూడలి దగ్గర బస్సు ఆగింది. వీరావధాని సూటుకేసు పట్టుకుని బస్సుదిగి చుట్టూ చూశాడు.

అగ్రహారం వీధి వెలవెల బోతూ వుంది. విశాలంగా ఉండే వీధి ఇంత ఇరుకెలా అయిపోయింది?

బారెడు పొద్దెక్క బోతున్నా ఇంకా బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటున్నట్టుంది ఊరు.

లాగూ, చొక్కా తొడుక్కుని బేడ కాసు పట్టుకుని ఇంటిదగ్గర పరుగు మొదలెడితే నాలుగు రోడ్ల మధ్య కొచ్చేసరికి ఎగఊపిరి వచ్చేది. వెంకటేశం క్లబ్బులో బేడకి రెండు పూరీలు ఇచ్చేవాడు. పొట్లం కట్టించుకుని రయ్యిమని ఇంటికొచ్చి కూరతో తడిసిన పూరీలు తింటుంటే మజాగా ఉండేది.

"ఈ వెధవకి క్లబ్బులంటపడి తినడం ఇష్టం.... అదేం ప్రారబ్ధమో. అది ముచ్చట వీడికి" అనేది అమ్మ.

"పోన్లేవే కుర్ర నాగన్న. మరో రెండేళ్లోస్తే వాడికే తెలుస్తుంది!" అనేది దొడ్డమ్మ.

అటుతిరిగి చూశాడు. క్లబ్బుకి బదులు గాజుల దుకాణం వెలిసినట్టుంది అక్కడ. వెనుకనున్న మర్రిచెట్టు కలకలలాడుతూ" నేనెప్పుడూ పచ్చగా ఇక్కడే ఉంటా" అంటూ నిండుగా నిలబడి చిరుగాలికి మనసులో గీతం ఆలాపన చేస్తున్నట్టు కనపడింది.

అవధాని ఒక్కక్షణం ఆగాడు. అన్ని ఊళ్ళలాగే ఈ ఊరూ పెరిగిపోయింది. ఇప్పుడు జనాలకి ఉరుకులూ, పరుగులూ.

వీధి మొదట ఇంటి కప్పుమీద మొక్కలు మొలచి పోయాయి. రోడ్డు ఎత్తయిపోయిందేమో ఇళ్ళు లోపలికి దిగబడిపోయాయి.

తమ ఇల్లు పెంకు జారిపోయింది. చూరు బల్ల ఎప్పుడు పోయిందో. జాలిగా, చీదరగా, తల దించుకున్నట్టుంది. గుమ్మంలో కొచ్చి తలదించు కున్నాడు.

"పెదనాన్నా!" పొగలోకి కేకవేశాడు.

"ఎవరూ?" అంటూ చిన్న బట్ట కట్టుకున్నావిడ తలుపు వారనుంచి అడిగింది.

"నేను వీరావధాన్ని!"

"రా నాయనా లోపలికి రా....ఏమండీ? బుజ్జిగాడు!" దొడ్డమ్మ మాటలు వింటుంటే గుండెల్లో ఆనందం నిండిపోతున్నట్టుంది.

"చంటివాడు లేవో! అల్లరి వాళ్ళు చెయ్యక మనం చేస్తామా? వాడిమీద చెయ్యిచేసుకుంటే నామీద ఒట్టే!!" దొడ్డమ్మ వాటేసుకునేది అమ్మ కొడుతూ ఉంటే.

"ఏమండోయ్! రండి ఇలా....మీ పెదనాన్న కెప్పుడూ మొక్కలూ, మోళ్ళూ, అవే ప్రాణం...."

దీక్షితులుగారు గావంచాకి చెయ్యి తుడుచు కుంటూ వచ్చారు.

"ఒరే బుజ్జిగాడివా? ఎన్నాళ్ళకి కంటపడ్డావ్.... అంతా కులాసా?"

"ఆఁ!"

"కాళ్ళు కడుక్కో! కాఫీ తెస్తా!"

పొగ ఉక్కిరి బిక్కిరి చేస్తుండగా పెట్టి బల్లమీద ఉంచి పెరట్లోకి వెళ్ళాడు అవధాని.

ఎక్కడికో వచ్చినట్టుంది. ఎదురుగా ఎత్తయిన గోడ విశాలమయిన పెరడేమయిపోయింది?

గోడవెనుకే పెద్ద సిమ్మెంటు మేడ.

"పిల్లలూ వాళ్ళూ కులసా? అమ్మనీ, కోడలినీ, పిల్లలినీ తీసుకరాలేకపోయావా?" కాఫీ గ్లాసు అందిస్తూ అడిగింది దొడ్డమ్మ.

"దూరా భారం కదు దొడ్డమ్మా, ఎన్నాళ్ళ నుంచో అనుకుంటుంటే ఇప్పటికి వీలయింది!"

"పిల్లవాళ్ళం చేస్తున్నార్రా అబ్బీ!" దీక్షితులు గారు అడిగారు.

"పెద్దవాడు ఇంజనీరింగు అయిపోయింది. అమ్మాయి బియ్యే ఈ సంవత్సరంతో ఆఖరు ... మరి మనవాళ్ళు ...?

"ఏం చెప్పమంటావ్! ఎవరి ఖర్మకు ఎవరు కర్తలు? దౌర్భాగ్యం ఏమిటో, లేక లేక పుట్టిన నా కొడుకు ప్రయోజకుడు కాలేదు. వాడి సంగతి మరి అడక్కు ... నిన్ను చూసి నా విచారం మటుమాయమై పోయింది. వంశోద్ధారకుడివి నువ్వే. ఇన్నేళ్ళొచ్చి కుటుంబానికి నేనేమి నిర్వాకం చేయలేకపోయాను. పెరడంతా అమ్మవలసి వచ్చింది. వాళ్ళు చెట్టు కొట్టేసి ఇల్లు కట్టుకున్నారు. ఒక్కొక్క చెట్టూ కొడుతూ ఉంటే నా కాళ్ళూ, చేతులూ నరికేస్తున్నట్టనిపించింది ... చెల్లి అత్తారింట్లో ఉంది. దానికి ఇద్దరు పిల్లలు. దాని పెళ్ళికేగా మనమంతా తిరుపతిలో కలిశాం ... సంతోషం నలుగురితో పంచుకోవడమే నాకు తెలుసు ... నీ బాధ్యతలు నీకున్నాయి. ఎంత చెట్టుకి అంత గాలి. నిన్ను అడగడానికి నోరు రాలేదు. మీ అమ్మ అనుమతయినా తీసుకోకుండా పెరడు పొలం పడమటి భాగం ముక్కముక్కలు చేసి పబ్బం గడుపుకున్నాను!"

దీక్షితులుగారు నిట్టూర్చారు.

"వేన్నీళ్ళు పెట్టా! స్నానం చేస్తావా?" అన్నపూర్ణమ్మ అడిగింది.

"నూతి దగ్గర పోసేసుకుంటాలే!"

స్నానం చేసి అవధాని దొడ్డమ్మ ఇచ్చిన మడిపంచ కట్టుకుని సంధ్య వార్చడం అయిపోయాక గోడకి జేరగిలబడి అడిగాడు "దొడ్డా! తమ్ముడు ...?"

"ఈ ఊర్లోనే అద్దె ఇంట్లో ఉంటున్నాడు. తండ్రికీ కొడుక్కీ పడదు. వాడు ఇక్కడికి రాడు. వాడింటికే ఎప్పుడొస్తాడో, ఎప్పుడు వెడతాడో కోడలికే తెలియదు. లేక లేక పుట్టాడు. మురిసిపోయాను ... కాని వాడి కడుపున ఒక కాయ కాయలేదు. డబ్బు బాధ దేవుడు దయవలన నాకు ఎప్పుడూ లేదు."

అన్నపూర్ణమ్మ కన్నీళ్ళు నింపుకుంది.

"ఊరుకో దొడ్డా! మంచివాళ్ళకి అన్నీ మంచిగానే జరుగుతాయి. గ్రహచారం బాగులేక పెద్ద పెద్దవాళ్ళు కష్టాలు పడ్డారు. మనం ఎవరికంటే గొప్ప? ... నేను వెళ్ళి తమ్ముడిని చూసి వస్తా ... మేమమయితే పెద్దనాన్న ముందు పడడానికే భయపడి వణికిపోయేవాళ్ళం ... ఆ దర్పా, ఆ హొదా ... నాన్న పోయినందుకు మీరుండబట్టి కాని మేం ఏమయిపోయేవాళ్ళం? అమ్మా నేనూ మిమ్మల్ని తలచుకోని రోజుండదు. అంతా మీ ఆశీర్వాదమే అంటుంది అమ్మ. ఈ మధ్య వొణుకులూ పట్లూ అవీ! 'వయసయిపోయిందిరా!' అంటుంది అమ్మ".

"అదేమిట్రా నాకంటే పదేళ్ళు చిన్నది ... దానికి చిన్నతనంలోనే భగవంతుడు అలా చేశాడు.' అన్నపూర్ణమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

"దొడ్డమ్మా, పెదనాన్న ఏరీ?"

"ఎక్కడికెళతార్రా... పొలానికని వెళతారు... ఏం పొలమో ఏమో! చాప చిరిగిచదరంతయింది. అలాగే కాలక్షేపం చేస్తున్నాం... మెంతి వంకాయ ఇష్టమనేవాడివి... చేస్తున్నా!"

పన్నెండు అవుతుంటే దీక్షితులుగారొచ్చారు.

"ఎన్నాళ్ళయిందోన్రా అబ్బీ! ఇల్లు ఇన్నాళ్ళకి మళ్ళీ కలకలలాడుతోంది... ఓయ్ నే కాళ్ళు కడుక్కుని వస్తా, వడ్డించు!"

భోజనాలంతసేపూ ఆ మాటా, ఈ మాటా చెబుతూనే ఉన్నా చేతులు కడుక్కున్న తరువాత దీక్షితులుగారి ముఖం గంభీరమైపోయింది.

"చిన్న వాడివి. తమ్ముడి కొడుకువి. నా కళ్ల ముందు పుట్టిన వాడివి... నా బాధ్యత నేను నెరవేర్చడం ధర్మం... దొడ్డ మనసు మనిషివి. చిన్న వాడివి. నిన్ను పొగడకూడదనుకో... ఉమ్మడి కుటుంబం. ఎన్నేళ్లనుంచో మీకు నేనేమీ ఇవ్వడం లేదు. ఆస్తిలో నీ వాటా నీకివ్వాల్సిన బాధ్యత నాకుంది.. నువ్వడిగినాఅడగకపోయినా సరే!"

"పెదనాన్నా!" అవధానిగొంతు జీరబోయింది.

"మీరు నన్ను ఎంత గారంగా చూశారో ఆ కానుగచెట్టూ, ఆ నేరేడు చెట్టూ, ఆ జామచెట్టూ కళ్లారా చూశాయి. అవి లేవుకాని నేనున్నాను. పిల్లల్ని చుట్టూ కూచోబెట్టుకుని పెరుగూ బువ్వా చేతిలో ముద్దలు పెడుతూ ఉంటే దూరంగా నిలబడి

తలలూపుతూ ఉండేవి ఆ చెట్లు. పచ్చగా, ఎత్తుగా, గుబురుగా ఉన్న చెట్లుని చూస్తే నాకు దొడ్డమ్మే గుర్తుకొస్తుంటుంది ఎక్కడున్నాసరే. పెరట్లో చెట్లు పోయాయని నేను గుడ్లనీరు కుక్కుకుంటూ ఉంటే నాకు ఆస్తి మనసులో మెదులు తోందను కుంటున్నారు. ఆస్తి అడగడానికి వచ్చానను కుంటున్నారు..... దొడ్డమ్మా నువ్ చెప్పు! మనిషికి డబ్బు ఎంతవరకూ అవసరం? అది నిజంగా మనల్ని ఎంతో దూరం తీసుకెళ్ళ గలదంటావా? నిజానికి సంపాదనే గొప్పనుకుంటే ఎవరితో పోటీ చేయగలం, ఎంతవరకూ చెయ్యగలం? చేసి ప్రయోజనం ఏముంది?"

అన్నపూర్ణమ్మ లేచి వచ్చి చంటాడిని నిమిరినట్టు అవధాని కళ్ళు తుడిచి శిరసు నిమిరింది.

"అదికాదురా, నే ముందేచెప్పాగా! .... నీ చేత చెప్పించుకునే స్థితికి దిగజారలేనురా!... వంశవృక్షం చివరికి కుక్కమూతి పిందె వేసిందని క్రుంగి పోతున్నాను. లేక లేక పుట్టిన కొడుకు వంశోద్ధారకుడవుతాడనుకున్నాను.... వాడు డబ్బు సంపాదించ లేడని నాకు విచారం లేదు. చదువు అబ్బలేదనీ బాధపడలేదు.... నిజానికి నేను వంశానికి చేసిన నిర్వాకం ఏముంది? ఉన్నదే నిలబట్ట లేక పోయాను.... అందుకూ విచారంలేదు. కలిమి లేములు కావడి కుండలు.... నాతో పోట్లాడి ఆస్తి




మళ్ళీ మళ్ళీ తిరిగి చూస్తారు జనం
సూపర్ రిన్‌తో తళతళలాడే
ఆ తెల్లదనం
250 గ్రాముల
బిళ్ళ కూడా దొరుకుతోంది
SUPER
RIN
STRIKES WHITER
సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే తెలుపు.
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి
NTAS RIN 115 2720 TL

వాటా అంటూ మది చెక్క రాయించుకుని అమ్మేశారు. ముఖంచూపించ లేక ఇల్లు వదలి వెళ్ళి పోయాడు. కుక్క మూతి పిందెకి అంతకంటే ఏం చేతనయి చస్తుంది?"

"నువ్ మనసుకష్టపెట్టుకోకు పెదనాన్నా.. దొడ్డమ్మ అంతా చెప్పింది. నేను .."

"అదిసరేలేవోయ్! వాడు మూర్ఖుడు వాడి మనసు రంజింప చెయ్యడం అవివేకం నీకు రావాల్సిన ఆస్తి ఆపాలంలోనే ఇద్దామని నా అభిమతం.. నాకు వారసుడివి నువ్వే.. కాగితం రాయించి తీసుకొచ్చా!"

"ఎంత పని చేశారు పెదనాన్నా! నాకు అన్నం పెట్టి చెయ్యి కడిగిన దొడ్డమ్మనీ, మిమ్మల్నీ చూడాలనీ, మీ ఆశీస్సులు పొందాలనీ . అంతదూరంలో ఉండి మీకు ఏమీ చెయ్యలేక పోయాను. ఆస్తి ఊసు మరితేకండి! నన్ను అపార్థం చేసుకోకండి!"

"అపార్థం ఏమిట్రా వెర్రినాగన్నా!.. రోజులు ఎలా మారిపోయాయో తెలుసుకోలేదను కుంటున్నావా? మాతాపుత్రే విరోధాలు హిరణ్యాయ నమోనమః అని ఊరకే అన్నారా? . చిన్న దాని పెళ్ళికోసం పెరడు అమ్మేశాను. మనందరినీ తమ చేతులతో కాపాడుతున్న వృక్షాలన్నీ నేల కొరిగాయి . కూచున్న కొమ్మను సైతం నరుక్కున్నాను మేం ఉండడానికి ఈ కొంపచాలు .. ఇక ఎక్కడికి పోతాం? పోగలం? ఇవి చేతులు కావు. "

"పెదనాన్నా!.. మీరు మనసు కష్టపెట్టుకున్నారు ఇలా అని తెలిస్తే రాకపోయే వాణ్ణి '

"ఎందుకండీ మీ మనసు కష్ట పెట్టుకుని వాడినీ హింసిస్తారు వాడు అడగనిదే "

"వాడు అడగడు అలాగని మనం ఇవ్వడం మానేస్తామా? . వాడు మనబిడ్డలా కాదు కాని మనగౌరవం .. .'

దీక్షితులు గారి ముఖం చూచి అవధాని పెరట్లోకి వెళ్ళి పోయాడు

అతను తిరిగి వచ్చే సరికి ఆయన ఇంకా మాటాడుతూనే ఉన్నారు . "కాలక్షేపం బహు భేషుగ్గా జరుగుతోంది నా కొడుకులాంటి మూర్ఖుల్ని పెంచడం కంటె చెట్లు పెంచడం మహోత్కృష్ట మైనదని గ్రహించాను రకరకాల మొక్కలు పెంచి వాటిని అమ్ముకుని పొట్ట పోసుకుని విశ్వశ్రేయానికి నాకు చేత నయిన కృషి చేస్తున్నాను అబ్బీ ! మన పేరు మారిపోయింది తెలుసా ... దీక్షితులు గారంటే ఎవరికీ తెలియదు- మొక్కల పంతులు గారను చంటి పిల్లాడు కూడా చెప్పేస్తాడు. "

వీరావధానికి కళ్ళవెంట నీళ్ళు బొటబొటా కారిపోయాయి.

"మీరు వెళ్ళి పడుకోండి! అంటూ అన్నపూర్ణమ్మ భర్తను లోపలికి పంపించేసింది

–"దొడ్డా పెద్దనాన్నలో చాలా మార్పు వచ్చింది సుమా అంతసేపు ఎదురుగా కూచుని ఎలా మాటాడానో, నాకే ఆశ్చర్యంగా ఉంది . నాకు ఫల సాయం ఆస్తి హక్కు ఇవ్వలేదంటారేమిటీ.

చదర

కాలేజీలో నేను చదువు కోడం ఎలా చదువుకున్నానూ? నాకోసం ఎంత ఖర్చు చేశారు? అవి నేను మరిచిపోయానను కున్నారా? కుటుంబంలో మొట్ట మొదట కాలేజీలో చదువుతున్నానని- తండ్రిలేని బిడ్డననీ... నా ఎడల మీరు చూపించిన ఆదరమూ, అనురాగమూ నేను మరిచి పోగలనా? మరిచి పోతే నాకు పుట్టగతులుంటాయా?. దొడ్డాఅమ్మ నీతో ఒక్క మాట చెప్పమంది ఈవయసులో మీరిద్దరూ ఇక్కడ ఒంటరిగా ఉండడం ఎందుకు? నాతో వచ్చెయ్యండి!"

"పిలిచావ్ రా నాన్నా! అదే సంతోషం... నాకయితే ఏ అభ్యంతరమూ లేదు ఆయన సంగతి నీకు బాగా తెలియదు రెండు రోజులు ఆగి ఆ మాట ఆయనతో అను. ఆయన అవునని నేను రాకపోతే నీ మీద ఒట్టే!"

దొడ్డమ్మ అలా ఎందు కందో అవధానికి అంతుపట్టలేదు

సాయంకాలం పొలానికని ఇద్దరూ బయలు దేరారు

ఆ భాగం అమ్మేశాను ఇదిమనబాగం . '
దీక్షితులు గారు అవధానికి చూపించారు

'ఇక్కడ ఏం పండుతుందీ' అన్న ప్రశ్న బయటకు రాబోతూ ఉంటే పెదిమల మధ్య బిగపట్టేశాడు

పొలం పొలంలా లేదు తోటలా ఉంది. మామిడి చెట్లు, కొబ్బరి చెట్లు, నేరేడు చెట్లు - జామచెట్లు

- ఢిల్లీ శివార్లలో పాతికవేలిస్తే ఎకరం తోట వేస్తారు అరేళ్ల తరువాత తోట మనదేనట మనం అమ్ముకోవచ్చు మనం అమ్మాలనుకుంటే వాళ్లే తోట నరుక్కుని యాభై వేలిస్తారు . మీతో చెబుదామని వచ్చాను"

చెట్లు నరకడం సులువు. పెంచడం కష్టం మూడెకరాల మామిడి తోట చేజేతులా అమ్మేశాను వాళ్ళయినా ఉంచుకున్నారా - బొగ్గులు చేసి అమ్మేశారు చెట్టు పెరిగి కాయ కాయడానికి ఎన్నాళ్ళు పడుతుంది! ఒక్క రోజులో కాల్చి పారేస్తాం. చెట్లు నరకడం వల్లనే దేశం ఇలా తగులబడి పోయింది నా మాటలు వెర్రి వాడి మాటలంటే నేనేం చెయ్యను?"

మరేం మాటాడ కుండా ఇద్దరూ ఇంటికి వచ్చేశారు.

మరుసటి రోజు ఉదయాన్నే అవధాని బాల్య మిత్రుడు కృష్ణయ్య నాయుడి దగ్గర కెళ్ళాడు.

"ఒరి నువ్వా! వీరావధానివి కదూ! ఢిల్లీలో స్థిరపడి పోయావన్నారు... ఎన్నాళ్ళకి కలిశాంరా!' అంటూ క్రిష్ణయ్య ఆదరంగా పలకరించాడు.


"బావున్నావా! పిల్లా మేకా... అంతా కులాసా!"

చిన్నతనం కబుర్లు కలబోసుకుంటూ రెండు గంటలు గడిపేశారు బాల్యమిత్రులిద్దరూ.

"ఒరేయ్! నువ్వో ఉపకారం చెయ్యాలి .. ఆస్తిలో నా వాటా పెదనాన్న కిచ్చేస్తూ కాగితం రాసేయ్! లాయరువు కదా, నీకు అన్నీ తెలుస్తాయి . .."

"అదెంత పని . నీ పిల్లలు ..."

"వాళ్ళకి ఇక్కడికి రావాలని ఉండదు .... రాలేరు., పెదనాన్నకి ఈ ఆస్తే ఆధరవు నీకు తెలుసు కదా!"



కృష్ణయ్య మారు మాటాడకుండా కాగితం తయారు చేశాడు

ఎలాఉంది ఈ ఊర్లో భూమిధర పతమట భూమి పెదనాన్న ఎవరికో అమ్మేశాడట

'ఏముందిలెద్దూ భూములుంటే ఏం లాభం? మనవాళ్ళు పండించడం సుమారు అసాధ్యం నీలాంటి వాళ్ళెవరూ భూమి కొనలేరు కొనరు కొన్నా ప్రయోజనం లేదు ఉన్నమాట అది

-అక్కడ నుంచి నేరుగా అవధాని తమ్ముడు సుబ్బావధాని ఇంటికి వెళ్ళాడు

నిద్రపోతున్నారు!" అంది ఇల్లాలు

నాపేరు వీరావధాని ఢిల్లీ నుంచి వచ్చాను

ఆవిడ లోపలకు వెళ్ళి భర్తను లేపి తీసుకొచ్చింది.

ఏంరా బావున్నారా అంతా!

ఆఁ! నాన్న మాటలు నమ్మకు ఆయనకు అదోలాంటి వెర్రి పట్టుకుంది ఇప్పుడే కాదు - సుమారు ఆరేళ్ళయింది. మొక్కలు పెంచడం, నారు అమ్మడం చెట్లు పెంచటం ఇలాంటి కబుర్లేవో చెబుతున్నారాయన ఎన్ని మొక్కలు అమ్మితే

జీవితం గడుస్తోంది చెప్పు చదువంటే నాకు అబ్బలేదు. లారీ నడపడం నేర్చుకున్నా మెల్లగా కష్టపడి ఓ అర్ధణా వాటా కూడా సంపాయించా నా వాటా తీసుకుని అమ్మిపారేశా అది నాన్న గారికి నచ్చలేదు నాకు చేత నయింది ఇంటికి పెడుతూనే ఉన్నా నన్ను చూస్తే నాన్న గారికి విపరీతమైన అసహ్యం ఏర్పడ పోయింది అక్కడికి వెళ్ళడం మానేశాను అమ్మే వచ్చి చూసి పోతూ ఉంటుంది నా కడుపున ఓ కాయ కాయలేదని అమ్మ బెంగ మన చేతిలో ఉందా? ఇంతకీ బిడ్డను పెంచడం – అందునా ఈ రోజుల్లో – బడిలో చేర్పడమే కష్టం నాకు ఆవిచారం లేదు అమ్మ ఏమయినా చెప్పిందా?

"లేదులే ' అవధానికి ఏమనాలో తోచలేదు

'అమ్మకి విషయమంతా తెలుసు ఆయన మొండి మనిషి. ఆయన మాటలు వింటే నేనే ఏదో ద్రోహం చేశానని నమ్మేస్తావు . వ్యవసాయం చేసే స్థితి దాటి పోయింది ముక్కలు ముక్కలు చేసి ఆస్తి అంతా కర్పూరం అయిపోయి. హరించుకు పోయింది మొక్కలంటూ పెంచారు. బేరాలు లేక వృక్షాలయి పోయాయి. నేరేడుచెట్లు, రావి చెట్లు ఎందుకు పనికి పస్తాయి చెప్పు' ఎవరి వెర్రి వాళ్ళకి ఆనందం సుబ్బావధాని ముఖం ఎర్రగా అయిపోయింది

పోన్లెద్దూ! పెద్దాయన ... మనమే పదిమంది ఉన్నాంకనకో . ఆయన మనసు మనకు తెలుసు. మనం అన్నదమ్ములం నేనూ మరో నాలుగేళ్లలో

చదర

పించనీ పుచ్చుకుంటున్నా పిల్లల సంగతి మనం చెప్పలేం ఉన్న ఊరూ, కన్న తల్లీ అన్నారు ఇక్కడో ఇంత భూమి కొనాలనీ, ఇల్లు బాగు చేయించాలనీ ఆశ పెద్ద నాన్న ఋణం నేను తీర్చుకోలేనురా నువ్వేమైనా అను ఆయన మనసు మంచిది

సంతోషం కాని వ్యవసాయం నీవల్లవుతుం దంటావా?

అదే ఆలోచిస్తున్నాను

'ఆలోచించు కాని నాన్న మాటలు నమ్మకు నాన్న గారికి పిచ్చి ముదురుతోంది రోజుకి పది రూపాయల కూలికి మొక్కలు నాటే ఉద్యోగంలో చేరాలని అనుకుంటున్నారని అమ్మ చెప్పింది

వీరావధానికి చెమటలు పట్టేశాయి. ఇంటికి రాగానే "దొడ్డమ్మ, పెదనాన్న ఏరీ?" అని అడిగాడు.

పెరట్లో గోతులు తవ్వుతుంటే ఆయన పంక తదేకంగా చూశాడు

"మన పొలం– అదేతోట – పక్కన ఉన్న భూములు ఎవరివి?'

"శివరామకృష్ణుడి తమ్ముడి కొడుకు కృష్ణయ్యది.... ఏం?"

"అది కొంటే?"

"క్షేమంగా ఉంటుంది ."

పావు గంటలో కృష్ణయ్య దగ్గరకు వెళ్లాడు అవధాని. ..

"ఏం రా! మరేమయినా ఆలోచన వచ్చిందా? రిజిస్టర్ చేయించలేదుగా.. . ఫరవాలేదులే... "

"అది కాదురా.... మా పొలం పక్కనున్న భూమి "

"ఉత్త బంజరు.. . నాదే.. సీలింగులోకి రాకుండా అమ్మేద్దామనే అనుకుంటున్నా .. ఎవడు కొంటాడులే ..."

"అది కాదురా, నేను కొందామని.. ..

'నిన్ను చూజూస్తూ నేను . . పనికి రాదురా బాబూ!"

"అసలు ఎంత వస్తే ఇద్దామనుకుంటున్నావ్?"

"ఏడు వేలు వస్తే గొప్పే.... నీ కయితే ఆరువేలకే ఇస్తా!"

"రేపే రిజిస్టరీ చేయించుకుంటా!" వీరావధాని లేచి వెళ్లి పోయాడు.

కృష్ణయ్య ఆశ్చర్యంగా చూశాడు.

నాలుగు రోజుల తరువాత బయలు దేరుతూ అన్నాడు అవధాని: "పెదనాన్నా! ఇవిగో కాగితాలు... రెండెకరాలు కొన్నా.... భూమి కాస్త బాగు చేయించి సరుగుడు తోట వెయ్యండి.... మీ పేరనే రాయించా.... ఇదిగో ఖర్చులకి డబ్బు.... దొడ్డమ్మ, నీ ఆశీర్వచనం." అంటూ ఇద్దరి కాళ్లకూ వంగి నమస్కరించాడు.

"సరే వృక్ష వంశానికి అంకురార్పణ చేస్తా!" అంటూ మిలమిల మెరుస్తున్న కళ్లతో "చిరంజీవ-శతాయుష్మ!" అంటూ దీవించారు దంపతులు.

కనుకొలకుల్లో నీళ్ళు నింపుకున్నాడు అవధాని. □

వారఫలం

27-3-1987 శుక్రవారం మొదలు 2-4-1987 గురువారం వరకు

★ **మేషం :** నూతన వ్యాపారమందు మెరుగు కనిపించినట్లే కనిపించి మాయమవుతుంది కారణం ఎందుకో తెలియునా? శ్రమ లోపమే వృత్తి యందు మెరుగున్నది నూతన వ్యాపారం యిప్పట్లో చేపట్టుట న్యాయం గాదు స్త్రీలకు ఉద్యోగ రీత్యా పెంపు

★ **వృషభం :** అనవసర వ్యవహారాలలో జోక్యం ఉంటుంది లావాదేవీలందు యిబ్బంది ఏర్పడుతుంది. యత్నించిన విషయాలు సఫలమవుతాయని నమ్మకం చిక్కదు స్త్రీలకు ప్రయాణాలుంటాయి కొందరకు ఉద్యోగమందు పెంపు కనిపిస్తుంది వేచి చూడండి

★ **మిధునం :** అన్నివిధాలా మెరుగైన సమయం. దూర ప్రాంతాల నుండి మిత్రులో, బంధువులో యింటికి రాగలరు. బహుశా అది శుభ కార్య ప్రమేయం కావచ్చు. ఒకవేళ వ్యవహారం వాగ్వాదానికి దారి తీస్తుందేమో. గ్రహించండి స్త్రీలకు రాజకీయంగా మెరుగుగాదు, ఆదాయం కద్దు

★ **కర్కాటకం :** అనుకొన్న వ్యవహారాలు సక్రమంగా నెరవేరగలవు క్రితం ఎంత యత్నించినా అందని సొమ్ము ఈ వారం చేతికి అందగలదు. ఒకానొక వ్యవహారం రాజీ యత్నంతో సానుకూల పడనున్నది స్త్రీలకు సర్వానుకూలం, ఆదాయం మందు పెంపు, వృత్తి యందు అనుకూలం స్త్రీలకు ధనవస్తు వాహనవసతికి అనుకూలం

★ **సింహం :** సాధు సజ్జన సాంగత్యం ఏర్పడుతుంది కార్ఖానా లందు పని చేయు వారికి, కళారంగాన ప్రావీణ్యం కల వారికి, రంగస్థల మందు నేర్పు గల వారికి, వృత్తి యందు అనానుకూలత సంభవించిన వారికి ఈ వారం యోగం 'అర్ధాష్టమ శని బాధ' క్రమంగా తగ్గు ముఖం పట్టుచున్నది స్త్రీలకు ఆదాయ లోపం

★ **కన్య :** వారమంతా మేలే. గ్రహబల యుతం అనుకూల తారాబల మున్నది మధ్య వర్తుల ద్వారా ఒకానొక వ్యవహారం తేలిపోగలదు వ్యక్తిగతంగా అపకారం జరుగకపోయినా, మీ సంస్థ యందు రాణింపు చేకూరుట దుర్లభం మొదటి రెండు రోజులలో ఏ సమస్యా సానుకూలం గాక యిబ్బంది పడుతారు స్త్రీలకు ధననష్టం, రహదారి ప్రమాదాలు కొందరకు

★ **తుల :** అనుకూల మిత్రులు చెరుతారు వ్యవహార రీత్యా ఏమంత సుకరమైన కాలం గాదు వారం రోజులు ఏదో ఒక యిబ్బందితో బాధ పడుతారు రాజకీయంగా మీ యత్నాలు విఫలమైనాయి అని గ్రహించారుగా! స్త్రీలకు పాత సమస్యలతో సతమతమవుతారు

★ **వృశ్చికం :** నూతన వ్యాపారం చేపట్టుటకు, సుఖశాంతులకు, కుటుంబానందానికి, అప్రయత్నాదాయానికి, ఇంట శుభం జరుగుటకు అవకాశం ఏమయినా రాశి యందు స్థితుడైన 'శని' బాధ ఉండనే ఉన్నది, గ్రహించండి స్త్రీలకు వస్తువాహన సేకరణకు అనుకూలం గృహ మార్పు కొందరకు

★ **ధనుస్సు :** శుభ సంబంధంగా బాగా వ్యయం గావించే అవకాశాలుంటాయి బంధు మిత్రులు యింటికి రాగలరు. మీ మాటకు గౌరవం చేకూరుతుంది. వివిధ రంగాలలో గావించే యత్నాలు సఫలమవుతాయి. స్త్రీలకు ఆస్తి వివాదాలు సానుకూలం కాగలవు

★ **మకరం :** వ్యవహార రీత్యా అనుకూలం. ఉద్యోగమందు చెప్పదగిన అవకాశాలుంటాయి వృత్తి యందు పెంపు, ఉద్యోగ మందు ప్రగతి చేకూరగల సమయం సమర్థులయిన వారి సాంగత్యం సంభవం స్త్రీలకు . ఆదాయం, వృత్తి యందు అనుకూలం, కొందరకు అప్రయత్న ధనలబ్ధి

★ **కుంభం :** కొందరకు కళారంగావకాశా లుంటాయి నాట్య నాటక కోవిదులకు చక్కని అవకాశాలు లభ్యం కానున్నవి అభిమానుల ఆదరణకు అవకాశం ఒకానొక వ్యవహారం స్థూలంగా నెరవేరుతుంది స్త్రీలకు అభ్యుదయకరమైన అవకాశాలుంటాయి ధనలబ్ధి గల వారం

★ **మీనం :** ఎంత యత్నించినా కాని వ్యవహారం ఈ వారం నెరవేరుతుంది విశిష్ట మిత్ర సంపర్కం లాభదాయకం కొందరు సినీ రంగావకాశాలకు యత్నించి సఫల మనోరథులవుతారు చూస్తూ చూస్తూ ఒకానొక వ్యవహారాన్ని వదులు కొంటారు మీకు ప్రతికూలమే అవుతుంది స్త్రీలకు ధనాదాయం, నగల సేకరణకు అనుకూల వారం, గ్రహించండి

-విద్వాన్ కోటసత్య రంగయ్యశాస్త్రి

వ్యక్తిగతం



ప్రపంచ క్రికెట్ చరిత్రలో అనన్య సాధ్యమైనటువంటి, అపూర్వమైనటువంటి అద్భుత విజయాన్ని సాధించి సునీల్ మనోహర్ గవాస్కర్ తన పేరును, భారతదేశం పేరును మహా విజేతల జాబితాలో చేర్చారు టెస్ట్ మ్యాచ్‌లలో పదివేల పరుగులు చేసిన ఘనత ప్రపంచంలో ప్రప్రథమంగా గవాస్కర్‌కే దక్కింది మార్చి 7న అహ్మదాబాద్‌లో పాకిస్తాన్‌తో నాలుగవ టెస్ట్ మూడవ రోజున ఆయన ఈ విజయాన్ని సాధించారు గతంలో 123 టెస్ట్‌లలో 9942 పరుగులుచేసి ఉన్న గవాస్కర్ 58 పరుగులతో ప్రపంచంలో ఇంతవరకు ఎవరూ సాధించి ఉండనటువంటి స్థానాన్ని చేజిక్కించుకోవడానికి 124 వ టెస్ట్ ఆడటం మొదలెట్టారు ఈ టెస్ట్‌లో అయన 63 పరుగులుచేసి 10,005 పరుగులతో ప్రపంచ రికార్డు స్థాపించారు ఒక కొత్త రికార్డు స్థాపించినందుకు ఆనందంగా ఉన్నదని, కాని ఈ టెస్ట్‌లో వందపరుగులు చేయలేకపోయినందుకు విచారపడుతున్నానని ఆయనన్నారు నా తర్వాత కూడా ఈ విజయాన్ని మరెవరయినా సాధించవచ్చును కాని దీన్ని మొట్ట మొదట సాధించిన వ్యక్తిగా నాపేరు నిలిచిపోతుంది అని ఆయ నన్నారు 1970-71 లో వెస్టిండీస్‌తో ఆడే జట్టులో ప్రవేశించడంతో గవాస్కర్ క్రికెట్ జీవితం అంతర్జాతీయ స్థాయిలో ప్రారంభమైంది ఆయన ఆడిన మొదటి సీరీస్‌లోనే ఎనిమిది ఇన్నింగ్స్‌లో 774 పరుగులు చేశారు అప్పటినుంచి శరపరంపరగా విజయంమీద విజయం సాధిస్తూ వచ్చిన గవాస్కర్ రన్‌మెషిన్ అని, మాస్టర్ బ్యాట్స్‌మన్ అని పేరు పొందారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు లక్షలాది మంది అభిమానులున్నారు బ్యాటింగ్‌లోనే కాక ఫీల్డింగ్‌లో కూడా ఆయన తన ప్రతిభను ప్రదర్శించారు ఆయన అసాధారణ ప్రజ్ఞను భారత ప్రభుత్వం, ప్రజలు సముచితరీతిన సత్కరిస్తున్నారు 1980లో ఆయనకు పద్మభూషణ్ బిరుదు లభించింది పదివేల పరుగుల ప్రతిష్ఠాత్మక విజయం తర్వాత గవాస్కర్‌కు రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్, పాకిస్తాన్ అధ్యక్షుడు జియాఉల్‌హక్ అభినందనలు తెలియజేశారు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఒక లక్షా పదివేల రూపాయల నగదు బహుమానాన్ని ప్రకటించింది రాజ్యసభలో ఈ విజయాన్ని ప్రస్తావించి, గవాస్కర్‌ను రాజ్యసభ సభ్యుడుగా నామినేట్ చేయాలని సభ్యులు కోరారు. □

సీరియల్

ఆరోహణ

శైలకుమార్



(గత సంచిక తరువాయి)

విసురుగా తన గదిలోనికి ప్రవేశించిన రేఖను చూసి ఆశ్చర్యపోయాడు ప్రభాకర్ తను పిలిస్తే తప్పరాని రేఖ, రాత్రిపూట చీకట్లో రహస్యంగా తప్ప రానిరేఖ, ఈ సాయంత్రం ఎందుకు వచ్చిందా అన్న ప్రశ్న అతనిలో

పరిశీలనగా చూశాడు రేఖను జుట్టు చెదరిపోయివుంది అంతకుముందు బాగా ఏడ్చిందనటానికి గుర్తుగా ఉబ్బి ఉన్నాయి కళ్ళు కరిగిన కాటుక, బుగ్గలమీద కన్నీటి చారలు "ఏమైంది రేఖా అమె దగ్గరికి వెళ్ళి వీపుమీద చేయివేసి అడిగాడు

చల్ల గాలి తాకిడికి కరిగి నీరయ్యే కరిమబ్బులా ఆ మాత్రం లాలనకే కరిగిపోయింది రేఖ దుఃఖం కట్టలు తెంచుకోవటంతో అతని చేతుల్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది

"ఏమిటి రేఖా ఏమైంది చెప్పు ప్లీజ్.

తలెత్తి ప్రభాకర్ ముఖంలోకి చూసి కన్నీరు తుడుచుకుంది ఇన్నాళ్ళు నేనేదో త్యాగం చేస్తున్నాననీ. నా వాళ్ళ కోసం చేస్తున్నాననీ అనుకునేదాన్ని కాని నా వాళ్ళు ఎవ్వరూ లేరని ఈ రోజే తెలిసింది ప్రభాకర్"

ఇంట్లో గొడవపడ్డావా మెల్లగా అడిగాడు

వాళ్ళే గొడవపడ్డారు వాళ్లకు కావలసింది నా డబ్బు ఆ డబ్బువల్ల వచ్చే సుఖాలే తప్ప నేనుకాదు" మళ్ళీ కన్నీరు ఉబికింది రేఖకు

'ఇన్నాళ్ళూ వాళ్ల భవిష్యత్తుకు ఒక నిచ్చెనలా ఉపయోగపడ్డాను నామీద నుంచి పైకి వెళ్ళిన వాళ్లకు ఇప్పుడు నేను చాలా క్రింద వున్నట్లు కనిపిస్తున్నాను

అమె ముఖంలోకి చూశాడు ప్రభాకర్ చాలా జాలికలిగింది అతనికి ఆ క్షణం

'ఔను రేఖా అంతే. ఎండలో తిరిగేటప్పుడే చెప్పులు కావాలి ఇల్లు చేరుకున్నాక ఓ మూల పారేస్తారు వాటిని'

అతని మొహంలోకి చూసింది రేఖ

లే రేఖా మొహం కడుక్కో ముందు"

రేఖలేచి మొహం కడుక్కుని వచ్చింది కాస్త తేటపడింది అమె ముఖం

"ఈ రోజు మా చెల్లెలికి ఓ పెళ్ళి సంబంధం వచ్చింది ప్రభాకర్ తీరా వాళ్ళు వచ్చాక తెలిసింది వాళ్లెవరో పెళ్ళికొడుకు అన్న నాతో గడిపాడు ఓ రాత్రి ఎప్పుడో ఇలాంటి బజారువాళ్ల సంబంధం మా కొద్దని మొహంమీదే అని వెళ్ళిపోయారు వాళ్ళు తలపంచుకుని చెబుతోంది రేఖ మౌనంగా వింటున్నాడు ప్రభాకర్

"నీవల్ల మా జీవితాలు పాడవుతున్నాయి ఇక మేమూ నీలా తయారు కావాలి అంది నా చెల్లెలు తల్లి అయినా అర్థం చేసుకుంటుందనుకున్నాను కాని అమె కూడా హృదయాన్ని తూట్లు పొడిచింది బొంగురు పోయింది రేఖ కంఠం

ఆ రోజు ఏదో ఉద్యోగానికేకదా అని సరిపెట్టుకున్నాం కాని ఇంత బరితెగించావేమిటే అంతగా కోరికలు అపుకోలేకపోతే ఎవడితోనన్నా మూడుముళ్ళు వేయించుకుని తెచ్చుకోలేకపోయావా అంది ప్రబాకర్ అతన్ని పెనవేసుకుని ఏడుస్తూ చెప్పింది రేఖ

ప్రేమగా అమె వీపు నిమిరాడు ప్రబాకర్

"ఈ రోజుల్లో అందరూ అంతే రేఖా ఎదుటివాళ్ల బ్రతుకు ఏమైనా తాము సుఖంగా వుండాలనుకుంటారు డబ్బు ముఖ్యం అనుబందాలకన్నా'

కామంతో కొవ్వెక్కిన దానిలా కనిపిస్తున్నాను మా ఇంట్లో అందరికీ పెళ్ళి చేసుకోవాలనే కోరికే నాకుంటే ఎప్పుడో చేసుకునేదాన్ని నా అందం చూసి కాకపోయినా నా ఉద్యోగం చూసి అయినా ఎవరో ఒకరు చేసుకునేవాళ్ళు అప్పుడు వీళ్లంతా వీదిలో పడేవాళ్ళు

'పోనీలే రేఖా బాధపడకు అన్నది నీ వాళ్ళేకదా" సర్ది చెప్పటానికి అన్నాడు ప్రబాకర్

నా వాళ్ళే అయితే నన్ను అర్థం చేసుకోటానికి ప్రయత్నించేవాళ్ళు నాపట్ల కనీసపు సానుభూతి అయినా కలిగి వుండేవాళ్ళు ఇన్నాళ్ల తరువాత ఇప్పుడు నా మనసును ముక్కలు చేశారు'

ప్రేమగా అమె వీపు తట్టాడు ప్రభాకర్ మానసికంగా అమె ఎంత వ్యధకు గురి అవుతుందో, ఎంతగా అమె గాయపడిందో అర్థం అయింది అతనికి ప్రతి మనిషి చుట్టూ ఎన్నో సమస్యలు, ఇతరులకు-తెలియని ఎన్నో రహస్యాలు అనుకున్నాడు

ఫ్లాస్కులోని 'టీ'ని కప్పులో పోసి అమెకు అందించాడు. మౌనంగా తాగుతోంది అమె

నీ వాళ్ళ గురించి తెలిసిందిగా ఇకనైనా జాగ్రత్తగా వుండు

జారి పడింతరువాత జాగ్రత్త ఏమిటి నిర్లిప్తంగా అంది రేఖ

'అన్నీ తెలిసి అంత బాధ పడితే ఎలా రేఖా

తెలిసింది ఏమీ లేదని ఇప్పుడే తెలిసింది

కొద్దిసేపు మౌనం రాజ్యం చేసింది ఇద్దరి మధ్యా ఎలా అమెను ఓదార్చాలో అర్థం కావటంలేదు ప్రభాకర్‌కు

వస్తాను లేచింది రేఖ

ఇక్కడే నిద్రపో రేఖా కాస్తయినా మనసు కుదుట పడుతుంది

"లేదు ప్రబాకర్ వెళ్ళాలి

'రమ్మంటావా అక్కడిదాకా'

ఎక్కడిదాకా రాగలవు వద్దులే' నిరాశగా అంది

వెళ్ళగలవా ఒక్క దానివే

అతని మొహంలోకి సూటిగా చూసింది రేఖ ఎన్నడూ లేని ఏదో ఆత్మీయత

జరిగిన కథ-16 : నీలిమ ఎడబాటు తర్వాత నిరాశతో మద్రాసు చేరిన చక్రవర్తి అక్కడ సినీ రంగంలో కూడా కొంత కాలంపాటు నిరాశనూ, మోసాన్నీ, అవమానాన్నీ ఎదుర్కొంటాడు రవి సాయంతో, పార్థసారధి తోడ్పాటుతో చక్రవర్తి సినిమా రచయిత అవుతాడు కొత్త రచయిత ఉంటే తాను నటించనని అన్న కీర్తనను వదులుకోవడానికే సిద్ధపడతాడు నిర్మాత పార్థసారథి చక్రవర్తికి మానసతో సాన్నిహిత్యం కుదురుతుంది కొత్త హీరోయిన్ కోసం అన్వేషణలో విసిగిపోయిన యూనిట్‌కు చక్రవర్తి మానస పేరు సూచిస్తాడు. మానస హీరోయిన్‌గా ఎంపికవుతుంది చక్రవర్తి సినిమాలకు వ్రాస్తున్నాడని నీలిమకు తెలుస్తుంది

ఆ కళ్ళల్లో కనిపించింది

"ఒంటరిగానే వెళ్ళాలి ప్రభాకర్ అని అతనికి దగ్గరగా వచ్చింది రేఖ దుఃఖం పొంగుకు రాగా వెనక్కి తిరిగి వేగంగా వెళ్ళిపోయింది

ఆ రాత్రి చాలా సేపు రేఖ గురించే ఆలోచించాడు ప్రభాకర్ ఉదయం ఆఫీసుకు వెళ్ళగానే తెలిసిన వార్తకు నిర్ఘాంత పోయాడు షాక్‌తిన్నాడు ప్రభాకర్ నమ్మాలనిపించలేదు

ఆ రాత్రే రేఖ ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకుందట

ఆఫీసు స్టాఫ్ అంతా రేఖ ఇంటికి చేరుకున్నారు ముందు గదిలో నిర్జీవంగా రేఖ శరీరం శవంమీదపడి హృదయ విదారకంగా ఏడుస్తున్నారు ఇంట్లోవాళ్ళు పోలీసులతో మాట్లాడి కేసు కాకుండా చూశారు రేఖ ఆఫీసరు

ఏడుస్తున్న రేఖ చెల్లెళ్లను, తల్లిని అసహ్యంగా చూశాడు ప్రభాకర్ కృత్రిమత కనిపిస్తోంది వాళ్ల ఏడుపులో రేఖ పోయిందన్న బాధకంటే రేఖ తెచ్చే ఆదాయం పోయిందన్న బాధ వాళ్ల ఏడుపులో వినిపిస్తోంది

రాత్రి తనతో మాట్లాడిన రేఖ, ఎన్నో రాత్రులు తన శరీరాన్ని పంచి ఇచ్చిన రేఖ, ఎవ్వరికీ చెప్పని విషయాలు తనకు చెప్పిన రేఖ, నిర్జీవంగా పడివుందన్న నిజాన్ని నమ్మలేక పోతోంది ప్రభాకర్ మనసు

అందరిలోనూ 'ఆమె ఎందుకు ఆత్మహత్య చేసుకుంది' అన్న ప్రశ్న. ఆత్మహత్య చేసుకోవటానికి ముందు రేఖ రాసిన ఓ చీటీ ఆ తరువాత దొరికింది ఆ ఇంట్లో వాళ్లకు

'నావల్ల ఎవరి భవిష్యత్తూ పాడవటం ఇష్టంలేక' అన్న ఒకే ఒక్క వాక్యం వుంది అందులో

రేఖ మరణం దెబ్బతీసింది ప్రభాకర్‌ను. దానితోపాటు ఆఫీసులో వాళ్ళు అనేక రకాలుగా అనుకోవటం కూడ అతన్ని గాయపరచింది ప్రభాకర్ వల్ల రేఖ గర్భవతి అయిందని, గర్భం తీసేసుకునే స్థితి దాటిపోవటంవల్ల ఆమె ఆత్మహత్య చేసుకుందని పుకార్లు పుట్టాయి ఆ పుకార్లు పుట్టించిన అందరికీ సంబంధం వుంది రేఖతో

వాళ్ళందరిమీద అసహ్యం కలిగింది ప్రభాకర్‌కు రేఖ మరణంలో వున్న నిజం తెలిసినప్పటికీ వాళ్ళకు చెప్పలేదు ప్రభాకర్

రేఖలేని తిరుపతిలో వుండలేక దీర్ఘకాలం శలవుపెట్టి హైదరాబాదులో వున్న తన స్నేహితుడి దగ్గరికి చేరుకున్నాడు ప్రభాకర్ అక్కడ మరో ఉద్యోగం వెతుక్కుని తిరుపతి ఉద్యోగానికి రాజీనామా పంపించాడు

అన్ని విషయాలూ వివరిస్తూ చక్రవర్తికి ఉత్తరం రాశాడు ప్రభాకర్ కాని అప్పటికే చక్రవర్తి అడ్రసు మారటంవల్ల అతనికా ఉత్తరం చేరలేదు


* * * * * *

'మంచు తెరలు' సినిమా పూర్తయింది పరిశ్రమలోని ప్రముఖులందరికీ ప్రివ్యూ వేసి చూపించాడు పార్థసారథి చక్రవర్తిని, మానసను మెచ్చుకున్నారు అందరూ వాళ్ళను పరిచయం చేసిన పార్థసారథిని, త్రిమూర్తిని మరీ పొగిడారు ఆ ప్రివ్యూవల్ల ప్రతి ఒక్కరికీ తెలిసింది చక్రవర్తి, మానసల ప్రతిభ అంత మంచి క్యారక్టరును ఆవేశంవల్ల పోగొట్టుకున్న కీర్తనపట్ల జాలి పడ్డారు చాలామంది

ఆ సినిమా రిలీజు కావటానికి ముందే కుమార్ ఆర్ట్స్ వాళ్ళు చక్రవర్తి



గడుసులోకం — బాబు



ఆరోహణ

వ్రాసిన మరో కథను కొన్నారు. అప్సరా ఫిలిమ్స్ వాళ్ళు తమ చిత్రానికి చక్రవర్తితో మాటలు, పాటలు వ్రాయించుకున్నారు.

కిరీటిని తెలిసిన వాళ్ళు సినిమా తీస్తూవుండటంవల్ల డైరెక్టరుగా కిరీటికి అవకాశం వచ్చింది.

ఆ చిత్రానికి కూడ రచయితగా చక్రవర్తిని, నాయికగా మానసను తీసుకున్నాడు కిరీటి.

'మంచు తెరలు' రిలీజ్ అయింది. కొత్త హీరోయిన్ కావటంవల్ల మొదట రెండు రోజులు కలక్షన్స్ డల్‌గా వున్నప్పటికీ మూడవరోజు నుంచి అన్ని కేంద్రాలలోనూ పుంజుకున్నాయి. సినిమా సూపర్‌హిట్ అయింది.

తన తరువాత చిత్రానికి కూడా చక్రవర్తిని, మానసను తీసుకున్నాడు పార్థసారథి. వరుసగా సినిమాలు వస్తూ వుండటంవల్ల బిజీ కావటం ప్రారంభించారు చక్రవర్తి, మానస. ఇద్దరిమీద ఇండస్ట్రీలో రక రకాల పుకార్లు వచ్చాయి. అయినా ఎవరూ పట్టించుకోలేదు వాటిని.

పార్థసారథి లాంటి పెద్ద ప్రొడ్యూసరునే కీర్తన ఇబ్బంది పెట్టటంవల్ల ఆమెను తమ సినిమాకు తీసుకోవటానికి భయపడ్డారు చాలామంది ప్రొడ్యూసర్లు. దానికితోడు మానస పైకి రావటంవల్ల, కీర్తన కంటే మానస తీసుకునే పారితోషికం తక్కువ కావటంవల్ల ఆమెనే తీసుకోవటం ప్రారంభించారు. క్రమ క్రమంగా కీర్తన అవకాశాలు తగ్గిపోయాయి.

కిరీటి సినిమా కూడ హిట్ కావటంతో మరింత పేరు వచ్చింది అందరికీ. ఏ మాత్రము తీరిక లేనంత బిజీ అయ్యాడు చక్రవర్తి. ఒకనాడు అతను అవకాశాల కోసం తిరిగాడు అన్నా, ఆత్మహత్య చేసుకోవాలి అనుకున్నాడు అన్నా ఎవ్వరూ నమ్మని స్థితి. సినిమాకు చక్రవర్తే రాయాలి అని మారుమ్రోగుతోంది అతని పేరు.

చక్రవర్తి బిజీ కావటంవల్ల చాలామంది రచయితలు తెర వెనక్కు నెట్టబడ్డారు. కొత్త నీటి ఒరవడికి పాతనీరు వెళ్ళిపోతుంది. పాతపట్ల గౌరవం వున్నప్పటికీ కొత్తనే కోరుకుంటారు అంతా.

ఇల్లు, కారు కొన్నప్పటికి రవితోనే వుంటున్నాడు చక్రవర్తి. సంపాదిస్తున్న డబ్బుపట్ల ఏ ప్రాముఖ్యతాలేని స్నేహం వారిది. చక్రవర్తికి మానసకు మధ్యవున్న సంబంధం రవికి కూడా తెలుసు. కాని అతను పెద్దగా పట్టించుకోలేదు.

ఎంత బిజీ అవుతున్నా, ఎంత సంపాదిస్తున్నా చక్రవర్తి మనసులో మాత్రం నీలిమ జ్ఞాపకాలు చెదరి పోవటంలేదు. ఆమెను ఎంతగా మరచిపోవటానికి ప్రయత్నిస్తే అంత బలంగా జ్ఞాపకం వచ్చి కలత పెడుతోంది నీలిమ. రాత్రులు ఒంటరిగా పడుకుని తన ఈ ప్రగతిని ఆమె చూస్తోందా, తన గురించి వింటోందా, తన జ్ఞాపకాలు ఆమెకు ఇంకా వున్నాయా అని ప్రశ్నించుకునేవాడు. ఆ ప్రశ్నలు అతనికి నిద్ర రాకుండా చేసేవి.

ప్రారంభంలో తప్పటడుగులు వేస్తున్న తన వీపుతట్టి, మానసిక ధైర్యం ఇచ్చి, ఆత్మీయతపంచి, నమ్మకాన్ని పెంచింది నీలిమేకదా

"సార్"

పిలుపు విని ఆలోచనలో వున్న చక్రవర్తి ఉలిక్కిపడ్డాడు. 'ఏమిటి' అన్నట్టు చూశాడు పిలిచిన ప్రొడక్షన్ మేనేజరు వైపు.

"పారిజాత వాళ్ళ కారువచ్చింది. మ్యూజిక్ సిట్టింగుకు వస్తామన్నారట."

"ఔను" లేచాడు చక్రవర్తి సిగరెట్ వెలిగించుకుంటూ. థియేటరు వరండాలోకి వచ్చాడు.

"ఓ గంటలో వచ్చేయండిసార్. రికార్డింగప్పుడు మీరు లేకపోతే బావుండదు." అన్నాడు కారువరకూ వచ్చిన నిర్మాత.

"అలాగే" కారెక్కాడు చక్రవర్తి.

కోడంబాకంలోని ఓ ఇంట్లో పారిజాత పిక్చర్స్ వాళ్ల మ్యూజిక్ సిట్టింగు జరుగుతోంది. ట్యూను విని పాట ఆలోచిస్తున్నాడు చక్రవర్తి. హీరో హీరోయిన్లు వర్షంలో తడుస్తూ పాడేపాట.

"వాన చినుకు వరదైతే
వయసు తడిసి ముద్దయితే
ముద్దు హద్దు లేదంటే
పొద్దు గురుతు రాకుంటే
పగలైనా రేయైనా ఒకటే మనకు
వగలైనా సెగలైనా ఒడును తుడకు"

పల్లవి ఇచ్చాడు చక్రవర్తి. ట్యూను చేసి చూసుకున్నాడు మ్యూజిక్ డైరెక్టరు.

"పాట అంటే మీరే రాయాలి" పొగిడాడు మ్యూజిక్ డైరెక్టరు. హేళనగా చూశాడు అతనివైపు చక్రవర్తి. రాంబాబు ఆఫీసులో చక్రవర్తి మొదటిపాట ట్యూను చేయటానికి విసుక్కున్న మ్యూజిక్ డైరెక్టరు అతనే.

(ఇంకా ఉంది)

అందరు వనితలు మంచి చాయతో వుండగలరా? ప్రకృతి సిద్ధమైన సాటిలేని శ్రద్ధతోనే సాధ్యమ



ఇదిగో emami* నేచురల్లీ ఫెయిర్

మంచి చాయనిచ్చే క్రీమ్

భారత దేశంలో ప్రప్రథమంగా ఇమామి మీ కోసం, సమర్థవంతంగా పని చేసే మంచి చాయ నిచ్చే క్రీమ్ అందజేస్తున్నది. ఇది సూర్యరశ్మి వలన చర్మం నల్లబడకుండా కాపాడుటేగాక, చర్మము నల్లబడుటకై కారణాలైన యితర చర్మపరిస్థితులనూ చక్కపరుస్తుంది

నల్లబడేలా చేసే కారణాలన్నిటిని అరికట్టును.

ఇమామి నేచురల్లీ ఫెయిర్ ఒక్కటే అద్వితీయమైన మంచి చాయ నిచ్చే క్రీమ్ యిందులో వున్న సూర్యరశ్మిని నిరోధించే తెర మరియు స్వచ్ఛమైన, సహజమైన మూల పదార్థాలు కలిసి, లోపల నుండి, బయట కూడా నల్లబడకుండా పనిచేసి, మీకు యిది నిజంగా, సురక్షితంగా. తప్పకుండా మంచి చాయ నిస్తుంది. చర్మ సంబంధమైన చాలా కారణాల వల్ల మీ చర్మం నల్లబడవచ్చు: 1) నీరు ఆరిపోవుట మరియు ఆహారలోపము 2) చారలు మరియు ముడతలు 3) ప్రతిదినం పనులు మరియు అలసట మూలంగా మృదుత్వము మరియు శరీరకాంతి తగ్గుతాయి 4) మొటిమలు, దద్దుర్లు, పగుళ్లు. చర్మము ముడతలు పడటం వంటి పలురకాల చర్మవ్యాధులు.

ఇది సూర్యరశ్మి నుండి ఎలా సంరక్షించును

నేచురల్లీ ఫెయిర్‌లో వున్న సూర్యరశ్మి నిరోధించే తెర, అల్ట్రా-వైలెట్ కిరణాల చెడు ప్రభావం నుంచి చర్మాన్ని కాపాడును. చర్మం మరింత నల్ల బడకుండా నిరోధిస్తుంది

ఇది ఎలా బాగా లోపల నుండి పనిచేయును

ఒక్క ఇమామి నేచురల్లీ ఫెయిర్‌లోనే సాటిలేని కలయికతోనున్న స్వచ్ఛమైన, సహజమైన మూలపదార్థాలు చర్మపు లోపలిపొరలకు పోషణ కలుగజేసి, లోపల నుండి సహజమైన,ఆరోగ్యవంతమైన ప్రకాశాన్ని అది తిరిగియిస్తుంది.

పాలు : ఆహారలోపము నిరోధిస్తుంది. నున్నని, మిగడ వంటి శరీరపు చాయను యిస్తుంది.

దోసకాయ : చర్మాన్ని బిగుతుగా వుంచుతుంది. ఎండిపోయిన గీతలు ముడతలు పడనీయదు. యవ్వనపు చాయలు పోకుండా, చర్మాన్ని నిత్యనూతనంగా వుంచును.

కొబ్బరినీరు : ఎండ వలన ఏర్పడే రంగును కడిగి వేయును. చర్మపు మృదుత్వాన్ని, మెరుపు తిరిగి తెస్తుంది.

ఆయుర్వేద మూలికలు : ప్రముఖ ఆయుర్వేద నిపుణులు సిఫార్సు చేసినవి. యీ అద్భుతమైన మూలికలు శరీరపు చాయని సహజంగా మెరుగుపరుస్తాయి. అవి నల్లని, అనారోగ్యకరమైన చాయనిచ్చే మొటిమలు, దద్దుర్లు, మొదలైన వాటిని పోగొట్టే వైద్య లక్షణాలు కలిగివున్నాయి.

నేటి మిగుల సమర్థవంతమైన మరియు సురక్షితమైన మంచిచాయ నిచ్చే క్రీమ్

సహజమైన మూలపదార్థాలు చేరివుండటంవల్ల నేచురల్లీ ఫెయిర్ మీ చర్మానికి హాని కలిగించదు ఇది అతి సున్నితంగా పనిచేసి అతితక్కువ వ్యవధిలోనే, కొద్దివారాలలోనే, మీ చర్మానికి మంచి చాయ, ఆరోగ్యాన్ని, మృదుత్వంనిచ్చి యవ్వనాన్ని పొందినట్లుగా కనిపిస్తుంది.



మీకు మంచి చాయ నిస్తుంది. సురక్షితంగా. తప్పకుండా. సహజంగా.

KC-6392R

పాఠకుల శీర్షిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

ఆడపిల్లే పుట్టాలి

"ఇంద్రా ఇంద్రా

అబ్బ ఎమిటండి ఆ గావు కేకలు నన్ను వంట కూడ చెసుకోనివ్వరా ఎమిటి అంటూ వంట గదిలో నుండి వచ్చింది ఇంద్రాణి

నేనేదో ఊసుపోక ఎలుసున్నట్లు నేనొక తాయిలం పెడ్తాను మరి నాకేమి ఇస్తావు" అన్నాడు ఆనంద్ చేతిని వెనక్కి దాచి

అతను వీపు వెనకాల చేతిలో దాచిన వస్తువు ఎమిటో తెలుసుకోవాలన్న కుతూహలంగా వెనక్కి వెళ్ళబోయింది

అమ్మ అంత తొందరగా ఇస్తానా? నాకేమిస్తావు చెప్పు అన్నాడు తన చేతిలోనిది కన్పించకుండా మళ్ళీ వెనక్కి తిరుగుతూ

ఏమిటో మీ సరసాలు అక్కడ పోపు మాడుతుంది ఈ రోజు శలవు దొరికింది ఇక నన్ను వంట కూడ చేసుకోనివ్వరు అంటూ వంట గదిలోనికి పోబోయింది

నిన్ను ఊర్కినే పిలవలేదన్నానుగా ఇదుగో తీసుకో అంటూ అందించాడు ఉత్తరం

స్టేట్ గవర్నమెంట్ శలవు కాని సెంట్రల్ కాదు కాబట్టి పోస్ట్ వచ్చింది

ఆ ఉత్తరాన్ని తీసుకుని వంట గదిలోకి వెళ్ళిపోయింది కూరకు పోపు వెసి దించి స్టౌ ఆర్పేసి అక్కడే నుల్చొని చదవటం మొదలెట్టింది

అది తన తల్లి వ్రాసిన ఉత్తరం తల్లి అంటే ఇంద్రాణికి ఎంత ప్రేమో ఆనంద్‌కి తెలుసు అందుకే ఉడికించి ఇవ్వాలనుకున్నాడు

ప్రియమైన ఇంద్రకు

నీ తల్లి వ్రాయునది నీ ఉత్తరమందినది చాలా సంతోషం కల్గింది నాకు మనవడ్నీ మనవరాల్ని ఇవ్వబోతున్నావు ఆ సంతోషం వర్ణించలేను నీకు పెండ్లి అయ్యాక ఒంటరిగా మిగిలిపోయాను ఆ మనవడ్ని నా వద్ద వదిలితే వాడితో ఆడుకుంటాను ఎంత తొందరగా నెలలు గడుస్తాయో అని చూస్తున్నాను

నీ ఆరోగ్యం జాగ్రత్త బరువు పనులు చెయ్యకు ఎప్పటికప్పుడు డాక్టరు వద్దకు వెళ్ళి సలహాలు తీసుకో టైమ్ ప్రకారం మందులు వేసుకో ఏడో నెలలో ఆనంద్‌ని తీసుకొచ్చి నిన్ను ఇక్కడ దింపమను నేను రాలేను ఆనంద్ ఆరోగ్యం ఎట్లున్నదీ? అడిగానని చెప్పు

ప్రేమతో
నీ తల్లి
భ్రమరాంబ

ఉత్తరం చదివి ముందు హాల్లోకి వచ్చింద ఆనంద్ పేపర్ చదువుకుంటున్నాడు

ఎమండీ ఈ ఉత్తరం చదివారా?

చదవలేదు అన్నాడు పేపరు మడిచి

అమ్మ నన్ను ఏడవ నెలలో రమ్మని వ్రాసింది మీరు తీసుకెళ్ళి దిగబెట్టాలి

అలాగే కాని నాకు బాబుని ఇస్తావా? పాపని ఇస్తావా అడిగాడు

మీ కెవరు కావాలి ఎదురు ప్రశ్నించింది

ఎవరైనా పర్వాలేదు

గబగబా వెళ్ళి అతని కాళ్ళ వద్ద కూర్చొని తన తలని అతని ఒళ్ళో పెట్టుకుంది

ఆనంద్ ఆశ్చర్యంగా చూసాడు ఎమైందో నని

ఇంద్రా ఎమైంది? ఆదుర్దాగా అడిగాడు

నిజంగా నేను చాలా అదృష్టవంతురాలినండి ఈ కాలంలో అందరూ అబ్బాయి కావాలి అంటున్నారు అమ్మాయి పుడితే నీ ముఖం చూడను అన్నవాళ్ళు ఉన్నారు తప్పంతా ఆడదానిదే అయినట్లు

ఎవరు పుడితే మాత్రం నీ తప్పేముంది ఇంద్రా దేవుడు ఇచ్చింది మహాప్రసాదంగా స్వీకరిస్తాను అసలు చెప్పాలంటే నాకు నీలాంటి కూతురే కావాలి అన్నాడు

మా నాన్న అమ్మ ఎందుకు విడిపోయారో తెలుసా?

నువ్వెప్పుడు చెప్పలేదుగా అన్నాడు ఇంద్రాణి తల మీద చెయ్యి పెట్టి నిమురుతూ

లేచి వేరే కుర్చీలో కూర్చుని చెప్పడం మొదలెట్టింది

అమ్మానాన్నలది పెద్దలు కుదిర్చిన వివాహమే నాన్న అమ్మను చాలా బాగా ప్రేమించే వారు పెళ్ళయిన రెండు మూడు సంవత్సరాలు ఇద్దరూ బాగున్నారు ఆ తర్వాత అమ్మ గర్భవతి అయింది

ఎస్ డి టి టెస్ట్ చేయిస్తే ఆడపిల్ల అన్నారుట నాన్న అబార్షన్ చేయించుకోమన్నారుట అమ్మ చేయించుకోనందిట ఒక పుట్టబోయే ప్రాణి జీవితాన్ని తీసుకోను అమ్మాయి అయినా సరే పెంచుతాను బాగా చదివిస్తాను ధైర్యవంతురాలిగా చేస్తాను అన్నదట

కాని నాన్న ససేమిరా అంగీకరించలేదు ఆ మాట మీద మాట మాట పెరిగి విడిపోయారు డైవర్సు తీసుకోకపోయినా విడిగా ఉన్నారు అమ్మ పుట్టింటికి వచ్చేసింది నేను పుట్టాను ఆ తర్వాత నాన్న వస్తాడని ఎదురు చూస్తే అమ్మకి తెలిసిన వార్త నాన్న మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు

అమ్మకి నేను నాకు అమ్మ అమ్మ నన్ను ప్రేమతో పెంచింది ఆస్థి ఉండింది డబ్బుకి లోటు లేదు భర్త రాకపోయినా ఎన్నో మాటలు



వినవలసి వచ్చినా అన్నింటిని సహించి నన్ను పెంచింది అందుకే అందుకే నాకు అమ్మంటే చాలా ఇష్టం


అమ్మలాంటి ధైర్యం సహనం ఓర్పు మంచి మనస్సు గల ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటు న్నాను '

ఇంద్రా నేనటువంటి వాడ్ని కాదు ఎవర్ని ఇస్తే వాళ్ళని పెంచు కుందాం నన్ను మీ నాన్నతో పోల్చుకోవద్దు నేను మీ నాన్నలా ప్రవర్తిస్తానని అనుకోవద్దు అందుకే మనం ఎస్ డి టి చేయించుకోవద్దు" అన్నాడు స్థిరంగా

ఔను చేయించుకోను ' అన్నది ఇంద్రాణి

డాక్టర్ షహనాజ్‌బతుల్
హైదరాబాద్

★ ★ ★



"నన్ను బ్రతికించిన ఆంటీ"

డియర్ ప్రతిమా!

నీ లెటరు అందింది క్లినిక్ నుంచి చాలా అలసటగా వచ్చానింటికి రాగానే మా వారు నీ లెటరు అందించారు ఫ్రమ్ ఎడ్రస్ లో నీ పేరు చూడగానే ఎంత ఆనందమయిందనుకున్నావ్? పడిన శ్రమనంతా మర్చిపోయా! కాని నా సంతోషం అట్టేసేపు నిలువలేదు నీ లెటరు చదివి నీళ్ళు కారిపోయాను వెంటనే నీ మీద నాకు పట్టలేనంత కోపం వచ్చింది నేనే గనుక అక్కడ వుండ వుంటే నిన్నేం చేసేదాన్నో నాకే తెలియదు

ప్రతిమా! నీవు గర్భవతివని లెటరు ద్వారా తెలిసికొని ఎంత ఆనందపడ్డాను కాని అబార్షన్ చేయించుకోవటానికి నీ దగ్గరకు వస్తాను? దానికి నీ సలహా ఏమిటని నీవు వ్రాశావు ప్రతిమా నీకు నేను ఏమని సలహా ఇవ్వమంటావు, చెప్పు! నీవు కూడా గొప్ప పేరు ప్రతిష్టలు వున్న సర్జన్‌గా పేదల పాలిట పెన్నిధిగా రోగుల పాలిట దైవముగా నీకు ఎంత మంచి పేరు వుందో నన్న సంగతి మరిచిపోయావా ? ఎలా అడుగగలిగావు ఈ విషయాన్ని పరిష్కారము నన్ను ఒక ప్రాణ స్నేహితురాలిగా కాకపోయినా సాటి ఆడదానిగా కాకపోయినా ఒక డాక్టరుగా నీ నిర్ణయానికి నేను హర్షించ లేక పోతున్నాను ఈ విదంగా సలహా ఇచ్చినందుకు ఈ నీ సౌజన్య ని మనసారా క్షమించు ప్రతిమా! అయినా నీవు తీసుకున్న నిర్ణయం సభ్యత బాధ్యత గలవారు తీసుకోదగినది కాదు! ప్రతిమా నీవు ఇలాంటి నిర్ణయానికి ఎందుకు వచ్చావు అందుకు మీ వారు అంగీకరించారా ? పుట్ట బోయేది అమ్మాయని తెలిసి భవిష్యత్‌లో వాళ్ళ ప్రవర్తన ఎలా ఉంటుందో నన్న ఆందోళనలో నీవు తీసుకున్న నిర్ణయం సరియైనది కాదని మరోసారి చెపుతున్నాను మరొక్కసారి ఆలోచించుకో ?

ప్రతిమా! మానవ జీవితం ఓ గొప్ప వరం అని నేనంటాను మాతృత్వం అనేది స్త్రీకి దేవుడిచ్చిన వరం అంటారు అందరూ! ఎందరి ప్రాణాలకో వెలుగున్ను చూపించే నీవు నీకు రాబోయే వెలుగుని



చీకటిలో పార వేయాలనుకోవటం నీ సంస్కారానికే ఎంతటి అవివేకం అన్న సంగతి నీవు గుర్తించావా ? నీవు క్రమశిక్షణలో వుంచుకోగలిగితే నీ పిల్లలే కాదు సమాజంలో ఎందరో తల్లిదండ్రులు తీర్చి దిద్దగలుగుతారు వాళ్ళ పిల్లలని తెలుసుకో నీవు నా పిచ్చి ప్రతిమా నీవు తీసుకున్న నిర్ణయాన్ని వదిలేయమని నిన్ను వేడుకుంటు న్నాను నా ప్రతిమ లాంటి మరో ప్రతిమని సృష్టించి ఆ పాపకు నీ తల్లి పేరు పెట్టుకో అది నీలాగే పెరిగి పెద్దదై నీ కంటె ఇంకా మంచి ఉన్నత స్థాయిలో పెరిగి పేరు తెచ్చుకోవాలని ఈ నీ ప్రాణ స్నేహితురాలైన సౌజన్య కి కోడలు కావాలని ఆ మంచి రోజు రావాలని మనసారా నిన్ను కోరుకుంటున్నాను

బెస్టాఫ్ లక్! త్వరలో నీ నుంచి మంచి రిప్లయ్ రావాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నాను ఇక నువ్వు ఇలాంటి పిచ్చి ఆలోచనలు చేయవనే నమ్మకంతో ముగిస్తున్నాను ఉంటనా మరి

ఎప్పటికీ నీ ప్రాణస్నేహితురాలైన
నీ సౌజన్య

తనకు తెలియకుండానే చేతిలో ఉత్తరం జారిపోయింది ప్రతిమకు అమ్మా! అమ్మా! ఆనందముతో కూడిన పిలుపు ఒక్క ఉదుటున చుట్టూ చూసింది ప్రతిమ నేనేనమ్మా న కడుపులో నున్న న పాపను నన్ను బ్రతికించిన ఆంటీ కి ధన్యవాదాలు చెప్పమ్మా!

కళ్ళలో వెలుగు పెదవులపై చిరునవ్వుతో ఆప్యాయతంగా చేతులలో పొట్టను తడుముకుంది ప్రతిమ!

వి నిర్మలా ప్రియదర్శిని
పారుమామిళ్ళ ☐

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కథ వ్యాసం రాసిన వారి పేరు ________________

____

పూర్తి చిరునామా ________________

పిన్ కోడ్ ________________


నమ్మిన ప్రాణి

శ్రీచారి

"నువ్వు దొంగతనం చేసినావోయ్! మాయ మాటలు చెప్పి తప్పించుకోలేవు."

"ఔనని ఒప్పుకొని కాళ్ళపైబడి మన్నింపు కోరుకో ఏదో ఒక దోవ చేస్తాం"

నిందల తీవ్రత ఎక్కువవుతున్న కొద్దీ అయ్యాసామిలో సహనం నశించింది "అపంత్రా వెధవల్లారా" అని గట్టిగా అరవాలని పించింది



ఏదీ? అలా అరిచే అవసరమున్నా అన్ని పాత్రలూ విలన్, హీరో, రచయిత అదుపులో ఉన్న సినిమా కాదు హీరోనే నెగ్గడానికి

ఇది గ్రామ న్యాయస్థానం. ఒక్కొక్క రచయిత ఒక్కొక్క పాత్రను రచించినట్లు ఆడబడే జగన్నాటకం న్యాయాన్ననుసరించి కాదు స్థాన విలువను బట్టి మాటా మంచీ జరగా లక్కడ. అయ్యాసామి స్థాన విలువ చిట్టచివర ఒకట్ల స్థానం అందునా రైతుల అవసరం కొద్దీ దొంగతనం కేసు మోపి, గ్రామ న్యాయస్థానం ముందు దోషిగా నిలబెట్టబడిన అతని స్థాన విలువ ప్రస్తుతం పూజ్యం.

మరి, అలాటప్పుడు ఎలా అరవగలడు? న్యాయం అతని గుండెలో కన్నీరు కార్చుతూ ఉంది ద్విపాత్రాభినయంలా అతని అంతరంగంలో ప్రతిఘటించే ఘోష పెల్లుబుకుతూంది. మాట్లాడే భాషలో అణకువ, వినయము ఉట్టి పడుతూ ఉంది అవసరం లేని వాటిని పెంట దిబ్బల్లో పారవేయడం రైతులకు అలవాటయితే, అలా పారవేయబడిన వస్తువులను తీసికెళ్ళడం తమ వంశపారం పర్యంగా వస్తున్న హక్కు! ఇందులో తను దొంగతనం చేసిన ప్రసక్తే లేదు.... రాముని తిరిగి తీసికోవాలను కుంటే తీసికోవచ్చు తను మాత్రం దొంగ కాదు" అని మరీ మరీ చెప్పుకున్నాడు.

పెద్దగా గుర్తింపులేని చౌకబారు వస్తువులు ఒక మోస్తరుగా అరిగితే వాటిని మూల వేయడం సంపన్నులు తమ గొప్పతనంగా భావిస్తే - అలాంటి గొప్పతనం కోసం జబ్బు చేసి, స్పృహతప్పి అచేతనంగా పడిపోగానే, దాని స్థితిగతులు గమనించే ఓపికలేక సేవ జేస్తూ కూర్చోవడం నలుగురిలో నామోషీగా భావించి, పెంటదిబ్బల్లో పారవేయబడిన రెండు రోజుల ప్రాయపు లేగ దూడ రాము.

గ్రామాంతం వెళుతున్న అయ్యాసామి, పెంట దిబ్బల్లో అచేతనంగా పడిఉన్న లేగదూడను చూచి, ఇంకా అందులో జీవాత్మ బొందిని వదలి వెళ్ళలేక యాతన పడుతూన్నదని గ్రహించి, యజమానుల కర్కశత్వాన్ని తిట్టుకుంటూ తన వెచ్చని కౌగిలిలో ఇమిడ్చి తెచ్చి రాత్రింబవళ్ళూ సేవ జేసి, 'రామూ' నా చిన్నారి-రామూ' అని ముద్దుగా పిలుస్తుంటే లేగ దూడ గంతులేస్తుంటే మురిసి పోయాడు.

ఇది తెలిసిన రైతులు, తమ దయాదాక్షిణ్యాలపై జీవించ వలసిన అయ్యాసామి స్వేచ్ఛగా బ్రతకడం సహించలేక ఇది మంచి అవకాశముగా భావించి, రాముతో సహా అయ్యాసామినడివీధిలో న్యాయానికి నిలబెట్టేరు.

మాటకారి రైతులందరూ అయ్యాసామిని ఒకరు నిలిపిన వెంట మరొకరు ఘాటైన మాటలతో దొంగగా ఒప్పుకోమన్నట్లు వేధించ సాగేరు

రిహార్సల్స్ స్టేజి అనుభవం లేని నటుడిలా

చచ్చిందని పెంట దిబ్బల్లో పారేసినాము నిజమే! బతికింది గాబట్టి నిన్నడగతా ఉంటాము. చచ్చుంటే నిన్నడగతామా?" నోరు జారేడు ఒక అమాయకుడు- ఇదే అదనుగా ఆ తీగను పట్టుకొని డొంకంతా కదిలించేశారు తను దొంగకాదని అయ్యాసామి

ఈ తెలివి క్రింది వాళ్ళకు ఉంటే పైవాళ్ళు తమపై స్వారి చేయడం ఎప్పుడో మానుకొని ఉంటారనేది వాస్తవం- ఎదుటి అమాయకత్వాన్ని ఎంతగా ఎత్తి చూపితే అంతగా తమ ఆధిక్యత పెరిగి పోతుంది ,ఈ మధ్య న్యాయాన్ని ఏ మూలనైనా నెట్టేయవచ్చు అని ఊహించని రైతులకు అయ్యాసామి తెలివి వడిసెలతో వేసిన రాయి దెబ్బే అయింది సాఫీగా సాగుతున్న న్యాయం ఊపు అందుకుంది

పద్మవ్యూహంలో అక్రమ మార్గంలో తిరగబడ్డ వీరుల్లా ఎగబడ్డారు రైతులు

"మాటా పలుకు తెల్వోణ్ణి మాట్లాడించి కొట్టాలి, మాటలు నేర్చినవాణ్ణి మాట్లాడించకనే కొట్టాల్రా!'

వాడేమన్నా పెద్దా చిన్నా అని ఎంచతా ఉండాడేమో చూడు వాడు జెప్పేదే న్యాయం ఇందురు పెద్దమణుసులు సెప్పేది న్యాయం గానట్టు"

'సరేలే' వాడు యానాడు మన మాట వినినాడు-ఈ నాడు వినేదానికి ఈ డెబ్బ మాభూముల్లో బతికి ఉణ్ణి కని ఒదిలేస్తే సరే.'

సంగటో పోస సాకినాం ఇప్పుడీడు అద్దం తిరిగి అందర్నీ అదరగొడతా ఉంటాడు

నాలుగు రూకలు మిగిలినట్లుంది అదీ వాడి తలబిరుసుతనం వాడితో మాట్లాడితే ఇంక కుదిరితిందా? మాటకు మాట ౧౼ ఉంటాడు నాలుగు తన్నుంద్రా ఎవడొస్తాడో జూచుకుందాము అంటూ తలొక మాట మాట్లాడేరు కడసారి మాటకోసం కాచుక్కూచుని అందు బాటులో ఉన్నవారు అందుకుని నాలుగు పీకేశారు అయ్యాసామిని

రాము అంబా అని అర్చించిందే కాని అయ్యాసామి కుయ్! కయ్ మనలేదు

ఈనాయాలికి ఇట్టాగే కావాల్లే పెద్దోళ్ళతో సరిసమానంగా వాగద్దురా అంటే ఇన్నాడా? సామీ ఇంక వాడితో ఒద్దు మీరు ఎట్టాగా జెబితే అట్టాగే మీకాళ్ళకాడ బతికేవాళ్ళం వాణ్ణి వదిలేయండి ఎదవ ఎందుకూ దండగ గుండెలో ఎగసపడే రక్తాన్ని అదుపుచేసుకుంటూ ప్రాధేయపడ్డాడు పారోడు

దేవుడికైనా దెబ్బే గురువు అనే నానుడు నీతి నిజమని నమ్మే అందరి ఒళ్ళూ చల్లబడింది ఎవరి చెమట వారు హాయిగా తుడుచుకున్నారు ఒకరి ముఖాలొకరు చూచుకుంటూ సైగలతో మాట్లాడుకుంటూ చిన్నగా నవ్వుకున్నారు

అయ్యాసామి చినిగిన గుడ్డలను గమనించే ఓపిక లేక నిస్సహాయంగా తలొంచుకుని నిలబడ్డాడు అతని మనస్సులో న్యాయాన్యాయాలకు తీర్పు జరిపించి అన్యాయానికి శిక్ష వేసి అమలు జరుపుకుంటున్నాడు

దూడను దొంగలించింది తప్పు అని ఒప్పుకుని యాభై రూపాయలు అపరాధం కట్టి పోవాలి గ్రామ న్యాయం నిర్ణయించింది

ఉరుము ఉరిమి ఎదుగు పడితే ఎట్టాసామి! దూడను వదిలేస్తా ఉండాము అపరాదం కాసులు కొంచెం తగ్గించుకోండి క్రోడు ప్రాధేయపడ్డాడు

ఊఁ ముప్పై

అయ్యాసామితో వచ్చిన పారోడు క్రోడు దున్నోడు పంచాయితీ ముందుకు వచ్చి దొంగతనం చేసింది తప్పు అని చెంపలేసుకుని అపరాద రూకలు చెల్లించడానికి గడువు తీసకొని రాముని అక్కడే వదిలి పెద్దల సెలవు తీసుకొని వెనుదిరిగారు

ఊరు దాటేవరకు మౌనంగా నడుస్తున్నా అందరి మనస్సు గింజాకుంటూ ఉంది అయ్యాసామి మనస్సు మరీ ఎక్కువ

పడీపడీ లేసా ఉంటే పరుగేం పరుగెయ్యగలవురా! నలు ఎరూ చుట్టుకుంటే మన నాలు క్కొంపలు నలిగిపోతాయి వాళ్ళపైన ఎదురుతిరిగేదానికి నాకు చేతకాక పోయిందా? వాళ్ళు చెప్పింది ఊకొట్టరా ఎదవా అంటే వింటివా? రేపు నా కయ్యిలో కాలు పెట్టద్దంటే ఇల్లు దాటేదానికి నీవల్ల అయితిందా? వాళ్ళతో యవ్వారం పెట్టుకొని బిడ్డల్ని అన్నేయం చెయ్యొద్దురా ముట్టాల్ చెట్టుకొకరు పుట్టకొకరు పోయి అడక్క తినకుండా చూచుకోరా అంటూ దారిపొడువునా అదరగొట్టేశాడు పారోడు

ఊరు జేరేంతవరకు ఒక్కొక్కరు తాము రైతులతో పడిన పాట్లు తమపై వాళ్ళు చేసిన దౌర్జన్యాలు వాడెంత? వీడెంత? అనే ధోరణిలో పేదవాళ్ళ కోపమంతా పెదవులపై పులుముకున్నారు

ఇంటికొచ్చి పైగుడ్డ పంచనేసి నడుం వాల్చేడు అయ్యాసామి భార్య వచ్చి వివరాలడిగితే కండ్లలో కండ్లుగలిపి రోదించి జవాబిస్తాడేగాని జరిగింది వివరంగా చెప్పనంటాడు

మనయ్య ఎడత్తండాడు అంటూ రంగడు ఆడుకుంటున్న అక్కకూ తమ్మునికి చెప్తే ముగ్గురూ పరుగెత్తుకొచ్చి నాయన్ని జూచేరు

★ ★ ★ ★

రోడు కు నాలుగు కిలో మీటర్ల దూరాన కాలిబాట చివరన రాళ్ళగుట్టకిందికి విసిరివేయబడ్డట్టు నాలుగుకొంపలు వాటపేరే గుట్టకింద కొంప తాతల కాలంనుండి ఆ నాలుకొంపలు తరగనూ లేదు పెరగనూలేదు ఆ చుట్టు ప్రక్కల రైతులు అక్కడున్న తమ పొలాలను పండించలేక ఆ నాలుగు కొంపలవాళ్ల చేత పనులు చేయించుకుంటూ తమ చెప్పు చేతల్లో ఉంచుకున్నారు అక్కడ ఎవరికీ చదువు రాదు చదువుకునే అవకాశమూ వారికి లేదు చిన్న నాటి నుండి యజమానుల చాకిరీంతోనే సరిపోయేది జీవితం అక్కడ ఎవరికీ తమ తలిదండ్రులు పేర్లు పెట్టి ఎరుగరు బిడ్డల్ని కనడమే వారికి సృష్టిపరంగా తెలుసు వారు పెరుగుతుంటే నల్లగా ఉంటే క్రోడని గూనిగా ఉంటే గూనోడని ఆకారాన్ని అవసరాన్ని బట్టి పేర్లు పెటే వారు

అయ్యాసామికి కొంత వయసు తెలివి రాగానే తన పేరు గుంటడు అని తెలిసి ఆ పేరును ఊడబెరికి తనకు తానుగాపెట్టుకున్న పేరు అయ్యాసామి


ఉదయం అయ్యాసామి అయిదు గంటలకె నిద్రలేచి పశువులకు గడ్డి తినిపించడము అలవాటు ఒకసారి రైతుల వద్ద బండ చాకిరీ చేయలేక ఎదురు తిరిగే అంతరాత్మకు ఓదార్పుగా కుప్పం వైపు వెళ్ళిపోయాడు అక్కడ గ్రామాల్లో పశువులపై చూపుతున్న శ్రద్ధను గమనించాడు మూగ ప్రాణులు అక్కడ పొందుతున్న ఆనందానికి ప్రభావితుడై అక్కడే కొన్నాళ్ళుండి పశువైద్యం పశువులను మేపే పద్ధతులను నేర్చుకొన్నాడు

రైతుల వద్ద నలిగిపోయి జబ్బుపడి బక్కచిక్కిన పశువులను కొని రాత్రింబవళ్ళు వాటికి సేవ చేసి బలాన్ని పుంజుకోగానే మంచి రేటుకు అమ్ముకొనేవాడు ఈ వృత్తి తన పాలిట స్వేచ్ఛా జీవన సంజీవన వృత్తిగా భావించి ఆనందంగా జీవించేవాడు అయ్యాసామి

రాముని తలుచుకోగానే మనస్సంతా బాధ అలుముకుంది పాలివ్వలేని తల్లికి బిడ్డెందుకు అనే

ధర్మపథం

దేహా-బుద్ధి బలపరీక్ష



దేహబలం కంటె బుద్ధిబలమే గొప్పదన్న సంగతి అందరికీ తెలుసును దీనిక ఉదాహరణంగా తన బుద్ధి బలం వల్ల చెవుల పిల్లి తన చావును తప్పించుకుని మృగరాజైన సింహాన్ని చంపగలిగిన నీతి కథ ప్రసిద్ధంగా ఉన్నది. కటకంపై దాడి వెడలిన కృష్ణరాయలు తనకు ఓటమి కలుగుతుందేమో అని సందేహిస్తూ ఉండగా కుశాగ్రబుద్ధి అయిన తిమ్మరుసు మంత్రి, యుద్ధం అక్కర లేకుండానే విజయాన్ని సాధించిన వృత్తాంతం ప్రసిద్ధం.

ఈ రెండిటి తారతమ్యాన్ని పరీక్షించే ఒక గాథను ఇక్కడ ఉదాహరిస్తున్నాను.

ఒక భూస్వామికి ఇద్దరు కుమారులు. వారిలో పెద్దవానికి చదువు అబ్బింది. కాని, చిన్నవానికి అబ్బ లేదు. పెద్దవానికి విద్య నేర్చుకోవడంలో ఆసక్తి ఎక్కువ. చిన్నవానికి ఇంటి పనులలోనూ, పొలం పనులలోనూ ఆసక్తి అధికం. ఇది గమనించి తండ్రి పెద్దవానికి పెద్ద చదువులు చెప్పించాడు. చిన్నవానికి పొలం పనులు అప్పగించాడు. పెద్దవాడు ఉన్నత విద్యల నభ్యసించి, కాలేజీలో తాను నేర్చిన విభాగానికి ప్రధానాచార్య పదవి సంపాదించి, పరిశోధనలు చేస్తూ కీర్తిప్రతిష్ఠలు సంపాదించాడు. ఇంటిలో ఉన్నప్పుడున్నూ ఏవో పుస్తకాలు తిరగ వేస్తూ కాలం గడిపేవాడు.

చిన్నకొడుకు చాలా శ్రమపడి పని చేస్తూ వుంటే, పెద్దకొడుకు రెండు మూడు గంటలు కాలేజీలో పని చేసి వచ్చి, నిశ్చింతగా విశ్రాంతి తీసుకోవడం, ఏ పనీ చెయ్యకపోవడం తల్లికి కొంత చికాకు కలిగించేది. ఆమె తన మనోభావాన్ని దాచుకోలేక ఒకనాడు భర్తతో "మీరు పెద్దబ్బాయికి కూడా ఏదో పని చెప్తూ వుండండి. చిన్నవాడొక్కడే శ్రమ పడుతున్నాడు" అన్నది. ఆమె అభిప్రాయాన్ని గ్రహించి ఆయన "ఏమి పని చెయ్యాలో చెప్పు. నేను చేస్తాను" అన్నాడు. ఆమె మరి మాటాడలేదు.'

నాటి రాత్రి కొడుకు లిద్దరూ నిద్రపోతూ ఉండగా తండ్రి రెండు వెన్న ముద్దలను తెచ్చి మెదడుకు సూటిగా ఉండేటట్లు వారి తలలపై ఉంచి, భార్యను వాళ్ళ గదిలోనికి తీసుకొని వెళ్ళి, ఆ వెన్న ముద్దలను గమనిస్తూ ఉండమన్నాడు. ఆమె చూస్తూ ఉండగా, కొంచెం సేపటికి పెద్దవాని తల మీది వెన్న కరిగిపోయింది. చిన్నవాని తల మీదిది అలాగే ఉండిపోయింది కరిగిపోక. అప్పుడు ఆయన భార్యతో "చూడు పెద్దబ్బాయి శరీరానికి విశ్రాంతి ఉన్నా, మెదడుకు విశ్రాంతి ఉండదు. ఆలోచనలతో ఒక్కొక్కపుడు నిద్రయే పట్టదు. మెదడు వేడి ఎక్కిపోయి ఉంటుంది. ఆ వేడి వల్లనే వెన్న కరిగిపోయింది. చిన్నవాడి శరీరం కొంత శ్రమకు గురి అయినా, మెదడుకు ఆలోచన ఉండదు. వాడు నిర్విచారంగా, హాయిగా నిద్ర పోగలడు. పెద్దవాడికి వాని మెదడు పనే ఎక్కువ" అని అన్నాడు.

ఆమె మరి మాటలాడ లేకపోయింది

—బులుసు వేంకటరమణయ్య

నమ్మిన ప్రాణి

జావన అతనికి రాముని పోషించలేని వారికి నోరులేని లేగ దూడ ఎందుకు? అనుకొనేవాడు పదే పదే రాము ఎట్లున్నాడు అనేదే అతని దినచర్య అదృష్టవశాత్తు రాము యజమాని పిన పెద్దింటి చెంగయ్య ఎదురుపడి ఓర్నాయాలా అదింకా బతికుందంట్రా పొద్దనొస్తా జూస్తి గొరస్తా (ఊపిరాడక తన్నుకుంటూ) ఉండిందిరా పో పొయ్యి తెచ్చుకో అన్నాడు

న్యాయస్థానంలో తనకు జరిగిన అవమానం ఎక్కడపోయిందో ఏమో మనస్సు కట్లు తెంచుకొని పరుగెత్తింది కయ్యాకాలవని చూడకుండా పరుగెత్తి రాముని జేరుకున్నాడు

నిజమైన జీవితం కోసం నేర్చిన విద్య ధర్మమయిన జీవితాన్ని ఇస్తుందనేది ఈ జీవవారిలో ప్రస్ఫుటిస్తూనే ఉంటుంది

పశువులకొట్టంలో గెంజరం పేడ రొచ్చు కూడా ఉంది అక్కడ పడి ఉన్న రాము చచ్చే స్థితిలో ఉంది ఏ స్థితిలో ఉందో గమనించే దిక్కు లేదక్కడ చేతో జవిరి ఎత్తుకొని పైగుడ్డతో తేమంతా తుడిచి రొమ్ము కదుంకొని తల్లి గుండె వెచ్చదనాన్ని కలిగించాడు అయ్యాసామి.

రాము ఆత్మ బొంది నుండి వేరుపడడానికి సిద్ధమవుతూన్న సమయాన. గుండెలో నెత్తుటి తడి ఆరిపోతూ ఆత్మ పంచభూతాల్లో ఒక్కొక్క దాని నుండి విముక్తి చెందాలని కొట్టుకలాడుతున్న వేళలో కళ్ళు దీనంగా కన్నీళ్ళు కార్చాయి ఆ దీనత్వం తనలో ప్రవేశించి బీజప్రాయమై మొలకెత్తి కారుణ్యాన్ని మొగ్గలుగా దొడిగించి హృదయాన్ని ప్రేమపూరితం చేసిన రాము అంటే ఎనలేని ప్రేమ అయ్యాసామికి

వారానికి మేపమన్నారు

అలా కుదరదన్నాడు –

ఉచితంగా తీసికో పొమ్మన్నారు

తనకు ఒద్దన్నాడు ఈ ముళ్ళ చెట్టులాంటి మనుషుల మధ్య గాలి వాటుకి కొమ్మ ఊగినా ముల్లు గుచ్చుకోకుండా నడిచి పోవాలనే ధ్యాసతో రామునిపై తనకు సర్వాధికారాలు ఉండాలనే కోరికతో రాముని వెలగట్టి కొనుక్కొన్నాడు

తను చక్రవర్తి అయి కోపగిస్తే రాము తన సేవకుడు తను ఆనందంగా కబుర్లు చెబుతుంటే రాము తన స్నేహితుడు– తను తింటూ రాముకి తినిపిస్తుంటే రాము తన బిడ్డడు

నోరులేని జీవాలను తన అవసరం కోసమయితేనేమి తన తోడు కోసమైతేనేమి మచ్చిక చేసి పెంచుకోవడం ఒక అలవాటయితే– ముద్దుగా మురిపెంగా వాటికి తన ఇష్టమైన పేరు పెట్టుకొని పిలిచి రప్పించుకుని మురిసిపోవడం ఒక ఆనందం

తనకు విజయం చేకూర్చిన రామును ఎవరికీ అమ్మేవాడు కాదు 'రామూ రా పో ఇంటికి అని చెప్పగానే రాము అక్షరాలా అలా నడుచుకోవడం చూచి ఎనలేని ఆనందం అనుభవిస్తాడు అయ్యాసామి □



దూరదర్శనం

లత

సోమవారం 2-3-87 నాడు ఉర్దూ ముషాయిరా ఒకటి పెట్టారు ఉర్దూ కవులకి చాలా ప్రాచుర్యం ఉంది- శెభాష్‌లూ వహ్వాలూ వినిపిస్తూ ఉంటాయి

తరువాత ఖాదర్ హుసేన్ అహమద్ పాట చాలా బాగుంది పేరు టి వి అడుగు చట్రంలోంచి అక్షరాలు సగమే కనిపించాయి ఏమయినా ఖాదర్ హుసేన్ ప్రఖ్యాతిగలాయన పాట చాలా బాగుంది ఇంతకూ ఇంత బాగా పాడిన వ్యక్తి ఖాదర్ సాహెబేనా? అయుండాలి

కష్ మే కష్ :- లేదా ఇంగ్లీషులో కాష్మా కాష్ అలా అని అంటున్నారు ఎనౌన్సర్లు హిందీ గనక కష్ మే కష్ అందాం ఇందులో ఈనాటి కథ-

బంధన్ :- గిరిజా రారోడ్ రచన రూప అనే అమ్మాయి ప్రేమించి పెళ్ళి చేసుకుంటుంది మధ్యలో భర్తకి సంతోష్ అనే ప్రియురాలుందని తెలిసి క్షమిస్తుంది గాని తనకి జ్వరంగా ఉన్న రోజున సంతోష్ పుట్టిన రోజు అని వెడితే సహించలేక పోట్లాడుతుంది అతను నిన్ను ప్రేమించినా నువ్వు అర్థం చేసుకోలేదు గనుక గెటౌట్ అంటాడు బయటికి వచ్చి మిత్రుడి సహాయంతో ఉద్యోగం సంపాదించుకొంటుంది ఆ మిత్రుడు జీవితం జీవితం కోసమే మనం పెళ్ళి చేసుకుందాం అంటాడు కాని రూప భర్తకి ఉత్తరం వ్రాసి నా ఉత్తరం నీకు అందుతుంది ఆ రోజు నువ్వు వస్తావు కదూ అనటంతో కథ అయిపోతుంది బాగా ఉంది

సచ్ కీ పర్ చాయీ :- ఇందులో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంటు గురించి మాట్లాడారు- అనేకంటే చర్చించారు అంటే బాగుంటుంది- స్కూళ్ళు భవనాలూ కట్టుట, అవి పడిపోవుట- మరమ్మత్ చేయుట ఇది సచ్ కీ పర్ చాయీ గదా

కథా సాగర్ :- కర్జ్ ఓ హెన్రీ కథ- ఒక దొంగ దొంగతనానికి వెళ్ళి హత్యలో ఇరుక్కుంటాడు అతని పాత మిత్రుడు సి ఐ డి. లోగడ తన మిత్రుడైన దొంగకు ప్రెజంట్ ఇచ్చిన పెన్ హత్యా ప్రదేశంలో దొరుకుతుంది దొంగని సి ఐ డి భార్యాభర్తలు



'కభీ దూర్ కభీ పాస్'లో
నీనా గుప్తా, అనితా కన్వర్

పోలీసులకు ఇస్తారు చంపబడిన వాడి భార్య 20 వేల రూపాయలు బహుమతి ఇస్తుంది ఇక్కడ ఈ భార్యా భర్తలు ఆనందిస్తారు కథక సార్వభౌముడు ఓ హెన్రీ స్నేహంకన్నా డబ్బే ముఖ్యమైనదని చెపుతాడు మనకు

3-3-87నాటి కార్యక్రమం వయొలిన్ వాద్యంతో ప్రారంభమయింది గోపాలకృష్ణగారనుకుంటాను ఎనౌన్స్‌మెంటప్పుడు నిముషం ఫ్యూజ్‌పోయింది- క్లోజింగ్ ఎనౌన్స్‌మెంటు లేదు ఆ మహా విద్వాంసుడు గోపాలకృష్ణగారనే అనుకుంటాను కాకపోయినా ఆయన మహా విద్వాంసుడు

బుచ్చిబాబు :- రచన దర్శ వరపు సుబ్రహ్మణ్యం బుచ్చిబాబుకి ఉద్యోగం వచ్చింది పంచవటి జనం అందరూ పళ్ళాలు కొడుతూ ఆనందం వెలిబుచ్చి ఉపన్యాసాలు ఇచ్చారు- అనంతరం అలివేలు చెల్లెలు మదన కామేశ్వరి రంగంలోకి వచ్చింది ఇదీ ఈ వారం కథ. వారానికి రెండు తడవల "బునియాద్" వస్తోంది ఏమిటి దీని ప్రత్యేకత? దీని వెనకాల రాజకీయం ఏమిటి. సిప్పీగారి పలుకుబడి అధికంగా ఉన్నట్లుంది అది బాగుందా? లేదా? అన్నది అలా ఉంచుదాం ఏ నాటికకీ లేని చాన్సు వారానికి రెండు తడవల ఈ 'బునియాద్"కి ఎందుకిస్తున్నట్లు? ఈ జిడ్డు నాటిక చివరకి సినిమా టిక్కిక్కులోకి దిగింది. ఏడుపులూ, గృహ రాజకీయాలూ వచ్చేసినయ్ ఎవరి కొడుకులెవరో? తల్లులెవరో? తండ్రులెవరో? అయోమయంలో పడ్డది పునాది.

జూబిన్ మెహతా ఫ్లారెన్స్ ఫెస్టివల్ ఆర్కెస్ట్రా :- ప్రపంచంలోని అన్ని రకాల సంగీత బాణీలూ హృద్యంగా వినిపించాడీయన సహజంగా ఆ రకం సంగీతం లాగా వెగటుగా లేదు

బుధవారం 4-3-87 నాడు జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా. నిప్పుతో చెలగాటం డాక్యుమెంటరీ కొత్త రకంగా ఉంది ఎన్ని విధాల అగ్ని ప్రమాదాలున్నయ్యో. ఎంత జాగ్రత్తగా ఉండాలో చూపించారు

చాలా మంది ఇష్టపడేది చిత్రహార్ కార్యక్రమం

శుభ :- శివశంకరి తమిళ నవల ఆధారంగా నడుస్తూ బాగున్న ఏకైక సీరియల్- మాండ్రెక్స్‌లాటి మత్తు మందులు వాడిన యువకులకు కలిగే అనుభూతులు ఎంత భయంకరమో వివరించారు మబ్బులు, అగ్ని పర్వతాలు ఒకడికి కనిపిస్తే- మరొకడికి మరో మనిషి వికృత నాట్యం కనిపిస్తుంది ఎదురుగా వస్తున్న లారీ పూల రథంలా కనిపిస్తుంది నాటకం ప్రస్తుత సమస్య ఇంత ఘోరంగా ఉంటే అత్యావసరమైనది □

'ఉత్తరాలు' శీర్షికకి
రాసే వారు
తమ పేరు, పూర్తి చిరునామా
తెలుగు లిపిలో రాయాలని
మనవి చేస్తున్నాము.
—సంపాదకుడు.

హైదరాబాదు నోట్‌బుక్

చిన్న సలహా:–

రాష్ట్రంలో అక్షరాస్యత పెరుగుతూంది దానితో పాటు పత్రికలూ పెరుగుతున్నాయి కాని, వాటిలో ఎక్కువగా వినోదాన్ని ఉద్దేశించినవే ఉన్నాయి గంభీరమైన విషయాలను చర్చించడానికి ప్రత్యేకమైన పత్రికలు తక్కువవుతున్నాయి అవి లాభసాటివి కావు గనుక సామాన్య వ్యాపారులు వాటి ప్రచురణకు పూనుకొనడానికి ఇష్టపడరు లాబనష్టాల ప్రసక్తిలేక సేవా దృష్టితో పనిచేసే సంస్థలు కొన్ని అలాటి పత్రికలను ప్రచురిస్తూనే ఉన్నాయి నష్టం భరిస్తూనే ఉన్నాయి ఇలాటి వాటికి రాష్ట్ర ప్రభుత్వం నడుం కడితే ఎలా వుంటుంది? ఇప్పుడు ప్రజా సంబంధశాఖవారు తెలుగు వెలుగు ప్రచురిస్తున్నారు అది కేవలం ప్రభుత్వ కార్యకలాపాల ప్రచార సాధనం అది సాహిత్య వైజ్ఞానిక పరిశోధనాది గంభీర విషయాలు స్పృశించదు తెలుగు అకాడెమీ వారు ప్రచురిస్తున్న త్రైమాసిక పత్రికను మాసిక పత్రికగా చేశారు అది చాలావరకు స్నాతక, స్నాతకోత్తర విద్యార్థుల దృష్టిలో నడిచేదిగా కనిపించడంవల్ల పాఠ్య పుస్తక విషయైకదఘ్నంగా వుందని భావించవలసివుంది ఆంధ్రప్రదేశ్ ప్రాచ్య లిఖిత గ్రంథాలయ - పరిశోధనాలయం వారు విజ్ఞాన సరస్వతి అనే త్రైమాసిక పత్రికను ప్రచురిస్తున్నారు ఇది గంభీర పరిశోధన చర్చలకు అవకాశమిస్తున్నది దీనినే ప్రభుత్వం మాస పత్రికగా ఎందుకు ప్రచురించరాదు? రాష్ట్రంలో వివిధ రంగాలలో పరిశోధనలు జరుగుతున్నాయి తమ భావాలకు వెలుగులేక పరిశోధకులు బాధపడుతున్నారు ఈ ప్రాచ్య లిఖిత గ్రంథాలయ పత్రిక మాస పత్రిక అయితే, గ్రంథాలయ విద్వాంసులు సంస్కరించిన అపూర్వ పుస్తకాలను ధారావాహికంగా ప్రచురించవచ్చు రాష్ట్రంలోని విద్వాంసులను ప్రోత్సహించనూవచ్చు. సంచిక దర ఐదు రూపాయలు పెట్టి ప్రతి కళాశాల, ప్రతి గ్రంథాలయమూ విధిగా కొనాలని ఒక జి ఓ విడుదలచేస్తే సులభంగా పదివేల ప్రతులు అమ్ముడు పోతాయి వంద పుటలు ప్రచురించడానికి మేనేజింగ్ ఎడిటర్‌కాక ఒక వర్కింగ్ ఎడిటర్ ఇద్దరు సబ్ ఎడిటర్లు, ఇద్దరు ప్రూఫు రీడర్లు ఉంటే చక్కని పరిశోధన పత్రిక ఆంధ్రావళి కర కమలాలు అలంకరిస్తుంది తెలుగు సాహిత్య సంస్కృతుల కోసం ఒక ప్రత్యేక విశ్వ విద్యాలయాన్నే నెలకొల్పిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇదేమంత పెద్ద వ్యయ భారావనతమైన పని కాదు సంవత్సరానికి ఖర్చు రెండు లక్షలకు మించదు లాభం నాలుగు లక్షలు ప్రస్తుతం బాలల అకాడెమీ పత్రిక బాల చంద్రిక దీనికి తార్కాణ ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలోని అపూర్వ పుస్తకాలు నిరాఘాటంగా ప్రచురణ కావడానికి అవకాశం వుంటుంది దేశంలోని పలువురు పరిశోధకులు హాయిగా తమ భావాలు ప్రకటించగలుగుతారు ఒక్క తెలుగు అని గిరి గీచుకొని కూర్చొకుండా తక్కిన వాఙ్మయ చరిత్రాది పరిశోధన పత్రికలవలె అందరికీ అవకాశం కల్పిస్తే ఎంతో సంస్కృతి ప్రచారం జరుగుతుంది ఇప్పటి లాగే ఆంగ్ల భాగాన్నీ కొనసాగిస్తే యావద్భారత దృష్టినీ ఆకర్షిస్తుంది ఈ విషయాన్ని ప్రభుత్వమూ, ప్రాచ్య లిఖిత గ్రంథాలయ - పరిశోధనాలయ నిర్వాహకులు పరిశీలించాలని కోరుతున్నాను

వోటర్లకు ఫోటోలు:–

ఆమధ్య జరిగిన రాష్ట్ర విధాన సభ ఎన్నికలలో వోటు వేయడానికి పోలింగు బూతుకు వెళ్లాను మీ వోటు పడిపోయిందండీ?– అన్నారు అధికారులు నేను రాకుండా ఎలా జరుగుతుందండీ?– అన్నాను అవన్నీ మాకు తెలీదు ఇక్కడ పడింది అంతే - అన్నారు. నా పేరు తిరుమల రామచంద్ర అక్కడ వున్నది తుమ్మల రామలింగం మరి ఎట్లా పడింది?– అని గట్టిగా అడిగితే, పేర్లు చదివే తొందరలో పొరపాటు జరిగిందండీ ఇది సీరియస్ విషయం క్షమించండి - అన్నారు అక్కడ ఉన్న ఒక పార్టీ అభ్యర్థి ఏజంటు కలుగజేసుకొని, పొద్దు వాటారిన తర్వాత రండి సార్ వోటు వేయిస్తాను అప్పటికి కొందరు రారు మీలాటివాళ్లే మరికొందరూ వున్నారు - అని నన్ను సమాశ్వాసించాడు ఇలాటి అన్యాయాలు జరగకుండా వుండడానికి వోటర్లకు ఫోటో పద్ధతి సూచన చాల బాగుంది విదేశాలలో నేషనల్ రిజిస్టర్‌తో పాటు ఐడెంటిటీ కార్డు పద్ధతి వుంది ప్రతి పౌరునివద్ద ఈ కార్డు అనపాయినిగా నిరంతరమూ వుంటుంది పోలీసు అధికారులు ఎప్పుడడిగితే అప్పుడు దానిని చూపాలి నేను మలేషియాలో ప్రతి స్త్రీ పురుషులవద్దా ఈ కార్డులు వారి ఫోటోలతో పాటు మన బస్సు ప్యాసులలాగ వుండడం చూశాను ఈ వోటర్లకు ఫోటో పద్ధతిని మన రాష్ట్రంలో కొన్ని వర్గాలవారు తమమతం మహిళలను ఫోటో తీయడం నిషేధిస్తున్నదన్న కారణంతో ప్రతిఘటించడం ఆశ్చర్యకరంగా వుంది

ఏ మంచి సూచననైనా, జాతీయ జీవన స్రవంతిని పరివృద్ధంచేసే ఏ మంచి పనినైనా ప్రతిఘటించడమే ఆ వర్గాల పని అయినట్లు కనిపిస్తుంది విదేశాలకు పోతున్నప్పుడు ప్యాసుపోర్టుల కోసం ఆ వర్గాల మహిళలు ఫోటోలు దిగడం లేదా? అప్పుడులేని ఆంక్షలు, నిషేధాలు ఇప్పుడు వచ్చాయా? ప్రవాస భారతీయులు భారతీయులైనా కావాలి కాకుండానైనా వుండాలి వాళ్ళు భారతీయులే అయితే మిగతా భారతీయులలాగానే పరిగణించబడాలి అని ఆంధ్ర సచిత్ర వార పత్రిక 1987, 6-12 మార్చి సంచిక న్యూఢిల్లీ లేఖలో డాక్టర్ జయ్ దుబాషీ వ్రాశారు ఆ మాటలు భారతీయులైన ఒక వర్గానికి వర్తిస్తాయి కుల - మత ధర్మం తమ వరకు జాతి ధర్మం యావద్దేశానిది. జాతి ధర్మానికి కుల - మత దర్మం లోబడి వుండాలి అలాకాక మత ధర్మానికే ప్రాధాన్య-మిస్తామంటే అలాగే వుండవచ్చు ఆ ప్రకారంగా శిక్షాస్మృతినీ అనుసరించాలి అన్ని విషయాలలోను మత ధర్మాన్ని పాటించాలి దొంగతనంచేసే చేతులు నరికివేయాలని, వ్యభిచరిస్తే గుహ్యాంగాలను కోసివేయాలని ఒక మత దర్మ శాసనం ఆ మతానుయాయులు ఆ శాసనాన్ని కూడా అనుసరించాలి తమకు అనుకూలంగా వున్నప్పుడు ఒకటి. లేనప్పుడు మరొకటీ కుదరదు మన దేశంలోని ఏ వర్గమైనా జాతీయ స్రవంతిలో చేరిపోవలసిందే అలా చేరనప్పుడు దానికి అడ్డుకట్టలు పడి ఎండిపోక తప్పదు మన ధర్మ శాస్త్రకారులలో ఒకరు వ్యభిచరించిన వారి గుహ్యాంగాన్ని కోసి చేతిలో పెట్టి బహిష్కరించాలని శాసించాడు కాని మానవుడు పుట్టినప్పటినుంచి ఇప్పటికి ఎంతో ఎదిగాడు, ఎదుగుతున్నాడు క్రూరత్వం తగ్గి మృదుత్వం ఏర్పడుతూంది మనస్సు పెరిగి విచక్షణజ్ఞానం వృద్ధవుతూంది ఈ దృష్టితో చూడాలిగాని, తమ హక్కుల కోసం ఇతరుల నష్టాన్ని లెక్క చేయకుండా పాత వాటని పట్టుకొని వేలాడడంపై పునరాలోచన చేయాలి

ఉపశ్రుతి:–

ఎల్లలవద్దకు వట్టి చేతులతో వెళ్లరాదని ఎదో స్వీట్‌బాక్స్ తీసుకు వెళ్లాను మనమలను చూడడానికి తాతా, ఆ బాక్స్ ఇచ్చేసెయ్ మా ఇంట్లోనే ఉంచుకుంటాం - అన్నాడు ఐదేళ్లు ఇంకా నిండని చిన్న మనమడు పల్గుణ నాకు వద్దా స్వీట్స్?– అన్నాను నేను ఇస్తానుగదా'– అన్నాడు ఫల్గుణ బాగుంది స్వీట్స్ తెచ్చింది నేను నీకు ఇచ్చి. నీ నుంచి పుచ్చుకోవాలా? ఇదేమి ఓనర్‌షిప్పు? అన్నాను వాడికి అర్థం కాలా ఓనర్‌షిప్ పద్ధతి అంతనండ అనాదిగా ఎవరో చెట్టు నాటుతారు ఎవరో అనుభవిస్తారు అనుభవించేవాడిదే ఓనర్‌షిప్ - అన్నారు న్యాయ శాస్త్రవేత్త అయిన జామాత శ్రీ సంపత్కుమార్


–తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667

బార్సిలోనాలో 1992 ఒలింపిక్ క్రీడలు

రెండు సంవత్సరముల తర్వాత ఒలింపిక్ క్రీడోత్సవాలు దక్షిణ కొరియా రాజధాని సియోలులో జరుగుతాయి. దశము ఆసియా క్రీడా పోటీలు దిగ్విజయముగా నిర్వహించిన అనుభవముతో 1988 ఒలింపిక్ క్రీడలు కూడా సక్రమముగా సియోలు జరపగలదు. ఆ తర్వాత 1992 ఒలింపిక్ క్రీడోత్సవాలు ఐరోపాలో స్పెయిన్ రాజధాని, ప్రాచీన నగరము బార్సిలోనాలో జరుపుటకు అంతర్జాతీయ ఒలింపిక్ సమాఖ్య యిటీవల నిర్ణయము చేసినది. 25వ ఒలింపిక్ క్రీడా పోటీలు నిర్వహించు అవకాశము ఎట్టకేలకు బార్సిలోనాకు దక్కినది.

1924 లో ఎనిమిదవ ఒలింపిక్ క్రీడలు జరుపుటకు ముందుకురాగా, పారిస్‌లో జరుపుటకు నిర్ణయము చేయబడినది. 1936 లో తిరిగి రెండవసారి



బార్సిలోనాలో క్రిష్టఫర్ కొలంబస్ స్మారక చిహ్నం

ప్రయత్నము కూడా విఫలమయినది. బెర్లిన్‌నకు అవకాశము యివ్వబడినది. మూడవసారి 1972 లో ముందుకురాగా మ్యాడ్రిడ్‌కు ఫలితము లభించినది. నాల్గవసారి 1992 లో ఒలింపిక్ క్రీడలు బార్సిలోనాలో జరపవలెనని గట్టి ప్రయత్నము స్పెయిన్ ఒలింపిక్ సమాఖ్య చేసి సాధించినది. 1992 ఒలింపిక్ క్రీడలు జరుపుటకు ఆమ్‌స్టర్‌డాం, బెల్‌గ్రేడ్, బర్మింగ్‌హామ్, బ్రిస్బేన్, పారిస్, ఢిల్లీ కూడా ఆసక్తి చూపాయి. మన దేశం కనీస సౌకర్యములు లేకుండా ముందుకు వచ్చుట హాస్యాస్పదము అనిపించినది. బార్సిలోనా ప్రతి ప్రయత్నము సమయములో ఒక క్రీడాంగణము నిర్మించినది. 1922 లో ప్యూక్సర్వ స్టేడియం 1924 లో ఒలింపిక్ జరపుటకు, 1929 లో మాంటీజిక్ స్టేడియం, 1972 బెర్నటీ పికర్నల్ స్విమ్మింగ్‌పూల్ నిర్మించి తన సంసిద్ధత తెలియ చేసినది. ఇప్పుడు బార్సిలోనాలో ఒలింపిక్ క్రీడలు జరుపుటకు 70 శాతం సదుపాయాలు కలవు. మిగిలిన ఏర్పాట్లు సులభముగా రాబోవు 5, 6 ఏళ్ళలో చేయగలదు.


బార్సిలోనా ప్రాచీన నగరము. క్రీ. పూ. 3000 ఏళ్ళనాడు యీ ప్రాంతములో నివాసము యుండెడి వారు అని ఆధారములు కలవు. 2000 ఏళ్ళ క్రితం రోమన్ రాజధాని బార్కినోగా పిలవబడే ప్రాచీన బార్సిలోనా.

"వాల్డ్ సిటీ ఆఫ్ కౌంట్స్"గా పిలువబడే యీ నగరము 14 వ శతాబ్ద కాలములో ఎంతో ప్రఖ్యాతి పొందినది. రాంబ్లా జననం జరిగినది. అరబిక్ భాషలో 'రాంబ్లా' అంటే 'యిసుకదిబ్బ'. చుట్టుగల పర్వతములనుండి వర్షము నీరు ఏరులుగా ప్రవహించి నగరములో ప్రవేశించేవి. అది అవుటకు అనేక కాలువలు త్రవ్వబడినవి. కాలువల ప్రక్కగా అందముగా చెట్లు, తోటలతో తీర్చిదిద్దినారు. 1492 లో క్రిష్టఫర్ కొలంబస్ 'క్రొత్త ప్రపంచం' కనిపెట్టి తిరిగి స్వదేశము వచ్చాడు. అతని గౌరవార్థము నగరం మధ్య పెద్ద స్థూపము నిర్మించి దానిపై సముద్రమును చూపుచున్న క్రిష్టఫర్ కొలంబస్ విగ్రహము యుంచారు. అయిదు శతాబ్దములు ముగిసిన సందర్భమున 1992 ఒలింపిక్ క్రీడల ఉత్సవము జరప నిర్ణయించబడినది.

బార్సిలోనా ఒలింపిక్ క్రీడలు జరుపుటకు 173 హెక్టర్ల స్థలము ప్రత్యేకముగా కేటాయించినది. దానిని మాంట్‌జుక్ ఒలింపిక్ జోన్ అంటారు. 11 క్రీడా పోటీలు యీ ప్రదేశములో జరుగుతాయి. 70,000 మంది తిలకించుటకు అనుకూలముగా ఒలింపిక్ స్టేడియంను మార్పులు చేయుచున్నారు. 17,000 మందికై 'ఒలింపిక్ ప్యాలెస్' నిర్మాణములో యున్నది. బెర్నెట్ పికర్నల్ ఒలింపిక్ ఎథ్లటిక్ స్పోర్ట్స్ సెంటర్, ఒలింపిక్ జిం కూడా నిర్మించ బడుచున్నవి.

సైకిల్ వెలోడ్రోమ్, హాకీ ఫీల్డ్, మునిసిపల్ స్పోర్ట్స్ ప్యాలెస్, టెన్నీసు కోర్టులు, ఫుల్‌జరడ్ జిం, స్విమ్మింగ్ కాంప్లెక్స్, షూటింగ్ రేంజి, కూడా యీ జోన్‌లో కలవు. అంతర్జాతీయ ప్రెస్ సెంటర్, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, ఫెన్సింగ్ సదుపాయములు కూడా యిక్కడ చేయబడ్డాయి. డియాగనోల్ జోన్‌లో బార్సిలోనా ఫుట్‌బాల్ స్టేడియం 1,20,000 మంది తిలకించుటకు అనువుగా, జ్యోవ్‌గ్రానా స్పోర్ట్స్ ప్యాలెస్, ఇండోర్ హాకీ ఫీల్డ్ గలవు. రాయల్ పోలోక్లబ్ వద్ద 32 టెన్నీసు కోర్టులు పోలో ఫీల్డ్,


ఒలింపిక్ క్రీడాంగణాల లేఅవుట్



250 గుర్రములకై ప్రత్యేకశాల, 14,000 క్రీ కారులకై ఒలింపిక్ గ్రామం నిర్మించ ప్రయత్నము ప్రారంభమయ్యాయి.

బార్సిలోనా వాసులకు క్రీడలు అంటే ఎం అసక్తి. క్రీడలకై ప్రత్యేక విశ్వ విద్యాలయము కొల్పబడినది. స్థానికముగా ప్రజల సహకారము అనేక క్రీడాంగణములు పెద్దవి, చిన్నవి నిర్మి బడ్డాయి.

బార్సిలోనా ఒలింపిక్ క్రీడలలో పాల్గొను అం క్రీడాకారులకు ఉచిత నివాసము ఒలిం గ్రామములో లభించును. ఇటువ సదుపాయము యిదివరకు ఒలింపిక్స్‌లో లే బార్సిలోనాను తీర్చిదిద్దుటలో స్థానిక కళాకారు యింజనీరులు యిప్పటినుండి ప్రయత్నము ప్రారంభించారు. అరవై ఏళ్ళుగా పట్టుద



ఒలింపిక్ స్టేడియం దృశ్యం

ప్రయత్నము చేసి ఒలింపిక్ క్రీడలను స్పె దేశస్థులు సాధించ గలిగారు. అందుకు వారు ఎ గర్వపడుచున్నారు. తమ దేశ అతిథి మ ప్రపంచమునకు తెల్పుటకు వేచి యున్నారు

1992 ఒలింపిక్స్ నిర్వహించు అవకా లభించని అనేక దేశాలు 1996 ఒలింపిక్స్‌కై అ ప్రయత్నములు ప్రారంభించాయి. క్రొత మరికొన్ని దేశాలు చేరవచ్చును. 16 వ వి ఆటలు 1994 లో జరుపుటకు కొన్ని దే సంసిద్ధత తెల్పాయి. కాని ఒలింపిక్ క్రీ ప్రారంభించి వంద ఏళ్ళు 1996 కు అగును. మొదటి ఒలింపిక్స్ జరిపిన ఏథెన్స్ నగరమ తిరిగి అవకాశము కల్పించాలి అనే వాదన కలదు.

మాస్కో, లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ క్రీడ బహిరంగముగా విడిపోయిన అమెరికా రష్యా కూటములు సియోలు ఒలింపిక్స్‌లో పాల్గొంట అని అనుమానము కలదు. 1992 బార్సి ఒలింపిక్స్ భవిష్యత్తు సియోలు ఒలింపి ఆధారపడియున్నది.

—ముక